Andhra University Series No. 2.

పేమ న

(సర్ ఆర్. కేంకటరత్నము నాయుఁడు గారిచే బోసింపఁబడిన

వ్యాసములు)

రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ

విరచితము



ఆంధ్ర విశ్వకళాపరిషత్తు చే

ప్రకటితము

1945

Copy Right Registered]

[వెల రూ. 1—8—0

أ ب

KMFA1118IS

Andhra University Series No. 2.


పేమ న

(నర్. ఆర్.¡ వేంకటరత్నము నాయుఁడు గారిచే బోసిఁనఁబడిన

హ్యాసములు)

రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మచే

నిరచితము



ఆంధ్ర విశ్వకళాపరిషత్తుచే

ప్రకటితము

1943

[Copyright Registered]

[వెల రూ. 1—8—0

First Edition 1929
Second Edition 1945 Feb.
Third Edition 1945 Sep.

N. B:—For list of University Publications vide inside.

Printed by A. Lakshmanaswamy Naidu
at the Saraswathi Power Press, Rajahmundry
and Published by the Registrar,

పీఠిక

శ్రీ సర్ రఘుపతి వెంకటరత్నముగారి యౌదార్యమును, ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారి యభిమానమును ఈయుపన్యాసములు నాచేఁజేయించి నన్ను ధన్యుని జేసినవి.

శక్తిలో లోపములు చాలఁగలిగినను | శ్రద్ధలో లోపములేకుండ ప్రయత్నించి తినిగాని, దూరదేశమందుండుటచే తగిన సహాయసంపదలేక నాకిష్టార్థముగా ఈకార్య మును నెఱవేర్చలేక పోయితిని. | కడపస కస్మాలు మండలములలో సావకాశముగా సంచారముచేసినఁ గాని, వేసవి కాలదేశములు నిర్ణయాత్మకముగాఁ జెప్పవీలులేదు. పెక్కు-ప్రాంతప్రతులనుచూచి పద్యములన్నియు సంగ్రహించినది యాతని సిద్ధాంతములలో నికరముగా ఏర్పఱుపఁ బీలుగాదు. కావున నేఁజేయఁగలిగినదంతయు, ముందు వేమన పద్యములను వ్యాసంగమునఁ జేయఁగలనారి కొకవిధముగా పూర్వపక్షములను సమకూర్చుటయే కాని వేఱుకాదు.

ఇందు నేనుదాహరించిన పద్యములు సామాన్యముగా బ్రహ్మదరుప్రతినాధారము గానొని వ్రాయఁబడినవిషయమును, పాఠములలో నల్పభేదము లందందుఁ గనవచ్చును. నేను చూచిన తక్కిన-ప్రాంత యచ్చుప్రతులందలి పాఠములఁగూడ నింకను విమర్శింప వలసి యున్నవి. అపని యిఁకముందు సవిమర్శముగా నేవిన పద్యములచ్చువేయువారు చేయవలసినది.

మైసూరు
10-11-1928.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

విషయసూచిక

పుట.	౧–౭౧	మొదటియుపన్యాసము.	ఈపోద్ఘాతము.
,,	౭౭–౮౩	రెండవయుపన్యాసము.	వేమనకాలదేశములు.
,,	౮౪–౯౨	మూడవయుపన్యాసము.	వేమనసంపారసితిగతులు.
,,	౯౯–౧౨౯	నాల్గవయుపన్యాసము.	వేమనకాలమందలి మతధర్మ ములసితి.
,,	౧౨౯–౧౧౪	ఐదవయుపన్యాసము.	వేమనయోగసిద్ధి—మత ప్రచారము.
,,	౧౧౫–౧౩౯	ఆఱవయుపన్యాసము.	వేమనకవిత్వము.
,,	౧౩౯–౧౬౪	ఏడవయుపన్యాసము.	వేమనకవిత్వము, హాస్యము నీతులు.

శ్రీ:

మొదటి యుపన్యాసము

ఉపోద్ఘాతము

వేమన ఆంధ్రులలో సాటిలేని వ్యక్తి. అతీంద్రియములైన తత్త్వములను తెలిసి
కొనవలెనను వాంఛ, వాని ననుభవ పూర్వకముగా సాధించు సాహసము, తనకుఁ గ
సిన వానిని నిర్భయముగా ప్రపంచమునకు బోధించు ధైర్యము, దానికి సాధనమై
యిరుప్రక్కలందును మఱుఁగులేని మంచిపదనుగల చురక త్తివంటి కవితాశక్తి, దాని
మెఱుఁగిచ్చినట్టి సంకేతదూషితము కాని ప్రపంచవ్యవహారములందలి సూక్ష్మదృష్టి
గాయపుమందు కత్తికేపూసి కొట్టినట్లు తిట్టుచునే నవ్వించు హాస్యకుశలత,—ఇ
న్నియు వేమన్నను సృష్టిచేయునపుడు బ్రహ్మదేవుఁడుపయోగించిన మూలద్రవ్యములు
తత్త్వ విద్యార్థులున్నారుకాని వారిదంతయు పుస్తకపాఠము. వాఁడశక్తియఁతయ
ఇతరులు చెప్పినదానిని వల్లించుటలో ముగిసినది. యోగమునుసాధించు మీరులున్నారు
గాని వారిలో నసేకులకు మాటలాడుటయే రాదు; వచ్చినను ఇతరులకు బోధించు
టకు కాలము కర్చుపెట్టుట నష్టమని భావించువారే యసేకులు; తక్కిన వారు చా
వఱకు తాముసత్యమని నమ్మినవానిని గూడ ఇతరుల మనసు నొచ్చునేమోయని చెప్పి
తప్పించుకొని తిరుగునట్టి 'ధన్యులు.' కవులు మనలో దండిగ—కావలసినంతకన్న
ఎక్కువగానే—యున్నారు. కాని వారిది మనప్రపంచము గాదు. గంధర్వనగరము
ఇఁక తిట్టుకవిత్వము తెలుఁగు వారు పెట్టిన బిక్షయే; కవిత్వమును తిట్లకై యుపయో
గించుట తెనుఁగు జాతిలోని విశేషగుణము! కాని యా తిట్లలో స్వార్థమున్నం
పరార్థము లేదు. 'నాకియ్యలేద' ని తిట్టినవారే కాని 'నీవుకూడిపోవుచున్నా' వ
తిట్టిన వారరుదు. ఇఁకహాస్యమా? అది మనతాతలగు సంస్కృతము వారికే రాద
మనకెట్లువచ్చును? నవ్వించు వారున్నారు; అసహ్యముతో నవ్వుదుము; వెక్కి
రింతలకు నవ్వుదుము; అంతేకాని నయముతోడి నవ్వు మనకింకను ఎవరైన కొర్పవల
యున్నది. సైగుణము లన్నియు ఒకచో నేకీభవించినమూర్తి వేమనతప్ప తెలుఁగు
వారిలో ఇతరుఁడు నాకంటఁబడలేదు.

ఆంధ్రులలో కొన్ని విచిత్రములు గలవు. వానికి తృప్తికరముగా నిదివఱకెవరును సమాధాన మిచ్చి యుండలేదు. భరతఖండమున ప్రసిద్ధములగు నన్నిభాషలలోను ప్రవేశించి అసంఖ్యగ్రంథములను వ్రాసిన జైనులు మనభాషలో గ్రంథములు రచించినట్లే కానరాక పోవుట యొకటి. ఆంధ్రభాష ద్రావిడ శాఖనుండి చాలనాళ్ళక్రిందనే చీలి వేఱుపడిన దని స్పష్టముగా నూహింప వీలున్నను, పదునొకండవ శతాబ్దికి వెనుక సారస్వత వ్యాపారమే యిందులో జరిగినట్లు తెలియక పోవుట వేఱొకటి. సంస్కృత వాఙ్మయములో చక్కని నాటకరచన రెండువేల యేండ్లకుముందునుండి జరిగివచ్చుచున్నను, ఆవాఙ్మయమునే ఆధారముగాఁ గొని శబ్దము, అర్థము, భావముఁ గూడ అనువాదము చేయుచు వచ్చిన యాంధ్రులలో ఒక్కనికైన మొన్నటివఱకు అట్టి నాటకములను తెనుఁగునఁ గూడ వ్రాయవలయునను వాంఛ జనించినట్లే తోఁపక పోవుట మఱియొకటి!

ఈయన్నిటి కంటె విచిత్రమైన విషయము, సుప్రసిద్ధమతస్థాపకు లెవరును ఆంధ్రులై పుట్టి ఆంధ్రదేశమున మతబోధచేయక పోవుట, ప్రాచీన కాలమున—అనఁగా ఉపనిషత్తుల కాలమున—శిష్యులే గురువును వెదకుకొని పోయి తత్త్వబోధను బొందుచుండిరి లే; కాని, తత్త్వజ్ఞుఁ డితరు లున్నచోటికిఁ బోయి బలవంతముగానైనను బోధించి మతపుగుంపులను తయారుచేయ మొదలిడినవాఁడు బుద్ధుఁడే కాఁబోలు. వానికి తరువాతి వారిలో మొదటివ్యక్తి శంకరాచార్యులు. ఇతఁడు మలయాళమున జనించి, ఆసేతుహిమాచలము సంచరించి యద్వైతప్రధానముగా వైదికమతమును బోధించి యందందు మఠములను స్థాపించెను. ఇతని ముఖ్యపీఠమైన శృంగగిరి జన్మదేశమునకు సమీపమందే కన్నడదేశమందున్నది. కాని యాంధ్రదేశమందితనిమఠముగాని, సంచారము చేసినట్లుగుర్తులుగాని, కానరావు. రామానుజాచార్యులు అఱవదేశమందు జనించెను. శంకరాచార్యులవలె భరతఖండ మంతయు సంచరించి, వైదికమతము భక్తిప్రధానమైన, విశిష్టాద్వైతమని బోధించి మఠము లందందు స్థాపించెనుగాని, యితని కాంధ్రదేశమందు సంచారము చేయునవకాశము లభింపలేదు. మఱి ఆంధ్రులు తన్ను భయపెట్టఁగా కన్నడదేశమునకు పాఱిపోవలసి వచ్చెను. శుద్ధకర్ణాటకుఁడగు ఆనందతీర్థాచార్యుల ద్వైతమతవ్యాప్తి కర్ణాటమహారాష్ట్రదేశములను దాఁటినట్లే కానరాదు. వీరివలె వైదికమతమునే వేఱువేఱు విధముగా బోధించిన నింబార్కాచార్యులును వల్లభాచార్యులును ఆంధ్రజాతికిఁ జేరినవారైనను వారి మతమంతయు ఆంధ్రదేశమువెలుపలనే యున్నది. ఏకారణముచేతనైనను స్వదేశము, స్వజాతి వారికి పనికిరాదయ్యెను. ఇఁక బసవేశ్వరుఁడు ఆంధ్రుఁడనుకొనుటలో అభిమానమెంతయున్నదో అసత్యమంతయున్నది.

ఆతని వ్రాతలన్నియు కన్నడమందే కలవు. శ్రీవైష్ణవులకు ద్రవిడమువలె నేఁటికిని వీరశైవులకు కన్నడమే మాన్యమైన భాష.

ఇట్లగుట కేమి కారణము? తెలుఁగు వారికి తీవ్రములగు తత్త్వములను విచారించుటకుఁ గావలసిన మేధాశక్తి లేదని చెప్పుట సాహసము. వారికి తత్త్వవిచారము లందు రుచిలేదని యూహించుట యన్యాయమగును. మతమనఁగా, యొకఁడు తాను తెలిసికొనిన దొకటి యింకొకనికిఁ జెప్పి, యతఁడు వినకున్న నీయిష్టమని వెడలి పోవుట కాక, యొకవ్యక్తి యొకసంఘమునకే తత్త్వమును దెలిపి దాని నాశ్రయించినందుకు గుఱుతుగా వేషము, భాష, ఆచారము, మొదలగు వానియందు ఆసంఘమునకంతయు మార్పును గలిగించునది యగుటచే, సహజముగా స్వాతంత్ర్యరక్తము; స్వాభిమానమును బలముగాఁగల యాంధ్రజాతిని గొఱ్ఱెలమందలవలె నొకమతపుదొడ్డిలోఁ దోలుట కేతత్త్వజ్ఞానికిని సాధ్యము గాక పోయె నేమో! వివేకానందుఁడు, రామతీర్థస్వామి మొదలగు మహాపురుషు లెన్నియుపన్యాసములిచ్చి యెంతప్రయాస పడినను, స్వతంత్రబుద్ధి బలసిన పాశ్చాత్త్యజాతి హిందూమతము నాశ్రయింపఁ దలఁపలేదని మన మెఱుఁగుదుము గదా. మఱియు మొదటనుండి రాజకీయ విప్లవములచేతను అంతరంగ బహిరంగ కలహములచేతను నెమ్మదిని శాంతిని క్రమముగా ననుభవించినవారు కారు గావున మనవారికి తీరుబడలే చాలినన్ని యుండుటచేత, పారలౌకిక విషయములను తత్త్వవిషయములను విమర్శించి నిర్ణయించునంతటి యోర్పు లేకుండెను. ఆంధ్రులు కొంత నెమ్మది ననుభవించిన కాలము కాకతీయుల సామ్రాజ్యమందును విజయనగరపు సామ్రాజ్యకాలమందును. అందు మొదటి కాలమున వీరశైవమతమును రెండవకాలమున రామానుజమతమును ఆంధ్రదేశమునఁ బ్రవేశించి నిల్చినవి. కాని యావాత్రము గూడ మతకర్తల మూలమునఁ గాక, వారి యనుయాయులగు మత ప్రచారకుల మూలమున వచ్చినందువలన, ఆంధ్రజాతియందు పైమతములకు దృఢమైన నిలుకడ కలుగలేదు. మొదటినుండియు తత్త్వవిచారమును మతమును ఎక్కువగాఁ బట్టుకొన్నవారు బ్రాహ్మణులు. ఆంధ్రబ్రాహ్మణులలో ముక్కాలుమువ్వీసము అందఱు అద్వైతులే. వీరందఱును ప్రాయశః దేశాంతరమునుండి వలసవచ్చి చేరి నిలిచిన శాంకరమతానుయాయులు. తెనుఁగు దేశమందలి మాధ్వ రామానుజీయ బ్రాహ్మణు లెవరుగాని నిజమైన యాంధ్రులుగారు. ఇఁక బ్రాహ్మణేతరులలో వీరశైవము గాని వీరవైష్ణవము గాని వేళ్లూని నిలువలేదు. భస్మధారణము చేసిన పాపమని గాని నామాలు వేసిన నరకమని గాని తీవ్రముగా నమ్మిన బ్రాహ్మణేతరు లాంధ్రులలో నెక్కువగా లేరు. కావుననే శ్రీశైలము, అహోబిలము తప్ప సుప్రసిద్ధమైన శైవవైష్ణవక్షేత్రము లేవియు తెలుఁగు దేశమున లేవు. [illegible] రెండవది యిప్పటికిని

ఆరవవారి యాబమాన్యమందే యున్నది. శ్రీశైలపు సమాచారము నేనెఱుగను. ఇక తిరుపతి మాదనుకొని సంతోషించు తెలుగువారు ధన్యులుగాని యదంతయు ! ఆగవసాహ్రమాత్యమే. అది యట్లుండె. చెప్పవచ్చిన దేమనగా, ఆంధ్రులలో మత ప్రచారకులందందపురూపముగా గలరు గాని మతకర్తలు లేరనుట. అమత్రప్రచారకు లను చాలవాకును తత్త్వబలముచేగాక తామాశ్రయించిన రాజుల కత్తిబలము చే స్వకార్యమును సాధించిన వారుగానే కానవచ్చుచున్నారు.

వేమన యిందు కొక విధముగా అపవాదమనవచ్చును. తనకు దోచిన తత్త్వమును నిర్భయముగా ప్రజల కందటికిని బోధించుటకై ఆంధ్రదేశమంతయు నిగుమించుగా తిరిగి, యందందు మతములను స్థాపించి, తనకు తరువాత తనమతమందు నమ్మికగలవారు కొందఱుండునట్లు చేయగలిగిన తెనుగువారిలో నితడుముఖ్యుడు. బహుశః మొదటివాడే కావచ్చును. 'ఒకవిధముగా' నని జేరపు మాట యేల చెప్పవలెనగా, ఇతడు బోధించిన మతమున కితడు మూలకర్త గాడు. అది యనాదిగా హిందువులలో నుండు ఆద్వైతమతము. కాని దాని నితడు అనేకులవలె పుస్తకములనుండి పారాయణము చేయక, యోగసాధనచే నందలి తత్త్వమును గ్రహించి, నిస్సందేహముగా తా ననుభవించి, తన దేశమువారిని గూడ నట్లు తరింపఁ జేయవలయునను ఉదారాశయముచే ఉపన్యసించుట కుపక్రమించిన వాడు. కావు ననే యితని బోధనలలో జీవమున్నది. ఇతరుల మాటలను గాక తన యనుభవమును నమ్మిన వాడగుటచేత, సిద్ధాంతమందలి తత్త్వమును కొందఱు సందేహించినను, బోధన లందలి నిష్కపటత్వమును సందేహించువారు పలువురుండరు. కనుక ఆట్లు సందేహించుటకు శక్తిలేనివారందఱును వెంటనే యతనిమాటలు నమ్మి భక్తులైన శిష్యులైరి. అనగా, మతకర్తలు కాని మత ప్రచారకులలో మతకర్తల కున్నంత బలమును వ్యాప్తిని కొంతవఱకు సంపాదించుకొనఁ గలిగిన ధీరుఁడు వేమన యన్న మాట. ఇతని శిష్యుఁడనఁదగు కటారుపల్లె వేమన్న, ఏగంటి వారు, పోతలూరి వీరబ్రహ్మము, సదానందయోగి మొదలగు వారనేకులిట్టి మతమునే ప్రచారముసకుఁ దెచ్చినవారు. ప్రాచీనులలో శివయోగసారమును వ్రాసిన గణపతి దేవుఁడు మొదలగువారు ఇదేమతమును పండితరంజకముగా గ్రంథములం దుపపాదించినవారు. ఇట్లే భక్తి ప్రధానమగు వైష్ణవమతమును సామాన్యజనులలో వ్యాప్తికిఁదెచ్చిన రామదాసు, త్యాగరాజు, తాళ్ళపాకవారు మొదలగు కీర్తనకారులను, శ్యామాగమము మూలముగ విష్ణుశక్తిని వ్యాపింపఁజేయఁ బ్రయత్నించిన క్షేత్రయ్య మొదలగు అనేకపదకర్తలను ఇట్లేమతికి రండు కాని మతి ప్రచారకులే. కాని వీరిలో నెవరికిని వేమన్నకున్నంత వ్యాప్తి, చనవు, రాలేదు.

కారణము స్పష్టమే. పేరిలో కొంచెమనుభవము గలవారు, పలుపురది లేని వట్టి నమ్మకము గలవారు. అనుభవించినవానిని గాని నమ్మినవానిని గాని ఇతరులకు నచ్చఁజెప్పు ధారాళమైన వాగ్ఝటి గలవారయము; ఉన్నను ఇతరుల కుపదేశింపవలెనను నుద్రేకముగలవారయము. మతమనునది మొత్తము మీఁద తనకు సంబంధించినది: అనఁగా ఇందులోఁ జొరఁబడినవాఁడు ముఖ్యముగా తనగతిని తాను చూచుకోనును. అందును అద్వైతమతము. అయద్వైతానుభవానందమును వదలి తెలియనివారికి, నమ్మిక లేనివారికి, దానిని తెలిపి నమ్మించు వంటి స్వార్థత్యాగులు అనేకు లుఁడిగు. ఈండినవానికి పాండిత్యమేమైనఁ గొంత యలవడినా యిఁక పామర ప్రపంచమునకును అతనికిని సంబంధముండదు. చేసిన పనికి పండితతృప్తి వాని పరమార్థము. ఫలము 'శివయోగసారము' వంటి గ్రంథములు. సామాన్యజనులకు వీనివలన నేమాయు లాభములేదు. త్యాగరాజువంటి వారి కీర్తనలలో భక్తియెంత యున్నను వారిగాన పాండిత్యము, దానిని గప్పి పెట్టినది. పల్లవి దాఁటులను జూపుద మనిఁచుచే కాని, వానిని 'పాడునపుడు ప్రాయికముగ భక్తిని ప్రకటింత మనిఁపదు. క్షేత్రయ వంటి వారి శృంగార పదములలో మూలభూతమైన భక్తి మునిఁగిపోయి, వినువారి కందఁ పచ్చి పచ్చి మాటలు మాత్రము తటాలున తెల కెక్కును. ఇఁక రామదాసు పాటలవంటి వానిలో రచన లేదు. గుంపులు గట్టి కోలాహలము చేయు రచ్చభజనలకు పనికి వచ్చునే, కాని విను వారి హృదయమును బట్టి పండునట్టి కావ్య శక్తి వానిలోలేదు. మఱియు నొక్కొక్క కీర్తనయును విశేష మేమియు లేక ద్రిక్కు లేనంత పొడుగుగా నీడ్వఁడి యుండుటచే నందు భక్తియున్నను భావసంగ్రహము లేదు. వేమన పద్యము లట్టివి కావు. అతనివి చిటుకలో ముగింపఁగల చిన్న పలుకులు; అచ్చ తెనుఁగు పద్యపు నడక; గుండుదెబ్బవలె గుఱి తప్పని చిక్కని చెక్కిన మాటలు. నోఁగుగల తెలుఁగు వారందఱును నేర్వవచ్చును. మఱియు 'నేనొక గ్రంథము వ్రాసినాను. చదువుఁడు. మీకు తత్త్వము కరతలామలకమగును' అని చెప్పవలసిన పనిలేదు. పోయిన చోట్లనెల్ల పద్యములే. ప్రశ్నించిన వారికెల్ల పద్యములే. నిన్న చెప్పిన పద్యమే నేఁడు చెప్పుటకు తెనుఁదీయలేదు. ప్రాఁతపద్యము కొంత మఱచి పోయిన క్రొత్తగా నప్పుడే కూర్చి యుత్తరించుటకును కొంకులేదు. విషయములను జెప్పునప్పుడొకరి లక్ష్యము లేదు. బిడియము, సంకోచము సున్న. తా నాడుమాట లలో తన కెప్పుడును సందేహములేదు. కనుకనే సామాన్యప్రజల కితనియెడ నమ్మిక భక్తి జనించినవి. పండితులగువారికిఁ గూడ నితనిని పూర్తిగా తిరస్కరించుట సాధ్యము కాదు.

మతకర్తలు కాని మతప్రచారకులవలె కవులను పేరు రాక కవిత్వమును రచించినవారు మనలో ననేకులున్నారు. పైని పేర్కొనిన శతకములు, కీర్తనలు, పదములు వ్రాసిన యసంఖ్యాకులు ఈ తెగకు జేరినవారు. లాక్షణిక దాసులగు ప్రాచీనులు వీరిని కవులలో లెక్కింపక పోవుట యొక వింతగాదు. వీరేశలింగము పంతులు గారివంటి "నవ్యభావ ధురంధరులకును" వీరు కవులని తోచలేదు. వేమన గూడ నీగతిని దప్పించుకొన్నవాడు గాడు. మఱియొక వింత యేమనగా, మన వారతనిని కవిగా దలంపక పోయినను, ఇతని పద్యముల నన్నిటిని బహుశ్రమచే సంపాదించి, తిద్దించి, వ్రాయించి, తానే యింగ్లీషున టీక వ్రాసి, ప్రకటించి, శాశ్వతకీర్తి సంపాదించిన బ్రౌను దొర కూడ ఇతనిని కవి యనలేకపొయ్యెను. *వేమన యందుగల యసాధారణ కవితా ధర్మములను గూర్చి వేఱుగా చర్చింతును. సిద్ధాంతపండితులును వ్యాకరణ పండితులును ఏమనుకొన్నను, ఇతని కాంధ్రదేశమందుగల మర్యాదకు, ఇతనిబోధ లింకను చెడక తెలుగు వారిహృదయముల నాటుకొని యుండుటకును, ఇతని పలుకులయందుగల కవితానైశిత్యమే ముఖ్యకారణమనుట నిస్సందేహము. కావున మతాభిమానము కవిత్వాభ్యుదయాభిరుచి గలవారందఱును వేమన వాక్యములను చూడక పోయిన నష్టపడినవారగుదురు. అతని సిద్ధాంతముల నమ్మి యంగీకరించుట వేఱు మాట.

కాని వేమన పద్యములను జదివి యందుమూలమున నతని వివిధసిద్ధాంతములను నిర్ణయించుటకు బూనుకొంటిమేని మనకు కొన్ని కష్టములున్నవి. వానిలో మొదటిది యతని పద్యము లేవి, కానివేవి, యని నిర్ణయించుట. ఇతరులు వ్రాసిన గ్రంథములలో నున్న మాటలు మార్చుట మనలో అనాదియైన యాచారము. వేదములు, ఉపనిషత్తులు గూడ నీయవస్థకు లోబడినవే; కావుననే యందందు వేదవాక్యముల సంఖ్యను నిర్ణయించు వాక్యములు వానిలో చేర్పబడినవి. ఇక పురాణములగతి యడుగగనిలేదు. కాళిదాసాది కవుల కావ్యములుగూడ నీయవస్థకు దప్పలేదు. అట్లుండ వేమననుమాత్రము మనవారు మన్నించుటకు గారణములేదు. మఱియు వేమన యొక గ్రంథముగా వ్రాసినవాడు కాడని మొదలే చెప్పితిని. 'వ్రాలకందని పద్యముల్ వేలసంఖ్య' † (౨౨౬౮) గా జెప్పినవాడు.

---

*('The Verses of Vemana' వాకర్షివారి ముద్రణము. పీఠిక మూఁడవ పేజి చూడుము)

† మూఁడు సంపుటముల బందరులో ప్రకటింపబడిన 'వేమన సూక్తిరత్నాకరము' అను గ్రంథమందలి పద్యసంఖ్యను తెలుపును. వేఱు వేఱు ప్రతులలో నుండి యుదాహరించునపుడు వానిని ప్రత్యేకముగ పేర్కొందును. కాని పద్యసంఖ్య యెందున్నను అది యీమార్పునకే యన్వయించునని తెలియునది.

"క. భువి రాజ తారకంబులు
ప్రవిమల తేదహంసయోగ భావంబులకున్,
వివరంబులు గావించెద" (అశ్వ3)

అనుపద్యమొకటి యితఁడొకగ్రంథము వ్రాయ నారంభించినట్లు సూచించుచున్నది; అందందు కొన్ని -పద్యములు, ముఖ్యముగా కందములు, ప్రాయికముగ కేవల యోగ రహస్యాదివిషయములను దెలుపుననియై, వేమనకు సహజమగు వేడికేక, నిదానముగా కూర్చుండి వ్రాసిన గ్రంథములోని వేమో యనిపించును. కాని, అగ్రంథము నతఁడు పూర్తిగా ముగించినాఁడను నమ్మిక నాకులేదు.

"తే. శ్రీకరుండగు వేమన చెప్పినట్టి
పద్యముల నెవ్వఁడేనియు పఠనచేయు
నట్టిపురుషుఁడు మనమున నిట్టిదనుచుఁ
జెప్పరానట్టి వస్తువుఁ జేరు వేమ" (32ర2)

అనుపద్యమువంటివి గొన్నిపద్యములున్నవి కాని యవి గ్రంథాంత మందలి ఫలశ్రుతి పద్యములే యని చెప్పుటకు తగిన సాధనములు లేవు. గ్రంథము సమగ్రముగా లభించువఱకును ఈ పద్యములు,

"వేదాతీతుఁడు వేమన సుమ్మా
వేమన వాక్యము వేదము సుమ్మా." (3ఓ-32)

ఇత్యాది పద్యములవలె, సమయమువచ్చినప్పు డాత్మప్రశంసకై యతఁడే చెప్పినవో, లేక, తరువాతి భక్తులు చేర్చినవో యగుననియే మనము నమ్మవలసియున్నది. బందరు వారు ముద్రించిన 'వేమనసూక్తిరత్నాకరము' లో అతఁడు తనచరిత్రమును వ్రాసి కొన్నట్లుండు పద్యములు నాకుఁ జూడఁగా వేమనవిగావు. ఇదివఱకున్న యనేక ముద్రణములలోఁ గాని, బ్రౌనుదొర సంపాదించిపెట్టిన సుమారు ఏఁబది వ్రాత ప్రతులలోఁ గాని, యవిలేవు.

మఱియు తా నిన్నిపద్యములు వ్రాసితినన్న జ్ఞానమే వేమనకుండెనని నేను నమ్మను. 'శతసంఖ్య పద్యము' లని (3ఓ-20) యొకచోట, 'వేయి పద్యంబు' లని (3ఓ-31) మఱియొకచోట, 'వేయు నేనూటుపద్యము' లని యింకొకచోట *'పదియునైదువేల పద్యములని' (వేదాంతసిద్ధాంతము. ప 3) వేఱొకచోటఁ గానవచ్చుచున్నది! ఇందులో నేది నిజము? నాకుఁ జూడఁగా వేమన యేసంఖ్యయు నెఱుఁగఁ డనుటయే నిజము. అచ్చైన ప్రతులలో నాలుగువేలకు మీఁదుగా పద్యములు

* (ఈపద్యము శ్రీవఁగూరి సుబ్బరావుగారు తమ 'వేమన' గ్రంథములో నుదాహరించిరి. పే. 111-వ)

గలవు. బ్రౌనుదొర సంపాదించిన ప్రతులలో నిన్నిలేవు గాని అచ్చుప్రతులలో లేని పద్యము లనేకములందుఁ గలవు. కావున వేమన యొక్క శతకము, సహస్రము అను సంఖ్యానియమమునకు లోపడక స్వతంత్రముగా నవకాశము వచ్చినపుడెల్ల పద్యములు చెప్పినవాఁడనియు, వానిని విన్నవారిలో సభివానము గలవా గప్పుడప్పుడు గుర్తు వేయుచు వచ్చిరనియు, ఆతనికి తరువాతఁ గొందఱు గురుభక్తితో నతని పద్యము లన్నియుఁ జేర్చి కూర్పుఁ బ్రయత్నించిరనియు నమ్మకము. ప్రక్షేపములు చేర్చువారికింతకన్న మంచి యవకాశ మెందు లభించును? ఇతని పద్యములలో ప్రక్షేపము లెక్కువయుండవని యొకమాఱు తలఁచితిని. * కాని యిట్టివల నాకా భావము కొంతవఱకును మాఱినది. అన్నిప్రతులకంటె నెక్కువ పద్యములు గలిగి, విశ్వకర్మ వంశీయులగు బందరు పూర్ణయాచారిగారు ప్రకటించిన ప్రతిలో, తెక్కినయేచోటను లేనివి, విశ్వకర్మను బొగడి వ్రాసినపద్యము లనేకములు గలవు.

ప్రక్షేపముల పాపమట్లుండఁగా దానికిఁ దోడు తిప్పుఁబాట్లతోందఱి యొకటి యున్నది. ప్రాయశః మొదటినుండి వేమన పద్యములఁ వ్రాసిన వారందఱును అవ్యుత్పన్నులే. భక్తియున్నంత జ్ఞానముగలవారరుదు. కాని తమకుఁ దెలియనిదానిని తిప్పుటకు మాత్రము వెనుదీయరు. ఇట్టివారిని గూర్చియే బ్రౌను దొర ఒక వ్రాఁత ప్రతిపై స్వహస్తములో,

"తే. తప్పుగమనించి వ్రాయుటుత్తమము, లేక
ప్రతి సమానముగా వ్రాయుటతిముదంబు;
రెండు విడనాడి వ్రాసెడి లేఖకుండు
గలుగు టరయంగఁ గవి యభాగ్యంబు గాదె;"

యని వ్రాసికొనెనఁట † చూడుఁడు: 'ఉప్పుకప్పురంబు' అను వేమన్న ముద్దు పద్య మెఱుఁగనివారు లేరుగదా. ఇది యొకానొక ప్రాతప్రతిలో నిట్లున్నది.—

"ఉప్పుకప్పురంబు నొక్కరీతున నుండు
చెప్పజెప్ప వారి చెప్పులు వెట్టి
పురుష రూపొక్కటి పుణ్య పురుషుఁడు వేఱు"

(ఓరియింటల్ లైబ్రరీ మద్రాసు. (౧౩-౧-౨౦)

వ్రాఁత ప్రతుల స్థితి యిట్లుండఁగా అచ్చుప్రతులు మఱింత యసహ్యముగా నున్నవి. అందును 'గుజిలీ' ప్రతులకన్న 'పరిశోధించి' వేసిన నవనాగరకుల

---

* (చూ. వావిళ్ళవారి కడపటి ముద్రణపు పీఠిక)

† శ్రీవేటూరి ప్రభాకర శాస్త్రిగారు చెప్పినది.

ముద్రణములు చాల అశ్రద్ధగ జెలిఁబుచ్చుచున్నవి. వేమన స్వభావము, మతము, కవిత్వోచ్చర్మము, భాష, మొదలగు వాని నేమియుఁగమనింపక, వ్రాఁతప్రతుల పాఠము లను విచారింపక, అర్థభావములకు వచ్చుననర్థమును లక్ష్యపెట్టక, దిద్ది ముద్రించిన పాఠము ● నేకములందుఁ గలవు. మచ్చుకు ఒకటి రెండు.—

"ఆ. తెవులుఁ బడ్డవాఁడు దేవతాభక్తుండు,
ఈఁటె లేనివాఁడు పోటుబంటు,
కాసులేని వాఁడు కడుబ్రహ్మచారియా
విశ్వదాభిరామ. (శ్రీ. శై. ౧౩౯-౯౯)

ఇది ప్రా-చీనపాఠము. దీనికి బందరు పరిపాఠము :—

"తెలుపఁబడ్డవాఁడు దేవతాభక్తుండు
మాట లేనివాఁడు పోటు బంటు." (౧౯౬౬)

: వావిళ్ళవారి కడపటి ముద్రణము చప్పుడులేకుండ దీనినే యనువాదము చేయుచున్నది. (చూ-పే-౧౭౯) మఱియు;

"క. పసరపు నంజుడు మెక్కి-యు
మసలక సురఁద్రాగ ముసలిమానులఁ గూల్చెన్
కుసుమాంగి కధర మాంసము
కుసుమాస్త్రిని బెట్టి చెటిచె కుంభిని కమా" (౨౪౭౭)

ఇది బందరు ప్రతిపాఠము. 'అర్థమేమిరా' యని తల పగులఁ గొట్టుకొంటిని. వ్రాఁత ప్రతులు సాహాయ్యమునకు వచ్చినవి :—

"క. పసరపు మాంసముఁ బెట్టియు
మసలక సులతాను ముసలిమానులఁజేసెఁ
శశిముఖుల యధరమాంసము
కుసుమాస్త్రిఁడు పెట్టి చెటిచె కులములు వేమా"
(శ్రీ-శై-౧౧-౬-౧౫)

ఇట్లే 'ఉత్తమాంశమాని యున్మనిలోఁజేరి' అనుచోట, ఉన్మని యర్థము కాక కాఁబోలు 'ఊని యున్మహిలోఁజేరి' అని ముద్రింపఁబడినది. (౫౦౪) 'వేఁడు బట్టువాని వినయంబు లధికంబు' అని యుండఁగా 'పేదుముట్టెవాని, యని యర్థముతోని సవరణగలదు. (౬౯౦౫) 'నూనెలేకదివ్వె నూలిచే (దారముచే) వెల్గునా, యనునది 'నువ్వుల వెల్గునా' యని మార్పఁబడినది. (౯౪౪) కాని వట్టి నూహలుదంచి నడుమ వత్తిఁబెట్టినను దివ్వె మండుననుట యాఁడువారికందరికిని దెలియును. ఇట్టివనేకములు,

ఇక బాలవ్యాకరణము, అప్పకవీయము, మొదలగు వాని జెబ్బలకు వేమన పద్యము లెంత నలినులియైనవో చెప్పితీఱదు. తక్కినవారిమాట యట్లుండినిండు. బ్రౌను దొరయే 'గృహము గూడుఁ జేసి గుణము వత్తిగఁ జేసి' 'గూబ యొక్కినట్టి గృహము పాడుగఁ జేసి' యనుపద్యములలో యతి చెడెనేయని, 'గృహము'ను 'గురము'నుగా ముద్రించి, క్రింది టీకలో,

'గురము, ఇది గృహశబ్దము యొక్క అశాస్త్రీయమైన తద్భవము. దీనిని వేమన యొక్కఁడే యుపయోగించిన వాఁడని తలఁచెదను.'

(Brown's Verses of Vemana, P. 113)

అని ఇంగ్లీషున వ్రాసెను. లేనితద్భవమును గల్పించి యంటఁ గట్టుటకంటె యతియే కొంత దారి తప్పిన దనుకొన్న నష్టమేమి?

వ్రాఁత కాంద్ర తప్పుల నట్లుంచి మూలమునే కొంతవఱకు నూత్నముగాఁ బరీక్షించితిమేని వేమన్న కచ్చితముగా నేనియమమునకును లోబడినవాఁడు కాఁడని స్పష్టమగును. విసంధులు, వ్యవహారమందలి కొన్ని భాషారూపములు, సామాన్యమైన పద్యపు నడకకు నిష్టములాని ఛందోభంగములు—ఇత్యాదుల నతఁడు గమనించిన వాఁడు కాఁడు. అసలు గమనింపఁ గల్గినంత చదువు చదువుకొన్నవాఁడే కాఁడని సందేహింపవలసి యున్నది. కావున 'కల్లు కిప్పునట్లు చల్లఁదీయఁగ లేయ' ఇత్యాదులలో అపశబ్ద భ్రాంతిచే 'కల్లున కిడునట్లు' (౧౦౧౦) ఇత్యాదిగా దిద్దుట వేమన శైలిని ధ్వంసము చేయుటయే. 'తెలియ నీమమాయ దీనిల్లపాడాయ' అను దానిని 'పాడాయె' (౩౧౪) అనియును 'ఉత్తమపురుషుండు ఒక్కడు చాలడా' అనుదానిని 'పురుషుఁడొక్కఁడు చాలఁడా' యనియును (౫౪౦౧) అధునికులు చేసిన సవరణలు, స్వచ్ఛందముగా పదువెత్తుబిడ్డల కాళ్ళకు సంకెళ్ళు తగిలించుటవంటివి.

ఖదిగాక వేమనయే మనకర్థము గానట్లు వ్రాసిన పద్యములనేకములు గలవు. ముఖ్యముగా తత్త్వవిషయములను దెలుపు పద్యములు చాలవఱకు దుర్బోధములు. సామాన్యులుగా తత్త్వశాస్త్రవిషయముల నెఱుఁగని నావంటి వానికా శాస్త్రపరిభాషాపదము లర్థము గాకపోవుట సహజము. కాని, అంతటితీఱిన పదార్థములకే మాఱు పేరులు పెట్టి వ్రాసినప్పుడా చిక్కును వదలించుట సామాన్యకార్యముగాదు. బ్రహ్మరంధ్రమందలి సహస్రారచక్రమునకు 'నంది దుర్గ' మని పేరుపెట్టిన నెవరు దానిని భేదింపఁ గల్గుదురు? (౫౧౪౪) ఇట్లు మఱుగు పడిచి వ్రాయుట వేదముల కాలమునుండి కలదు. చూడుఁడు:—

"ద్వా సుపర్ణా సయుజా సఖాయా
సమానం వృక్షం పరిషస్వజాతే

రయో రస్యః పిప్పలం స్వాద్వత్తి
అనశ్నన్నన్యోఅభిచాకశీతి" (ముండకోపనిషత్తు 3-౧-౧) "పరస్పర మిత్రములై యెప్పుడును ఒకటినొకటి వీడని రండు పక్షులు ఒక రావిచెట్టును గొంగ లించికొనియుండును. వానిలో నొకటి తీయనియాఁకులాని పండ్లను దినును. మఱొక్కటి తినక చూచుచుండును" అని యర్థము. ఒకటే సంసారమందు జీవాత్మ పరమాత్మ విశుపురుషు ఎవతెగక యుందురనియు, పుణ్యపాప ఫలములను జీవుఁడు భుజించుచుండఁగా పరమాత్మ యూరక నిర్లిప్తుఁడై చూచుచుండు ననియును భావము. వేమన్న కాకఁగూడి నీసంప్రదాయము బిగి వచ్చినది:—

"ఆ. నీరు కార మాయె కాంబు నీరాయె
కారమైన నీరు కాదమాయె
కాగమందు నీరు కిడు రమ్యమై యుండు" (౨౯౭)

ఇది నాకర్థము కాలేదు. మఱియు దీనికి దిక్కులేనన్ని పాఠాంతరములున్నవి. దేనికేమి యర్థమో! ఇట్టివి లెక్కలేనన్ని. ఇట్లగుటచే వేమన పద్యముల కన్నిటికిని కొద్దిగనో గొప్పగనో గూఢార్థము గలదను నొక యభిప్రాయము బలపడినది. చూడుఁడు.—

"ఆ. చెప్పు లోనిరాయి, చెవిలోని జోరీగ,
కంటిలోని నలుసు, కాశిమ్ములా,
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినర వేమ." (౧౪౩౦)

ఇందులో తెలుఁగు వారికి తెలియుఁ డేమున్నది? కాని, ఉన్నదని సంప్రదాయజ్ఞులనఁ బడువారు గంభీరముఖముతో ప్రత్యుత్తరమిత్తురు. మనలో సకలదుర్వ్యాఖ్యానములకును ఆధారము సంప్రదాయము. 'ఇందులో నేమోయంతరార్థమున్నట్లున్నది' అని బ్రౌనుదొరకూడ మొగమ్ము ముడివేసుకొని వ్రాసెను. * కాలము, చెడినది గాని, లేకున్న శిష్యుఁడు దీని రహస్యార్థము తెలుసుకొనవలెనన్న గురుసేవ కనీసము పండ్రెండేండ్లయినను చేయవలసి యుండును. కాని అచ్చు వచ్చి గురువులవారిగుట్టు చెఱిచినది. దప్పిగొడికి తరముగాని దీని యంతరార్థమును శ్రీరంగరాయ సుబ్బారావుగారు సంగ్రహించి ప్రకటించిరి. † కుతూహలము గలవారందు చూడవచ్చును.

ఇట్లగుటచే మొదలు వేమన పద్యముల సంఖ్యనిర్ణయించుట, వాని మూలపాఠమును గుర్తించుట, గ్రంథకర్త యార్యము నెలుఁగుట, యను మూఁడు చిక్కులు, సామాన్యముగ తెగనివి, యున్నవి.

---

* (See Brown's verses of Vemana, P. 109.)

† (చూ. శ్రీ. సు. గారి వేమన' పీ. ౧౩౯)

ఇప్పుడు ప్రకటించిన పద్యములు నాలుగు వేలకు మించియున్నవంటిని. అవి బందరు ప్రతిలోనివి. దీనిలో లేనివి ౧౨౫౫ పద్యములు 'వేమనయోగి వేదాంత సిద్ధాంతము' అను ప్రతిలోఁగలవు. వావిళ్ళవారి ముద్రణమందును కొన్ని గలవు. కాని విమర్శించి చూచితిమేని కనీసము వేయి పద్యములైనను అచ్చుప్రతులనుండి మనము త్రోసి వేయవలసి యున్నది. వేమన పద్యములతో బోధించినవాఁడు విషయి మొక్కటియైనప్పుడు జ్ఞప్తిచక్కఁగా నుండెనా నిన్నటి పద్యమే వచ్చును; లేకున్న భావమునను సరించినఁ జాలునని యప్పటికిఁ దోఁచిన మార్పులతోఁ జెప్పి పోవు చుండెడివాఁడు. అట్లగుటచేత ఆ పద్యములలో అర్థభేదమును రూపభేదమును లేక ఒకటిరెండు పదములుమాత్రము భేదించిన పద్యములనేకములు గనుపట్టును. ఈయియు ఒకటే పద్యమును వేఱువేఱు వోట్ల విన్నవారు మరలఁ జెప్పినప్పుడు జ్ఞప్తిచక్కఁగ లేక, వేమన కవిత్వమునకు వారి పైత్యమును కొంతచేర్చి, పాఠభేదములు గలుగును. ఇట్టి పద్యము లన్నియు, ప్రకృతము ముద్రించిన వారివలె, వేఱుగా లెక్కించుట యన్యాయము. వేమన 'పదియు నైదువేల పద్యములు' చెప్పినట్లు తానే చెప్పికొనుట నిజమేని, ఆ సంఖ్యయిట్లే పదాక్షరభేదముచే పెరిగినదేని, ఆ కాలమున నతనికి వచ్చిన 'వెట్టి వేమన' యనుబిరుదు సార్థకమనుటకు నేఁడు నేనును వెనుదీయను! సంఖ్య విషయమున మనవారికి ఊహ పాటింపట్లు మఱెవరికిని పాఱదనుకొందును. రామాయణము మొదట వాల్మీకి వ్రాసినది శతకోటి గ్రంథము! శుక్రనీతి శతలక్షలు! అంత యేల? మొన్నటి త్యాగరాజు వ్రాసిన కీర్తనలు ఇరువదినాల్గువేలు!! ఇప్పటి రామాయణ సంఖ్య! ఉన్నస్థితికిని ఊహకును ఎంతదూరమైన నంతసంతోషమే మేమో మనకు! అని యట్లుండె. పదములకుఁ గల పాఠాంతరములు పద్యములకే రూపాంతరములుగా భావించుటచేత ఇప్పటి వేమన పద్యముల సంఖ్య యింతయైనది. అట్టివి త్రోసివేసి వ్రాతప్రతులలోని యముద్రిత పద్యములను చేర్చుకొంటిమేనియు మూఁడు వేలకు మించునట్లు కానరాలేదు. వేమన్న నామము అజరామరముగా ఆంధ్రలోకమున నిలుచుటకు ఆయిన్ని పద్యములు చాలునను కొందము.

ఇఁక వీనిలో ప్రక్షిప్తములెన్ని? ఈనిగ్గయమే కష్టతరము; కాని యసాధ్యము గాదు. వేమనను వఱచి వచ్చినది ఆటవెలఁది. ఆ పద్యములలో తొంబది పాళ్ళాతనివే యని శైలీసామ్యమునుబట్టి చెప్పవలసి యున్నది. ఇఁక నిప్పటి ముద్రితప్రతిలోని కందముల సంఖ్య ౬౯౧. (వే. నూ. ర. చూడు) చెన్నపట్టణము ప్రాచ్యలిఖిత పుస్తకశాలలోనివి సుమారు ఏఁబది వ్రాతప్రతులను జూచితినిగాని వానిలో నెంమును ఇన్ని లేవు. ముఖ్యముగా నొక వ్రాతప్రతిలో (ఓ. లై. ౧౧–౬–౨౪) వేమన కంద. ములనే యొత్తి యొకిచో వ్రాయుఁ ప్రయత్నము చేయఁబడినది. అందు ౧౦౨ మాత్రము

కందములుగలవు. అచ్చు ప్రతిలో 3-వర తేటగీతులున్నవి. (వే.నూ.ర.) కానిప్రాఁత ప్రతులలో తేటగీతుల సంఖ్య చాలతక్కువ. బ్రౌనుదొర ప్రకటించిన సుమారు ఏడు వందల పద్యములలో రెండే తేటగీతులు గలవు. అందులో నొకటి నీసగీతము! ప్రాఁత యచ్చుప్రతులలోని యనేక తేటగీతుల మకుటము 'విమలగుణ రాజయోగీంద్ర వేమనార్య' యని యుండును. కాని ప్రాఁతప్రతులలో నీమకుటముతోడి పద్యమే నేను జూచినట్లు జ్ఞాపకములేదు. కావునే కాఁబోలు బందరువారి ప్రతిలోను, దానినే పూర్తిగా ననుసరించిన వావిళ్ళవారి కడపటి ప్రతిలోను, మకుటమును పూర్తిగావఁలి. ఆమోట అతికీయఁబడని ముక్కలన్నీ తేపవేసినారు! వేమన తత్త్వ విచారములను ముఖ్యముగాఁ జెప్పుటకు అప్పుడప్పుడు కందములను గీతములను ఉపయోగించెనని యూహింప వీలున్నది గాని, బలమైనహేతువు లభించువఱకును, ఇప్పటి కందగీతులలో నన్నీ మూలతనివి గావని నేను నమ్ముచున్నాను. ఇది గాక చంపకాది వృత్తములు కొన్ని యితని పేరనున్నవి. పాటల వంటివి కొన్నిగలవు. అందుఁగొన్ని ప్రాఁతప్రతులలోనే యున్నవి. వాని నన్నిటిని వేమనవని నమ్మఁజాలను. ఈక్రింది పద్యములు చూడుఁడు:—

"మతిలలఁ గైలము, పాలవెన్న, శిలలం దెల్లంబుగా లోహ" ము
జ్వల దీపాంతరమందు కజ్జలము, కాష్ఠశ్రేణియందగ్ని భూ
తలఖాతంబున నీరు గర్ణటయుఁ బథ్యంబంచు నూహించి తాఁ
దిలఁపఁ యత్నము పేయకున్నఁ దగునే ధర్మంబు వేమాహ్వయా."
(వేదాంత సిద్ధాంతము. పే. ౧౦౯)

"ఇనుమునఁ జేసిన పైనపు కడ్డి,
ఇంటి వెనుక నట్టాపుల దొడ్డి,
ఆవిటికి మేపిన కుందుఁ గడ్డి, (?)
విప్పఁ దెప్పగా వేమారెడ్డి." (ఓ. లై. ౧౩-ఫ-౧౯)

రెండవను వేమన పేరనే యున్నవి. 'కాని సహృదయుఁడెవ్వఁడుఁగాని రెండును ఒకఁడే ప్రాసినవనలేఁడు. ప్రాసి యుండిన రెండవది వేమన ప్రాసి యుండవచ్చు నేమో. వేమనకైవాడము మొదటి దానియందుఁ శూన్యము. అది భారతళయ్య. రెండవదానియందు కొంచెము వేమన్న వాసన యున్నది. మఱియు,

"ఈ. వాసనలేని పూవు. బుధవర్గములేని పురంబు, చాల వి
శ్వాసములేని భార్య, గుణవంతుఁడు గాని కుమారుఁడున్, సదా
భ్యాసము లేని విద్య, పరిహాసము లేని ప్రసంగ వాక్యమున్,
గ్రాసములేని ప్రాపు కొఱ గాదయ భూమిని వెట్టివేసునా"
(వేదాంత సిద్ధాంతము. పే. ౧౦౭)

ఈ పద్యము 'కొలిగానివి పెన్మ్రుసింగ ధీమణీ' యను మార్పుతో జక్కన వాప్పన 'పెన్మ్రుడు ధీమణి శతకము' లోని దని, శ్రీ॥ వేటూరి ప్రభాకరశాస్త్రులు గారు చాటు పద్యమణిమంజరిలో ప్రకటించిరి. (చా. ప. సే. ౧౧-వ) సుమతిశతకము, వేమన పద్యములు, మొలగు వాని లోనివి గూడ వేమన్న పేరున ప్రకటింప ఒడినవి. ఇట్టివెన్ని కలవో!

వేమన పద్యములందలి ప్రక్షేపములను నిర్ణయించుటలో అంతర్భావములన్ని పద్యగతనానాస్వరూపము ముఖ్యముగా గమనింపవలెనని నా యభిప్రాయము. ఎందు కనగా: వేమనకు విరసము కాని యే భావములను ఇరుకుగాను జేర్చవచ్చును; వేమనయే సహజమైన స్వాచ్ఛంద్యములోనో, సన్ని వేశమున, వర్ణన్ను, అనుభవము మొదలగు వాని భేదము లోనో, తానాడిన వానికి విరుద్ధములైన భావములు తానే యాడవచ్చును. కాని, ప్రకృతి సిద్ధమైన శైలీవిశేషమును అతడు మార్చుకోలేడు; ఇరులనువాదము చేయుటేకు. శైలి కర్తయొక్క ముఖమువంటిది. అంతరంగ మెంత మాటీనను అది మారదు. కారణాంతరములచే గొంతమాటీనను స్వత్వమును పూర్తిగా బోగొట్టుకొనవచ్చును. కావునవే ఒకవస్తువు నొకచోట బొగడి వేరొకచోట దానిని ఖండించినాడున్న మాత్రాన, పైండు పద్యములలో నొకటి యతనిది గాదని నిర్ణయించుట సాహసమని నేను తలచుచున్నాను. మఱి యిప్పుడు వేమన్న పేరనున్న పద్యములన్నియు జదువగా, నందులో విశేషభాగము వేమన్నదనుటలో సందేహముండదు గావున, అందువలన వేమన శైలీస్వరూపము స్పష్టముగా భావము నందేర్పఱుచుకొని తద్విరుద్ధములైనవి యతనివి కావని నిశ్చయించుట సహృదయునకు అసాధ్య కార్యము కానేరదు. అనగా ఆగభావములు పూర్తిగా పగలవలెనని కాదు. అది యసాధ్యము. కాని, ఒక యుద్దేశముతో అధ్యయనములుగల గ్రంథము వ్రాయుక సమయము వచ్చినప్పుడు హృదయమునగ దోచిన భావములన్ను మఱుగు పఱుచుకోలేక బైటగ బెట్టు వేమనవంటి తీటనాలుక వాని కవిత్వము నందు, అతనిశైలీ స్వరూపము నిర్ణయించుటకు అర్థభావములకంటె, ఛందోగతి, యతి విశేషము, పదములకూర్పు మొదలగు బాహిరంగములే యొక్కువ పనికి వచ్చునని నాయనవి. ఈ దృష్టితో చూడగల్గితి మేని. ప్రక్షిప్త పద్యముల సంఖ్యను నికరముగా, చరిత్ర కారుల పటకారులకునిక్కునట్లు, చెప్పచూపలేకున్నను, మూలముగా నైనను తెలియగలదు. ప్రకృత మింతకున్న నెక్కువచేయలేదు. నేడు బహుళాదరము పద్యముల నెల్లనాయికముగ నిట్టి దృష్టితోనే చూచి నిర్ణయింపడ్రయిత్నించుదును.

ఇట్టి మూలపాఠమును గుర్తింపవలసి యున్నది. ఇది వఱకును సామాన్యముగ సవరించినవారు తమకు రుచియైన పాఠమును గ్రహించుట యలవాటైనది. అందఱకును రుచింపని యెడల, అర్థము కాకున్న, స్పష్టముగా దిద్దుటయు వాడుకయై నపని మొదలే విన్నవించితిని గదా. ఇవి యొకటికంటెనింకొకటి యన్యాయమని చెప్పఁబనిలేదు. మనకుచి వేమన్నకుండవలెనని యూహించుట పొరఁబాటు. మన కర్థముకానిదానిని కాలేదని యంగీకరించిన నవమానమని తలంచుట యంతకంటే పొరఁబాటు. ఇది వఱకు వెలుపడిన తెలుఁగు గ్రంథములు శోధించిన వారనేకులు ఈయకష్టపాలైన వారే. ఇట్టి పరిశోధకుల పిలుచని పేరంటమునుండి మూలమును విడఁదీయవలయునన్న వ్రాఁతప్రతులే శరణ్యము. వేమనపద్యములు వ్రాసినవారు ఎక్కువ చదువరులుగారు గావున వారివి కలము పొరఁబాటే కాని కవిత్వపు పొరఁబాటైకున్నయుండవచ్చు. ఈపద్యము వినుఁడు.—

"అ. ఇహమునందు సుఖము ఇంపారకుండిన
పరమునందు నెట్లు పడయ వచ్చు
మొదట లేని చేప తుద నెట్లు కల్గురా, విశ్వ."

ఇందలి 'చేప' పదమును వ్రాఁతగాండ్రు, 'చావ' యని వ్రాసిరి. సామాన్య జనులపద్ధతి ప్రకారము ఇందలిచకారము తాళవ్యముగా నుచ్చరింపఁబడుచుండెను. చదువుకొన్న శోధకుఁడొకఁడు బాలవ్యాకరణ ప్రకారము 'చావ' యని దంత్యముగా దాని నుచ్చరించి యర్థము గాక 'చావు' అని యుండవలెనని తీర్మానించెను. ఒకానొకరు దానికి విచిత్రముగా వ్యాఖ్యానము గూడ చేసిరి! (మా. వేదాంత సిద్ధాంతము. పే. 83) ఇంకఁ గొందఱు చేపయనువ్రాఁతలోని వకారమును తకారముగా చదువుకొని 'చేత' యనుకొనిరి. ఈగందరగోళమేలయని యింకఁగొందఱు, అస్థానమందు 'సుఖము' అని మార్పుచేసిరి. వీనిలో 'చావు'ను మాత్రము వదలి బందరువారు, చేత, చేప, సుఖము మూఁడును దీసికొని మూఁడు వేఱువేఱుపద్యములుగా ముద్రించిరి! (వే. స్తో. పే. 36) విమర్శకులు పరిశోధకులుగా నేర్పడని యవస్థయిది. వ్రాఁతప్రతులను సవిమర్శముగా పరీక్షించితిమేనే యీకష్టము చాలవఱకు నివారణయగును.

ఇఁక అర్థమును గూర్చిన కష్టమునకు వారివారి స్వశక్తితప్ప వేఱుశరణము లేదు. వేమన పద్యములలో కొన్నిటికి వ్యాఖ్యవ్రాసినవారు నేనెఱిఁగినంత వఱకును ఐదుగురు గలరు. వీనిలో (౧) బరంపురమునందలి శ్రీతారక బ్రహ్మానుభవి పూడివెల్లి సాంబశివ రావుగారు 'శ్రుత్యుక్త్యనుభవములతో' రచించిన 'వేమన పద్యరహస్యార్థతాత్పర్య బోధిని.' ఇదిగాక, వీరు, 'వేమన జ్ఞానపంచపద్యరత్నములు' 'హేమతారక విద్య' 'వేమనార్యనివాక్యార్థానుభవశిరోమణి,' 'గగనవిద్య' మొదలగుగ్రంథములు, వేమన

పద్యములకు పీఠికారూపములైనవి, వ్రాసినారు. (అ) శ్రీదత్తాత్రేయ-పరంపరాగత శ్రీజ్ఞానానందయోగి విరచితమైన తత్త్వార్థబోధని.' (3) వావిళ్ళవారు కడపట ముద్రించిన పేరులేని యాంధ్రతాత్పర్యము. (ర) కవుఁ బంగారయ్యగారు రచించిన 'వేమనార్యుని పద్యపదశబ్దార్థము.' (ఱ) బ్రౌనుదొర వ్రాసిపెట్టియుఁ గొంతవఱకు ప్రకటించియునున్న ఆంగ్లేయ పరివర్తనము.

ఇందు మొదటి దానిలో ఒక్కొక్కపద్యముకింద ప్రటలకొలఁది వివరణము గలదు. అనేకశ్లోకములు, స్మృతులు, శ్రుతులు, పురాణములు ఉదాహరింపఁబడినవి. ఈ వ్యాఖ్యాతకు వేమన్న యంత చాలభక్తికలదు: అతని తత్త్వములను తాననుభవ పూర్వకముగా నెఱిఁగినవాఁడని పలుమాఱు తెలుపుచుండును. కాని యొక్కొ తక్కుఁవ మూలమునకును వ్యాఖ్యానమునకును సంబంధము. రెండవది కొంతమేలు. కాని యిం దును మనకుఁ గల సందేహములు తీఱుటయరుదు. అందందు అపపాఠములకు సాహస వ్యాఖ్యానము గలదు. ఈయిరవుయను కొన్ని పద్యములకు మాత్రము టీక వ్రాయఁ బ్రయత్నించినవారు. మూఁడవదియగు వావిళ్ళవారి వ్యాఖ్యలో దొరికిన యన్నిపద్య ములకును అర్థతాత్పర్యములు వ్రాయుప్రయత్నము చేయఁబడినది. అందఱికి నర్థమగు పద్యముల కల్లారు ముద్దగుటీక, సందిగ్ధమైనపద్యము లంత చల్లని రెండుమాటలతో చప్పున జారుకొనుట, ఇందలి విశేషములు. వేమన్న యందలివ్యాసఘట్టముల కెన్నిటికో 'సులభము' 'స్పష్టము' అనుటయే వీరివ్యాఖ్య. * నాలుగవది ఈయన్నిటికంటె వింత యైన ప్రతిభాశక్తిని జూపును. ఒక్క-పదమునకు దీనియందలియర్థముమచ్చుకు: "లంజ. లం-పృథివి జ—పుట్టబడినది, పుష్పం—అనఁగా పుష్పముయందు బుట్టిన లక్ష్మి. యగుటవల్ల తల్లి,"! (చూ. వేమనార్యుని పద్యపద శబ్దార్థము, పే. ౯) ఇంతచాలును. ఐదవదగు బ్రౌను దొరది భాషాంతరీకరణమే కాని టీక కాదు. కాని మూలార్థమెఱుఁ గుటకు నిష్కపటముగాప్రయత్నించిన పుణ్యాత్ముఁడితఁ డొక్కఁడే. ఐనను ఇతని భాషాంతరీకరణము అనేక పద్యములకు భావమెఱుఁగకయే చేయఁబడినది.

ఇట్లు ప్రకృతము మనకు పనికి వచ్చు వ్యాఖ్యయొకటియు లేదు. కావున నెవరి యోగ్యతకొలఁది వారే వేమన పద్యముల కర్థనిర్ణయము చేయవలసియున్నది. నాశక్తి కొలఁది నేనును ప్రయత్నింతును.

---

* ఈముద్రణమున ప్రకాశకులు నాచే నొకచిన్నపీఠిక వ్రాయించి టీక వ్రాసిన వారిపేరు ప్రకటింపకపోవుటచే దీనిని నేనే వ్రాసినానను అపఖ్యాతి నాకుఁ గలిగినది. ఇట్లే శ్రీకట్టమంచి రామలింగారెడ్డిగారు రచించిన 'కవిత్వతత్త్వవిచారము'ను గూడ నేను రచించినట్లు కొందఱి తలఁపు. అయపకీర్తికిఁగాని ఉపకీర్తికిఁగాని నాకర్థత లేదని మాత్రము ఈసందర్భమునఁ బ్రకటింపవలసి యున్నది.

ఈసంచికలోని వేమనపద్యములందనేకములకు మకుటమైన 'విశ్వదాభిరామ' మను పదమునకర్థము విచారింపబడలసియున్నది. దీనికి, విశ్వదాభి, విశ్వదాభి, విశ్వతోభి—యని మఱి మూఁడు పాఠాంతరములు గలవు. కడపటి రెండును వ్రాతప్రతులలో నప్రసిద్ధపముగఁ గాన వచ్చును. 'విశ్వదాభిరామ' యనియే లోఁబడి పోళ్ళు. 'విశ్వతాభి' యనునది దానికి తరువాత తక్కినవానికంటె నెక్కువగాఁ గాన్పించును. (చూ. ఓ. లై. ౧౧-౬-౫౫: ౧౧-౬-౬౪; ౧౩-౧౦-౯.) కాని, 'విశ్వదాభిరామ' యనునదియే మూలపాఠముగా భావించి యనేకవిద్వాంసు లనేకవిధములుగా నర్థము చెప్పిరి. (౧) విశ్వమును ప్రపంచమునం ఇచ్చువాఁడు విశ్వదుఁడు = భగవంతుఁడు: అతనికి అభిరాముఁడు ప్రీతిపాత్రుఁడు—అని యొకరు. (అ) విశ్వమును సమస్తమును, ద—ఇచ్చుటచేత అభిరాముఁడు—అని యింకొకరు. (౩) వేమన్న యుంపుడుకత్తెకు 'విశ్వద' యని నామకరణముచేసి, దాని కభిరాముఁడని వేఱొకరు (ర) విశ్వమును సంహరించువాఁడు విశ్వగుఁడు=శివుఁడు, అతనికి ప్రియుఁడని మఱియొకరు. (చూ. వం.సు. గారి 'వేమన' పే. ౧౯౮) ఇన్నిటికితోడు నాదియు నొక వ్యాఖ్యానముండిన నష్టమేమియనుకొని నేను, అసలీ పాఠమే తప్పని, 'విశ్వతాభిరామ'యను పాఠమునే గ్రహించి 'విశ్వతా—ప్రపంచత్వము=అనఁగా సర్వమును తానైయుండుట-దానిచే నభిరాముఁడు' అను నొక యర్థము వెలుదీసియుంటిని. (చూ. వావిళ్ళవారి ప్రతి పీఠిక. పుట XVIII) శ్రీవంగూరి సుబ్బారావుగారు, 'విశ్వదుఁడు సమస్తము నిచ్చినవాఁడు (అనఁగా త్యజించిన వాఁడని కాఁబోలు) అగుటచే నభిరాముఁడు'అని వాడుకలో నున్న యర్థమే యుచితమనిరి. ఎవరి వాడుకలో నీయర్థమున్నదో యెఱుఁగను. వేమన్న పద్యములు పఠించువారందఱును ఈనాల్గవ పాదము 'తండనానతానా'వంటిదని తలఁచి యూరకున్నవారే కాని, దానియర్థము విచారించినవారరుదు. పోనిండు. నా వ్యాఖ్యానమే నాకిప్పుడనుచితముగాఁ దోఁచినది. ఎందుకనఁగా; అప్పుడు 'తానెసమస్తమును అను అద్వైతానుభవసిద్ధి కలిగిన తరువాతనే యీఁడు పద్యములు వ్రాయ మొదలుపెట్టెనని చెప్పవలసివచ్చును. వేమన స్వచ్ఛందచారిగను సంసారిగాను ఉన్నప్పుడు వ్రాసినవని యూహింపవలసినపద్యము లనేకములు గలవు. ఈవిషయము ముందు స్పష్టమగును. గనుక 'విశ్వతాభిరామ' పాఠమును దానికి నాయర్థమును వదలుకొనవలసియున్నాను. మనలో వ్యాఖ్యానము వస్తుస్థితిని జెప్పుటకుఁ గాక, తమ తమ శక్తిని జూపు వినోదముగా నేర్పడినది గావున ఆ పద్ధతి ప్రకారము దీని కింకొక యర్థముగూడ నిష్టమున్న వారు చెప్పుకొనవచ్చును. విశ్వదుఁడు—ప్రపంచమున నంటఁబడిన ఖండించినవాఁడు, అగుటచే నభిరాముఁడు, అనఁగా అన్ని జాతులను వారి పద్ధతులను జంకులేక ఖండించిన వాఁడగుటచే, అందఱును తమ్మిఁ దిట్టిన

పద్యములను వ్రాసియో మఱుఁగుపఱిచియో యితరులనుదిట్టిన విమాత్రము చెప్పుకొని సంతోషింతురు. కావున నిరసింపవలెకెను అభిరాముఁడే! పత్రికల కేమిలేదు. సహజమైన యర్థము దీని కిదివఱకు లభింపలేదు. ఇఁక ముందు లభించుననెడి నాశయు నాకులేదు. దీని కర్థమే లేదనుకొని యింతటితో నూరకుండుట క్షేమము. ఉన్నంతలో మొదటిది మేలు.

ఇఁక నిందుకు సంబంధించిన అభిరామయ్య కథ కాళ్ళులేనిది. ఈకథ తెలిపెడు పద్యములు బందరు వారి ముద్రణములోఁ గలవు. అవి వేమన స్వకీయచరిత్రముగ వ్రాసినట్లున్నవి. నేను జూచిన యే వ్రాఁతప్రతులందును ఇదివఱకు అభిరామయ్య పేరైన కానరాదు. ప్రాఁతయచ్చుప్రతులలో పీఠికలో నీతని కథ సంగ్రహముగాఁ గలదు. అసలు అభిరామయ్య యను పేరే వింతపేరు. రామయ్యలు గలరు, పట్టాభిరామయ్యలు గలరు; లోకాభిరామయ్యలును ఉండవచ్చును. కాని వట్టి యభిరామయ్య కర్థమేమి? ఒకవేళ పై పేరులలో నేదో యొకటి వాడుకలో నిట్లు సంగ్రహింపఁబడినదనుకొన్నను 'విశ్వదాభిరామ' పదమున కర్థమేమి? విశ్వదుఁడనఁగా విశ్వము నిచ్చినవాఁడు—అనఁగా చేసినవాఁడు—అనఁగా విశ్వకర్మ—అనఁగా అతని కులమునకుఁ జేరిన వాఁడు—ఐన అభిరామయ్య యని యర్థమా! అట్లైన తుదలోని వేమన్న కేమిపని? మఱియు బందరుప్రతి పీఠికలోని వేమన చరిత్రములో అభిరామయ్యకు రామయ్యయను పేరును గలదని చెప్పఁబడినది. అట్లైన మనకింత తలనొప్పి లేకుండ 'విశ్వకర్మ వంశ్య వినర రామ' యనియే వేమన వ్రాయ వచ్చుఁ గా నుండెను గదా!

అభిరామయ్య కథ కల్ల యనుటకు నేనొక సాక్ష్యము గలను. లంబికా శివయోగి యను నాతఁడు, తత్త్వరహస్యము నుపదేశించెదను రేపు రమ్మని కంసాలి యభిరామయ్యకుఁ జెప్పఁగా, దానిని రహస్యముగాఁ బొంచి వినుచుండిన మన వేమన్న, తన వదినెయైన రాణిగారి మూలమున మఱునాఁడు అభిరామయ్య నగరు విడిచి పోలేకుండఁజేసి, తాను యోగివద్దకుఁ బోయి, అతఁడే తనకు ప్రతిగా నన్నుఁ బంపెనని చెప్పి, శివయోగిని వంచించి యతనిచే బీజాక్షర మంత్రోపదేశమును బొందెనఁట. తరువాత తాను సంపాదించినవిద్యవిలువ నెఱిఁగి జ్ఞానియై పశ్చాత్తాపమును బొంది, మొదలు జాగ్రత్తగా అభిరామయ్య కాళ్ళుపట్టుకొని తప్పుక్షమించెదనని బాసచేయించుకొని తరువాత తన యపరాధమును తెలిపెను. అతఁడు పాపము, మొదలే క్షమించినాఁడుగదా. అతని దయకు కృతజ్ఞతను జూపుట ధర్మమే కాని యదే బీజాక్షరోపదేశమును తానే యతనికేల చేయలేదు? పాపము దానికై యాతఁ డెన్నినాళ్ళు అట్టెరాగి శివయోగిసేవచేసెను? పోనిండు; అభిరామయ్యవలె శివయోగి గూడ వంచి

తుండేకదా! తనకు ప్రధాన గురువగు నతని కంతిమాత్రము కృతజ్ఞత చూపవలదా? వేమన పద్యములలో నా పేరేలేదే! మఱియు పైయభిరామయ్య కథలోని యీ పద్యము చూపఁడు.

" తే. దేహశక్తియు లేఁటి దీనుఁడకును
చక్కఁగా బోధ చేసెడి నాథుఁడగును
నికృష్టుని విశ్వకర్మ తానీటు మెఱయు
రామయార్యాఖ్యను విలసిల్లెరహొని వేమ " (—౨౦౭—౨)

వేమన్న 'దేహశక్తి లేని దీనుఁడు గా' నుండెనా? ఱట్టయిన నట్టి కష్టరోగావస్థ మంచులతోఁ దీఱునుగాని బోధలతోఁ దీఱునా? మఱియు రామన్న వేమన్నకు చేసిన బోధయేమి? పాప మతఁడేబోధ బాధలు నెఱుఁగఁడే! తఱిమించుటయే బోధయా? ఈ పద్యములు కృత్రిమములనుట కింతచాలును.

ఈ ప్రతియందుఁగల విశ్వకర్మ వేఱొక యసంఖ్యపద్యములను, 'కంసలికిని మించు కులజాతి లేదయా' యని యన్నిపాఠాంతరములందును అచ్చుప్రతులందును ఉండఁగా 'ఘనజాతి లేదయా' యని తిర్రియూహమును (కల్పన) జూచితిమేని, సంపాదకుల సుస్థిరబుద్ధులు అకుఠాయికోఁతలు వేమన్న చాల తిన్నగుడిని స్పష్టముగా గానవచ్చును. అది యట్లుండఁడే.

పైఁ జెప్పిన పద్యములు పాటలఁ గాక 'వేమనవాక్యము' లనికొంతి కొంత అక్కడొక్కడ పద్యపునడకగల వచనములు కొన్ని యున్నవి. వాక్యమనఁగా పెక్కు చిన్నవాక్యములగుంపు. ఇట్టివి అట్టి వాక్యములున్నవి. ప్రతిదాని తుదను 'విశ్వదాభిరామ' మకుటము గలదు. ఇందలి ముఖ్య విషయములు యోగసాంఖ్యతత్త్వములు. ఇట్టి వచనరచనలు కన్నడమున ఒసవేశ్వరుఁడుపక్రమించెను గోఁబోలు. ఆతనితరువాత కన్నడ శైవులు తెలుఁగు శైవులును, వారివలె తెలుఁగు వైష్ణవులును ఇట్టి వచనములు వ్రాఁతలు వ్రాసిరి. శివయోగిశిష్యుఁడైన వేమన్నయు నట్లే వ్రాసి యుండుట యసంభవముగాదు. కాని యిప్పటివాక్యములు వేమన్న వ్రాసినవని నేను నమ్మఁజాల కున్నాను. వేమనయందుఁగల సంగ్రహశక్తి, భావమును స్పష్టముగా చదరముగా నిర్ధారించివఱ్ఱు చెక్కు యుక్తికించుశక్తి— మొదలగు గుణము లేవియు ఇందుఁ గాన రావు. ఒకటి పిని మీఁదే నిర్ణయింపుఁడు.—

" పూర్ణ సమాధిలో రేచించి పూరించి కుంభించి— పెద్దగాలివలెనే ఒరగుచుండు—యేడుకోట్లవెట్టినాదంబులు గానబడును— మేనుచల్లనిగాలి విసరును—గాలిలోపలనుండును గంధర్వనాదంబు—గానపడువినుబాటలో నుండు (?) ఎంతైన వడుపెఱిగి నాఁకుచుండు "— ఇత్యాది. (చూ. ఘటబోధని. పు. ౪౨).

ఇవి కృత్రిమములనుటకు ఇంకొక సాక్ష్యము గలదు. ౧-౮ వాక్యముం దీపద్య గంధి వాక్యముం జూడుఁడు.

“ఆది మూలమంచు అంబికా శివయోగి-మూలగురుఁడు వాఁడు ముక్తిఁజూపె” వేమనకు గురువని చెప్పఁబడినవాఁడు లంబికాశివయోగి గాని అంబికా శివయోగి గాఁడు. అట్టి శివయోగులున్నారుగాని అంబికాశివయోగులను నే నెఱుఁగను. ఇందలి పద్యపు నడకకు సహజమైన యతినిబట్టి అంబికాశివయోగి యనియే వ్రాసినవాని యభిప్రాయమనుటలో సందేహము లేదు గదా. లంబికాశివయోగి పదమునర్థము ముందు విన్నవింతును. తెనుఁగు వ్రాఁతలోని అకారలకారములకుఁ గల సామీప్యమే యీ భ్రాంతికిఁ గారణము. కాఁబట్టి పైరెండు శబ్దములకుఁ గల యర్థభేద మెఱుఁగనివాఁడు, యోగశాస్త్రశబ్దముల నెవరివలననో విన్నవాఁడు, అనుభవము లేనివాఁడు- ఎవఁడో పైవాక్యములను వ్రాసి వేమన తల కంటఁగట్టినాఁడని సందేహించుటలో తప్పు లేదు.

ఇట్లే బందరువారి ముద్రణములోను కొన్ని వచనములు గలవు. అవియును అందందు పద్యపునడక గలిగి తుదలో వేమ శబ్దముతో ముగియును. వేమన్నవి కావని సందేహింపవలసిన వానిలో నివియును జేరనవి.

పై చర్చవలన వేమనపద్యములను శ్రద్ధతోఁ జదువువారికిఁ గలుగు చిక్కులు కొంతవఱకు స్పష్టమగును. సరియైన విమర్శముతోఁ జేసినముద్రణము ఒకటైనను ఈనాఁటికి వెలువడలేదు. వేమన్న పద్యము లిట్లున్న మేలని తలఁచిన వారేకాని, యిట్లుండ నుండవచ్చునని విమర్శించిన వారు లేరు. అర్థము తెలియనివారు, అర్థములేని సంప్రదాయములకుఁ జేరినవారు, అనర్థకరమగు అభిమానము గలవారు, ఈపద్యములను తలయొక దిక్కుగా నీడ్చి చెఱచినారు. ఇతరుల భావములును రచనలును మనకెంత యసహ్యముగానున్నను వానిని దిద్దునధికారము మనకు లేదని తలఁచుట మనవారసేకు లింకను నేర్వవలెను. కావున నే, అందందు కొన్ని యనావశ్యకమైన సవరణలున్నను, చిన్నవైనను, ఇప్పటికిని బ్రౌను దొర ముద్రణమే సర్వోత్తమమని చెప్పుటకు సిగ్గగుచున్నది. అతఁడు మనకుఁ జేసిన మహోపకారమును నే నరగంట మాఱుమన్నానని తలఁపకుఁడు. చెన్నపట్టణములోని ప్రాచ్యపుస్తకశాలలోని వ్రాఁత ప్రతుల నొకమాఱైనను చూచినవారికి తప్ప లెక్కలేనవారి కామహనీయుని యష్ట తెలియదు. కాని యతఁడు దోసిళ్ల నింపఁ జెట్టినను, పట్టిన గంతిముంచి వస్తువైనను, ఆడ బొచ్చవే. అతని యౌదార్యమున కతనని పొగడుదము. కాని మనదారిద్ర్యమునకు సిగ్గుపడవలదా? ఇంతవఱకు లెండికి

ఉపోద్ఘాతము

దండుగ తెలుగు వారు నుడి వేయునవంటి వాని విషయమైకూడ ౧ంకను తెల్లదొరగారి తిరిపెమునకే యొడిఁగట్టవలసెనందు కేడ్వవలదా? ఆంధ్రమహాపురుషులందరితోడ వేమన్నకును యూనివర్సిటీ కుర్చీలపై సమానముగాఁ గూర్చుండఁ జోటిచ్చి ధన్యులైన కీర్తులు ఆంధ్రవిశ్వకళా పరిషత్తువారు. వారు ఇంకఁ గొంత యౌదార్యము వహించి, ప్రాఁత ప్రతులను ప్రోగుచేయచ్చు ప్రతులను సేకరించి, సంప్రతించి, సవిమర్శముగా వేమన్న పద్యముల నూతన ముద్రణ మొకటిచేసి పుణ్యము గట్టుకొందురు గాక. సామాన్యులకు ఆకరిద్దతితో ఆ కార్యము సాధ్యము కాదు గావున నా భారము ప్రకృతము వారినే చెందియున్నది.

శ్రీః.

రెండవ యుపన్యాసము

వేమన కాలదేశములు

హిందువుల యన్ని చరిత్రములవలెనే వేమనచరిత్రమునుఁ గూడ నమ్మఁదగిన సాక్ష్యములు లేక పోవుటచే సత్యము తెలుపడుట చాల కష్టముగా నున్నది. ఐనను అందు ముఖ్యములైన కాలదేశములను గూర్చి నేఁడు కొంత చర్చింతును.

ఇంగ్లీషు వారి సహవాసముచే మనము నేర్చుకొన్న విచిత్రవిద్యలలో చరిత్ర రచనయొకటి. చరిత్రములు వ్రాయుట మనపూర్వులు తెలియక పోలేదు. అది మానవ సామాన్యధర్మము. కాని వారన్నఁడును ఇప్పటివారివలె దానినొక ప్రత్యేకముగ విద్యగా, ఒకరిద్దఱు వ్యక్తులకుఁగాక యొక దేశమునకే—జాతికే చేరిన ముఖ్య శాస్త్రముగా, పరిగణించినవారు కారు. పూజ్యమైన వ్యక్తియందు ప్రజలకు గౌరవమును గల్గించుట వారి ముఖ్యసాధ్యము. చరిత్రము దానికి సాధనమంతే. కావున విన్న విషయములు కన్న విషయములు అన్నియునమ్మి, చాలకున్న క్రొత్తగాఁ జేర్చి, సరిపడకున్న దానిని త్రోసివేసి, వారు వ్రాయుచుండిరి. ఇప్పటి మతరీతి వేఱు. పూర్వకాలమున సంస్కృతతర్కశాస్త్రము తక్కినవిద్యలయందెల్ల నెట్లు ప్రవేశించెనో, యట్లే నేఁడును ప్రతివిద్య నేర్చువానికిని ఆవిద్యయొక్క చరిత్ర మత్యావశ్యకముగా నేర్పడినది. చరాచర వస్తువుల కన్నిటికిని, నేఁడు చరిత్రము గలదు. చరిత్రమునకును చరిత్రమెవరైన వ్రాసినారో లేదో యెఱుఁగను గాని వ్రాయవచ్చు ననుటలో సందేహము లేదు.

మనకు చరిత్రమువలనఁ గల్గవలసిన లాభము యథార్థజ్ఞానము. అది మంచిదైనను కాకున్నను, ఇష్టమున్నను లేకున్నను, సరే. కావున నేఁటి చరిత్రకారుని కొకవిషయము సత్యమని స్థాపింప ననేకసాక్ష్యములు కావలయును; అవి పరస్పర విరోధములేక యుండవలయును. అట్లగుటచే సాక్ష్యము దొరికినఁ జాలునని తృప్తిపడక యది నమ్మఁదగినదా కాదా యని మొదలఁ బరీక్షింపవలసి యుండును. కావున నిప్పటి చరిత్రకారుఁడు తానొక న్యాయాధిపతిగా వ్యవహరించుచున్నాఁడు. ప్రతి

సాక్ష్యమును కల్పితమైయుండవచ్చునను నపనమ్మకముతోనే విచారణ కుపక్రమించుచు. ఇట్లగుటచే సందేహమూ చరిత్రకారుల స్వభావమైనది. ప్రాచీనులు తమ్మినిని నమ్మిరి. తమవారు దేనిని నమ్మరు—అనగా ఒలవంతమైన సాక్ష్యము, ఇతర చరిత్రకారులు బలవంతమనిని నమ్మినట్టిది, లేనిది. సాక్ష్యమున్నను లేకున్నను తమ్మినిని నమ్మట యెంత అన్యాయమో, సాక్ష్యము లేనివాని నమ్మినట్టిని నమ్మకపోవుటయు నంతే యన్యాయము. ఫలమేమనగా: ప్రాచీనపురాణములలో వస్తుస్థితిని ముంచి పేయునన్ని విషయములు లభించుమండగా, ఆధునికుల చరిత్రలలో అసలు సత్యమే పూర్ణముగా లభింపక తునకలు తునకలుగా లభించును. వేమనతండ్రినిగయ్యమై వ్రాయవలసివచ్చె ననుకొనుండు; ప్రాచీనులం అవని ఒడ్డు, పొడవు, వేసు, ఊరు, సౌందర్యము, స్థైర్యము మొదలగున వన్నియు వినియో యూహించియో వ్రాసి, మనకొక సర్వాలంకార పూర్ణమైన వ్యక్తిని చేతికందిస్తురు. ఆధునికులు ఉన్నదను, టకు సాక్షి లేకపోవుట లేదనుకొనుటయే మంచిదిగాన, వేమన్నకు తండ్రియే లేడని యందురుగాని, తండ్రిలేని కుమారుడు సృష్టిలో లేకపోవుటచే, ఒకవేళ నుండినను అతని విచారము మనకేమియు తెలియదని చెప్పి, తండ్రియను నొక పదార్థమును మాత్రము నామరూపాదు లొక్కటియు లేక మనతలపునకు దెస్తురు.

మటియు నమ్మవలసిన సందర్భము లందును ఇరువురినమ్మకములందు చాల భేదము గలదు. ప్రాచీనులలో నమ్మకమునకు అనుభవప్రమాణము గాని యనుమాన ప్రమాణము గాని పనిలేదు. వేమన చేనిలోపండిన ఫుచ్చకాయలను పాపరకాయలును రాసులుగా బోసి, వానినొకి మాటు చేతితో తాకిన మాత్రమున బంగారుముద్దలుగా జేసి యన్న గారికి ఇనామిచ్చినాడని వారు సందేహము లేక నమ్మి వ్రాయుము• (చూ—వే—సూ—ర—పీఠిక. పు. 16) ఇట్టి దానిని ప్రత్యక్షముగా జూచుట యట్లుండె నిండు. 'ఈ సామర్థ్యము గలవాడు, చేనుమన్ని, విత్తి, కోసి, కూలియిచ్చి—ఇంత యుపకపడనేల! ఇంటిలోని యన్న గారి యినుపపెట్టెనో లేక వెరటి మట్టిగోడనో తాకి బంగారుగా జేయువచ్చునే! ఏమి వెర్రివాడు వేమన్న!' యని యూహింపవలసిన యక్కరయే పురాణములు వ్రాయువారికుండదు. విషయమెంత యసాధ్యమైన వారికంతయొక్కువ నమ్మకము. ఇక చరిత్రకారుని తీరు వేఱు. అతనికి పరపు ప్రమాణము ప్రత్యక్షము. అనుభవబలము లేని యనుమాన ప్రమాణమును అతనికి పనికిరాదు. మటియు తన కాలపు టనేకజనుల ప్రత్యక్షానుభవమేతప్ప తనయొక్కని యనుభవము నకు వచ్చియుండినను తన్ను తానే యతడు నమ్మడు. ఇతరులు నపురనుభయ మతనికి మెండు. బంగారము కృత్రిమమైన వస్తువుగాక, సహజములైన ప్రకృతులలో నొక్కటిగాపున వేఱుపదార్థమేదిగాని బంగారముగా మార్పు వీలులేదని యాధునిక

రసాయన శాస్త్రజ్ఞుల సిద్ధాంతమఁట. కావున తనకుఁ గలియునిది తనతాతకును గలియదు, అను నహంకారశాస్త్ర ప్రథమసూత్రము ప్రకారము, అతఁడు రసవాదవిద్యయే మిథ్యయని సిద్ధాంతముగా నమ్మును. తానొకపోక ప్రత్యేకముగాఁ జూచి నను 'ఇదేదో కనుకట్టువిద్య' యనుకొని త్రోసిపుచ్చును.

పైయిరువురికిని సమానధర్మమొకటి కలదు. అదేదనఁగా అభిమానము. తమ జాతి, మతము, దేశము, భాష మొదలగు వానిపై నిరువురికిని అభిమానము మెండు. పురాణకారుల యభిమానముచే అతిశయోక్తులు ప్రబలినవి: చరిత్రకారుల యభిమానముచే అసత్యములు ముందుకు వచ్చినవి. అతిశయోక్తులును అసత్యములే యైనను అందలంకారమున్నది. ఇందులో తేడంతే. బసవేశ్వరుఁడు ఆంధ్రుఁడనిన సాధించు అసత్యమునకన్న, భీముఁడు బండెడు పనసపండ్లను ఏకాదశి ఫలాహారము చేసెనను అతిశయోక్తిలో సొగసెక్కువగదా. పురాణముల వారు, తమజాతియే సృష్టికర్త తలమోఁది తుది వెండ్రుకనుండి పుట్టినదని, తమ మతమే భగవంతుఁడుపదేశించిన మోక్షమార్గమని, తమదేశమందలి పీఠములమన్న గూడ పుణ్యభూమి యని, తమ భాషయే దేవభాషయని: ఇతరజాతిని స్పృశింపరాదని, ఇతరమతము నరకహేతువని, ఇతరదేశమున కాలుపెట్టినఁ గత్తిరించు కొనవలెనని, యితరభాషలాడిన నాలుకను దర్భతోఁ గాల్పవలయునని, వ్రాసుకొనిరి. చరిత్రకారులు, తమజాతియే సర్వగుణముల కాకరమైన యార్యజాతి: తమమతమే సర్వమతసారము; తమదేశమే వీరశూరవిక్రమాదిత్యుల జన్మభూమి; తమభాషయే ముద్దుపలుకుల మురిపెములమూట, యని వ్రాయుచు, ఇతరులను తిరస్కరించుచు విధలేక ప్రపంచమున వారిప్రతుకు నోర్చి యుందురు! కన్నడము వారికి కవిత్వమును వ్యాకరణమున్న, ఛందస్సును-ఇంతయేల? అ ఆ ఇ ఈ లనే నేర్పిన యుపాధ్యాయు లాంధ్రులనియు, అరవము 'వినుటకు శ్రుతి కటువుగ నుండు బొమ్మరాళ్ళతండ్రి' అనియు మనవారు వ్రాసికొన్నారు. (మా-వం-సు-గారి ఆంధ్రవాఙ్మయ చరిత్రము. పీఠిక XXXIV: పే. 120) అరవ పందును కన్నడపుందును మళయాళమునందునగల [illegible]రము తెలుగునఁగూడ నెన్నఁడో యుండెనని యెవరైనఁ జెప్పిన నెపగ్రుద్దుకొనువారు మనలో నున్నారు. ఇదిగాక ఆంధ్రులలోనే బ్రాహ్మణాబ్రాహ్మణులరగడ, సర్కారు దత్తమండలముల వివాదము, నియోగిపైదిక భేదము-మొదలగు పాక్షికవ్యవహారములచేత నెన్ని యసత్యములు 'అన్యాయసిద్ధాంతములు పైలుదేఱియున్నవో మీరెఱుఁగుదురు. నన్నయకవిత్వమునం దున్నంతమాధుర్యము తిక్కన కవితయందు లేదని యొకానొక పైదికపండితులు నాతో వాదించిరి! కాని యిటీవల నన్నయ అసలు బ్రాహ్మణుఁడే కాదు క్షత్రియుఁడని యొక వాదము పైలుదేఱియున్నట్లు జ్ఞాపకము!

నన్నయ బ్రాహ్మణుఁడైన నేమి క్షత్రియుఁడైన నేమి మన కేమిలాభమని తలఁచిన కొందఱు, కాపువారు కాంబోలు, నన్నయకుఁగల యాదికవిత్వకీర్తిని వేమన్న కీయఁదలఁచి వేమన్న నన్నయకన్నఁ బూర్వుఁ డనిరఁట! (వం. సు. గారి వేమన పు. ౪౫) ఇట్లే రామరాజభూషణుఁడు బ్రాహ్మణుఁడే కాని శూద్రుఁడు కాఁడను వాద మొకటి గూఁడ నాచెవిని బడినది.

తమ యభిమానపు వాదమున కనుకూలమగు పూరిపుడకనైనను బ్రహ్మాస్త్రముగా భావించుట, విరుద్ధములైన సాక్ష్యముల నన్నిటిని సందేహించి తిరస్కరించుట, యేదైనను నూతనసిద్ధాంతమును తప్పక బైటికిఁ దీయవలయునను సంకల్పము——ఇవి యాధునిక చరిత్రకారులలో ననేకుల మనస్తత్త్వములు. కాళిదాసు తనగ్రంథములలో నందందు 'గుప్త' పదము వాడుటచేత నతఁడు గుప్తరాజుల కాలమువాఁడని సుప్రసిద్ధచరిత్రకారులగు 'కీతు' గారు వాదించిరి! (See the Journal of Royal Asiatic Society, 1909. P. 438) ఒకానొక యాంధ్రచరిత్రకారులు ద్రోణాచార్యులు కుంభసంభవుఁడనుట కర్థము అతఁడు కుమ్మరివాఁడై యుండునని తలఁచిరఁట! అంతదూర మెందుకు? పేరు సర్వుఁడిబట్టి అతఁడు దోణినడుపు జెస్తవాఁడనియు, ధర్మరాజు కొమ్మరి వాఁడనియుఁగూడ జెప్పవచ్చును గదా!

ఇట్లు మనచరిత్రములు విచిత్రసిద్ధాంతముల కాకరములై యుండుటకు ముఖ్యకారణము మనలో చరిత్రరచనకు పనికివచ్చు బహిరంగ సాధనము లెక్కువగా లేకుండుటయే. ఉన్నవి యతిశయోక్తిమయములైన పురాణములు. ఇక అంతరంగ సాధనములు అనుమానమునకు పనికివచ్చునే కాని, దృఢమైన సాక్ష్యమును సమకూర్చునవి యేగ్రంథములందును ఉండవు. తమ చరిత్రమును ముందువ్రాయువారికి పనికి రావలయునను నుద్దేశముగలవారు తప్ప, తక్కిన యెవరును స్వకీయ చరిత్రవిషయములకు తమ గ్రంథములలో నవకాశమియ్యరు. అవి ఆకస్మికముగా నందు రావలసినవి.

ఇట్టి యిరువురినడుమ పురాణమును చరిత్రమును దేనిని వ్రాయనేర్వని నావంటి వానికి వేమనజీవితమును దెలిసికొనవలెనన్నప్పుడు కలుగుకష్టము చెప్పి తీఱదు. ఐనను ఈ రెంటిని యథాశక్తి పరీక్షించి ప్రకృత ముపయోగించుకొనవలసి యున్నది.

వేమనసూక్తిరత్నాకరమున పీఠికలోని వేమన చరిత్రమనుపురాణమున ఈక్రింది విషయములు గలవు: క్రీస్తుశకము ౧౩౨౫ నుండి ౧౪౨౪ వఱకును నూఱేండ్లు సరిగా కొండవీటిలో రాజ్యము చేసిన రెడ్డిరాజులలో కడపటివాఁడగు రాచవేమారెడ్డికి మన వేమన తమ్ముఁడు. కొమరుగిరి వేమారెడ్డి కొడుకు. తల్లి మల్లమ్మ. అన్నభార్య తల్లి

కంటిని నరసాంబ. వేమన చిన్ననాటినుండి వేశ్యలలోఁ జిక్కియుండి బొక్కసమంతయు దానికి దోచిపెట్టుచుండఁగా, కడినె నరసమ్మ యుక్తితో నాతనికి వానిపై రోతఁబుట్టించునట్లు చేసెను. నగరికంసాలి అభిరామయ్య. ఆతఁడు లంబికా శివయోగియను వానిని తత్త్వోపదేశార్థము రహస్యముగా సేవించుచుండెను. ఒకనాఁడాయోగి అభిరామయ్యతో రేపుపయమువచ్చి యుపదేశముపొందుమనిచెప్పఁగా దానిని పొంచివిన్న వేమన్న, మఱునాఁడు అభిరామయ్యను బలవంతముగా నగరియందే నిలుచునట్లుచేసి, తాను పోయి యోగితో 'అభిరామయ్య తానురాలేక నన్ను పంపినాఁడు' అని చెప్పఁగా 'వాఁడునిర్భాగ్యుఁడు, నీవేరా?' యని యతఁడితనికే యుపదేశముచేసి యెందో పోయెను. జ్ఞానియై వేమన్న యభిరామయ్య క్షమాపణ వేఁడి, విరక్తుఁడై, దేశదేశములుఁ దిరిగి పద్యరూపముగ తత్త్వోపదేశము ప్రజలకుఁజేయుచు, తుదకు 'కటారుపల్లి' లో సమాధి విష్ణుఁడయ్యెను.

ఇందు చరిత్రమునకు ముఖ్యవిషయములగు వంశము, కాలము, దేశము, పేర్కొనఁబడినవి: కోమటి రెడ్డిరాజులవంశీయుఁడు; 17-వ శతాబ్దమున నున్నవాఁడు; కొండవీటిలోఁబుట్టి పెరిగి కటారుపల్లిలో ముక్తుఁడైనవాఁడు. దీనిని వ్రాసినవారు ఇది 'నిక్కపు చరిత్ర' యనుచున్నారు కాని యేయాధారములచేత నిది నిక్కమను కొనిరో తెలియదు. మఱియు పైవంశవృక్షమును సుగృహీతనామములగు కీ॥ శే॥ కొమ్మాజీ లక్ష్మణరావుగారు అసత్యమని ఖండించిరి. వేమన్న తండ్రియనఁబడు కొమరగిరికి సంతానమే లేదఁట. కావున నతని "లేరువాత నతని దాయాదియగు కోమటి వేమారెడ్డి రాజ్యము చేసినవాఁడు. కొమరగిరిరెడ్డికి కొడుకనఁబడు రాచవేమారెడ్డి ఈకోమటివేమారెడ్డి కొడుకఁట! వేమనయోగి కిం దేసంబంధమును ఉన్నట్లు కానరాదఁట."*

శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు కుమారగిరికి కుమారుఁడున్నట్లు శాసనాదుల బలన తెలియవచ్చుచున్నది యనిరి† కాని యతఁడు రాజ్యమునకు రాలేదు. ఈ రాజ్యమునకు రాని కుమారుఁడే బైరాగులసాంగత్యమునఁబడి పోయిన మన వేమన్నయై యుండునా యను సందేహము గలుగును. కాని 'వేమన వాక్యము' లనఁబడు వానిలో వేమన తండ్రి‡ 'రెడ్డన్న' యని చెప్పఁబడినది. ఇట్లు బండరుప్రతిలోని వేమోక్త వచనమంసును గలదు. (3౯0) కుమారగిరివంటి ప్రభువును రెడ్డన్నయను

---

* చూ. వం. సు. గారి వేమన, పుట ౫౫.

† ఆంధ్రుల చరిత్రము. భా. 3. పు. ౧౯౭.

‡ చు. ఘటబోధని. ప్ర. ౪౨.

సామాన్య నామముండునని యూహించుట యసాధ్యము. మఱియు ‘వేదాంత సిద్ధాంతము’ పీఠికలో కొమరగిరికి కొడుకులిద్దఱనియు వారిలో రాచవేమారెడ్డియే మన వేమన్న యనియు వ్రాయఁబడినది. కాని రాచవేమారెడ్డి నాలుగేండ్లు రాజ్యమేలెననియు ఇతడు లోకనింద్యకలుగా తన భృత్యునిచేతనే చంపఁబడియె ననియు ‘కొండవీటి దండకవిలె’ లోఁగలదు. కాఁబట్టి ప్రకృతస్థితిలో కొండవీటి రెడ్డిరాజులకును వేమన్నకును సంబంధము గలదని యూహించుట దుష్కరము.

మఱియు అంతరంగసాక్ష్యములచేత నీ యంశము దృఢమగును. వేమన ప్రబంధకవులవలె తానుండు ప్రపంచమును దాటి వ్రాసినవాఁడు కాఁడు. అతని పద్యములందెల్ల స్వానుభవమును కవితాధర్మము తాండవమాడు చుండును. ఇతఁడు రాజన్య శ్రీమంతుఁడై నడియౌవనమువఱకును రాచనగరియందే పెరిగినవాఁడై యుండిన, పెద్దన్న, కృష్ణదేవరాయలు మొదలగువారి కవిత్వమునకుఁ గావలసిన సంపత్సమృద్ధివాసన యుండదంతయు గానరాక పోవునా? వానియందభిమానము లేనన్నను ఖండించుటకైన పనికి రావా? మఱియు వేమన్న ‘కుక్కయుల్లి సాధ్వి కుండలు నాకుట’ చూచినాఁడా! (౩–౨–౨౪) ‘పండినచేనిలోని పల్లెకు గాయులు’ త్రొక్కినాఁడు. (౨౩౦౨) ‘గడ్డివేసినను పోట్లగొడ్డు కొమ్మాడించు’ నని యెఱిఁగినాఁడు. (౧౭౪౪) ‘పచ్చికుండలో నీళ్ళు పట్టిన నిలువ’ వని కనుగొన్నాఁడు. (౧౩౪౭) ‘కుండ చిల్లిపడిన గుడ్డదోఁపగవచ్చు’ ననుసంసారపు నాజూకును నేర్చుకొన్నాఁడు. (౧౧౩౨) ‘కడుపునిండ తవుడు గంపలోఁబెట్టక, చన్నుముట్టనీదు కొన్నబఱ్ఱె’ యను మహాసందేహనమర్మమును గనుగొన్నాఁడు. (౫౭౧) ఇట్టి యనుభవములు రాజవంశీయులకు, అందును రాచరికపు జవాబుదారీ లేక యూరక తిని తిరుగుచుండిన యువరాజులకు కలుగునా? మఱియు వేమన,

“ఆ. ఎంతసేవఁజేసి యేపాటుపడినను
రాచపూఁక నమ్మరాదు రన్న!
పాము తోడి పొందు పదివేలకైనను, విశ్వ.” (౬౩౭)

అని చెప్పినవాఁడు. ఇంతియైన ‘రాచకొడుకు గాకున్నను దూరబంధువై, బీదవాఁడై మైసూరుదేశమందలి కొందఱు ‘అరసు’ లవలె నేల యుండరాదు?’ అని తలఁచువారుండిరేని నాకాక్షేపణలేదు; వారికి ఫలమునులేదు.

ఇట్లితఁడు రెడ్డిరాజుల వంశమువాఁడై యుండఁడని సందేహముగలిగిన వెంటనే, వారు రాజ్యము చేసిన ౧౪–౧౫ శతాబ్దములలో నున్నవాఁడను కాలమును నిరాధారమగుచున్నది.

---

* చూ. ఆం. చ. భా. ౩. పు. ౧౯౩.

ఇఁక కొండవీటిలో పుట్టి పెరిగినాఁడనుటకు వేమన పద్యములలో నొకయాధారమున్నది.

"ఆ. కూచికొండవీడు గనికి పశ్చిమ వీధి
మూగచింతపల్లె మొనటి యిల్లు
ఎడ్డెరెడ్డికులమదేమని తెల్పుదు విశ్వ...(౫౬౮)

కాని దీని యర్థము సందిగ్ధము. కొండవీటి పశ్చిమ వీధిలో నూనికికిని మూగచింతపల్లె మొనటి యింటికిని సంబంధమేమి? దీనికంతరార్థమేమో కలదట. పాఠాంతరములకును కొదువ లేదు. అవి యట్లుండనిండు. కొండవీటివద్ద మూగచింతలపల్లె కలదట. కడప గ్రామములో కూడ నొక మూగచింతపల్లె కలదనియు నందలి వారొక బయలుచూపి యిదే వేమన్న పుష్పకాయలు పండించిన చేనని చూపెదరనియుం జెప్పంగావిన్నాను. కొండవీటిలోం బుట్టి కొన్నాళ్ళుండి, తరువాత ఆ రంటిలో నెవరో యొక పల్లెలో మొనటి యింట వసించినాఁడనుకొనవచ్చు. పాఠాంతర మొకటి పైపద్యమును బెంపొందవలె నని యేకొంటిమేని, ఇతఁడు కొండవీటిలోఁ బుట్టినాఁడు కాఁడని సాధు ప్రమాణము లభించువఱకును మనమితఁడందు బుట్టినవాఁడే యని నమ్మవలయు గాక. ఈనమ్మకమునకు తోడు కర్నూలుజిల్లా క్రిష్టిపాడువాఁడనియు, గుంటూరికిఁ జేరిన 'ఇనుకొండ' వాఁడనియు, కడపమండలపు 'చిట్టివేలు' వాఁడనియును బ్రౌనుదొరవిన్న యుపపురాణములు కనీసము మూఁడున్నవని మనము గమనింపవలసి యున్నది. *

ఇఁక నితఁడు కటార్లపల్లెలో వచ్చి సమాధి యయ్యెనాయను విషయమింకను సందిగ్ధము. ఇదివఱకు వేమన పద్యముల నచ్చువేసిన వారనేకులు ఇతఁడు కదిరి తాలూకా కటార్లపల్లెలో శార్వరి సంవత్సర చైత్రశుక్ల నవమినాడు తన జీవితమును చాలించె ననియే వ్రాసియున్నారు. 'క్యాంబెలు' దొరయును ఇట్లే తలఁచి కటార్లపల్లెకుఁ బోయి చూచి యక్కడి సన్నివేశములు గుట్టలు వాఁగులు మొదలగువానిని విపులముగా వర్ణించి వ్రాసెను. † బ్రౌనుదొరకు కటార్లపల్లె సమాచారమే తెలిసినట్లు తోఁపదు. నేనును ప్రత్యక్షముగా నాయాప్రదేశములను చూచి రావలయునని పోయితిని ‡ క్యాంబెలు దొరకన్న ఘనముగా విపులముగా మీకువర్ణించి చెప్పవలెనను కుతూహలముతో త్రోవలోని తుమ్మచెట్లు, పాపాసుకళ్ళి, రాళ్ళు రప్పలుగూడ కంపలకు గుర్తులు వేసికొంటిని. మొదలు కదిరి దగ్గరనుండు "నల్లచెఱువు' గ్రామము

* See Brown's Verses of Vemana. Preface P. III

† See Mad. Christ. Coll. Mag. March, 1898,

‡ ఈప్రయాణమందు మన్మిత్రులు శ్రీ. అనంతపురపు నారకవి రామచంద్రరావు, బి. ఏ., బి. ఎల్., గారును, కదిరి వసంతాచార్యులుగారు, గడ్డిపల్లి వెంకటశాస్త్రి గారును నాకు చేసిన సాహాయ్యము ఎన్నఁడు మఱువరానిది.

నాఁడును వేమన్నకు సంబంధము గలదని విని యక్కడికిఁబోయి యందలి గుడి దర్శించి యందలి వేమన్న చెక్కడివిగ్రహము మొగమున పట్టెనామములు చూడఁగనే 'శివయోగియైన వేమన్న మొగమున నామాలేమిటిరా' యని సందేహము కలిగినది. కాని యహింసాప్రవృత్తియైన వేమన్నపేర నేఁటట నెమలిపోతుల బలియిచ్చినట్లే యిదియు విచిత్ర కాల పరిణామములలో నొకటైయుండుననుకొని, యక్కడి పూజారి వెన్నయ్యను విచారింపఁగా, నాతఁడొక వేమన్న పురాణమును జెప్పెను. అదంతయును మీకే తెలుపు పెట్టఁగలుగుకోలేను; కాని సిద్ధలేక ముఖ్యాంశములు మాత్రము సూచించుచున్నాను.

వేమన కొండవీటివాఁడు. పేఁడి పాలకొడిది గణ్లవంశమువాఁడు. కనుగోళ్ళ గోత్రము. మొదటిపేరు పుల్లారెడ్డి. రాజైనయన్నతో కలహించి తల్లితో నల్ల చెఱువునకు వచ్చెను. అక్కడ సేద్యముచేసికొనుచు సుఖముగుండఁగా నొకనాఁడు త్రోవలో నతని తలపై పిడుగుపడి నిర్జీవుఁడాయెను. తరువాతి కార్యము జరుప నక్కడివారు ప్రయత్నింపఁగా లక్కి స్వప్నమందొకఁడు కాన్పించి 'ఇఁక నేడునాళ్లు సహింపుఁడు. పిదప నేను లేచెదను' అని చెప్పెనఁట. అట్లే యెనిమిదవదినమున సజీవుఁడై 'ఏమి పుల్లారెడ్డీ! ఎన్నుఏడునాళ్ళు చచ్చి బ్రతికితివి?' అని యక్కడివారడుగఁగా 'నాపేరు పుల్లారెడ్డి కాదురా, వేమన!' యని చెప్పెనఁట. అదిమొదలు మహాత్ముఁడై శిష్యపరివారముతోఁ దూర్పుదేశము తిరిగి యనేక మహత్త్వములను జూపెను. అప్పటి మద్రాసులోని యింగ్లీషుదొరలు ఇతని యద్భుతశక్తికి మెచ్చి చాల గౌరవించిరి. సంచారములో కడపజిల్లా రాజంపేట దగ్గర కోడూరిలో నతని తల్లి అప్పమ్మయు, కుచ్చెళ్లపాడు గ్రామములో భార్య అనలక్ష్మమ్మయు, మరణించిరి. ఇరువురికిని అక్కడకట్టించిన సమాధులిప్పటికి అందుఁ గలవు. తరువాత కటార్లపల్లెకు మరలివచ్చి వేమన సమాధిలో సజీవముగా నుండి మూఁత వేయించుకొనెను. నల్లచెఱువులోని గుడి తరువాత నతనివంశీయులగు జ్ఞాతుల కలహముచే నేర్పడిన ప్రతిబింబము.

ఈకథ విన్నప్పుడే నా సందేహము బలమయ్యెను. పుల్లారెడ్డియని మొదటపేరుండి తరువాత 'వేమన్న' గా ఏలమార్చుకొనవలెను? తల్లి పుస్తకములలోని మల్లమ్మగాక అచ్చమ్మయైనది. ఇంక ప్రసిద్ధమైన భోగమువాండ్ర మాటయే లేదు!

ఈసందేహములలో నే కటార్లపల్లెకు బోయి, విచారింపఁగా నక్కడి ధర్మకర్తయగు వెంకటరామయ్యగారు నాయన 'ఆ వేమన్న యీ వేమన్న కాదండీ. వేఱు' అని చెప్ప నాయాశలు సడలిపోయెను! కారణమేమని యడిగితిని. వారువద్దనున్న తాటాకుల

గ్రంథములో నున్నదని చెప్పెను. దానిని తెప్పించి చూడఁగా నది వంగూరు సుబ్బారావుగారికి ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలో ముద్రింపఁగా నచ్చిన ద్విపద వేమన చరిత్రముగా తేలినది. అందలి యీ క్రింది వాక్యములను నన్నాయుఁడెత్తి చూపెను. సనక సనందనాది మునులు.

'ఇతఁడు శ్రీహరిచేఁ దీర్చఁడు పాపుఁడు,
మున్ను వేమన పేరు మున్యాఁడైనాఁడు
అతఁడే యితఁడని యక్కడ నట్టహాసంబది
మునిత్తాక్షతంబుల సంగ్రామ చేసిన
వేమనాగ్రామీఁద వెదఁ జల్లెను...'

ఈ గ్రంథము చాలకాలపుదే యనుచితిని. ఇది సత్యమైనది గాదు. పురాణములలో పురాణము. గ్రంథము చేసినవాఁడు వ్రాసినవాఁడు చెప్పఁదగిన చిక్కులు లేకపోలేదన్ని. ఇది మన వల్లవారు చదువునప్పుడు చెప్పిన యీలోకవృత్తాంతముల లేవు. అక్కడివారికి పరిశుపవిత్రగ్రంథము గావున దాని నేను తెచ్చుకొని నిదానముగాఁ జూచుటకు వీలు లేకుండెను, ఆంధ్రసాహిత్య పరిషత్తులో నున్నది గావున తెప్పించుకొనవచ్చునను నమ్మికచేతను నందలి విషయములు కొన్నిమాత్రము గుర్తువేసికొంటిని.

శ్రీవైకుంఠములో చెన్నకేశవులును ఆదిలక్ష్మియు వేమన్నను పిలిచి నీవు భూలోకమున నవతరింపుమని చెప్పఁగా అట్లే యతఁడవతరించెను. ఇతని తండ్రి తుంగ వంశపు కేశవుఁడు. తల్లి లక్ష్మమ్మ (అప్పమ్మ) కేశవనారాయణ కాలుకూర్తి తమ్ములు. వీరు మొదట్లో కడప చెన్నకేశవస్వామిభక్తులు. తిరునాళ్ళ కదిరి గుట్టలో నుండు రేపల్లెను వచ్చినట్లు తోఁచును. ఇది యిప్పుడు ప్రొద్దుటూరు తాలూకా పట్టణమనియు, పాతపల్లె పట్టణమనియు వ్యవహరింపఁబడుచున్నది. ఈ వేమన యక్కడనే జన్మించెను. వేమనకు గురువీకి తత్త్వబోధ చేసి కటారుపల్లెలో నుండెను.

ఇంతకన్న నెక్కువవిషయములు గ్రహింపఁబడలేదయ్యెను. గ్రంథము గ్రహింప పాడవఁబడదని మొదలే చెప్పితిని. శ్రీ|| క్రొత్తపల్లె సూర్యారావుగారు నా ప్రార్థన ప్రకారము ఆ ఆంధ్రసాహిత్య పరిషత్తులోని ప్రతిని నాకొఱకై దయయుంచి వ్రాయించి పంపెదరుగాని, మూలప్రతి చాల శిథిలమైయుండుటచే వారికి వృథా ప్రయాసమునిచ్చినది తప్ప నాకేమియు ఫలము లేకయ్యెను. అది యట్లుండె.

నల్లరెడ్డి పెద్దన్న చెప్పిన కథ యంతయు నొక్కటి తప్ప సత్యమని యిక్కడి వారలందరు నమ్ముచున్నారు. ఆ రెడ్డికిని వేమనకుఁ గల సంబంధము. 'నల్లారెడ్డి మొదలగు ప్రాంతీయులందరు ఆ వేమన్న నిజ్జలనేయున్నారు. గావున వారు వేమన్న

పేరనిచ్చు వర్షాశనాదులను సంపాదించుటకును, మర్యాద లనుభవించుటకును, ఈ వేమన్న వంశీయులము మేము, గురువు నొకరి యని యిట్లు కొండవీటి మీద వేసి కొన్నామే కాని వేఱు కాదని కటారుపల్లె వేమన్న వంశీయుఁడగు చెన్నరాయఁడు సంకోచించినను స్పష్టముగాఁ జెప్పెను. ఈ సత్యస్థితి కతనిని మన మభినందింపవలసి యున్నది. మన వేమన్నకు కటారుపల్లె సంబంధమున్నను లేకున్నను కొండవీటి సంబంధము మాత్రము గలదని యిక్కడివారును నమ్మి యున్నారనుట యొక ముఖ్య విషయము.

ఈ వేమన ఆ వేమన కాఁడనుటకు వేఱొక ప్రబలాధార మున్నది. ఆదే తాటాకుల పుస్తకమున నాతని ననుసరించి యితఁడు వ్రాసిన ఆటవెలది పద్యములు నూటికి పైఁబడి కలవు. వానిమకుటము 'బాల చక్ర వేమ భవ్యనామ' యని. ఆగమదు గకుఁడు. అది నాకుఁ దెలియని యనేక రహస్యములలో నొక్కటి. 'పరనరామ' యనియు 'బౌద్ధరామ' యనియు పాఠాంతరములు గలవు. పైపద్యములలోఁ గొన్ని 'విశ్వదాభిరామ' మకుటముతో ఆ వేమన్న పద్యాలతో సంగమించినవి. లేక ఆ వేమన్న పద్యములకే మకుటము మార్చి యిందులోఁ జేర్చినారేమో! ఒకటి రెండుదాహరింతును.

"ఆ. ఆది త్రిమూర్తులు ఆత్మలోనున్నారు
బంధించి తెలిసితే బైటఁబడును
హృదయమందు గురుని వుండ జూడఁగ లేరు, బాల..."

"ఆ. యాత్రఁబోయినవాఁడు యెన్నాళ్ళు తిరిగినా
పారమైన ముక్తిపదవి లేదు.
మనసు నిల్పినవాడు మహనీయ మూర్తిరా, బాల..." *

ఈ రెండవ పద్యము మకుటభేదముతో వేమన సూక్తిరత్నాకర మందున్నది. (3–౨౮౫)

ఈ తుంగ వేమన్న జన్మకాలమును దెలుపు పద్యమొకటి యాపుస్తకమందొకచో వ్రాయబఁడి యున్నది.

"సీ. వలనొప్ప తుంగాన్వవాయ పావన మూర్తి కేశవనామ కుశేశయాక్షు?
రమణిపోలిక శ్రీలరంగమ్మ లక్ష్మాంబకును అగ్రతనయుఁడై కోమరుమిగిలి
ఘనతర రాజయోగ స్ఫూర్తి శార్వరి సంవత్సర చైత్రశుక్లపక్ష నవమి
శాలివాహన శకాబ్దములు వేయునామ్నాల్గొకనూరు వెనను రెండు

---

* ఈతని పద్యము సుమారు ముప్పదివఱకు మచ్చుకు శ్రీ॥ కదిరి వసంతాచార్యులు గారు నాకు వ్రాయించి పంపి నాకృతజ్ఞతకు పాత్రులైరి.

పరగ మిగిలినదినము శ్రీబాలచక్ర, వేమనార్యుఁడుగను 'భవ్యనామసుమర
అదిశ్రీలక్ష్మీనారాయణావతార మైన శ్రీకాళ్ళరాయఁడై యవతరించెనని"

ఇందుచే నితఁడు శా. శ. ౧౭౦-అ వ శార్వరి సంవత్సర (క్రీ. శ. 1750) చైత్రశుక్ల నవమినాఁడు జనించెను. ఇతని తల్లి లక్ష్మమ్మ సిద్ధార్థి సంవత్సర ఫాల్గు బహుళ చతుర్దశి నాఁడు—అనఁగా ఇతని ఇరువదవయేఁటను, భార్య ఆకులలక్ష్మమ్మ (ఆదిలక్ష్మమ్మ) నలసంవత్సర పుష్యశుద్ధ పంచమినాఁడు, ఇతని ౩౬ వ - యేఁటను, ఇతఁడు విభవ సంవత్సర పుష్యశుక్లాష్టమి—అనఁగా తన ౨౯ వ యేఁటను, ఇహలోక యాత్ర ముగించినట్లు ధర్మకర్తల యింట వ్రాతలు గలవు. అనగా ఇతఁడు క్రీ-శ-౧౭౬౯ వ సంవత్సరము వఱకును జీవించి యుండెనని చెప్పవలయును. కాని యీ తేదీలు సరియైనవి కావేమో! ఎందుకనఁగా; ముగ్గురి మ్మతి కు పుష్యమాస మందే జరుగుట యొక వింత. మఱియు నేఁటికి ౨౯ సంవత్సరముల క్రింద చనిపోయిన వానిని చూచిన వారా యూరిలోఁగాని చుట్టుపక్కలఁగాని యొక్కరైన నుండవలదా? అక్కడ డెబ్బది యేండ్లు దాటిన ముసలివారనేకులున్నారు వేమన్న కూఁతురగు ఆచ్చమ్మను తన చిన్నతనమున చూచితిననియు ఆప్పఁడామెకు సుమారు డెబ్బది యేండ్లుండవచ్చుననియు 'షేక్ అలం' అను నొకఁ డొక ముసల్మానుసాహేబు చెప్పెను. అతని కిప్పుడు సుమారు ఎనుబదియేండ్లు. మఱియు నీ వేమన్న గుహలోనే సిద్ధుఁడగుట నిజమేని, గుహలో—అనఁగా ముప్పది యేండ్లైనను గాక మునుపే—యీతని విషయమై విచారణచేసి వ్రాసిన కాంబెల్ దొర, ఇతఁడు సుమారినూటి యేఁబదియేండ్ల క్రింటి వాఁడని వ్రాయుట చిత్రముగదా.* కాని దొరగారు కటారుపల్లెను చూచినారుగాని యక్కడివారి నెవరిని ఎక్కువ విచారించినట్లు తోఁపదు. బ్రౌనుదొరకితఁడు సమకాలమువాఁడే కావున ఁగాబోలు అతనికితని సమాచారమే తెలియదు. అది యట్లుండె. తన్ భార్యల మ్మతికాలమును, ఈ వేమన్న సమాధి కాలమును సందేహించినను అతని జన్మకాలమును సందేహించుటకు కారణమే లేదు.

ఇట్లు కొంచెమేటి వేమన్నయు 1 తుంగ వేమన్నయు వేఱువ్యక్తులైనను అతని మరణ కాలమును ఇతని జనన కాలమును శార్వరిచైత్రశుక్ల నవమినాడే యుండుట వింతలో వింతగదా! ఇది యొకవుర నేకవ్యక్తియను భ్రాంతిచేఁ గలిగిన దనుకొంద మన్న ఈభ్రాంతికిఁదోడు పుట్టినపండుగ తద్దినము నొకటిగాఁజేయు వింతభ్రాంతిని గూడఁగట్టుకోవలసివచ్చును! అట్లైన నీయిగువురిలో నెవరో యొకరు పుట్టినదో

---

* See Mad. Christ. Coll. Mag March, 1898: P. 524

గిట్టినదో శార్వరి సంవత్సర చైత్ర శుక్లనవమి కాకలయును. కొండపీటి వేమన్న పై తేదీలో సిదిపొంది నాడని వ్రాసినవారందఱును నిన్నమొన్న యతని పద్యముల నచ్చువేసి పీఠికలు వ్రాసినవారే కావున, వారికన్న ప్రాచీనమైన తుంగవేమన్న వంశమువారి వ్రాతయే మనకెక్కువ ప్రమాణము గావలసియున్నది. వట్టియు వారిప్పటికి చైత్రశుక్లనవమి యాతని తిరునాళ్ళ నడుపుచున్నారు. కావున పై తేదీ తుంగ వేమన్నదే యనుకొని యాతంటా నింతటితో వగడదించుకొందము! ఇట్లు కట్టకడపట మన వేమన ఆద్యంతశూన్యుడైన సిద్ధమూర్తి యయినాడు.

ఐన మన వేమన్నకు కటారుపల్లెతో సంబంధమేలేదా! ఉన్నదని సాధించవలసియున్నది. కారణ మేమనగా; ఈప్రదేశమం దతడు సంచరించి కొన్నాళ్ళు నిలిచి తనమహత్త్వమును ప్రకటింపక యుండెనేని, తుంగ పుల్లారెడ్డి తాను వేమన్న యని మాఱుపేరు పెట్టుకొని, యతనివలెనే పద్యములు వ్రాసి, యితనియోగసిద్ధాంతములనే యవలంబించుట, ప్రజలతని నతని యవతారమే యని నమ్మి పూజించుట, సంభవింపదనుకొనుమన్నాను. ఆంధ్రదేశమంతయు వేమన్న సంచరించినవాడైనను తక్కిన స్థలములకంటె నిక్కడ కొన్నాళ్ళెక్కువగ నిలిచి యుండడేమి, ఆతని పద్యములను వినుట మాత్రమే కాక యతని యోగసిద్ధులు రసవాదము మొదలగు మహత్త్వములు అందఱు నెఱిగియుండరేని, తుంగపుల్లారెడ్డి 'నాపేర పుల్లారెడ్డి కాదురా, వేమన' యని చెప్పినవెంటనే నమ్మట యట్లుండగా 'వీనికేమి వచ్చెరా నడివయసులో నామకరణము!' అని పరిహసించి యుందురు. ఇదిగాక వేఱొక సాధనము గలదు. వేమనస్తూక్తిరత్నాకరములో నీక్రింది పద్యముగలదు:—

"ఆ. కదలి తూర్పునందు ఘనత శోభిల్లగా
బరగు వర కటార్లపల్లె వెలసి
యచలనిష్ఠగూడ నమరి యుండెదరయా విశ్వ...(౨౨౭)

ఈపద్యము వేమన్నది కాకపోవచ్చును. తుంగవేమన్న శతకమునందును గాన రాలేదు. నేను చూచిన తక్కిన వ్రాతప్రతులలోను లేదు. కాని యచ్చువేసినవాఁడు కృత్రిమముగా తయారుచేసినది మాత్రము గాదు. వానికి 'కదిరి తూర్పునందు' అను పాఠముండవలయునని తెలియదు. 'కదలి' యనియే పాఠమున్నదని చెప్పెమియందురా, తూర్పునందు కటార్లపల్లెయనగా నేయూరికి తూర్పున! ఆంధ్రదేశమునకు కటార్లపల్లె సుమారు దక్షిణపుగునం. అక్కడివారు తెనుగుదేశమును తూర్పుదేశమందురు. కదిరికి కటార్లపల్లె తూర్పున నున్నది. కావున 'కదిరి' గ్రామజ్ఞానములేని వ్రాతకాఁడెవఁడో తిద్ది వ్రాసుకొన్న పాఠమిది. లేక కదిరిపద మర్థముగాక సంపాదకులే తిద్దియుందురు. చెప్పవచ్చిన దేమనగా, పైపద్యము బందరువారి యచ్చుప్రతికంటె ప్రాతది,

అందులో వేమన కటారుపల్లెలో వెలసియున్నట్లు స్పష్టపరుచున్నది. కావున పూర్వ కాలపుంగును దీని నమ్మినవారు కొందఱుండిరనవచ్చును. కాని యతఁడిక్కడనే సమాధియైనాఁడని చెప్పుట కేసాధనమును ఇదివఱకులేదు. వాడుకయైనను గానరాదు. మోదుమిక్కిలి, కడపజిల్లా పామూరు గ్రామమువద్ద కొండగుహలో వేమన కట్ట కడపట ప్రవేశించినాఁడని యక్కడి వేమనమతానుయాయులగు యోగులు కొందఱు చెప్పుకొనుచున్నారని శ్రీ॥ వేటూరి ప్రభాకర శాస్త్రులవారు నాతోఁ జెప్పిరి. ఇది పురాణముల కథ.

ఇఁక వేమన చరిత్రమును చాల పరిశోధించి వ్రాసిన వారిలో ముఖ్యులగు, కీర్తిశేషులైన వంగూరు సుబ్బారావుగారు వేమనవంశమును గూర్చి సందేహముగా వ్రాసిరి. దేశమునుగూర్చి యంతకన్న నెక్కువ నిశ్చయముఁ జేసికొని, మొదలు కొండవీడు, దత్తమండలములు, గోదావరిదేశము — ఈ మూఁడిటియందును వేమన సంచరించి యుండవచ్చుననుకొన్నను, తరువాత, వారికి దక్కిన యన్ని సాక్ష్యముల కంటె 'కుక్కుటేశ్వరుఁడట్టి గోదావరీమనా' యను నొక వాక్యమే ప్రబల ప్రమాణము గాఁ గానవచ్చి 'గోదావరి మండలమున పీఠులలోఁ *బాలువైచిన ఫల్గాకులలోని యాహారమును మృగపక్షులతోఁ గలిసి భుజించువాఁడు' అని నిర్ణయించుకొనిరి! * కాలమునుగూర్చి యింకను ఎక్కువ నిశ్చయముగా నూహచేసిరి. పదునాఱవ శతాబ్దాదియందు కృష్ణదేవరాయల సమకాలికుఁడగు ఎడపాటి ఎల్లాప్రెగ్గడ తన 'వల్లాణ చరిత్రము' నందును, పదునేడవ శతాబ్దమందలి పింగళి యెల్లనార్యుఁడు తన 'లోభ్యచరిత్రము' నందును వేమన్నను బేరొక్కని యుండుటచేత ఇతఁడు గత-వ శతకవందున్న వాఁడని వారి యూహ. కావుననే,

"ఆ. పరఁగరాయని కులబాచని ధనమెల్ల
భటుల పాలు కవుల పాల తలప,
ఒనర హీనజనుని ధనము దాయాదుల
పాలు జార కాంత పాలఁ వేమ" (౨౮-౫-౫) †

ఈను పద్యమును వేమన గత-వ శతాబ్దము తుదలోనున్న రాయని భాస్కరుని గూర్చియే వ్రాసెనని తలఁచిరి. మఱియు,

---

* చూ. కం. సు. వేమన. పు. ౧౭౦.

† ఈప్రతిలో 'రాజకులులు పాతినధనము' అని పాఠముగలదు. కాని భ్రాంతి. ప్రాఁతప్రతులలోను ప్రాఁతప్రతులలోను 'బాచని ధనము' 'బాచన్నధనము' అనియే కలదు. 'బాచున్న' యను పాఠమును గలదు. అదియు పొరఁబాటే. ముందు చూడుము.

"శ్లో॥ నిర్మాయ నూతన ముదాహరణానురూపం
కావ్యం మయాత్ర నిహితం నపరస్య కించిత్
కిం సేవ్యతే సుమనసాం మనసాఽపి గన్ధః
కస్తూరికా జననశక్తిభృతా మృగేణ'
(రసగంగాధరము) *.

యని స్వాభిమానపూర్ణుఁడై చెప్పిన పండితరాయఁడు,

"ఆ॥ ప్రస్తుతంబు వేరె పద్యంబు దనివిన
తెప్ప లెన్నియున్న నొప్పి యుండు...—" (౨౬౩౭)

అను వేమన్న పద్యమునే,

"అవసరపఠితావణీ గుణగణోపహితా వహతి పరమోదకమ్' అన్నట్లు సంస్కృతమున భాషాంతరీకరించుకొనియెనని చెప్పిరి! † ఇంతే కాక,

"క. భవమానుఁడు శరభాంకుఁడు
శివశీలుఁడు వేయుఁగోటి సిద్ధేశ్వరుఁడున్
శివభృత్యుఁడు వటమూలుఁడు
శివమయ చిన్మయుఁడు సోమశేఖరగురుఁడున్' (ఓ.లై.౧-౨-౧-౩౫.)

అను వేమన పద్యములలోని యొకానొక పద్యమున వేమన్నకు గురువుగా జెప్పఁబడిన సోమశేఖరుఁడును, సౌభద్రవిజయమున బమ్మెరపోతన్న తన గురువుగాఁ జెప్పుకొన్న 'ఇవ్వటూరి సోమనిభుఁడును' ఒకరేయని తలఁచి పోతన్న వేమన్నలిరువురును సహాధ్యాయులై యుండవచ్చునని యూహను సాఁగఁదీసిరి!

కాని వీరి యీ కాలనిర్ణయము నెవ్వరును అంగీకరింపలేదు. శ్రీ బండారు తమ్మయ్యగారును శ్రీ ప్రభాకర శాస్త్రులుగారును దీనిని సయుక్తికముగా ఖండించిరి. § పై రాయని భాస్కరుని పద్యమునకు తరువాతనే పెక్కు వ్రాఁతప్రతులలోను అచ్చుప్రతులలోను ఈ క్రిందిపద్యము గలదు.

"ఆ. ప్రాకటముగ నిట్టిలోకములో గంటి
పల్లెముత్తఁడన్నఁ బరఁగు గుణుఁడు,
అన్నదానమునను హరుపూజ చేతను
హరునిలోన ఐక్యమాయె వేమ" (ఓ-లై-౧౩-౩-౩౯)

---

* "ఉదాహరింపఁదగిన వానినెల్ల నేనందు క్రొత్తగా రచించితిని గాని యితరుల పద్యము లించుకయుఁ జేర్పలేదు. కస్తూరిని బుట్టింపఁగల మృగము పువులవాసన మనసునైనఁ దలఁచునా?" అని తా

† వం-సు-వేమన. పు. ౧౨౮.

§ మా-ఆంధ్రపత్రిక, రక్తాక్షి, క్రోధన, అక్షయ సంవత్సరముల సంచికలు.

సుప్రసిద్ధదాతయైన యీ గుంటుపలి ముత్తమంత్రి,

“క. పొందుగ శరజల నిధిహరి
చందనతరు చంద్రసంఖ్య శక వర్షంబుల్
దుందుభినాషాఢంబున
నందముగా వీరముత్తఁ డరిగెన్ దివికిన్”

అను చాటుపద్యము ప్రకారము క్రీ-శ-౧౩౨౩ లో మరణించెను. కావున నీపద్యము వ్రాసిన వేమన ౧౪ శతాబ్దిమధ్యమందలివాఁడగును. అంతకు పూర్వుఁడు కాఁజాలఁడు. పైగుంటుపల్లి ముత్తమంత్రి పద్యము బందరు ప్రతిలో 'లోకహితుఁడును గంటిఁ బల్లెముత్తఁడు' అని ప్రకటింపఁబడి యుంట పొరబాటు. నేనును మొదలు గంటిపల్లె ముత్తఁడనియే తలఁచితిని. కాని, ప్రాచ్యలిఖితపుస్తకశాలలోని రెండు వ్రాఁతప్రతులలో,

“కీర్తైన నందవరీకులలో చాల
గుంటుపల్లి ముత్తన్న గుణగరిష్ఠుఁడు” (ఓ. లై. ౧౩-౯-౨౨, ౧౧-౬-౨౫)

అను పాఠముతో పైపద్యముగలదు. * యతిస్థానమందుండుటచే పద్యము యోగ్యత చెట్టిదెనను, పేరు నిస్సందేహముగదా. కాని వంగూరు సుబ్బారావుగారు వేమన కాలము నిదివఱకే నిర్ణయించుకొన్నారు గావున దానిని మార్చుకొననిచ్చలేక, ఈపద్యము ఏభద్రరాజులో వేమన మకుటమున కతికించిన ప్రక్షిప్తమనుకొని తృప్తి పడిరి! † ప్రక్షిప్తము గాకున్న పసునూరతి శతకమందే వేమనను ఇట్లులు పొగడుట యెట్లు సంభవించునని వారి ప్రశ్న. కాని ప్రత్యుత్తరము లేకపోలేదు. పైయెడపాటి యెఱ్ఱాప్రెగడ మొదలగువారు, పాల్కురికి సోముఁడు, భద్రభూపుఁడు మొదలగు శైవాగ్రేసరులగు కవులనడుమ వేమనయును పేరుఁ జేర్చియున్నారు. § మన వేమన శైవప్రపంచములో పుట్టి పెరిగిన వాఁడే కాని కడకు త్రిమూర్తులను తోసిరాజని శుద్ధాద్వైతిగా మాఱినవాఁడు. 'హరిహరాదులందు నాసవిడిచి' (౩౪౨) న వాఁడు, మాత్రమే కాక,

---

(*) పైప్రతులలో నీ పద్యమునకు మొదలీక్రింది పద్యములు గలవు.

“ స్వర్ణ సింగన్న సంతరించిన ధనము పరగ భూమి పాలు పరుల పాలు
పరగ పెదవేమన్న సంతరించిన ధనము సురభూసురుల పాలు చూడు వేమ”

“ పరగ రాయనిమంత్రిబాచన్న ధనమెల్ల భటకవియాచక పరుల పాలు
పరగ శ్రీనాథుఁడు సంతరించిన ధనము వారజారస్త్రీల పాలు వేమ”

† మా-శతక కవుల చరిత్రము. పు. ౭౯

§ చా-వం-సు-వేమన-పు. ౩౯ నుండి ౭౧ వఱకు.

"ఆ. బ్రహ్మవ్రాత కెవరు పల్కెడు వాఁడును
ఆది విష్ణు సూత్రమడఁచు వాఁడు,
మూఁడు కనులవాని మొనసిసిల్చినవాఁడు,
కానఁబడరు నీవు కాని వేమ" (ఓ-లై-౧౨-౧-30)

అని చెప్పకొన్నవాఁడు. మఱియు ఎఱ్ఱప్రెగ్గడ వంటి విద్వత్కవులు వేమన్నను కవియని పొగడి రనుకొనుట సాహసము. ఇతని కవిత్వమునందు చదువుకొన్న వారికిని గౌరవము నేఁడు కలుగుచున్నది గాని పూర్వకాలపు పండితులకుఁ గలదని నేను నమ్మఁజాలను. వారికి, ముఖ్యముగా ౧౫, ౧౬ వ శతకములందు, కావలసినవి, శ్లేషయమకములు, కల్పనాకవిత్వపు గస్తులు. అట్టివారికి యతిప్రాసభంగములు గలవి, ఛందస్సు దారితప్పినవియగు 'ఉప్పుకప్పురంబు' వంటి చప్పిడి పద్యములు తలకెక్కునా! కావున మన వేమన వారిదృష్టిలో శైవుఁడును గాఁడు; కవియును గాఁడు: వారితనిని బొగడను లేదు. ఇఁక ఆ వేముఁడెవ్వఁడంటిరేని, పండితారాధ్య చరిత్రమున వర్ణింపఁబడిన చేటలవేమయ్యగాని బెలిదేవర వేమనారాధ్యుఁడుగాని కావచ్చుననియు, ఈ రెండవవాఁడు శాపానుగ్రహసమర్థుఁడగు కవియైయుండెననియు * శ్రీ॥ బండారు తమ్మయ్యగారు వ్రాసిరి. వంగూరు సుబ్బరావుగారును ఈ వేమన్నల నెఱుఁగుదురు. † కాని వేమన్న కాలమును గూర్చి తమ వ్రాఁత నిర్ణయము మార్చుకొనఁ దలఁపలేదు!

ఇదిగాక, మన వేమన మహమ్మదీయుల రాజ్యకాలమున హిందువు లనుభవించిన కష్టములు బాగుగా నెఱిఁగినవాఁడు.

"క. పసరపు మాంసముఁ బెట్టియు
మసకల సులతాను ముసల్మానులఁ జేసెన్" (ఓ. లై. ౧౧-౭-౧౫)

"ఆ. రాళ్ళ నమ్మియున్న రాజాధిరాజులు
కూటి కెడలి భువిని గూలిచనిరి;
రాళ్ళ పగులఁ గొట్టి రాక్షస పుత్రులు
మాళ్ళు నూళ్ళు గలిగి మనిరి వేమ" (ఓ. లై. ౨౧-౧-30)

"ఆ. లింగమతములోన దొంగలుగాఁబుట్టి
యొకరినొకరు నిందనొనరఁజేసి
తురకజాతిచేత ధూళియైపోదురు, విశ్వ (ఓ. లై. ౧3-3-3౯)

---

* చూ—ఆంధ్ర పత్రిక, రక్తాక్షి సంచిక.

† చూ-వ-సు-వేమన పే. ౨౧౧.

వేమన ముఖ్యముగా సంచరించిన పశ్చిమాంధ్రదేశములో మహమ్మదీయుల యాస్వాతంత్ర్యము విజయనగర వినాశానంతరమే సంఘటించును. మహమ్మదీయులు ప్రభువులుగా కడపసీమయందున్న కాలమున, అనఁగా ౧౭వ శతాబ్దముయొక్క కడపటిభాగమ్మం దితఁడుండినవాఁడని బ్రౌనుదొర గూడ తలఁచెను. (చూ. ఓ. లై. ౧-౨-౧-౩౭ వ్రాఁతప్రతి పీఠిక) మఱియు నితని కాలమందు మహమ్మదీయుల యుచ్ఛ్రాయస్థితి చాలవఱకు తగ్గియుండెననియు నీక్రింది పద్యముచే నూహింపవచ్చును.

"ఆ. షేకునైదు మొగలు చెలఁగు పఠానులు
తురకల దొరతనము తొలఁగఁజేసి
రాఁగ రాఁగ నిలిచి రైతులై కొలిచిరి, విశ్వ...(౨౭౬౫)

కావుననే,

"ఆ. మక్కఁజూడ నేల మసుదుఁ దూరా నేల
యేకమైన చిత్తమెందుఁ గలదు,
అన్నిటఁ బరిపూర్ణ మల్లా మహమ్మదు, విశ్వ...* (౨౫౭౯)

అని ధైర్యముగా మహమ్మదీయులకును మతబోధచేయ సాహసించినవాఁడనియుఁ జెప్పవచ్చును.

మఱియు వేమన వైష్ణవఖండన చాలతీవ్రముగాఁ జేసినవాఁడు. ఆంధ్రదేశమున వైష్ణవమతము కృష్ణదేవరాయల తరువాతనే కొంత వేళ్ళూనినది. ప్రాచీనమైన శైవమతమును రాజాశ్రయబలముచే నెదుర్కొని జనసామాన్యమును వైష్ణవులనుగాఁజేయఁ బ్రయత్నించినవారు తాతాచార్యుల వంశమువారు. వీరి కాలముననే మాలలు మొదలు రాజులవఱకు నీదేశమున నించుమించుగా సామాన్యజనులు ముక్కాలుమ్మువ్వీసము వైష్ణవులయిరి. తాతాచార్యుల వీఁపుముద్రలమాట మనవారింకను మఱువలేదు. వెంకటపతి రాయల కాలమున వీ రేర్పఱిచిన నామధారిమతము స్థిరమైనది. దాసరులు సాతానిపురుషా కారులు బసివిరాండ్రును వీరివలన నిర్ణయింపఁబడిన మర్యాదల నిప్పటికిని అనుభవించుచున్నారు. వేమన్న కాలమున కీవైష్ణవప్రాబల్యము పరమార్థదృష్టిలేక పరార్థదృష్టిగలిగి కేవలము వేషముక్రిందికి దిగినట్లున్నది. మతము పేర నెన్నియో యకార్యములు చేయుచుండిరి.

---

* ఈపాఠమే వ్రాఁతప్రతులం దెల్లఁ గలదు. మహమ్మదు అల్లా కాఁడని యెఱిఁగిన శోధకులు 'అల్లామహాత్మ్యండు' అని దిద్దిరి. కాని సామాన్య మహమ్మదీయుల పాలికి మహమ్మదే అల్లా. వేమనకింతకన్న నెక్కువ 'ఇస్లాము' మతజ్ఞానము గలుగ నవకాశము లేదు.

"ఆ. ఎండు బెండు పాతపండు సెనగ మాగసముదిని
మాలుపేరు పెట్టి మనువు ద్రావి
వావి వరుసదప్పి వరికి పాలౌదురు, విశ్వ..."

(వేమన జ్ఞానమార్గపద్యములు. ద్వి. భా. ౧౪)

"ఆ. రంగధామమునకు హంగుగా తానేగి
కల్లికంపుసొంపుఁ గల్గియుండు......" (ఓ. లై. ౧౩-౩-౩౯)

బ్రౌను దొర కాలమునఁజునను ఈ దుష్కృత్యములు వైష్ణవులు చేసెదరను భావము అనువర్తించివచ్చినది. పై రెండవ పద్యమునకు టీకలో 'వైష్ణవులు పూజచేయునపుడు కల్లు త్రాగుదురు' అని యతఁడు గుర్తు వ్రాసికొన్నాఁడు! దీని సత్యాసత్యనిర్ణయము ప్రకృతవిషయము గాదు. అన్నిమతములు మొదలు మహోదారాశయములతోనే పైలు దేఱినను, క్రమముగా దానివేఁడి యాఱిన వెంటనే సహజములైన యింద్రియచాపల్యములు ప్రబలించి, మనుష్యులు తమ తప్పులను సమర్థించుకొనుట కామతములనే యుపయోగించి పతితులగుట యన్నిదేశములందును అన్ని కాలములందును గలదు. అట్టి యవస్థకు కొంత కాలమైనను పట్టునుగాన, పదునాఱవశతాబ్దపు మొదట వ్యాప్తికి వచ్చిన వైష్ణవమతమునకు పైదురవస్థ పదునేడవశతాబ్దమందే కలిగియుండవచ్చునని యూహింపవచ్చును. ౧౬౨౩లో మరణించిన ముత్తమంత్రి నెఱిఁగినవాఁడు గావునను, వేమన్న యాశతకమధ్యభాగమునకన్న వెనుకనుండి యుండఁడు.

ఇఁక పదునేడవశతకపుటాదియందే, అనఁగా ముత్తమంత్రి మరణించిన కొన్నాళ్ళలోపుననే వేమన మరణించియుండునని శ్రీ|| ప్రభాకరశాస్త్రులవారి తలఁపు.

"గజపతింట గ్రుడ్డిగవ్వలు చెల్లవా" (౯౧)

"గ్రద్దవంటివాఁడు గజపతిగాదొకో" (వే. జ్ఞా. పద్యములు. ౭౫౦)

అని వేమన దూషించిన గజపతుల ప్రాబల్యము ౧౭-వ శతకపు పూర్వభాగమందే కావునను, సుమారిన్నూఱేండ్ల వయసుగల ప్రాఁతప్రతులు తంజావూరి గ్రంథాలయములో నుండుటచేతను, వేమనను ౧౭-వ శతకపు తుదకీడ్చుట సాధ్యము గాదని వారి వాదము. * కాని బండారు తమ్మయ్యగారు వేమన ౧౭-వ శతకాంతము వఱకును బ్రతికియుండెనని యూహించుచున్నారు. గుంటుపల్లి ముత్తమంత్రి గోలుకొండ నవాబగు మహమ్మదల్లీ పాదుషాయధికారము క్రింద కొండవీటిసీమకు అమీనాగా నియమింపఁబడినవాఁడు కావున, అతని కాలమునందు 'వేకసైదు' అను పద్యము చెప్పనవకాశ ముఁడదనియు, ఈ పద్యమునాఁటికి తురకలవారతనిను నశించిన

* (ఆంధ్ర. సం. సంచిక. క్రోధన)

దనియు వారి వాదము. *బ్రౌనుదొర, శౌనకఁ గొప్పిఁ టు వ్రాఁతప్రతులలో ౧౬-వ శతకపు తుదలోను ౧౭-వ శతకపు టాది యందుగ నున్నాఁడని వ్రాసికొన్నను అచ్చుప్రతి పీఠికలో 'పదునేడవ శతాబ్దపుటాది యందు ఇతఁడు న్నాఁడని చెప్పఁగ' అని తిద్దుకొనెను. †

నాకుఁ జూడఁగా ౧౫-వ శతాబ్దియాదియందు వేమన్న యుండెనని యూహించుట యనుకూలముగాఁ దోఁచుచున్నది. తాటాకుల పుస్తకముల వయస్సు నిష్కర్షించుట కష్టము; గజపతులకథ, ముక్త్యమంత్రి మరణము మొదలగునవి వినియైనను వ్రాయవచ్చును. కాని ౧౭౦౦ లో జనించిన కటార్లపల్లె ఫుల్లారెడ్డి తాను వేమన యపరావతారమని చెప్పుకొనుటకును, ప్రజలు అందును వ్రాఁతలెఱుఁగని వారు, దానిని నమ్ముటకును, వేమన మఱుఁగు పడి చాల సంవత్సరములైయుండిన సాధ్యము గాదు. కావున ఆవేమన్న సమాధికాలమును ఈవేమన్న జనన కాలమును ఎంత సమీపమందున్న నంతమేలు. కాని, వంగూరు సుబ్బరావుగారు వేమనను తపై కిడ్చిరో నేనంత క్రిందికీడ్చుచున్నానేమో యను భయము నాకు లేకపోలేదు. వినను మనచరిత్రములెల్ల చాలవఱకు ఊహాప్రపంచమునకుఁ జేరినవే కాన, ఇన్ని యూహాలజతలో నాదియు నొక యూహాయుండిన నంతేమి బరువు గాఁడనుకొను చున్నాను. ఇంతకన్న దీనికెక్కువ సత్యత్వము నిచ్చుటకు నాకెట్టి కారణము లేదు.

ఇట్లే వేమన యెక్కువగా వసించిన స్థలమునుగూర్చియుఁ గొంత యూహింపవచ్చును. వావిళ్ళవారి ముద్రణపు పీఠికలో ఇతఁడు దత్తమండలముల వాఁడనుట న్యాయ్యమని వ్రాసియుంటిని. దత్తమండలములనఁగా, కదిరి తాలూకా యిప్పుడనంతపురమునకుఁ జేరుటచేత ఈజిల్లాకును కొంత వేమన ప్రసాదము దొరకిన శాస్త్రిమైనదే కాని, యంతకుముందు, అనంతపురము బళ్ళారిజిల్లాలకితని సంబంధము కానరాదు. కావున నితఁడు కడప కర్నూలు జిల్లాలవాఁడని బ్రౌను, కాంబెలు, మొదలగు వారివలె నేనును తలఁచితిని. దానికి నా స్వదేశాభిమానమే కారణమని శ్రీ॥ వం॥ సుబ్బరావు గారు తలఁచిరి. నా స్వదేశాభిమానము సత్యమునే మఱుఁగుపఱుచునంత దట్టముగ ముదిరి బలిసినదని నేనింకను అనుకొనలేను. అసలిట్టి వంటి అవాంతర భాగములందభిమానము కృత్రిమమే కాని సహజము గాదని నామతము. అభిమానము పేరుతో, పిల్లులకు దొరకిన పెసరయుండను పంచిపెట్టవచ్చిన కోఁతివలె, పరిపూర్ణమైన వస్తువును ప్రక్కలు కొఱికి తినుట యిప్పటి నాగరికత దుష్ఫలములలో నొకటి. ఇట్లే చేయుచుండినచో పూర్తిగా అంతే నశించుటకు

---

* (ఆంధ్ర-అక్షయ, సంచిక.)

† (See Brown's Vemana, Preface. III.)

ముగింపుండదు. వేమనయాంధ్రుడని యొజిగి తగిన మర్యాదను స్మారకగ్రంథమేని మన యభిమానమునకుఁ జాలను. అట్లుగాక మాదత్త మండలముల వాఁడని, మా యనంతపురము జిల్లావాఁడని, మా కల్యాణదుర్గము తాల్లూకావాఁడని, మా రాళ్ళపల్లి వాఁడని, అందేను మాయింటనేపుట్టిన వాఁడని, ఊల్లిగడ్డ పొగల నోలుచుచుఁ బోయిన, తుదకు నెవే వేమన్న యనుకొనవలసివచ్చి భూన్యము శేషించును! కావున వేమన దత్తమండలముల వాఁడనిసామాన్యముగ నేనూహించుటకు అక్కడట్టివాఁడుగాఁ గానవచ్చుటయే తప్ప వేఱు కారణమేదియు లేదని విన్నవించుచున్నాను.

అట్లు కానవచ్చుటకు కారణము లిదివఱకే కొన్ని సూచించితిని. ఇదిగాక గండికోట నితఁడు పోరొగ్గాఁడు, [౧౬౭౭] నంది దుర్గమును జూచినాఁడు. [౧౬౮౨] కడపజిల్లా జమ్మలమడుగు తాలూకామడియమను గ్రామములో వేసిన శిష్యుల పీఠము గలదఁట. 'యోగాభ్యాసము వారివృత్తి; ఇట్టి వారీమండలమున నూఱుకుటుంబముల వఱకుఁ గలరు' అని శ్రీ కావ్యతీర్థ జనమంచి శేషాద్రిశర్మగారు నాకు వ్రాసిరి. ఇట్టిమఠము గండికోటలో నొకటి కలదఁట; పాముూరను గ్రామము వద్ద కొండెగువాలో వేమన కడసారి ప్రవేశించినట్లు కలవాడుకను మొదలే పేర్కొనితిని గదా. వేమన దక్షిణదేశమంతయు ఇంచుమించుగా సంచరించినాఁడని తలఁపవలసి యున్నది నిజమే; ఆరవదేశమునఁ గూడ నితఁడు మఠములు స్థాపించినాఁడని వదంతి. ఎంతవఱకు నిజమో చెప్పలేను. తంజావూరి రాచనగరులో వేమన్న చిత్రపటమున్నట్లఁట. కాని దత్తమండలములలో వేమన కున్నంత ప్రచారము తక్కినచోట్లనున్నట్లు కానరాదు. ఇప్పటికిని 'వేమన్న' యనుపేరు గలవారీ దేశమందెందఱో కలరు.

మఱియు వేమన వాడిన ఈక్రింది పదములు చూడుఁడు. మంకు [౩౬౮] తారాడు [౭౯౦] సంబళము [౧౩౯] సొడ్డు [౪౬౯] కళవళము [౯౩౯] కూయు [౧౧౧౬] చాడి [౧౫౦౪] దుడ్డు [వే-జ్ఞా-౧౧౪౩] తాళిక [౭౧౧౪] బిత్తలి [౭౫౫౭] ఇత్యాదులుకన్నడ సీమకు సమీపమగు తెలుఁగు దేశమందే వాడుకలోఁ గలవు. మఱియు అకువక్క [౭౭౦] బైసి [౩౯౬] వలికి [౬౭౩] ఒక్కపొద్దు [౭౯౭] రుద్దు [౧౧౧౬] పీకు [౧౧౭౫] కుళ్ళుపోతు [౧౧౪౭] మొదలగు శబ్దములు నల్లమేలకీవలి వారికి తప్ప అవల వారి కర్థమగు నాయనియే నా సందేహము. వీనికితోడు కుంక (౧౦౩౬) చెంబడి (౪౪౦) ఊఁక [౫౪౯] వంటివి, ఈ దేశమున వాడుక లేని పదములు అపూర్వపముగాఁ గలవు కాని, యివి వేమనవంటి దేశద్రిమ్మరికి వచ్చుట వింతగాదు.

ఇదిగాక వేమన బసివిరాంద్రను పలుమాఱు పేర్కొనియున్నాఁడు. బసవ శబ్దము వృషభశబ్దపు కన్నడము. శివదేవాలయములకు కుఱ్ఱదూడను వదలిపెట్టుట, ఆది

స్వేచ్ఛగా నెరతోటలలో మేసినను సహించి యూరకుందురట. దానిని పూజింతురట. శ్రీస్వామిశైవుల సంప్రదాయము. దానిని వారు బసవులందురు. అట్లే యింటిలో నొక కూతురునకైనను వివాహము చేయక వదలుట కొందఱు వీరశైవులలో నిప్పటికిని గలదు. వారు వ్యభిచారవృత్తిచే జీవింతురు. వారికిని 'బసివి' యను పేరు సమాన ధర్మముచే వచ్చినది. తాతాచార్యులవారి వైష్ణవము రాకమునుపు ఈ దేశమునందును ఆ పద్ధతి యుండి యుండును. దానిని పూర్తిగా త్రోసివేయలేక కాఁబోలు, వైష్ణవ గురువులు, శిష్యులలో బసివిరాండ్రకు ధర్మపత్నులకు బదులుగా తిరుమణి తులసి పూసలనిచ్చి, దాసరిగుంపులో వారిని జేర్చినారు. క్రమముగా బసివిరాండ్రను తయారు చేయుటకుఁ గూడ గురువులవారి యాజ్ఞ కావలసివచ్చినది. ఇట్లు గురువుగారి యనుమతిచే దాసీత్వమును వహించిన వైష్ణవ బసివిరాండ్రు ఈ దేశపు 'నామధారుల' లో నెందఱో కలరు. వీరొక విధముగా పల్లెటూరి వేశ్యలు. ఇక్కడ తప్ప ఇతరాంధ్ర దేశములలో వీరిపేరు వినరాదు. కావున వేమన్న పేర్కొనిన బసివిరాండ్రు శైవులైనను వైష్ణవులైనను వారి పరిచయమతని కీ దేశమందే కలిగి యుండుననుకొనుచున్నాను.

ఇఁక నేయితరస్థలములందుఁగాని వేమన వసించినట్లు ఇంతకంటె ప్రబలములైన సాధనములుండెనేని, యవి నాకు తెలిసిన వెంటనే, అవశ్యముగా మీ యూరికి విచ్చేయుమని వేమన్నను పల్లకీలో మోసి యక్కడికి సాఁగనంపుటకు నేను మొదటి బోయీగా నిలుతును.

వెనుకనే చెప్పవలసిన వేఱొక్క విషయమును మఱచితిని. ఇప్పుడు విన్నవింతును. వేమన్న కాలజ్ఞానము వ్రాసెనఁట! కాలజ్ఞానమనఁగా భూతమును భవిష్యత్తుగాఁ జెప్పుట: జరిగినదానిని జరుగఁబోవునదిగా చెప్పి తన కాలమును తానే వెనుక కీడ్చుకొనుట! పురాణములలోని భవిష్యద్రాజ వర్ణనమిట్టిదే. వ్యాసులే యీ పద్ధతికి ప్రథమాచార్యుఁడు గాఁబోలు. అతఁడు ఇతరపురాణములలో వ్రాసిన చిల్లర భవిష్యత్తులు తృప్తిపడక భవిష్యత్పురాణమని దానికే వేఱుపురాణమును వ్రాసినాఁడు. ఇనఁగా వ్రాయుచున్నాఁడు! దానిలో సృష్టిమొదటినుండి మొన్న ఇంగ్లీషువారు రాజ్యమునకు వచ్చువఱకు భవిష్యత్తు చెప్పి, చిరంజీవిని గదా తక్కినది నిదానముగా వ్రాసికొందమని కాఁబోలు, ప్రకృతము విశ్రాంతి ననుభవించుచున్నాఁడు. కర్ణాటక శైవులలో నిట్టి కాలజ్ఞానములు వ్రాయుట యెక్కువ. బసవేశ్వరుఁడు మొదలగు వారట్టి తలకొకటి వ్రాసినవారే. వేమనవంటివాఁడైన సర్వజ్ఞుని పేర నొకటి గలదు. తెనుఁగులో పోతలూరి వీరబ్రహ్మము మొదలగువారి పేర నిట్టివి గలవు. కావున ఆగుంపునకే చేరిన వేమన్నగూడ నొకటి వ్రాసియుండిన నుండును. వ్రాయకుండినను

శిష్యులలో నెవఁడో వ్యాసమహర్షి గురుసేవ చేయుటకై యతనిపేరు పెట్టి వ్రాసి యుండును. కాని యాగ్రంథము నేఁ జూడలేదు. అందులోనిదే కాఁబోలు నీపద్యము.

"క. నందనసంవత్సరమునఁ
బొందుగ కార్తికశుద్ధ పుష్యమునాఁడే,
వింధ్యాద్రిసేతుబంధన
సంగున నొకవీరుఁడేలు చాటరవేమా." (౨౧౫౧)

ఇది వేమన్న తన్నుఁగూర్చి చెప్పుకొని యుండుననియు, కావున అతఁడా తేదీలో పుట్టియుండవచ్చుననియు, 'ఏలు' ననఁగా మతప్రచారముచే నేలినవాఁడనియు, నొక యూహ. (వం. సు. వేమన. పు ౪౨) ఇట్టిదే మఱియొక పద్యమునుగలదు.

"ఆ. ఒకట రెంటమూఁట యోగీంద్రులను గూడె
ఉదయ పర్వతంబు మొదలు గిరుల
క్రమము మెఱింగి యెల్ల ఘనపట్టణము లెల్ల
వీరుఁ డొక్కఁ డేలు వినర వేమ" (౭౭౭)

ఇక్కడ పద్యమంతయు నష్టము చేసికొనఁగలవారు, ఇక్కడఁ గూడ 'ఏలు' శబ్దమునకు పైయర్థమునే చెప్పి, యిదిగూడ వేమన్న తన్నుఁగూర్చియే చెప్పుకొన్నాఁ డనుకొనవచ్చును. ఇట్టి పద్యములు వేమన్న భవిష్యత్కాల జ్ఞానమునకుఁ గాని, మన భూతకాలజ్ఞానమునకు గాని, పనికిరావు గావున వీనినిగూర్చి చర్చించి ఫలము లేదు.

15 — 18

శ్రీః

మూఁడవ యుపన్యాసము

వేమన సంసార స్థితిగతులు

ఇదివఱకును వేమనవంశము, కాలము, దేశము—వీనినిగూర్చి కొంత వఱకును ఎక్కువ ఫలములేని చర్చ జరిగినది. ఇఁక నతని సంసార స్థితిగతులను గూర్చి యేమైన నెఱుఁగఁగలమా యని చూతము.

ఈవిషయమును గూర్చి చర్చింపఁ దలఁచిన వెంటనే వేమన యింకేదో సన్నివేశమున చెప్పిన యీ క్రింది పద్యము జ్ఞప్తికి వచ్చుచున్నది.—

"ఆ. సతులు సుతులు మాయ, సంసారములు మాయ
ధనము ఘనము మాయ తలఁపు మాయ
తెలియనీదుమాయ దీనిల్లు పాడాయె—విశ్వ...(౩౭౩౮)*

మనకిప్పుడు వేమన సతీసుతులు, సంసారము, సంపాదించిన ధనము, ఘనత, చదివిన చదువు—ఇవన్నియు నిర్ణయించు సాధనములు లేక 'మాయ' గానే కానవచ్చుచున్నవి. ఇట్టిచో లేనివి కల్పించుటకుఁగాని, లేవనుకొని యూరకుండుటకుఁగాని యిష్టములేనప్పుడు, ఉన్న యాధారములనుబట్టి యూహించుటయు కొంత తృప్తిని గలిగించును. ఆయాధారములు వేమన పేరిటి పద్యములలో నతనివే యని నమ్ముటకనుకూలమైనవి. వానిలో నకస్మికముగా చేరిన కొన్ని యంశములను బట్టి పైవిషయములను మనము కొంత నిర్ణయింపవచ్చును.

కాని, కవుల గ్రంథములందలి వ్రాఁతలనుబట్టి వారి చరిత్రమును నిర్ణయింపఁ సాధ్యమా! అట్లైనచో ఆంధ్రవాఙ్మయమందలి కవులెందరికో ఇష్టదేవతా స్వప్నమున వచ్చి గ్రంథకరణమును యాచించె ననవలసి యుండును; ఎందఱికో, యేమియు

* పైపద్యపు మూఁడవపాదము (౨౧౮) పద్యముది. వేమన పద్యములలో పెక్కింటికి దీనిపాదము జేర్చి కలిపించినను అచ్చుగాని అందముగాని చెడదు గావున నట్టి యానుపూర్వ్యము కొంచెము మార్పఁబడినది.

వ్రాయకమునుపే, గ్రంథకర్తలు జాంబూనద డాంబర గ్రహారాములు సంచకారమిచ్చి నారవలసి యుండును: ప్రతి ప్రబంధకవియును మాతులుంగలుంగలవంగములు మొదలగు తలతోఁకలేని మహీరుహమాలికలతో దిద్ది తీర్చిన యారామమందు, మల్లెమొల్ల జాజి సంపెఁగల పొదల నడుమ, గొజ్జఁగి నీటి కాలువలు పూఁదేనియ సోనలు నావరించియున్న చంద్రకాంతశిలావేదికలపై, పుష్పాదుల మెత్తలపైఁ బరుండియు కవితా కాలక్షేపమును జేయుమనో, లేక మధ్యాహ్నపు వంటను మాఁగనము నెఱుఁగని యిల్లాలితో కలహించుటచే విరహమున కోర్వఁజాలక చంద్ర మలయమారుతాదులను దూషించుమనో, ప్రాసంగికముగఁ జెప్పవలసి యుండును! ఇల్లు ఇల్లాలిముక్కెరకొక ముత్యము గట్టలేకున్నను ఇంటముంగిలి వీధుల కళ్ల ముత్యాల ముగ్గులు పెట్టువారు మనకవులు. వారి వ్రాఁతలనుబట్టి వారి సంసారస్థితిగతులను నిర్ణయించుట ప్రమాదము గదా! యని యాక్షేపింపవచ్చును.

నిజమే, కాని వేమన యట్టి కవిగాఁడు. పొట్టపోసికొనుటకు, పరుల పొగడి పరిసు వేకారికాని పరుల ఖండనలకు పోఁచికాని యితఁడు పద్యములు వ్రాయలేదు. స్వానుభవ మితనికవిత్వమునందలి ప్రధానగుణమని మొదలనే విన్నవించితిని. ఇతరాశలకు లోఁబడి పద్యములు వ్రాయువాఁడని,

"ఆ. తోఁట కూటికైనఁ గోఁగలికైనను
తిండికొఱకు ముక్కైన తప్పటికైన
కావ్యములను జెప్పఁగండ్రాల ఘనులైరి—విశ్వ"...(౧౯౭౭)

మని తిరస్కరించి ముఖము ద్రిప్పుకొన్నవాఁడు. కావున ఇట్టివాని వ్రాఁతలను బట్టి యాతని పూర్వోత్తరముల నూహించునప్పుడు మనము మన భావనాశక్తికి స్వేచ్ఛాచార మిచ్చుటకు వీలులేదు.

వేమన కాఁపువాఁడు; కాపులలోను రెడ్డి. అనఁగానే 'వర్ణములో నెన్ని భేదములో రెడ్లలో నన్ని కలవు గావున ఇతఁడే రెడ్డి?' యని చెక్కుతీర్చిన చరిత్రకారుఁడు లేచి ప్రశ్నించును. కాని యాచర్చ నతనికే వదలిపెట్టెదను. ఎందుకనఁగా అంతకన్న నెక్కువ విభాగము వేమనకే అవశ్యకముగఁ దోఁపలేదు. మఱియు తాను 'రెడ్డి' యనుటకంటెనో నెఱుకలో రెండు చోట్లఁదప్ప తక్కిన స్థలములందెల్ల తాను తట్టి 'కాఁపు' నని చెప్పుటయందే యాతని కభిమానమెక్కువ.

"ఆ. కలియుగమున నున్న కాఁపు కులానకు
వేమన తనకీర్తి విస్తరించె..." (౯౯౫)

అని వ్రాసెను మాఁదు చెప్పుకొని సంతోషించెను. తక్కిన యన్ని కులములకంటె నీకాఁపుకులముపై నితని కభిమానము దయయు నెక్కువ గాఁగలదు.

"ఆ. కాపురములు లెంత కష్టమైనను గాని
పాపరాశి కొంత పరసి పోవు
పిదప వెలుగునట్టి పెద్దపులుగాన, విశ్వ..." (౬-౩౦-౧౩-౫-౩౧)

ఈ దేశమునందు మొదటనుండియు ధనధాన్య సంపదగలిగి, శౌర్యౌదార్యములకు ప్రసిద్ధమైన జాతులలో ఈ రెడ్డిరాజులు ముఖ్యమైనవారు. మొదలు స్వతంత్రముగ రాజ్యము చేసి, తరువాత విజయనగర ప్రభువులు మొదలగువారిచేతి క్రింద పాళెయగాండ్రుగాను అధికారులుగాను ఉండి, ప్రధానరాజ్యములు నశించిన పిమ్మట కొందరు కొంతకాలము స్వతంత్రులై వర్తించినవారు. సహజమైన స్వాతంత్ర్యాభిమానము, కాయశక్తి పరంపరగా వచ్చిన రాచరికపు ఠీవి, స్నేహసాహసములు గలవారగుటచేత, వీరందరును జనులు వీరియెడ భయభక్తులు గలిగి వర్తించుట సహజము. దీనికి తోడు స్వదేశాభిమానము, స్వజాతీయాభిమానము మొదలగు ఉదారాశయములను జనింపజేయుటకు చుట్టుపట్లు చరిత్రలెక్కువగా నేర్పియుండలేని భరతఖండమునకు కోరదగినంత యోగ్యత్వము లభించియుండదని యూహింప నసాధ్యము. అట్లుగాక ఉన్నకొలది సమర్థతగలిగి స్వాతంత్ర్యసంస్థాపకులు చాలనివారగుటచేత సామ్రాజ్యమును స్థాపించి ప్రాచీనశక్తిని గోలుపోయినను, తాము చిన్నచిన్నవైనను చిన్నచిన్న రాజ్యములను స్థాపించి తక్కినవారికి సామాన్యముగ లోబడక వర్తించుట సహజమేకదా. మంచి ప్రభువులకు రెంటికిని లక్ష్యము లేక ద్రవ్యము వెచ్చపెట్టుట, అడిగినది లేదనక యిచ్చుట, చేత చిక్కినది న్యాయాన్యాయవిచారములు లేకచేసైన ద్రవ్యము సంపాదించుట, స్తోత్రములో బ్రాహ్మణులలో ప్రాతిపదికలు పేరులు మార్చి చెప్పినను ఆ పొగడ్తలకు సంతోషించి బహుమానములు చేయుట, ప్రాణము నిచ్చినచోట ప్రాణముల నిచ్చుట, కోపమువచ్చినప్పుడు కుత్తుకలు కోయుటలతో నెక్కసక్కెములాడుట—ఇవన్నియు నప్పటికిని వారి రాజగుణములు. పూర్వపు పెద్దలుగాను, వీరపు పలుకుబడిమాటలు, మొగి మోటుపు మానములును ప్రాయికముగ వీరియందుగలవు. వీరిలో ప్రజలు పెద్దవారిని నేటికిని 'ప్రభుగార్లు' అని వ్యవహరింపబడుచున్నారు.

వేమన యిట్టి యుద్దతూరి ప్రభుత్వగుణపురుషుడు కాక, అన్నవస్త్రములకు గొదవ లేక, అప్పుసప్పుల పాలుగాక, ఘనమగు కోపముగలిగి, అప్పుడప్పుడు గొప్పలు సమృద్ధిగానుగల మంచి నెమ్మదియైన సంసారమునందు జన్మించినవాడని యూహింపవలసి యున్నది.

"ఆ. చేయి లేని తండ్రి నీయంగ కసువది
కూలిలేని తండ్రి కొక్కులాడు" ([illegible])

"పన్నులేకపోయి పట్టుల కొనపన్ను" ([illegible])

అని చెప్పగల వారుండుట సహజ మగనే యున్నది. మరియు,

"పెట్టి పోయలేని వట్టి కేటులు భూమిఁ
బుట్టనేమి వాఁడు గిట్టనేమి" (౨౧౯౪)

"సద్గుణముల నింట సంసారమేలరా" (౬౫౦)

"అప్పులేని వాఁడె యధికబలుఁడు" (౨౪౨)

అను మంచి సంసార ధర్మముల నితఁడు బాగుగా నెఱిఁగినవాఁడు. తల్లిదండ్రులు చదువుకొన్న పండితులు గాక పోయినను, చదువుకొన్న పండితులు, పౌరాణికులు, కవులు మొదలగువారి కాశ్రయమిచ్చు స్వభావము గలవారు గావున, వేమన చిన్ననాఁటినుండి తమయింటికి వచ్చి పోవుచుండు చదువరుల, కవుల సహవాసమున సంస్కారమును బొందినవాఁడు. మఱియు నా కాలమున కొంచెమున్న వస్త్రములకుఁగల కాఁపువారందఱును వ్రాఁత చదువుల నేర్చియుండిరనుటలో సందేహములేదు. కాని, రామరాజభూషణాదులవలె అవి కేవల పాండిత్యసంపాదనకై యుపయోగించిన వారరుదు. సిద్ధములైన మతనీతితత్త్వములను దెలిసికొనుటకు వలసినంత దేశభాషాపరిశ్రమము సామాన్యజనుల కావశ్యకముగాఁ దలఁపఁబడుచుండెను. అట్టి తత్త్వములను వ్యాప్తిచేయుట కేర్పడినవే పురాణములు. మొన్న మొన్నటి వఱకును పల్లెటూళ్ళలో ప్రతినిత్యమును కొంతప్రొద్దైనను పురాణములు చదివియో చదివించియో కాలక్షేపము చేయకుండ్రి యుండలేదు. కావున వేమన సామాన్యముగ వ్రాఁత చదువులు చక్కఁగా వచ్చువఱకును, కొన్నాళ్ళు బడిపంతుల బెత్తపుదెబ్బలు తిని, తరువాత భారతము, రామాయణము, బసవపురాణము, శివపురాణము మొదలగు గ్రంథములను పలుమాఱు తండ్రిగారికి చదివి వినిపించి యుండును. పురాణములందలి కథలలో సామాన్యముగ నందఱు నెఱుఁగని కథల నితఁడెఱిఁగినట్లు అనేకపద్యములు తెల్పును. పాదగసమువంటి ప్రతిభాశక్తి కలవాఁడగుటచే, శంకరున మొదలగువారి గ్రంథములు ఊరక యొవరికోఱకో పారాయణము చేయక వాని యర్థమును గ్రహింపుమనఱకు వదలకుండెనని తోఁచుచున్నది.

"ఆ. కబ్బ మొకటి పూని గడగడ చదివిన
లోనియర్థ మెట్లు తానెఱుంగు,
ఎఱుకమాలు చదువు లేటికో తెల్పరా–విశ్వ– (౯–౨౯)

అని యితఁడు తరువాత నెవనికో యుపదేశించెను. ఇంతే కాక తానుగూడ, ఆ గ్రంథకర్తలవలెను, తమ 'ఆస్థానము'నకు, వచ్చిపోవుచుండు కవులవలెను, కవిత్వము చేయవలెనని సంకల్పించుకొని యుండును. మన యదృష్టముచే వేమన్న చదువు పురాణములు దాటి కావ్యశాస్త్రములను పోయినది గాదు గావున, చిక్కులేని,

ధారాళమైన భావము మీఱిన భాష కాని భాషను మీఱిన భావము గాని లేని నిష్కల్మష మైన పురాణ కవితాశయ్యయే యితనిది అన్నచో నగు. కాని తానేమి వ్రాసినను యును యింకను ఏర్పడలేదు. చాలక త్రిప్పటాలు తాఱుమాఱుగా నుండును. అవి యూరకుండనీక యుద్రేకమున్నది. కాని ఛందోవ్యాకరణాలు తెలిసి బలము చేయలేదు. మఱియు పద్యములు వ్రాయుటకు నివి యావశ్యకములను భావమే అతని కప్పటికి—ఎప్పటికిని—దోచియుండదేమో! కావున పట్టుకొనినారు ఇతని వంటి నవయౌవనులు, మనసుకు వచ్చిన విషయమూపై, తమయూహకందిన నడకలో, ఇప్పటికిని కైపదాలు లల్లునట్లు, ఇతడును, అంతకన్న మేలైన విన్యాససంపత్తికగను గలదు గావున, విషయ నిర్బంధము లేక, తెలుగు పద్యములలో నెల్ల చిన్నదియు కొంచెమునను పాటల వలె స్పష్టమైనలయగతి గలదియునగు ‘ఆటవెలది’ లో రచన చేయ మొదలిడి నాడు. ఇతని చిన్నతనపు పద్యములేవియో మన మెఱుగము గాని, యింతధారాళ మైన రచనప్రకృతి దత్తమైన వరప్రసాదమే కావునను, అది యాకస్మికముగా నొక నాడు పొంగిపొరలివచ్చు నీటి బుగ్గవంటిది కాదు గావునను, చిన్ననాట నుండియే యితని కావాడుక కలదని మన మూహింప వలసియున్నది.

దీనికి తోడు ఇతనికి కొంత సంగీత విద్యయందును అభిరుచి లభించినది. కవులకు పండితులకెట్లో అట్లే గాయకులకును ఆ కాలపు రెడ్లు ఆశ్రయభూతులు. కావున తమయూరిలో, జరిగిన పాటకచ్చేరీలలో నెల్ల ఆగానము వహించిన పెద్దరెడ్డిగారి ప్రక్కలో చిన్న వేమారెడ్డియు కూర్చుండి తదేకధ్యానముతో విను చుండె ననుట నిస్సందేహము.

“క. గంగాధరుడే హైరము, సంగీతమె చెవులకింపు...” (౧_౨౩౩)

అందును, “క. విద్యలలోపల నీతియు, వాద్యంబులలోన వీణ” (౩-౧౭౭)

యని నిర్ణయించుకొన్నాడు. సూక్ష్మములైన విన్యాసములు గ్రహింపవలయు నను తీవ్రభావము గలవానికి తప్ప తక్కినవానికి ‘వీణ’ యందభిరుచి కలుగుట యసాధ్యము. సంగీతమందును ఒక్కొక్కరి కొక్కొక్క రాగము రుచించును. కవిచౌడప్ప ‘రాగంబులలో గాంభీర్యము గల రాగము కాంభోజి’ యనెను. భట్టు మూర్తియు ‘కాంభోజిరాగ విపంచికారవసుధాపూరంబు’ అని దానియందే పక్ష పాతము చూపెను. మనకవులలో నింకెవడో ‘సావేరి’ ని అంగీకరించినట్లు జ్ఞప్తి. వేమన్నకు ‘తోడి’ పై అభిమానము. దాని యోగ్యతను గ్రహించుట కందఱికిని శక్తిలేదట; ‘దున్నపోతు వనువు తోడిరాగంబేల’ (౨-౧౪౦) అనుచున్నాడు. ఏమోచాలదను అతృప్తి, జుగుప్స, తనయశక్తిచే గలిగిన దైన్యము, దానికితోడు కార్యసాధనమునందలి పట్టుదల, స్వాతంత్ర్యాసక్తి—ఇత్యాది భావములు మాపుటకు

తోడిరాగము వంటిదిలేదు. వేమనకీ రాగవంశం గలిగిన యభిమానము అతని మనో ధర్మములను స్పష్టముగా సూచించుచున్నది. కాని యింతకంటె నాపిద్యాయుపయు ఇతని కెక్కువ ప్రవేశము గలుగలేదు.

వేమన్నకు శివభక్తి యీ చిన్నతనమందే యలవడి యుండవలెను. తల్లి దండ్రులు తాతాచార్యుల ముద్రకుదప్పిన పూర్వికశైవులై, కేవల వీర శైవమును బోధించు జంగముల యుపదేశములకు పాత్రులై యుండియుందురు. కాని అప్పటికి వీగశైవ ప్రాబల్యము తక్కువయై యుండుటచే, శివకేశవులకు భేదములేదని చెప్పినను సహజముగా శివభక్తి నెక్కువగాం జూపు అద్వైతబ్రాహ్మణ పండితుల సహవాసములో మెలంగినవా రనుకొనెదను. కావునవే వేమన్నకు చిన్ననాండే యిట్టి కేశవ ద్వేష మెక్కువలేని శివభక్తి కుదిరినది. లింగధారిగం గూడ నుండవచ్చును. అప్పటి వీగశైవులు బ్రాహ్మణులు ఏర్పరిచిన దేవాలయములందలి పూజ పునస్కారములు, ఉత్సవములు గ్రామసామాన్యములగు పోతులరాజుల పూజలు-ఇవన్నియు చిన్నతన మందే చూచి, తండ్రిగారితోడ వానిని నిర్వహించుటయందును పూజారులిచ్చు మర్యాదలందును పాల్గొనినాఁడు. ఈపొంగలి పుళిహోరల పూజలందును, బాబా బజంత్రీల మెరవణుల కోలాహలములందును, జంగాల పాదతీర్థములందును. బ్రాహ్మణుల సమారాధనలందును, పూజారుల తలత్రిప్పుల యావేశములందును, ఎనుబోతు గొఱ్ఱెల బలిదానములందును—నిజముగనే మేని సత్యమును సత్ఫలమును గలదా యను శంకయప్పటికే యొక్కఁడనో యొకమూలలో నతని కంకురించి యుండును. కాని వయసుచిన్నది; అనుభవము లేదు; ధైర్యము చాలదు; మీఁదు మిక్కిలి ప్రక్కలో తన్నుదండించు తల్లిదండ్రులున్నారు; బెత్తపుబడిపంతులున్నాఁడు. కావున పై విషయముగా నేసందేహములు గలిగినను 'ఛీ వెధవా, నోరుమూసుకో' అని యదరఁ గొట్టువారే కాని, తీర్చఁగలవారు లేరైరి. కావున నవి యట్లే యడఁగఁ ద్రొక్కిచ్చినవి. మఱియు నితఁడు తల్లి తండ్రి మొదలగు పెద్దలయెడ భక్తి, దయ, మెండుగాఁ గల వాఁడని కానవచ్చుచున్నది.

"అ. తల్లికెదురుకొంట తండ్రికెదురుకొంట
అన్న కెదురుకొంట యరయ మూఁడు
పాతకములటంచు వర్తింపు మెఱుకతో..." (గకార-౨)

"అ. తల్లితండ్రిమీఁద దయలేని పుత్రుండు
పుట్టనేమి వాఁడు గిట్టనేమి?..." (గకార-౩)

కాని, యితనిది అట్టిపుట్టిన సందేహములను చాలనాళ్ళు ఆపఁగించుకొని యుండఁగలహృదయము గాదు. తనచుట్టుప్రక్కలనుండువారి నడవడులలో తప్పులను

పట్టుట, పట్టినవానిని నిర్దాక్షిణ్యముగా వారి మొగముల మందలనే చెప్పవలయు నను ధైర్యము, అధైర్యము నుల్లేకింపజేయు వాగ్మిత్వము, ఇవి యితని స్వభావసిద్ధ గుణములు. కావునే, తానిమో ఘ్న కార్యమును జేయుగలవాడని, చేయవలయు నని, సామాన్యజనులకన్న తనయందు విశేషముండెనని యితడు నమ్మెను. మనుజుడై పుట్టినందుకు 'పుట్టలోని చెదల' వలె నిరర్థకముగా, ఒకపని చేయక, పుట్టి గిట్టరాదను కొన్నాడు.

"ఆ. పుట్టలోన లేని పుట్టిన కీటని
గట్టుమీద మణియు పుట్టునట్లు
కట్టెలోన నగ్ని పుట్టిన విధమున
పుట్టి మెట్టవలెను భువిని వేమ" (అ౫౬౯)

అని దృఢసంకల్పము చిన్న నాటనే యితనికుండి యుండవలెను, ఇట్టి సంకల్పము లనేకులకు గలవు. ముప్పొద్దును మంచమునీదనే పరుండి ముల్లోకముల యాధిపత్యమును సంపాదించు సంకల్పములు చేయువారము మనమందఱమును. దానికిఁ గావలసినశక్తి యుక్తులట్లుండఁగా ముఖ్యమైన పట్టుదలయే యసలనేకుల కుండదు. వేమన్నకు మనస్సునఁ గలిగిన సంకల్పమును నిర్వహించు దార్ఢ్యము మొదటినుండి కలదనవచ్చును.

"ఆ. పట్టి విడువరాదు పడిలక్ష్యములకునై" (అ౩౫౮)

"ఆ. ఊఁపఁబోయి కొంత యూఁగించి విడిచిన
నూఁగుఁగాని గమ్య మొందలేఁడు
పట్టు పూనికి-కొలఁది పనిచేయు లక్ష్యంబు-విశ్వ-(౫౫౯)

"ఆ. పట్టుపట్టరాదు పట్టి విడువఁగరాదు
పట్టెనేని బిగియఁ బట్టవలయు
పట్టువిడుటకన్న ఫడిచచ్చుటయె మేలు...విశ్వ...(అ౭౫౯)

అచ్చపు రెడ్డి రాజసము! ఇవిగలవానికి దేవుఁడేలొంగి యతఁడు పట్టినపని నిర్వహించి యిచ్చి తంటా తప్పించుకొనును! ఇట్లు దృఢసంకల్పము చేయుస్వభావము గలిగినను, ఏది పట్టవలెనో యేది విడువవలెనో నిర్ణయించుకొను వివేకము అనుభవము చేతనో అనుమానముచేతనో సంపాదించుకొనఁగల్గుటకు ముందు కేఁబోక ప్రబలమైన మార్పు వేమన జీవితమందుఁ గలిగినది.

ఆ దేవనఁగా యౌవనము. చిన్నయసూరి చెప్పిన 'కలిమి, దొరతనము, అరయమి' యును తక్కిన మూఁడుకు కొంతకుఁ గొఁత కలవని మనమెఱిఁగి

యున్నాము. ఇట్లు సర్వసాధన సంపూర్ణమైన యౌవనము స్వచ్ఛందముగా ప్రవర్తించుటకు వలసిన సమయసందర్భములకును ఆకాలమందు కొదవలేదు.

పదునెనిమిదవ శతకము నాటి హిందువులకు రాజ్యకార్యనిర్వాహములు శాస్త్రతత్త్వ నిచారములు మొదలగు తీవ్రవిషయములందు ప్రతిభాబలము ప్రవహించుట నిలిచినది. 'ఎవరికి వారే యమునాతీరే' యన్నట్లు స్వతంత్రులగుట కందఱును తనుశక్తికొలదిని ప్రయత్నించిరి. సామ్రాజ్యస్థాపనకు ప్రభుత్వోద్యోగమునకు ప్రయత్నించిన వారు లేరైరి. ఉన్నవారికి శక్తి చాలదయ్యెను. రాజులు నవాబులనబడువారికిని తమ కైలఫు లకు ప్రాధ్యము నార్జించుటయే ప్రధానోద్దేశముగా నుండెను. ప్రజలగతి యెట్లైనను పన్నులు వసూలైనచో జాలును. కాబట్టి బలవంతుడు ప్రబలుడైన ప్రభుత్వము చేజాయించెను. ప్రజలు 'సర్కారు' వారికో లేక 'దర్జీగారి' కో యీయవలసిన దిచ్చి లేని తరువాత తక్కిన విషయములందు వారిని పండించుదాతగాని పుర్జించుమాత్ర గాని లేకుండెను. ఇక చదువుసంధ్యలు వేర్చి సాంఘికవర్తనముల నియమించు బ్రాహ్మణులు మొదలగు సంఘాధిపతులకు మతము, శాస్త్రము, ధర్మము—ఇవన్నియు సిద్ధములైన వస్తువులు. తమప్రాచీనుల గ్రంథములలో నన్నియుఁ గలవు. వానిని నేర్చుకొనుట, శక్తియున్న నవియే సత్యములని స్థాపించుట, యింతకన్న వేఱుచేయు వలసినపనిలేదు. అవి యుక్తములా కాదా యని సందేహించుటయే మహా పాతకము! వానిని తప్పక యాచరించిన ముక్తిసిద్ధము! సామాన్యజనులం డిట్టి మనోభావమునకు పరిణామ మేది? సహజముగా నాచరించుటగాక ఆచరించి నట్లు చూపుకొనుట. ప్రాణాయామము చేయుటకు ముక్కు మూసికొనవలెను. రెండుచేళ్ళతో ముక్కుపట్టుకొన్నఁ జాలును. దానిని మూసినావా తెఱచినావా యని, ఊపిరి నిలిచినదా యాడుచున్నదా యని, సంధ్య వార్చెడు వారిముక్కు లన్నియు పరీక్షించు మూర్ఖుఁడెవ్వఁడు? స్నానము చేయవలెనని ధౌతవస్త్రమునే కట్టవలెనని శాస్త్రమున్నది. దానికి ఒక చెంబెఁడు నీళ్ళు మోఁదఁ బోసికొన్నను, ఒకమాఱు నీటిలోనద్దిపిండి ఆరవేసిన వస్త్రమును గట్టుకొన్నను జాలును. అంతేకాని దేహమునందును వస్త్రమందును పంచమలములున్నను పరవాలేదు. ఇట్లు ఆశక్తిచేత, అజ్ఞానముచేత, శాస్త్రములన్నియు 'శాస్త్రము' నకై పోయినవి. వేషము ప్రధానమైనది. కావున మనుష్య సంఘమందు ప్రధానములైన రాజ్యము, మతము, ధర్మము, అను మూఁటినిగూర్చి యెవరును ఎక్కువగా చింతించి, ఊహించి, చర్చించి, నిర్ణయించవలసిన పనిలేదయ్యెను. ఇఁక నితి హసచేతిది. మనలను 'దండించు వాఁడు కర్తవ్యమును మనము చేసినదే నీతి. కాబట్టి ప్రజలు ప్రాయికముగ స్వేచ్ఛా రహితులైరి. విషయవాంఛలు లడ్డులేక ప్రబలెను! రాముని యేకపత్నీవ్రతమునకంటె

కృష్ణుని మునాది బ్రహ్మచారిత్వము అనుకూలముగాఁ దోఁచెను. బహుపత్నీకత్వము భరింపరాని బరువు. కావున వేశ్యల వ్యాపారము ఎప్పటికన్న హెచ్చువయ్యెను. ఊరూరికిని కనీస మొక దేవాలయము. దేవున కొక దాసి చాలినను భక్తులకు చాలక పోయెను. ఇఁక ఇరుగుపొరుగిండ్ల సహవాసము మొదటినుండి అన్ని మతములవారును దేశములవారును ఖండించినది. మఱియు ఆ యిండ్లలో నట్టియాఁడువారు మాత్రమే కాక వారి రక్షకులు మొదలగు మగవారు నుండుటయు, వారికెన్ని తిప్పలైనను మానాభిమానములుండుటయు కొంచెము నిదానించి యాలోచింప వలసిన విషయము.

"౫. పరసతి గమనంబు ప్రత్యక్ష నరకంబు
ఆపద నిందలకును నాలయంబు
పురుషుఁడు విడఁజంపు భూపతి దండించు, విశ్వ" (౨౮౫౦)

కావున వేశ్యాసంఘాభివృద్ధి కావలసివచ్చెను. వారికి మర్యాదలు, పెండ్లి పేరంటములలో సంభావనలు ప్రబలినవి. కాని వారి సంఖ్య యాకస్మికముగా పెరుగుట కష్టము. దేవదాసీలవలె సంఘదాసీలను బసివిరాండ్రను బయలుదేర్చవలసి వచ్చెను. శైవులలోను వైష్ణవులలోను సంఘయజమానులే దానికి సమ్మతించిరి. ఇదిగాక నిత్యమును సంసారులుగానుండి సంతలలో మాత్రము వేశ్యావృత్తినవలంబించు 'సంత బసివి' రాండ్రను కొందఱు కావలసివచ్చెను. చాలనందుకు దొమ్మరివంటి వేశ్యలు కొంత క్షేమము గలిగెను. పరస్త్రీసంగమువలె వేశ్యాసహవాసమును పాపకర్మములని ధర్మశాస్త్రములున్నను, ఈ విషయమై చర్చలు జరిపి సిద్ధాంతముచేయు తొందర లేనందున, మొదటికన్న రెండవది మేలనియు, అది పాపమే కాదనియు, ఐనను క్షమింపఁ దగినదనియు, జనులందఱును పరస్పరహృదయ సంవాదముచే నిర్ణయించుకొనిరి. నియమపరాయణులెవరైనను వారిలో ననేకులకు వీరియెడల నసహ్యముకన్న అసూయయే హెచ్చువయ్యె, పైకి ఖండించినను, లోలోన గ్రుక్కిళ్ళు మ్రింగుచుండిరి. క్రమముగా ఏకపత్నీవ్రతము పురుషలక్షణమే కాదనుకొనఁ జొచ్చిరి. వ్యభిచారము చిన్నవారియందే కాని పెద్దవారి యందంత దోషము గాదని చెప్పుకొనిరి! పూర్వకాలపు వృద్ధులలో ననేకుల కిప్పటికిని ఈ భావము లింకియున్నవని మన మెఱుఁగుదుము.

వేమన యిట్టి సన్నివేశములలో పెరిగినవాఁడు; తన కాలపు పెద్దలు (వీరిలో సన్యాసులుకూడ నుండుదురు) బాహాటముగ గణికాలోలురై యుండుటను చూచినాఁడు; దేవాలయముల యుత్సవములలో పెండ్లి పేరంటములలో వేశ్యల నాట్యమును జూచినాఁడు; సంగీతముఁ దాని సహజముగాఁ గలవాఁడు కావున, వారి మధుర గానమును సానెక్కిన పచ్చిపదములను విని వాని యర్థనయమును జూచి పరవశుఁడై

నాఁడు. ముగ్ధవయస్సు, ఐశ్వర్యము, అధికారముగల తనపై అవకాశము దొరికినప్పుడెల్ల వారుప్రయోగించు కటాక్షపు కటారులపాల్బడినాఁడు. ఇట్టివారికి లోబడుట అన్యాయమని అధర్మమని తాను పురాణములలో చదివినవచనములు జ్ఞప్తికి వచ్చినవి. మనోనిగ్రహము చేయఁ బ్రయత్నించెను గాని, తనకుఁ దానె తప్ప సహాయపడు వారెవ్వరును లేక పోయినారు. చదువుకొన్నవారు పెద్దలు ఈవిషయమున తనకన్న దుర్బలులై యుండినారు. ఇఁక తానెంతటివాఁడు!

“ఆ. అందు దానిఁ జూచి నగంబుఁ జూచెఁగ
బ్రహ్మకైన నెత్తు రమ్ము తెగులు......” (౫౩౫)

అని సృష్టిసిద్ధమైన దోషము ఒప్పుకొన్నాఁడు. ‘ఈబుద్ధులు పాపకృత్యము లైనచో ఏల యీ బ్రహ్మ సృష్టి చేసియుండెనో గదా?’ యను ప్రశ్నకు ప్రత్యుత్తరము దొరకదయ్యెను. తుదకు మనపాపములకన్నిటికి ఆబ్రహ్మయే కారణమని “బ్రహ్మ యోలిత్రాడు మంచిరేవునఁ ద్రెంప!” అని యొక తిట్టుతిట్టి ప్రపంచప్రవాహములోఁ బడి పోయినాఁడు!

వేమన్న యిట్లు వేశ్యాలోలుఁడయ్యెనన్న వెంటనే అభిమానులు కొందఱు నాపై నాగ్రహింతురు. కాని యతనిమీఁద యభిమానమున నేను వారెవరికిని దీసి పోనని మాత్రము మనవి చేయవలసి యున్నది. వేమననుగూర్చిన కథలలోనెల్ల నీవేశ్యాసంబంధము కలదు. అతని యనుయాయులు, అతని నే దైవముగాఁ గొలుచువారు అందఱును దాని నాక్షేపింపక యంగీకరించినారు. కథలలోని విషయములన్నియు సత్యములనుటకు సాక్ష్యము లేదు. అత్యుక్తులను, ఇతరసాధనములచే అసత్యములని స్పష్టముగా తేలినవానిని వదలిపెట్టి తక్కినవాని నంగీకరించుట క్షేమము, న్యాయము. ఇఁక వేమనవంటి వేదాంతి వేశ్యచేఁ జిక్కుట యసంభవమని తలఁచుట యజ్ఞానము. ప్రాంతకాలపు సంఘస్వభావమును గమనించిన యెవరికిఁ గాని, ఇట్టి విషయములలో తమదేశపు ప్రముఖులన్నియుఁ గప్పిపెట్టి పాశ్చాత్యులు మనకు బోధించుచుండు తమలో లేని నీతిపద్ధతులు మన తాతముత్తాతలకు లేవనియు, వారే న్యాయాన్యాయములను జేసిననుతమంతి చేసిరి గాని, యితరు లెవ్వరును వారికి మనకువలె ‘వంకాయపురాణములు’ చెప్పలేదనియు స్పష్టమగును. కవికులశిరోమణి సరస్వతి యపరావతారము, కాళిదాసు గణికాప్రియుఁడని మన ప్రాచీనులు తలఁచుట నది యసంభవమని భావింపలేదు. అధర్మమని భావించియుండవచ్చును. త్రివిధ నాయికలలో రెండవది పరస్త్రీ, మూఁడవది వేశ్య! వారిద్దఱికిని రసికలాక్షణికులందఱు స్వీయయగు మొదటిదానితోడ సమానమర్యాదను కావ్యప్రపంచమున నొసంగిరి. శ్రీనాథుని నైషధమును పంచకావ్యములలో పరిగణించిన వారే యతఁడు స్త్రీలోలుఁడనియు నెఱుఁగుదురు. ఇవన్నియు న్యాయ

మూలని నేఁజెప్పరాలేదు. అది వేఱుమాట. మఱిగొప్పవారందఱును అన్నివిధముల గొప్పవారేయని భావించుట, వారియెడ దోషము అసంభవమనుకొనుట, మనయవివేకమునే వెల్లడించుననియే నామతము. దోషములుండిన నష్టమేమి? అందువలని కష్టము అనుభవించినవారు వారు. మనము వారి గుణములచేత, మహత్త్వముచేత మేలుపొందవలసిన వారము. వేమన పరనారీసహోదరుఁడై శుకమహర్షి యపరావతారమైయుండి, యొకపద్యమును వ్రాయక యేమూలలోనో ముక్కుపట్టుకొని మురిగియుండిన మనము సంతోషించుచుంటిమా! మన్నించుచుంటిమా! నన్నడిగిన వేమనవలె పద్యములు వ్రాయఁగలవాఁడెవఁడైన నేఁడు లభించునేని యతనికిఁ గావలసియున్న మనమందఱము చందాలెత్తి వేయిమంది వేశ్యలను సంభావన సమర్పింపవచ్చును.

మఱియొకటి చూడుఁడు; వేమన 'జిహ్వచేత నరులు చిక్కనొచ్చిరిగదా' (౧౭౦౩) యని పరితాపపడి దానికి లోఁగుట తప్పని చెప్పుచున్నాఁడు. అనఁగా పుట్టిననాఁటినుండి యేది దొరకిన నది తిని, దొరకకున్న నుపవాసముండియే కాలక్షేపముచేసిన నిత్యోపవాసి యతఁడని చెప్పవచ్చునా? అట్లైన 'పప్పులేనికూడు పరులకసహ్యము' ఇత్యాదులు వేమన్న చెప్పినవి గావా? విషయలోలత్వమెల్ల నిట్టిదే. మఱియు వేమనవంటివాఁడు కొన్నాళ్ళైనను విషయాధీనుఁడై యుండకపోవుటయే యసాధ్యమనుకొనుచున్నాను. ఇతని యుద్రేకము ఏవిషయమందు ప్రవర్తించినను చాల వేగము, వేఁడి గలది, తోఁచినపని చేయించుటయే దానిస్వభావము. దానిచేతనే వేమన యింటివాఁడైనాఁడు. ఎక్కువ సందేహములు శంకలుగల మనుష్యులు గ్రంథములు వ్రాయుటకు పనికివత్తురేమో కాని కార్యములను సాధింపలేరు. మనసుకు వచ్చిన దానిని వెంటనే సాధింపఁ బ్రయత్నించువాఁడు పది పనులలో రెండైనను సత్కార్యములు చేయును. తక్కిన యెనిమిది యకార్యములు ప్రపంచప్రవాహములో మునిఁగిపోయి యారెండే స్థిరముగా తేలును. అంతమాత్రముచేత నాయెనిమిదియు నతఁడు చేయలేదని కాని చేయఁజాలఁడని కాని వాదించుట సాహసము.

మఱియు కవిత్వము సంగీతము మొదలగు కళలకు లోఁగిన వారికి విషయలోలత్వము తప్పనిదేమో! ఇది కొంత సాహస సిద్ధాంతమే యగును. కాని, హృదయమున జనించిన భావములను అడఁగించుకోలేక బైటఁబెట్టుట కళాధీనుల స్వభావము. కొందఱితరులవలెనే యవి కొన్ని భావములను బైలుపఱుపక యడఁచుకొన్నను, అభయము లేదని తెలిసిన వెంటనే స్వతంత్రముగ వానిని వెల్లడింతురు. కవులలో పచ్చిబూతులు వ్రాయువారు, గాయకులలో వానిని పాడువారు, చిత్రకారులలో దిగంబరాది రూపములను చిత్రించువారు, చెక్కువారు, అట్టివానికి సంతసించి మెచ్చుకొనువారును, అన్ని దేశములందును అన్ని కాలములందును, నీతివిదు నెఱిఁగిన చదువరులే కలరు.

ఈస్వభావమే వారివ్యవహారములందును వర్తించును. తోచినది చెప్పక పోవుట యెంతకష్టమో తలచినది చేయుకపోయుటయు నంతే కష్టము. ఇంక న్యాయా న్యాయముల, ధర్మాధర్మముల, విచారణకవకాశమే లేదు. సహజమైన రసాద్ధ్ర హృదయమును నియమజ్యోతిచే నట్టిపెట్టుకొన్న వారనేకులు గలరుగాని వారట్లు గట్టి పడుటకు మొదట కేవల రసపరవశులై హృదయదాసులైయే వర్తించియుందురు. ఇందు కపవాదములు కలవు కాని మృగ్యములు.

పైని యనుమానములు మాత్రమే కాక వేమన వేశ్యలస్వాసక్తమును చక్కగా నెఱిగినవాడని యతని పద్యములే ఘోషించుచున్నవి. ఒక్క పద్యమునైన నుదాహరింపక విధిలేదు. మన్నింపుడు.

"ఆ. లంజ లంజకాని రావెల్లగొనియాడు,
లంజతల్లి వానిలజ్జ గడుగు"
కావున సిద్ధాంత మేమనగా,
"తల్లి గలగు లంజ దగులుటె చీకాకు, విశ్వ." (3314)

ఇందుపై వ్యాఖ్యానమనవసరము. ఇదిగాక "సానిదాని పొందు సౌభాగ్య భాగ్యము" అని అచ్చునకెక్కని పద్యభాగ మొకటిగలదు. (ఓ. శ్రీ. 17ర-ర-ర-ఐ) ఇవి ప్రక్షిప్తములనుకొని సంతోషించువారు సంతోషింపనిండు. ఒకవేళ నట్లైనను, వేమనవంటి మహాత్ముని కిట్టిభావము లంటగట్టినను, అతనిమహత్త్వమునకు కొఱతరాదని నమ్మినవారు, అంగీకరించినవారు, ఉన్నప్పుడు, అతనికై యిట్టిభావములు జీవితమందో కానొక సమయమునందుండియుండునటు యసంభవము గాజేరదు. ఒక విషయము అసంభవము. కాకపోవుటకును సంభవించుటకును నడుమ నంతరము చాల స్వల్పము. సాధ్యములగు విషయములు సిద్ధములగునని నమ్ముట కెక్కువహేతువు లక్కరలేదు.

ఇంతదూర మీ విషయము చర్చించుటకు మీరు నన్ను మన్నింపవలసి యున్నది. కారణము గలదు. ఈవల మనలో మహాపురుషులందు అన్నిదోషముల దోషదూరులుగా నుండవలెనను భ్రాంతి విమర్శకుల నావేశించుచున్నది. నన్నయ, తిక్కన మొదలగు వారు మత్సరగ్రస్తులై యుండిరనియు శ్రీనాథాదులు స్త్రీలోలురైరనియు, కృష్ణదేవరాయలు మొదలగువారు క్రూరకర్ములైరనియుఁ జెప్పుకథలు నమ్మరానివని అసత్యములని అధునిక విమర్శకులనేకులు రాద్ధాంతము చేయుచున్నారు. ఇవి సత్యమైనను అసత్యమైనను అసంభవములుగావనియు, దోషసామాన్యము దగ్గఱఁ జేరనీకుండచేసిన పరిశుద్ధమహత్త్వము ప్రపంచములో లేదనియు, కావున ఒకరియందు దోషములుండవని సిద్ధాంతీకరించుటకు వారియంగీకృత మహత్త్వము మాత్రమే చాలినంత

హేతువు కాఁ జాలదనియు నాఁనునపి. సహజముగా వచ్చునవి దోషములు. సాధింపవలసినవి సద్గుణములు. కావున వీనిని సాధించులోపల అవి కొంతకాలమైనను తమ హక్కును జెల్లించుకొని తీఱుననుట సత్యము. అని యున్నది.

ఇట్లు ఇంద్రియపరవశుఁడైన వేమన యెంతదూరము పోయెనో చెప్పుట కష్టము. కథ ఒక్క వేశ్యకధీనుఁడై యుండెననుచున్నది. దానిని సమర్థించిన పద్యమొకటి ‘ఒక్క వెలయాలి పొందే మిక్కిలి సౌఖ్యమ్ముగటందు నలువంతి వేమా’ (౧౬ ౨౩) యనుచున్నది. కాని వ్రాఁత ప్రతులలో,

“క. ఒక తెకు లోలత భ్రమయక
సుకుమారుండన్ని రుచులఁ జూడఁగవలెఁబో
సకలవనంబులఁ దుమ్మెద
మకరందమ్ముఁగ్రోలినట్లు మహిలో వేమా” (ఓ. లై. ౧౧-౬-౨౮)

అను పద్యము గలదు. ఈ రెండుపద్యములును వేమన్నవి కావని తిరస్కరించినను, వేమనవని స్పష్టము గానుండు ఆటవెలఁదులలోనే, యితఁడేక ప్రియావ్రతమును పాలించిన వాఁడు కాఁడనియు, ఇంద్రియచాపల్యమున, మాటలయందును ఆటలయందును సౌమనస్యమును గాని, నియమమును గాని, పాటించినవాఁడు కాఁడనియును బలమగు సందేహమును గలిగించునవి కలవు. ఇంద్రియాధీనులను తిరస్కరించి ఖండించు పద్యములే కాక, ఇతనియుత్కటమదనోన్మాదమును వెళ్ళడించు పద్యములనేకములు గలవు. బ్రౌను దొర యీ యసభ్యపద్యముల నన్నిటిని ప్రత్యేకముగా నేరి యొకచోఁ జేసి వానికి లాటిను భాషలోఁ గాఁబోలు, టీక వ్రాసి పెట్టుకొన్నాఁడు!

ఎట్టి కాలమందైనను ఇతఁడిట్టి యవస్థలో నుండఁగా తల్లిదండ్రులు గాని తక్కిన బంధువులు గాని యోర్చియుండుట కష్టము. ఎప్పుడును వేశ్యలు, బసివిరాండ్రు, దొమ్మరి సానులు మొదలగు వారి సావాసముననుండియున్న ద్రవ్యమంతయు వెచ్చపెట్టుచు, చేతలేనప్పుడు సుప్రసిద్ధచరిత్రముగల వేశ్యామాతల చేత ‘అర్ధచంద్రప్రయోగము’ లనుభవించును చాల దుర్బల హృదయుఁడైన యితని నెట్లుత్రోవకుఁ దేవలయునా యని వారాలోచించి, వివాహము చేసినఁ గొంత మేలుగానుండునని తలఁచి యట్లు చేసిరి కాఁబోలు. సంపన్నుల యింటివాఁడు గావున నితనికి అట్టి వంశమందే జనించిన సౌభాగ్యవతి యొకతె ముడివడి యుండును. ఇదివరకు వేశ్యాప్రియత్వముచే పలు కష్టములు పడినవాఁడు గావునను, వారవన్నియు ‘పూఁత మెఱుంగువంటి వలపులే’ కాని పశుప్రవృత్తిలో హార్దమైన స్నేహము లేదని యెఱిఁగినవాఁడు గావునను, అత్తోవ యొక్కమాఱు చాలించి, తనధర్మపత్నియగు

నాపైనై ప్రేమనంతయు నిలిపినాఁడు. ఏమియు నేరమాయితో చేయు స్వభావము గలవాఁడు కాఁడు గావున ఎప్పటికిని ఆమెనువదలి సుఖపెట్టవలెనని యున్నవాఁడైనాఁడు.

'ఆ. గుంట వింటివాని తూఁపుల ఘాతకు
ఇంటిమంటి నడుమ మిడుకఁదరమె!
ఇంటియాలివిడిచి యెట్లుండవచ్చురా!'' (౧౯౫౬)

ఇదియేదో సందర్భమున గ్రామాంతరమునకుఁ బోవుటచేఁ గాఁబోలు నొంటిగా నుండవలసిరాఁగా నప్పుడు చెప్పిన పద్యమై యుండును. క్రొత్త ధర్మపత్ని కూతురు మగనికైన యీ కాలమందే యితఁడిట్లు నిర్ణయించుకొనెను

'ఆ. ఇంటియాలి విడిచి యిల జారకాంతల
వెంటఁదిరుగు వాఁడు వెఱ్ఱివాఁడు,
పంటచేను విడిచి పరిగ ఏరినయట్లు'' (౩౫౯)

కాని యీవివాహము సుఖముగా పరిణమింపలేదు. కారణము స్పష్టమే. నవవధువు నవవరుని లభిలషించును. ఆమెను వేమన వరియించి యుండెనేమో గాని యామెమాత్రము ఇతనిని తానై వరించియుండదు. అది తొంబదిపాళ్ళు ఇరుపక్కాల పెద్దల యేర్పాటు. కావున భర్త యిప్పుడు తనయెడల నెంతవిశ్వాసముతో వర్తించినను అతని మొదటినడవడిని ఇరుగుపొరుగుల 'సఖీమణులు' తప్పక యామెకు వన్నెపెట్టి చెప్పియుందురు. అతనికి ప్రీతిపాత్రమైయుండిన యే 'సంతబసివి'నో చూపి, 'అదిగో! నీ లెక్కలేని యక్కలలో నొక్కతె' యని వేళాకోళము చేసియుందురు. ఏమియు నెఱుఁగని వారి విషయముననే వేడుకకో వెక్కసమునకో యిట్టికథల నల్లి సంసారములు ధ్వంసముచేయువారందఱో కలరు. అట్లుండ వేమనవంటి వాని విషయమున నడుగవలెనా! పాపము, ముగ్ధయగు నామె 'యిట్టివానికి నన్నుఁ గట్టిరి గదా' యని వగచి, ఎట్లైనను అతనికితాను లోఁగి యుండక తనయాజ్ఞలో నతని నుంచి యిల్లు కడప దాఁటనీక చేయవలెనని, వారి బోధనలప్రకారము యత్నించి యుండును. ఎత్తిపొడుపుమాటలు, బొమముడులు, అనాదరణములు, మౌనముద్రలు మొదలగు అస్త్రశస్త్రము లెన్నియో యామె ప్రయోగించియుండును. ఇఁక వేమన్న పుట్టుకతో అగ్గిరాముఁడు! క్రొత్తపెండ్లికొడుకునకు ఇవన్నియు అలంకారములుగానే తోఁపవచ్చును గాని పెయున్న అన్నియు ననుభవించి యెఱిఁగిన ప్రాంతకాఁపు. అక్కడ సౌఖ్యము లేదని యిక్కడనది గలదని యాశతో పెండ్లాడినవాఁడే కాని వేఱు కాదు. మఱియు ఆమె కితనియం దెట్టి సందేహముగలదో యితని కామెయందును అట్టి సందేహమే కలదు. అనఁగా నామెయందు దోషముండెనని కాదు. ఉండవచ్చునని కాని కలుగవచ్చునని కాని వేమన్నకు సందేహము గలదన్నమాట.

మొదటినుండి స్త్రీని కేవల భోగ్యవస్తువుగా మాత్రము భావించి, వారికి వేఱు తమకు వేఱుగా శాస్త్రములు వ్రాసుకొన్నవారి గుంపులోనే యితఁడును పెరిగినవాఁడు ; కాఁబట్టి,

> "ఆ. తరుఁడు చక్కనైన తత్త్వాలగనియైన
> తనకు మెఱుపువంటి తత్త్వమున్న
> అన్యపురుషవాంఛ అఁదుదానికినుండు..." (౩౮-౨-౨)

అని చిన్ననాఁటినుండియే యితనికుపదేశము జరిగినది. గనుకనే భర్త భార్యను స్వాధీనమందుంచుకొనవలెననియు, దానికి స్వాతంత్ర్య మీయరాదనియు నితఁడు దృఢముగా నమ్మినవాఁడు.

> "ఆ. మాట వినని యాలు మగనికి మరగాలు." (౩౦-౨౫)

> "ఆ. ఆలు మగని మాట కడ్డంబువచ్చినా
> ఆలుగాదు నుదిటి వ్రాలు గాని
> అట్టియాలి విడిచి యడవినుండుట మేలు..." (౩౧౧)

> "ఆ. చావవలయు మగఁడు కాంత నెల్లప్పుడు
> కావలేని నాఁడు చావవలయు!
> కాఁపు లేనిదాని. కాఁపురమడుగరా..." (౧౦౯-౨)

యని యితని బోధ. అట్లగుటచే, ఇట్లు తనయందు గౌరవములేని—

> "ఆ. ఆలి వంచలేక యధమత్వమున నుండి
> వెనుక తంతుననుట వెఱ్ఱితనము
> నెట్టుముట్టనిచ్చి చిదిమినఁ బోవునా..." (౩౦౧)

అని నిర్ణయించి, ఇతఁడామెను ఇల్లు కదలనీక, ఇరుగులను కన్నెత్తి చూడనీక, తన మాట కడ్డమాడనీక, దండింప మొదలుపెట్టెను. ఇక ఆమెమాత్రము రెడ్డిసానురు గాదా! ఇతని రక్తమునందున్నంతే వేఁడి, స్వాభిమానము, ఆమె రక్తమునందునుగలదు గదా. కావున చూచినన్నాళ్ళు చూచి తుదకు నిర్లక్ష్యముచేసి ప్రతిఘటించి నిలచినది. ఇట్టి రెడ్డిసానుల స్వాభిమానకలహములో నున్న యీ యింతి ప్రణయమును పటాపంచలైనది. వేమన్న కిల్లు నరకప్రాయమైనది. ప్రభుత్వము చేయవలసిన రెడ్డివంశమువాఁడు ; అట్టివానికి తనభార్యయే యెదిరించి నిలచిన పౌరుషమున కంతకంటె హానికలదా? మాటయెత్తిన వెంటనే యతనిభార్య,

> "ఆ. వాదమునకు తిట్టు వలదన్న మొఱఁబెట్టు
> ముందుమగని దిట్టు ముసుకుఁ బెట్టు,
> గడుసురాలు మగని గంపఁబెట్టుమ్మురా..." (౩౮౪౬)

కనుకనే "యిట్టి యాలితోడ నెట్లు వేగింతురా!" (౩౮౮౫) దేవుఁడా" యని వేమన్న విసిగి వేసరినాఁడు. సహజముగా హింసాదులను సహించు స్వభావము గలవాఁడు కాఁడుగావున, ఇట్టి పనికిరానిభార్య నొకనాఁటి గొంతుపిసికి చంపి పాఱ వైచి యుండెనో? తను పెండ్లాడిన మును రాక్షస కృత్యమునకు జొరఁగలవాఁడు కాఁడుగావున. మూఁడుముడులే తానే 'పాపఫలము' అని తలచిన మానశాలి!

"ఆ. భావమెఱిఁగి తన్ను భార్యసేవింపఁగ
ఇంటికైన నగును ఈశ్వరుండు
అదియులేక బ్రతుకు టఘము భువిలోన..." (౨౭౮౧)

ఈ మాటలలోనే తన యదృష్టమునుగూర్చి యుల్లుదీనముగా విలపించెను—

"ఆ. సుఖసుఖాన నేను సుగుణుఁడై యుండఁగా
నన్నుఁ బెండ్లిచేసి నయముఁ జెప్ప
దీని గూర్చిన విధి నే నేమియందును..." (౩౭౦౨)

అయిన నేమి! 'తప్పులెన్నువారు తమతప్పులెఱుఁగరు' (౧౬౯౯)

అను తన న్యాయమును తనకే యన్వయించుకొని సొంపుమూపికొని యుండుటతప్ప! అపరాధము స్వయంకృతము! అనుభవమే ప్రతీకారము.

ఈ భార్యయందితనికిఁగలిగిన సంతానముగూడ సుఖకరముగా పరిణమించి నట్లు కానము. తల్లిదండ్రులకుఁ గల యిట్టి యననుకూలదాంపత్యమందు పుట్టిన బిడ్డల గతిని విచారించువారెవరు? వారు స్వేచ్ఛగాఁ దిరిగిరి. స్వేచ్ఛగా వర్తించిరి. ఇట్టి సంతానమును గూర్చిన పద్యమొకటి.—

"క. ఎండిన మ్రానొకటడవిని
నుండిన నందగ్ని పుట్టి యూడ్చును జెట్లన్
దండిగ గలవంశ మెల్లను
గుండాలుం డొకఁడు పుట్టి చంపును వేమా" (౬౨౮)

ఇట్లు కేయుకొ,

"ఆ. సుగుణవంతురాలు సుదతియై యుండిన
బుద్ధిమంతులగుచుఁ బుత్రులొప్ప
స్వర్గమేటికయ్య సంసారికింకను..." (౩౯౦౩)

అని యెడిన వేడుకలన్నియు వమ్మై పోయినవి. ఇందుకుఁ గాను వేశ్యాప్రియ త్వపు మహాత్మ్యము తప్పియరుగువాఁగా, వేదాంతము గూడ ననుభవించినట్లు గానవచ్చు చున్నది. ఇదివఱకే తన్ను ప్రేమించి తినగలిగె భర్త్యాగ్ర స్నేహములు చూపినవారెల్ల నతని సహాయసు వదలుటయే కాక వేశ్యాత్రిరము గూడ చేసినట్లున్నది.

"ఆ. కుడువఁ గూడులేక కూడఁ బెట్టఁగ లేక
విడువ ముడువ లేక గడన లేక
నడవసాఁగియున్న నడపీనుఁగందురు..." (౧౧౩౪)

ఇతరులు తన్నే మన్నను మానెను గాని యింటిలోనే,

"ఆ. కూలి నాలిచేసి కష్టముపనిచేసి
తెచ్చి పెట్టెనేని మెచ్చునాలు,
చిక్కుపడ్డ వేళ చీకాకు పఱచురా..." (౧౧౩౬)

"ఆ. ధనములేమి సుతులు తప్పులనిడుదురా
ధనములేమిఁ జెల్లి తాఁక రాదు..." (౨౧౧౮)

కాఁబట్టి,

"ఆ. ధనము లేమి యనెడు దావానలంబది
తన్నుఁ జెఱుచు మీఁద దాఁపుఁ జెఱుచు,
ధనములేమి మదిని తలఁపనె పాపంబు..." (౩౧౧౩)

ఆవేమన్న విసిఁగి పోయినాఁడు. తనకొడుకు లేవియుఁ బనికిరాకపోయిరి. యోగ్యులగు పుత్రులను గన్నవారిని జూచి యిట్లు హెరాసపడెను:—

"ఆ. ధనము లేని పేద తండ్రి గర్భంబున
భాగ్యపురుషుఁ డొకఁడు పరఁగఁ బుట్టి,
బహుళ ధనముఁ గూర్చి భద్రమార్గంబున
పరులకుపకరించి ప్రబలు వేమ" (౨౧౧౧)

వేమనకీ కాలమునకు ధనము స్వార్థముకొఱకను భావము నశించినది. జన్మమైత్రి సంబంధులకు గతిలేని వారిని పోషించి యుపకరించుట పరమార్థమని తెల్పుకొన్నాఁడు. తన కాలమందలి స్వతంత్రులగు నిరంకుశప్రభువులు, రెడ్లు, పాళెయగాండ్రు, పరదేశీయులగు మహారాష్ట్రులు మొదలగువారు, ధనముకొఱకై,

"ఆ. పెక్కుజనులఁ గొట్టి పేదల వధియించి
యొక్కకొఱకు సొమ్ము దొంగిలించి" (౨౧౯౪)

చేసిన యుత్కల్లోలములను చూచినాఁడు. క్షామడామరముల దాడిని కనుఁగొన్నాఁడు. గంజి నీళ్లు లేక, కడుపునకు కడిలేక యున్నచోటువిడిచి యూరూరు తిరుగుచు మల మల మాఁడువారి కొందఱినో యెదుర్కొనినాఁడు. చేతనైనంత వఱకు నట్టివారిని రక్షించుట తనధర్మమని తోఁచినది. అన్నదానమునకు మించిన దానము లేదని
[illegible]

"ఆ. ఆఁకలన్న వాని కన్నంబుఁ బెట్టిన
హరుని కర్పితముగ నారగించు" (౨౦౯)

కనుక పేదల సేవయే పెరుమాళ్ళసేవ. ఇఁక తన కాలమందలి ధనికులు కేవలము కుక్షింభరులై, లోభులై, పరలోకచింతయే లేక నిర్దయులై యుండిరి. మఱికొందఱు విషయపరాధీనులై దుర్వ్యయముల పాలయియుండిరి. ఇట్టి వారిని జూచి,

"ఆ. ఆఁకలిగొని వచ్చెనని పరదేశికి
పట్టెఁడన్నమైనఁ బెట్టలేఁడు.
లంజెదాని కొడుకు లంజల కిచ్చురా..." (౨౧౦)

అని యసహ్యపడినాఁడు. "ధనము వెంటరాదు ధర్మంబు సేయరో" (౨౧౦౭) యని గొంతెత్తియఱచి, ప్రార్థించి, తిట్టినాఁడు. కాని వినువారు లేరైరి. వారి కిచ్చినట్లు ధనము బ్రహ్మ తనకేల యియ్యఁడని కొదవపడి,

"ఆ. విత్తమొకరి కిచ్చి వితరణగుణమును
చిత్తమొకరి కిచ్చి చెఱచినాఁడు.
బ్రహ్మచేత లన్ని పాడైన చేతలు..." (౩౪౯౭)

"ఆ. ఉదధిలోని నీళ్ళు ఉప్పులుగాఁజేసె
పసిఁడి గల్గువాని పిసినిజేసె
బ్రహ్మదేవుచేత పదడైన చేతరా..." (ఓ. తై. ౧౩-౩-౩౯)

అని యానిర్హేతుక బ్రహ్మకోకవషట్కారము చేసినాఁడు; కాని తనకంత బీదతీక యైనను,

"ఆ. లేరయనాస్తి యనక యడ్డుమాటాడక
తలఁపడక మదిని తన్నుకొనక
తనది గాదనుకొని తాఁబెట్టినది పెట్టు..." (౧౫౬)

అని నిర్ణయించుకొనెను. అందును ఎంతకష్టమైనను ఎంగిలియన్న మితరులకుఁ బెట్టిన కుక్కలై పుట్టుదురని తలఁచినవాఁడు. (౬౩౯) కాని యిందులో నొకకష్టము. 'ఇచ్చేవానిని చూస్తే చచ్చేవాఁడును లేడు' నను శాస్త్రీయ సత్యములలో సత్యము. బిచ్చగాండ్రకు సిడియము లేదు సరిగదా దయా దాక్షిణ్యములును సున్న.

"బిభర్తి భృత్యాన్ ధనికో దదాతి వా దేయమర్థిషు
యాతయ్యాతక సాధర్మ్యం తావల్లోకో నమృష్యతి" *
(నీలకంఠ దీక్షితుని కలివిడంబనము. ప. ౬౯.)

---

* ధనికుఁడు భృత్యులను పోషించినను, అడిగినవారి కడిగి యిచ్చినను, యాచకులతో సమానుఁడగా తలఁచును జనులు ఓర్చి యూరకుండరు;

అన్నట్లు, తమవలె దాతయు బిచ్చగాఁడగువఱకును యాచకులకు తృప్తిలేదు. ఇంతమాత్రము వేమన్న గారి దానమువాసన తగిలినఁ జాలును. దేశములోని వారందఱును, కలవారును లేనివారును, ఇతనివంటయింటనే వచ్చి కూర్చుండి కాపురము చేయుదురు! ఇఁక నింటిలోని యా పెసమాచారము మన మెఱుఁగుదుము. ఇఁకను వినుఁడు.—

> "ఆ. భాగ్యవంతులాల పరుల యాఁకలి దీర్చి
> తెలిసి పెట్టనేర్చి తీర్పనేర్చి;
> తనకు మిష్టభోగ్య తనయాఁకలే కాని
> పరుల యాఁకలెఱుఁగ దరయ వేమ" (౨౫-33)

ఈ మానసిక ధర్మయుక్తితో వెలుఁగొందఁ గావలసిన ద్రవ్య మెచటనుండి వచ్చును? ఊరక యింటఁ గూర్చున్న జరుగదని సంపాదనకుఁ బ్రయత్నించి కొన్ని ప్రభువుల యొక్క రాజును కొలిచి చూచెను. కాని యీ కాలపు సామాన్యరాజుల సమాచారము వేఱుగా చెప్పఁబనిలేదు. మఱియు ఈ పట్టె బిచ్చగానికి వలసినంత లేతబుచ్చిన, వారికితఁడు చేయఁగలిగిన సేవమాత్ర మేమియున్నది? కత్తిఁబట్టి యుద్ధముచేయు నేర్పున్నట్లు తోఁపదు. ఇఁక వారితో నిచ్చకాలాడి వారిని ఇంద్రచంద్రులని పొగడుఁగల యోర్పును ఇతనికి లేదు. కోపము వచ్చినచో పద్యాలతో తిట్టఁగలఁడంతే. తుద కదియే జరిగినది.—

> "ఆ. ఎఱుక లేని దొరల నెన్నాళ్ళు కొలిచిన
> బ్రతుకు లేదు వట్టిభ్రాంతిగాని
> గొడ్డుటావు పాలు గోఁకితే చేపునా?..." (౬౯౧)

అని యొకమాటతో కాలంటా వదలించుకొన్నాఁడు. కాని ముందుమార్గము? మానమర్యాదలు వదలి ధనవంతులను యాచించి సంపాదింపఁ బ్రయత్నించెను. కాని యిచ్చువాఁడెవఁడు? తుదకు వారికిని రెండు ఆశీర్వాదములు :—

> "ఆ. కండలెల్లఁగోయఁ గాసీయఁజాలని
> బంటులోభి కాసపడినఁగలదె?
> కొండక్రిందఁ బడినఁ గోరిన చందంబు..." (౪౬౬)

> "క. మ్రొగ్గిమూల మ్రొగ్గముల సమూగవు
> తగవడూగిపు పత్తిజాతి తిన సరివానిన్
> మగవాఁడెడిగిన నీయని
> మగవాఁడా మగవ గాక మహిలో వేమా!" (౩-౧౩-౧)

ఎంతటి సత్పురుషులకైనఁ బట్టదగునట్టి శాపము సత్పురుషుల చేత కొంచబోయినది.

"ఆ. ఇచ్చువానిచేత నీయనివాఁడున్న
చచ్చుఁగాని యీవి సాఁగనీఁడు,
కల్పకంబు క్రింద గచ్చపొదయున్నట్లు..." (౩౪౭)

వేమన్న వ్రాసినాఁడు. కాని కష్టపడువారిని జూచి మొగము త్రిప్పుకొనిపోవు స్వభావ మతనికి సాధ్యముగాదు గావున, అడిగినవారి కష్టము తన దగ్గ నేముండినను, ఎట్టి దైనను, గమనింపక వెచ్చపెట్టి మొగలిడెను.

"ఆ. చౌర్యయుతున కితరధనమైన నెమరేమి?
దానమిచ్చినపుడె తనకుఁ దక్కు,
ఎలమి నిందపనికి నెవరేమి సేయును
రడుగుదప్పఁ దప్ప విడుగు వేమ" (౨౧౪౦)

అందుచే సన్మార్గమున పరార్థముగా వెచ్చింపని ధనవంతుని ధనమును వాని యనుమతి లేక మనము సత్కార్యమునకై సెలవుచేసినను పాపములేదని యతఁడు నమ్మెను! మఱియు నదియు నొక చౌర్యకృత్యముగా నతని రెడ్డిరక్తమునకుఁ దోఁచెను!

"ఆ. తనదు సొమ్ముఁజూడ దానమియ్యఁగ వచ్చు
నవని దొడ్డగా దదెవరికైన
అదరుబెదరు లేక యన్యుల సొమ్ముల
దానమిచ్చువాఁడు దాతవేమ."*

వేమన యిట్టి యౌదార్యభ్రాంతి ప్రవాహములోఁబడి యింకను చాలదూరము పోయినాఁడేమో యని భయపడవలసియున్నది. చూడుఁడు:—

"ఆ. ద్రోహబుద్ధినైన దొంగతికమునైన
పటులనైన సాహసమునైన
సంపదవలన సాధించి ధనమును
బడుగులకు నొసంగ బాగు వేమ." (౨౧౯౨)

సత్కార్యసాధనకై దుష్కార్యములతో ద్రవ్యమార్జించినవారు, అరవలలో తిరుమంగయాళ్వారును, తెలుఁగులలో గోలకొండగోపన్నయు మనకు పరిచితులే. వేమన

* 'దానమిచ్చుటేటి తగవో వేమ' యని వే-నూ. 'దానమిచ్చువాఁడు ధన్యుడు వేమ' యని 'వేమనజ్ఞానమార్గపద్యములు.' కాని యిదే ప్రాంతప్రతుల పాఠము. పద్యార్థపుధాటిని జూచినను ఇట్లే తోఁచును. బ్రౌనుదొర యీపాఠమునే అంగీకరించెను. కాని యీపద్యములు వేమన్నవిగావేమో యని సందేహించెను. (చూ. వావిళ్ళవారి బ్రౌనుప్రతి. పే. ౧౭౧.) కాని నాకా సందేహములేదు. ప్రాచీనులు దుర్మార్గుల ధనము నపహరించి సన్మార్గమందు వెచ్చపెట్టవచ్చునని, వలయునని, చెప్పిరి. చూ. మనుస్మృతి. ౧౧ అధ్యా. శ్లో-౧౯.

నిజముగా పైపద్యమున భావింపఁబడిన సన్మార్గమునకే వచ్చియుండెనేని, ఇట్లు ద్రవ్యమార్జించి పొట్టపోసుకొనఁ బోని గుటుకుల గట్టిన పైయున్నదేకాక, కటుకులేక నమ్మువారిని పోషించుటకు విడిచి యోగించిన యతీశ్వరుండై యుండక యట్టి ద్రవ్యమునకు గనుకొనవలసెనుస్సది.

కాని, వేమనవంటి విశుద్ధహృదయునకు చాలనాళ్లు ఇంటిపనులు, గీకి యుండుట యసాధ్యము. విశుద్ధహృదయుమనఁగా దోషమే లేనిదని కాదు; కపటము, మోసము మొదలగునవి లేనిదనుట. తప్పోయొప్పో తలఁచినది తలఁచినట్లుగాఁ జెప్పి చెప్పినట్లుగా చేయు త్రికరణశుద్ధి గలవాఁడన్న మాట.

> "ఆ. మాటలెల్ల కల్ల మనసెల్ల దొంగ యా
> నేటి ప్రాణమింక నేటి బ్రదుకు!
> మాటసత్యమైన మతిశతాయుష్యంబు..." (౩౦౨౭)

కనుక ఈమార్గముతో ద్రవ్యమార్జింప సాధ్యము గాదు. కాని తనది ప్రపంచసంసారము; పథము జరుగుట యెట్లు?

ఈసందర్భమునందే కాఁబోలు ఇతనికి చౌకలోహములను వెండిబంగారులుగా మార్చు రసవాదవిద్యపై మనసు పోయినది. ఇనుము, ఇత్తడి, రాగి, మొదలగు లోహముల పాత్రము లెంత బీదసంసారమందైన నుండును. వాని నెల్ల బంగారుగా మార్పఁగల్గిన యెడల నీతిరిపెపు తెంటాలుండవు కదా! ఇందుకై యితఁడు వాదగ్రంథములుకొన్ని చదివియుండును. ఏబైరాగులనో కంసాలులనో యాశ్రయించి యుండును. ఎట్లును అనేకరసవాదయోగముల నితఁడు స్వయముగా చేసి చూచి నాఁడు. ఇంతేకాదు, అవిద్యలో సిద్ధినిగూడ బొందినట్లున్నది. కాని 'యితఁడు సాధించిన సిద్ధిస్వరూప మెట్టిది? పైలోహములకు బంగారపుతూకము, వన్నె, మార్ద వము మొదలగు గుణములన్నియు పూర్తిగావచ్చునట్లు చేయఁగలెనా! లేక వన్నె మాత్రము గలిగించి, తాను వంచితుఁడై లోకమును వంచించెనా! యను ప్రశ్నలకు సమాధానము నే నీయఁజాలను.

ఇక నీ రసవాదవిద్యయే మిథ్యయని, మోసమని భావించి, వేమన యీపద్య ములు వ్రాయనేలేదని నమ్మి యానందముతో నుండువారు ధన్యులు. కాని నా కంత నెమ్మది లేదు. ఈవిషయమును బోధించు అనేకపద్యములం... ...న్నయొక్క యనన్యసులభమైన శైలి ప్రతిపదమునందును తాండవమాడుచుండును.

> "ఆ. బింబలములుండ బిగువైన ఘరసముండ
> పసిఁడి కొఱకు తిరిగి పాట్లుపడిరి;
> పత్తు వెచ్చఁజేసి సాధింపలేరొకో......" (౨౨౪౯)

"ఆ. ఇంగిలీశ మహిమ హెచ్చించ నేరక
చిత్రపటము వ్రాసి వెలిచినారు;
బొంతకెముడు పాలఁ బొంగించ నేరరు...." (౩౩౯)

ఇత్యాదిపద్యములు వేమన్నవి కావనువారిని, మఱలశ్లోకవారు వేమన్న పద్యములన్నీ చదివి యామాట చెప్పఁడని వేఁడుచున్నాను. అసలీవిద్య మిథ్యయని యేల యనుకొనవలెను? పాశ్చాత్యశాస్త్రములకిది తెలియుటలేదనియా? లేక మనలో నిప్పుడెవరును చేసి చూపువారు లేరనియా? మొదటి పక్షమున త్రొక్కువారికెఱిఁగి పడమటివారెఱుఁగని విచిత్రవిద్యలు లేవా? ఈజిప్టువారు వేలకొలఁది యేండ్లు పీనుఁగులను క్రుళ్ళిపోకుండ భద్రముగా పెట్టెలలో దాఁచియున్నారే పాశ్చాత్యులకు దాని రహస్యమర్థమైనదా? మనలో సామాన్యయోగులు నిరాధారముగ నంతరిక్షమందు నిలుతురే (ఇది నేను ప్రత్యక్షముగాఁ జూచినది) యది యేపాశ్చాత్యశారీరకశాస్త్ర ప్రకారము సాధింపవచ్చును? కరఁగినసీసము కాలకూట విషము మొదలగు పదార్థములను గిన్నెలకొలఁది గటగట త్రాగి జీర్ణించుకొన్న 'స్వామి సీతారామ్‌జీ' యను అద్భుతశక్తిగలవాఁ డిప్పుడును ఉన్నాఁడు గదా; వేలకొలఁది జీవములనుండియు పాశ్చాత్యవైద్యులు, ఏదీ దాని రహస్యమును బైటఁబెట్టనిండు! ఇఁక మనలో శక్తిశాస్త్రములు చెప్పువారే కాని చేసి చూపువారు ఇప్పుడు లేరనుట చాలవఱకు సత్యము. అది యిప్పటి మన సర్వదరిద్రావస్థ. కాని యిదియొక రసవాదమందేనా? గోమటేశ్వరునివంటి అఱువది యడుగుల యెత్తుగల యేకశిలా విగ్రహమును దీర్పఁగలవారు మనలో నేఁడున్నారా? చుట్టుప్రక్కల నామడల కొలఁది చూచినను అఱచేతి వెడల్పురాయి దొరకక, బట్టలుతుకుటకుఁగూడ చెక్క పలకల నుపయోగింపవలసిన దేశమందు, శ్రీరంగపుదేవళమువంటి విచిత్రవిశాల శిలామయమైన మహోన్నత మందిరమును మన ప్రాచీనులు నిర్మించిరిగదా, నేఁటివారికి కలలోనైన నాశక్తి సాధ్యమనితోఁచునా? ఈ కారణముచేత పైఁజెప్పినవన్నియు మన ప్రాచీనులు చేసినవి కావని తలఁపలేము.

ఇఁక నీవిద్య సత్యమని చెప్పుటకు నీకేమి యాధారమందురేమో; సత్యమని నేను జెప్పలేదు; సత్యము కావచ్చునన్నాను. కారణము ఈ స్వర్ణవాద యోగములను దెలుపు అసంఖ్య గ్రంథములుండుటయే. వానిని వ్రాసిన వారందఱును వంచకులని కాని, భ్రాంతులని కాని చెప్పఁజొచ్చుట సాహసము. నాకంతటిధైర్యము లేదు. ఇది గాక ఈ విద్యను సాధించుటకై అనేక సంవత్సరములు వ్యయప్రయాసములకు లోనై కొంతవఱకు దాని మర్మముల నెఱిఁగినవారు—పూర్తిగా దానిని తాము సాధింపలేకున్నను, సాధించినవారు ప్రత్యక్షముగా నిస్సంశయముగా రసము మొదలగు వానిని

బంగారముగా మార్పఁగా కన్నులారఁ జూచినవారు—కపటవంచనాదులులేని నిష్క-ల్మష చిత్తులు—అగుకొందఱిని నేనెఱుఁగుదును. కావున యిప్పటి పాశ్చాత్యుల యజ్ఞానముగాని, మన యజ్ఞానముగాని ప్రాచీనుల యజ్ఞానమును స్థాపించుటను చాల దని నా మనవి. ఇట్టిసందిగ్ధవిషయములలో తేల్చుకొనుటకన్న ఉండవచ్చుననుకొను టయే యుత్తమమార్గము.

మఱియు ఇందఱు ఆధునికరసాయనశాస్త్రజ్ఞులలో నల్లవారైనను తెల్లవారైనను ఎవరుగాని, పాశ్చాత్యుల సిద్ధాంతముల ప్రకారము, ఆ గురువుల యుపదేశము ప్రకారము, వారిపద్ధతులనే యవలంబించి లక్షలకొలఁది వెచ్చించి పదార్థపరీక్ష చేయుచున్నారే కాని, ఇట్టి యోగములను చక్కఁగాఁ దెలిసికొని పరీ[illegible] మును బైలుపఱుపవలెనని పరిశ్రమించు వారేరి? పాశ్చాత్యపద్ధతులకై దిక్కు-దిశలేక కోట్లకొలఁది వెచ్చించు 'టాటా ఇన్‌స్టిట్యూటు' వంటి శాస్త్రపరిషత్తువారిట్టి [illegible] ములకై యేల ప్రవేశించి పనిచేయరాదు? ఇట్టి విషయములను మనవారివద్దనుండి [illegible] కొనుట చాలకష్టమనియు, సామాన్యముగా వారుచెప్పరనియు నేనెఱుఁగు[illegible]ం. అర్థముకాని యప్రయోజకములైన మనవారి సంప్రదాయములలో నిదియొకటి. [illegible] శాస్త్రములకు పట్టినపెద్ద చీడపురుగది. కాని సత్యాన్వేషకులని పేరుపెట్టుకొన్న వారిట్టివిఘ్నముల నెదుర్కొన లేక పోవుట, అది కారణముగా అసలేలేదని చెప్పి యజ్ఞానానంద మనుభవించుట, క్షమింపరాని దోషములు. ఇట్టివారి పేఁడిమాటలకు మందొకటే, ఉదాసీనము.

మఱికొందఱీరసవాద పద్యములకు వేఱువిధముగా అర్థములుచేయుదురు. ఈక్రింది పద్యము వినుఁడు:—

"ఆ. ఉప్పు చింతపండు నూరిలోనుండఁగా
కరువదేల వచ్చె కాఁపులార
తాళకంబెఱుఁగరో తగరంబు నెఱుఁగరో..." (౨౩౬)

దీనికి రసవాదజ్ఞులొకరిట్లు అర్థము చెప్పిరి. "తాళకము అగ్గిసెగకు నిలువని వస్తువు. దానికి అగ్నిజయమును గల్గించి భస్మముఁ జేసిన నది స్వర్ణయోగసాధనములలో ముఖ్యవస్తువగును. ఈపద్యమందాభస్మీకరణ మార్గము చెప్పఁబడినది. తాళకము తగరపురేకులో చుట్టి పెట్టిమీఁద చింతపండుమెత్తి క్రింద మీఁద నుప్పుపోసి పుటము వేసిన అది భస్మమగును. తరువాత దానిని ఇతరలోహములతో చేర్చి పుటము వేసిన బంగారు సులభముగా నగును." కాని యీ సులభవిషయమే రహస్యమట! దానిని ఎఱుఁగుటయే కష్టమఁట! కాని, తాళకమును తగరమును, ఉప్పుచింతపండ్లతో చేర్చి చారో కూరయో చేయు శ్రోత్రపాకశాస్త్రమర్మమొకటి తెలియుచున్నను, నీపద్యము

నకు మీదఁజెప్పిన యర్థమువంటిదేదో కలదని మనమంద అంగీకరింపవలసి యున్నది గదా. కాని ఈవాదనిర్యలో నమ్మకము లేదయో, ఉన్నను హిందువులీవిద్యను నేర్చుకొనుటకు సాహసించెదరో, నేర్చుకొందినను వేమన్నవంటి విరాగి కీవిద్యయందాశకాని ఆసక్తికాని యుండదని తలంచిరో, బ్రౌనుదొర ఈపద్యమున కొక విచిత్ర విపరీత వ్యాఖ్య చేసెను. ప్రతిపదార్థము నిట్లు వ్రాసి తరువాత,

"That is, I advise you to poison yourselves either with natural poisons or with immoderate quantities of salt or tamarind acid" "అనఁగా మీరు (కరవువచ్చినపుడు) సహజములైన విషములను గాని, లేక మితిమీరిన ఉప్పును చింతపండుపులుసును గాని భక్షించి ప్రాణములు విడువుడు" అని వేమన్న క్షామమునకు చావును మందుగా హితోపదేశము చేసెనని భావము వ్రాసెను! *

ఇట్టి వేమన పద్యములన్నిటి యందును వేదాంతార్థము కలదనుకొని మనవారొకరు వ్రాసిన వ్యాఖ్య యిచ్చెదను :—

"దీనికి రహస్యార్థముగలదు :— ఎట్లనగా 'ఉప్పు నీళ్ళలో వేసిన యెడలఁ (అనఁగా అది పుట్టుచోట) ఎట్లు కరిగిపోవునో అట్లే యీశరీరము నశించి పోవును. చింతపండు ఎట్లు పైబెరడున్ను లోపలిగింజయున్ను పండును అంటుకొనియు అంటుకొనకయు నున్నదో అట్లే సంసారములో నుండువాఁడును భార్యాపుత్రాదుల యెడ అంటి అంటక యుండవలయును. తాళకంబు నిప్పులో వేసినయెడల ఎట్లు మాయమై పోవుగా పోవునో అట్లే ఈ శరీరమును నిప్పులో వేసినయెడల కాలిపోవును. తగర మెట్లు భూమిలో వేసినయెడల ఉన్నతావు తెలియక నశించిపోవునో అట్లే ఈశరీరమును నశించి పోవును. కాబట్టి మీరు దేనినంతయు చూచుచుండియు దుర్భిక్షము సంభవించెనని దుఃఖించ వలదని భావము. ఇంతే యీపద్యార్థముగాని బంగారము చేయుదానికై చెప్పినట్లు భ్రమపడ గూడదు" †

ఇన్ని తొందరలేల? వేమనగూడ నొకానొక కాలమందు దీని నమ్మియుండెనేమో. పోనిమ్ము నమ్మకొనినయెడల ప్రపంచము మునఁగిపోవునా? పోనిండు. ఈ సందర్భమున ఇటీవల జర్మనీలోనో జపానుదేశమందో యెవఁడో శాస్త్రజ్ఞుఁడు రసమును బంగారముగా మార్చఁగలిగినవాఁడని పత్రికలలో నెల్ల ప్రకటింపఁబడిన విషయము మీజ్ఞప్తికిఁ దెచ్చుచున్నాఁడను. అదియసత్యమని మరలఁగొన్ని పత్రికలలో ప్రకటింపఁబడెననియు నామిత్రులొకరు చెప్పిరి. ఇది యసత్యమని దృఢముగానమ్మి

* 2. [illegible] ప్రతి సంపుటము గుర్తు వేమనశతకము [illegible])

† (వేదాంతసిద్ధాంతము. పు. ౬౧)

మనమే నెమ్మదిగా నున్నాము గాని, పరదేశమువారింకను ఈ విషయమై కష్టపడుచునే యున్నారు. ఇంతలోనే యెప్పుడో దీని తత్త్వము వారికంతములోఁబడిరాఁగా అప్పుడా తీర్థమును మనము భక్తితో నెత్తిపై ప్రోక్షించికొని పవిత్రుల మగుదుము! అదియట్లుండె.

రసవాదములో పరిశ్రమించిన వారికి వైద్యము సహజముగా లభించును. 'వాదభ్రష్టో వైద్యశ్రేష్ఠః' అను మాట మీరెఱుఁగుదురు. అట్లే వేమనకును కొంత వైద్యము వచ్చినట్లున్నది. కుక్క కఱచినందు కితని చికిత్స.—

"ఆ. కుక్క గఱచెనేని కూయనీయక పట్టి
ప్రక్కవిఱుఁగఁదన్ని పండఁబెట్టి
నిమ్మకాయఁదెచ్చి నెత్తిన రుద్దిన
కుక్కవిషము దిగును కుదురు వేమ" (౧౧౧౬)

ఈ చికిత్సను దప్పించుకొనుట కైనను నాకప్పుడును కుక్క కఱవకుండ దేవుని ప్రార్థింప వలసియున్నది! ఇదిగాక,

"భూమి క్రొత్తయైన భుక్తులు క్రొత్తలా" (౬౩౮)

"అంటనీక శని వెంటఁదిరుగు" (౬౬౬)

యను నిట్టి కొన్ని మాటలచే వేమనకు కొంచెము జోస్యము తెలిసినట్లున్నది. కాని యంతలోనే "జ్యోతిషము జనముల నీతులు దప్పించు" (౨౫౧౭) అనుకొని చాలించుకొన్నాఁడు.

ఈ రసవాదవిద్య నేర్చి వేమన్న యంతయో సంపన్నుఁడయ్యెనని యూహింప వీలులేదు. ఈ విద్య ముఖ్యముగా విరక్తులగు వైరాగులవద్ద నుండును. దీనికొఱకై వేమన్న మొదట కంసాలి వారినిగూడ నాశ్రయించినట్లున్నది. వారు దొంగలని గురుతెఱిఁగియో నిట్లు వాదించెను:—

"ఆ. కల్లలాడుదురిల కంసాలి దొంగని
అతని సొమ్ము కెట్లు అతఁడు దొంగ!
మన్ను బంగరుగను మఱిచేసి పెట్టఁడా?..." (౯౫౧)

కాని యితఁ డాశ్రయించిన కంసాలిగురువు, సామాన్యముగ నిట్టి రసవాదగురువుల వలె, ఇతనికి 'దగా' చేసెనేమో. కావున కోపించి, విసిగి, "కంసలికిని మించు కపటజాతి లేదయా" (౩౧౯౮) యని యాకులమునకే యొక తిట్టుతిట్టి తరువాత వైరాగుల నాశ్రయించెను గాఁబోలును. ఇతనికి గురువనఁబడు 'లంబికాశివయోగి' యీతెగవాఁడే యనుకొనుచున్నాను. వీరిసేవచే వానికి వైద్యము వచ్చుటకు తోడు, వీరి సహవాసము చేయుచున్న కాలమునందే గొప్పమార్పును గలిగించినది. దానిని గూర్చి ముందు విన్నవించెదను.

శ్రీః

నాలుగవ యుపన్యాసము

వేమన కాలమందలి మతధర్మముల స్థితి

మేము ఇంటిసంసారమునందు కలిగియుండవచ్చునట్టి పరిణామములను కొన్ని యిదివఱకే యూహించితిమి. దీనికన్నను పెద్దసంసార మొకటున్నది. సంఘము, ఆలుమగల కలహము, బిడ్డలకు నిష్ప్రయోజకత్వము, దారిద్ర్యము—మొదలగునవెన్ని యుండినను వేమనవంటివాని యుక్కుమనసు అంతగా చెదరియుండదు. అరాచకము, అజ్ఞానము, స్వార్థపరత, వంచన, మొదలగు నన్యాయములచే తన కాలపు సంఘము పడుచున్న యవస్థ వేమనను 'ఇంటిలోని పోరు' కన్న ఎక్కువగా కలతపెట్టినది.

నాలుగు పురుషార్థములలో ఇప్పటి సాంఘిక రాజకీయ పరిణామములను గణింపు ప్రధానశక్తి కామసాధకమగు నర్థము. ప్రాచీనసంఘమును, రాజ్యమును ముప్పుతిప్పులఁ బెట్టినది మోక్షసాధకమగు ధర్మము. అనఁగా, ఇహలోక సౌఖ్య కాముకులై వానిని సాధించు నర్థమును సంపాదించుట. తన్మూలమున సంఘమును బలవంతముగాఁ జేసికొని రాజకీయస్వాతంత్ర్యమును సాధించుట, ఇప్పటి మన పరాయణము. మోక్షధర్మముల చింత యెవరో కొందఱు వ్యక్తులను కలతపెట్టవచ్చును గాని మొత్తముమీఁద మనము కాముకులము అర్థికులము. ప్రాచీనులలో నిట్లుగాక మోక్షధర్మములను గూర్చిన సంస్కారము చిన్ననాఁటినుండి ప్రజలకు బోధింపఁ బడుటచే వారి కార్యాకార్యములను అదే నిర్ణయించుచుండెను.

అనఁగా నిప్పటి వారందఱును అధార్మికులైనబద్ధులని కాని, ప్రాచీనులందఱును ముముక్షులగు ధర్మావతారులని కాని చెప్పరాదు. మఱియు ఇప్పటి మనమందఱమును కుబేరులము, మన్మథులమునై వారందఱు బికారిసన్యాసులుగానుండిరనియుఁ జెప్పుట నాయభిప్రాయము కాదు. పంచేంద్రియములును హృదయమును వారివలె మనకున్నవి. మనవలె వారికినుండినవి. కావున ఇహలోకమందలి సుఖస్వాతంత్ర్యములం దాశ కాని, ఇందలిబంధముల నుండి తప్పించుకొనవలెనను కోరిక గాని యిరువురికిని సమానమే. అప్పటి ధర్మమెంత మంచి చేష్టలను జేసినదో యిప్పటియర్థమును అంతే

చేయుచున్నది. ధర్మబుద్ధితో సర్వశక్తులను వెచ్చించి సత్రములు, సోపానములు, చెఱువులు, కాల్వలు మొదలగునవి నిర్మించి పరోపకారముతో జన్మము సార్థకము చేసికొనిన త్యాగశీలురు వారిలోఁగలరు. ధర్మభ్రాంతితో జనులను హింసించి, చంపి, దోచి, దొమ్మిచేసినవారును వారిలోనుండిరి. అహోరాత్రమును [illegible] ప్రజాభివృద్ధికెంతయు తోడ్పడువారు నేఁడును గలరు. అక్షరలక్షలిచ్చినాఁడని చెప్పఁబడు భోజరాజుకన్న అజ్ఞానములై వెట్టిగా రెవరుండఁగలవా? ఇట్టి ద్రవ్యలోభముచే ఇతరులను వశపఱచుకొని నిర్గతులనుగాఁజేసి వారిజాతినీతిజీవనములను ధ్వంసముచేయుచున్న వ్యాపారులిప్పటి ప్రపంచమున ననేకులుండుట మీ రెఱుఁగనిది కాదు.

కావున నేఁడు, ధర్మమనుపదమును న్యాయమునకుఁ బర్యాయముగా నుపయోగింపలేదు. సామాన్యవ్యవహారములో నీరెండుపదములును ఒకటిగానే వాడఁబడుచున్నను మన మిప్పుడు కొంత భేదమును గల్పింపవలసి యున్నది. న్యాయము, మనుష్యుని హృదయమందు సహజముగా జనించు దయ, ఔదార్యము మొదలగు సద్భావములచే నిర్ణయింపఁబడును. ధర్మము ఒక జాతికో వ్యక్తికో యోగక్షేమములు కలుగవలయునని తప్పక యాచరింపవలసినదిగా పెద్దలు ఏర్పఱచిన నియమము. న్యాయము ఎవరికిని కష్టనష్టములు రాకుండఁ బ్రయత్నించును. ధర్మము ఎవరి కష్టసుఖములను గమనింపదు. న్యాయము ధర్మము గావచ్చును; ధర్మము న్యాయము కావచ్చును; కాని అయియే తీరవలయునని నిర్బంధములేదు. శైవునిదాఁకిన సచేలస్నానము చేయవలయుననుట వైష్ణవుని ధర్మము; కాని న్యాయము కాదు. పంచములను గూడ మనవంటి మనుష్యులుగా భావించి దగ్గఱఁ జేర్చుట న్యాయము; కాని హిందువుల ధర్మము కాదు. అనఁగా న్యాయము మనుష్యజాతి సామాన్యము; ధర్మము అవాంతరభేదములకు చేరినది. న్యాయమునకు ఇహలోకమందు దృష్టి, ధర్మమునకు పరలోకమందు. కావున న్యాయము సార్వకాలికము; ధర్మము మార్పులకు లోఁగునది. పరలోకదృష్టి చాలవఱకు నశించిన యీ కాలమందు ధర్మము నశించుచున్నది. పరలోకము అతీంద్రియవస్తువుగావున దానియందు నమ్మకగలవారు తమయనుభవముకొలఁది, అనుమానముకొలఁది, దానిని సాధించుటకు వేఱువేఱు మార్గములను వెదకుదురు. వెదకలేనివారు తమకెవరియందు గౌరవముగలదో వారిమాటనమ్మి వారు చెప్పినత్రోవ నడతురు. ధర్మభేదములిట్లేర్పడును. ప్రకృతము ఆనమ్మకము చాలవఱకు నశించుచున్నదిగావున పూర్వమున్న ధర్మములును మనలో నశించుచున్నవి. ఇందుచే మనము వస్తువా లౌకికమా యను విషయము ఎవరియంతకు వారే పరలోకయాత్ర మొదలిడవలసివచ్చినను, నిర్ణయించుకొనవలెను గాని వేఱుమార్గము గానను. అది యుత్తమపక్షము.

ప్రాచీనులు మోక్షకాంక్షులట్టిని. అనగా అధునికులకు వ్యాత్రము మోక్ష మక్కరలేదా! మోక్షమిచ్చుగోరుట మనుష్యస్వభావము. కోరక యుండుట యసాధ్యము. తక్కినజీవరాసులకంటె మనుష్యునకు విమర్శము ఊహ యను రెండు మనో ధర్మము లెక్కువగా నుండుటచే, ఫలమున్నను లేకున్నను మించినవిషయములను విమర్శించుట, తెలియనిదాని నూహించుట, అతనికి సహజములైనవి. దశదిక్కు లందు ఇన్నివిధములని కాని యింతసంఖ్య గలవని కాని తెలియరాని చరా చరవస్తువు లెచ్చటఁజూచినను గలవు. వానిలో గొన్నిపరస్పరము మిత్రములు; కొన్ని శత్రువులు; కొన్ని రెండును గానివి. ఇవి యేల యున్నవి? రూపము, రుచి, వన్నె, పరిమాణము, గుణము, శక్తి మొదలగు నన్నివిషయము లందును ఇవి యొకదానివలె నొకటి యుండకపోవుట యేల? ఇవి పరస్పరసుఖదుఃఖ ముల నెందుకు కలిగించును? ఇవి పుట్టుట, పెరుగుట, చచ్చుట యేల? మటియు అట్లనఁగా నేమి? వీని యసంఖ్య క్రియలన్నియు తమంతటనే జరుగుచున్నవా? వీనిని మార్పుసాధ్యము లేదా?— ఇత్యాదిప్రశ్నలకు ప్రత్యుత్తరమును గోరుట, తెలియక పోయినచో మోసపడుట, మానవధర్మము, ఇట్లు తెలియవలెనను నాశ గలిగియు తెలియలేకపోవుట మనుష్యునకుఁగల యన్నిబంధములలో మొదటిబంధము. చలి వేఁడులు, పుట్టుచావులు మొదలగుబంధములు తక్కిన సృష్టిలోని వస్తువులకువలె మనుష్యునికిని సమానమైనను ఈబంధమొక్కటి యితనికెక్కువగాఁగలిగి, తక్కినవాని కున్న నైశ్చింత్యసుఖమును ఇతనికిలేకపోయి, బ్రమచే సహింపరానిదైనది. నాఁటినుండి నేఁటివఱకును మానవజాతిప్రయత్న మంతయు ముఖ్యముగా హేయజ్ఞానబంధమునుండి తమ్ము విడదలించుకొనుటకే వినియోగ మగుచున్నది. ఈసహజమైన ముక్తికాంక్ష నాకస్మికముగా విడలుటకు అధునికులందరు తోఁటలోని పశువులో పశుపతులో కాలేరు గదా! ఆబంధమట్లే యున్నది. తెగలేదు. తెంచుకొను ప్రయత్నములను నిలువలేదు. కాని తెలిసికొనుటకు వేఱుమార్గము వెదకుచున్నారింతే. ప్రాచీనులు సర్వసంది గ్ధమైన యాస్పష్టిని సముదాయముగాఁ బరీక్షించి, ప్రతివస్తువునందును గలుగు సంజేహమును ప్రత్యేకముగాఁ దీర్చుకొనుట యసంభవముగా నెఱిఁగి, ఈవిచిత్ర వైరుధ్యమునకు మూలకారణమొకటి యుండవలయునని నిశ్చయించి, తమ ప్రయత్నమంతయు నాప్రక్కకుఁ ద్రిప్పి పనిచేసిరి. ఫలమేమనఁగా ఒక్కొక్కరి యూహయు అనుభవమును వేఱువేఱు కారణములచే వేఱువేఱుగా నుండుటచేత, మూలమూర్తి యొకటియైనను ఒకవిధముగా నుండక, పలువిధములుగా మాటి మనకష్టమును మఱింత హెచ్చించినది. ఆది సగుణమని కొందరు, నిర్గుణమనికొందఱు, శూన్యమని కొందఱు రెండును గానిదని కొందఱును తెల్పిరి. ఇక సగుణమూర్తి యని

యంగీకరించిన వారిలో నెన్ని సిద్ధాంత భేదములు? దానియాకారము, లింగము, వన్నె, అవయవములు, గుణము, భాష మొదలగు దేనియందును ఒకటివలె నొకటిలేని వేఱువేఱు రూపము లామూలమూర్తికి వచ్చినవి. ఇట్లు చెఱసాల వదలి రావలయు నని ప్రయత్నించి వాకిట కాలుపెట్టఁగనే ఉన్నసంకెళ్లు వదలుట యట్లుండ క్రొత్త సంకెళ్ళు వచ్చినట్లయ్యెను! అన్నిబంధములకన్న పెద్దబంధము మోక్షమే యయ్యెను! కావున నీమార్గము ఫలములేదని అధునికులగు పాశ్చాత్యులును వారినాగరకత ననుసరించినవారును, కంటికిఁ గానవచ్చు పదార్థము నొక్కొక్కదానిని ప్రత్యేకముగ పగులఁగొట్టి యంగాంగములు పరీక్షించి, దానిగుణనియమములను గనిపెట్టి, ఆపదార్థ విజ్ఞానమూలమున సృష్టి రహస్యపులోఁతును జూడఁ బ్రయత్నించుచున్నారు. కాని యీబావిని ద్రవ్వినట్లెల్ల భూతములు బయలుదేరుచున్నవి! ఈ యిసుకపాతర కంతేది? మఱియు నెన్నఁడును మనుష్యునిచేతికందని, కొలఁతకుఁ జిక్కని పదార్థములు ఖగోళాదులు కోట్లకొలఁదిఁ గలవు. వానిని దెలిసికొనుట కనుమానముతప్ప వేఱేమిమార్గము! కావుననే సూర్య చంద్రాదులనుగూర్చి అధునికుల యూహాలు వింతవింతలుగా బయలుదేఱుచున్నవి. ఇంతకష్టపడి మనుష్యజాతి బ్రతికినన్నాళ్ళు పరీక్షించి పరీక్షించి తమ సంపాదించినజ్ఞానమును వ్రాసిపెట్టినను, అదియే యీలోక సృష్టి యంతయై, యొకమనుష్యునికే కాదు, అందఱుఁజేరినను జీర్ణించుకొన వీలులేనంత యైపోవును గాన, ఇందుచే బ్రదుకు మఱింత కష్టమే యగునేమో! మఱియు ఇట్లు వస్తువులను ప్రత్యేకముగా పగులఁగొట్టి పరిశోధించుటచేత, ఇదివఱకును మన మెఱుఁగనివానియందలిశక్తులు కొన్ని యెఱుఁగఁగలము; వాని నుపయోగించుకొని బ్రతుకులో కొన్ని యనుకూలములను కల్పించుకొనఁగలము: 'ఇది యెట్లు?' అని యడిగిన కొంతవఱకును జవాబియ్యఁగలము. ఇదియొక విధమైన చిన్నమోక్షము. ఇంతే కాని యీప్రపంచమేల యిట్లు జరుగుచున్నది? దీనికి మూలమేమి? ఇత్యాది ప్రథమ ప్రశ్నలకు ప్రతిధ్వనితప్ప వేఱుప్రత్యుత్తరము గలదా? ఇట్లు అధునికులు మోక్షమును సంపాదించుటకై వేఱుమార్గమునఁ బ్రయత్నించి ప్రాచీనులవలె తుదకు బద్ధులే యగుచున్నారింతే కాని వారు మోక్షద్వేషులు గారని చెప్పవచ్చి చాలఁ బెంచితిని.

ఈమోక్షదృష్టియే ప్రాచీనులను ధార్మికులనుగాను అధునికుల నార్థికులనుగాను జేసినది. పరలోకసుఖము వారిపరమార్థము, ఇహలోక సుఖము వీరి పరాయణము గాఁ బరిణమించినదనుట వేఱుగా చెప్పఁబనిలేదు.

వేమన యిట్టి ధార్మికులగుంపులోఁ బుట్టినవాడు. అతని కాలమునకు చాలనాళ్ళ క్రిందనే మనలో మోక్షధర్మములు వేఱువేఱుగా స్థిరములై యేర్పడినవి. వాని

సత్యమును సంపాదించుటయే పాపమని తలంపబడెను. మనోక్తు, ప్రత్యేకవ్యక్తులకు సంబంధపడలసిన, అనగా ఎవనియంతకువాడు పరీక్షించి నిర్ణయించుకొనవలసిన, మోక్షధర్మములు సంఘమునకుఁజేరి, అసంఘము వారందఱును వాని యధికారమునకు లోపఁబడలసి వచ్చుటచేత, తమ స్వతంత్రబుద్ధి నుపయోగించు ధైర్యమే ప్రజలకు నశించియుండెను. ఏజాతిలోఁ బుట్టినవాని కాజాతిలో పెద్దల నిర్ణయించిన ధర్మమే సత్యమైన మోక్షపథమని నమ్ముట, ఇతరమతములు నీచములు, అసత్యములని, తిరస్కరించుట, పైరెంటిని సాధించుటకుఁ గాకలసిన తర్కశాస్త్రకౌశల్యము సంపాదించుట—ఇవి చిన్ననాఁటినుండి మనుష్యులకు నేర్పఁబడుచుండెను. ఇందుచే భుక్తి గోరి సంభవించు రాజకీయకలహములకన్న, ముక్తిని నిర్ణయించు మతకలహములే ప్రబలములై సంఘము నావరించి, దేశము నన్యాక్రాంతముచేసి, పరలోక మోక్షమెట్లున్నను, ఇహలోకబంధమునుండిని మతింతబిగువుచేసెను.

ఈ కాలమందు మనదేశమునవ్యాప్తిలోనుండిన ప్రధానసిద్ధాంతములు రెండు; ద్వైతము, అద్వైతము. బహుదేవతావాదులైన జైనులు ఆంధ్రదేశమును చాలనాళ్ళ క్రిందనే వదలిపోయిరి. వారాంధ్రదేశమందు మతవ్యాప్తి కెక్కువ ప్రయత్నించిరా యను విషయమే సందిగ్ధము. శూన్యవాదులైన బౌద్ధులన్ననో భరతఖండమందే నిలువ నీడలేక వలసపోయిరి. పాపమిఁక ఇట్లు తలకందని విషయములకై తగవులాడలేక, కన్నులకుఁ గానవచ్చినదే సత్యమనియు తర్కమున దంతయు మిథ్యయనియుఁ దలఁచి, 'అప్పుచేసియైనను నేయిన్నాగి చావవలయు' నని నిర్ణయించిన సుకుమారబుద్ధులు చార్వాకులు, అన్నిమతములవారికిని శత్రువులై బ్రదుకుపెరువుగానక యంతర్ధానమే పొరి. సృష్టిచేసిన వాఁడు, సకలకళ్యాణ ఈచరాచర ప్రపంచమును వినోదమునకై గుణములచే నిండినవాఁడు, నిర్గుణశూన్యుఁడు. దీనిని రక్షించువాఁడు, తుదకు తన కిష్టము వచ్చినప్పుడు ధ్వంసముచేయువాఁడు నగు చేతన మూర్తి యొకఁడు గలఁడనియు, అతని నారాధించి భక్తిచే ప్రసన్నుని జేసికొంటిమేని తనలీలాసృష్టియందలి బంధములను దప్పించి, మనలను తనవంటి నిర్ద్వంద్వులనుగాఁజేసి, తనవద్ద స్థిరముగా నుంచుకొనుననియు, అదేమోక్షమనియు, సగుణ బ్రహ్మవాదులగు ద్వైతులు తలఁచిరి. వీరికి విరుద్ధముగా బ్రహ్మ యొక్కఁడే సత్యమనియు, తక్కిన నామరూప విశిష్టమగు ఈ చరాచర ప్రపంచమంతయు మిథ్యయనియు, బ్రహ్మకే యొకొక్కమాఱు మాయ యావరింపఁగా, ఇట్లు వేఱువేఱు గుణరూపములు గలిగినట్లు గానవచ్చునే కాని, యది నిర్గుణమనియు, కావున ప్రతివస్తువును మాయావృతమైన బ్రహ్మమే యనియు, ఇట్లు 'నేను బ్రహ్మను' అనుజ్ఞానమును సంపాదించి అవిరతముగా అట్టి ధ్యానము చేయుచుండిన న్యాయభేదానుభవము గలుగుననియు, అదే మోక్షమనియు

నిర్గుణైకబ్రహ్మోపాసకులగు వైష్ణవులు తలంచిరి. కాని యీయుపాసనాజ్ఞానమును అనాయాసపూర్వకముగా సాధించి వైష్ణవబంధమునుండి విముక్తిని పొందుటకు సామాన్యులకు సాధ్యముగాదనియు, దానికిఁ గావలసిన ఓర్పు, దార్ఢ్యము సంపాదించుటకు మొదలు సగుణతగు కస్తువు నుపాసింపవలయుననియు, ఆపైన నీక మూర్తిని సర్వాసద్గుణపరిపూర్ణముగా ధ్యానించుచుండిన నది నిర్గుణోపాసనకు దారి చూపునని యు, నిది లేని దది యసాధ్య మనియు అవైష్ణవులు తలంపబలసినచ్చెను.

"క. ఈడుగని సగుణోపాస్తికిఁ
గడంగక నిర్గుణమె యాదిఁగైకొనినన్ బె
ద్దెడిదేమి యడుగుపోయిన
కడవనుబోసిన జలంబు కైవడియె కదా"

(శివయోగ సారము. ౫౯)

కావున అవైష్ణవాదులందఱను చిన్ననాఁటనుండి సగుణబ్రహ్మోపాసనఁజేయఁగలసినచ్చెను. ఫలమేమనఁగా, వారిలో నొంబది పాళ్ళు సగుణబ్రహ్మవాదుల పూజలు, ఉత్సవములు, వేషములు, వినియోగములు మొదలగు నన్నిపద్ధతులను అవలంబించి, సిద్ధాంతమునకవైష్ణవులైనను వ్యవహారమునకు వైష్ణవులేయై యంతటిలోనే తృప్తిఁ బొందిరి. సగుణోపాసకులకును వీరికిని భేదము లేక పోయెను. అప్పటికి హిందూపులలో ప్రధాన దేవతలై పరస్పరము భిన్నులైన శివుఁడును, విష్ణువును ఒకటే బ్రహ్మయొక్క— పరిణామరూపములేయని చెప్పి 'శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే', యని యొకవిధముగా సమాధానము చేసికొనిరేకాని, సర్వమును బ్రహ్మయే యను మహోదాత్తమతమునకుఁ జేరినవారయ్యు 'శివాయ బుద్ధరూపాయ' యని కాని. 'జినరూపాయ' యని కాని చెప్పఁగలిగినంత విశాలసంస్కారము వారికిఁ గలుగకపోయినది. హరినిగాని హరునిగాని ప్రత్యేకముగఁ గొలుచుననుకూలము తప్పి, యిద్దఱికి బ్రొయ్యక్కలు చెల్లించుట, ఇద్దఱికిని జీవభములు గట్టుట మొదలగు పనులలో ద్విగుణశ్రమవ్యయములకు పాల్పడవలసి వచ్చెను. కొందఱు బుద్ధిమాంద్యము లీకష్టమును దప్పించుటకు ఈ రెండుమూర్తులను ఒకటే దేవతయున నొకటే మూర్తిలోఁ జేర్చి హరిహరస్వామి యనుపేరఁ గొలువఁజూచిరి కాని, వేషము, వస్త్ర, గుణము, శక్తి మొదలగు నన్నిటియందును పరస్పరము భిన్నులైన ఈ రెండు మూర్తులనేకీకరించుట మనుష్యశక్తికి మీఱిన పనిగావున నా ప్రయత్నము సఫలము గాలేదు.

నిర్గుణబ్రహ్మవాదులగు వైష్ణవుల యభిప్రాయమే యిట్లైన నీక సగుణ బ్రహ్మవాదుల పరిణామము నడుగవలెనా! గుణమనుపదార్థము నెఱుఁగు అంటఁగట్టితెచ్చి అస్మదీయ మగుణము, మన యనుభవము, అభిరుచి, వీని కొలఁది ఘనాఘనమును. మనుష్యుల

కొందఱకు ఒకే విధమగు అనుభవమును అభిరుచియుఁ గల్గకుండుటను వారి యుపాస్య మూర్తి ఏకరూపము సంభవింపదు. కావున కొందఱు మాధుర్యము, సౌందర్యము ప్రధానముగాఁ గల మహావిష్ణుమూర్తిని కొందఱు ధ్యానించి పూజించఁగా, మఱికొందఱు, ధైర్యము, శౌర్యము, నిగ్రహపరాక్రమములుగల పరమశివుని నుపాసించిరి. ఇంతటితో నిలుచునా? మనుష్యుల యోగ్యత, సంస్కారము, సమయము, సందర్భము—వీనినిబట్టిగూడ వేఱు వేఱు గుణములయందభిమానము గల్గుట సహజము గావున, పైవారి పరివారవ్యక్తులందు జారత్వము, చోరత్వము, పక్షపాతము, కపటము మొదలగు గుణములు చేరఁగల్గినవి! ఇట్లు సృష్టి లోని రహస్యములను తెలిపి బంధమోక్షములకు మార్గముగా నేర్పడవలసిన యీ వారి వారమూర్తులలో పరస్పర భేదమట్లుండఁగా ఒక్కొక్క మూర్తియును అనేక భేదములు గలదైనది. ఉపాసనసాధనములుగా నుండవలసిన విగ్రహములు దేవతలుగానే తలఁపఁ బడెను. సంఘదేవతలు జాతిదేవతలుగను, ఊరిదేవతలుగను, ఇంటి దేవతలుగను అవతార భేదములు దాపురించివచ్చెను; ఉపాస్యదేవతలలో నిన్ని భేదములున్నప్పుడు ఉపాస కులలో భేదములుండుటలో విచిత్రమేమి? ఉపాస్యదేవతలమాట యట్లుండఁగా, మనుష్యులలోనే కాలము, దేశము, సంస్కారము, వాడుక, స్వభావము—మొదలగు వానిచే నసంఖ్యభేదము లేర్పడును గదా. అవన్నియు ఉపాస్యదేవతయందును సంక్ర మించును. చూడుఁడు. మాధ్వులకును రామానుజీయులకును దేవత యొక్కటే కదా. ఇరువురును ఊర్ధ్వపుండ్రము (నిలువునామమును) ధరించువారే. కాని వారిదేవతకును ఊర్ధ్వ పుండ్రమే వేషమైనది. కాని యది గోపీచందనముతోనా తిరుమణితోనా యనుటలో భేదముగలిగినది. మాధ్వుల దేవత గోపీచందనప్రదేవత; శ్రీవైష్ణవులది తిరుమణి దేవత. వీరిలో తిరుమణిపుండ్రము రెండు తెరఁగులు: తెంగల, వడగలయని. శ్రీరంగములో తెంగల రఙ్గనాథుఁడు; కుంభకోణములో వడగల శార్ఙ్గపాణి. ఈ యిరువుర నామముల కలహమునింకను ఏకోర్టువారును తీర్పఁగలుగలేదు. భేదమునకు తరువాతి మెట్టు ద్వేషము. ఒకరిపై నింకొకరి కసహ్యము. పరస్పర కలహములు. ఇట్లు మోక్షమునకై యున్న ముప్పుత్రిప్పులఁబడి తుదకీ మొసలినోటికే వచ్చి పడినట్లైనది మనుష్యుల యవస్థ!

ఎప్పుడిట్లు సగుణనిర్గుణవాదములు రెండును ఏకమై సత్యమును నిర్ణయించుటకు బదులు సంసారమును వృద్ధిచేయుటకే మొదలుపెట్టెనో, అప్పుడే తత్త్వజ్ఞానమునకుఁ గావలసిన నిష్పక్షపాతము, విరక్తి మొదలగు సద్గుణములు నశించి, స్వార్థపరత, స్వాభిమానము మొదలగు సంసారిలక్షణములు మతములలో చేరినవి. బ్రాహ్మణులలో ననేకులు తత్త్వజ్ఞానము [illegible] వదలిపెట్టి ముక్తి [illegible] చేసి, కాలక్షేపమునకు స్వార్థమును చేసికొనిరి. లెక్కలేనివారలు మతబోధ చేయుచు [illegible] ములచే వారికి [illegible]

నను ద్రిప్పుకొనుచు, జనుల కులాచారముల నిర్ణయించి, బహిష్కారములు, పాదతీర్థములు, ప్రాయశ్చిత్తములు మొదలగు మార్గములచే సంభావనలు సంపాదింప మొదలిడిరి. యమనియమములు నిత్యకర్మములుగాఁ గలిగి, విరక్తి జాతిధర్మముగాఁ గలిగి, 'స్వస్తి ప్రజాభ్యః' అనియు 'జయతు జగతాం కర్మ వైకుంఠనాథః' అనియు నిత్యజపము చేయుచు, ప్రజాసేవకై దారిద్ర్యమే వ్రతముగాఁ బూనవలసిన విప్రులా కాలమం దెట్లుండిరో, యీక్రిందిపద్యమువం దొకానొక బ్రాహ్మణపండితుఁడే యిట్లు వర్ణించినాఁడు.

"జారాంశ్చోరాన్ కిరాతాన్ జనపదమధమాన్ రాజపాలాన్ మహీశాన్
శిష్యాన్ కృత్వాఽతిమత్తాః శ్రుతినయవిధురాః శ్రోత్రియైర్బ్రహ్మనిష్ఠైః,
పాకంనో భుఞ్జతేఽమీసకృదపివితతిం పర్వతేఽగ్రే న తేషాం
సంకేతేనైవ సిద్ధం తదిదమవిదుషాం శ్లాఘ్యమాచార్య పుంస్త్వమ్॥"*

(విశ్వగుణాదర్శము)

ఇట్లు సంఘమునకు సేవచేయుటకు బదులుగా దానిపై నధికారము సంపాదించుట కొందఱి జన్మసిద్ధమాయెను. దానికై మొదలు బలవంతులగు ప్రభువుల నాశ్రయించి వంచించి లోఁబఱచుకొనుట విద్యగా నేర్పడియెను. ఆ కాలమందలి చిల్లర ప్రభువులను ఎట్లు వీరు లోఁబఱచుకొనుచుండిరో యీక్రిందిపద్యములు విశదీకరించుచున్నవి.

"ఆనన్దబాష్పరోమాఞ్చౌ యస్యస్వేచ్ఛావశంవదౌ
కింతస్య సాధనైరన్యైః కింకరాస్సర్వపార్థివాః"
"కౌపీనం భసితాలేపో దర్భాః రుద్రాక్షమాలికాః
మౌన మేకాసికా చేతి మూర్ఖసంజీవనాని షట్" †

(నీలకంఠదీక్షితుని కలివిడంబనము)

---

* ఈ ఆచార్యపురుషులు— జారులు, దొంగలు, బోయలు, దోఁపిడికాండ్రు, పాళెయగాండ్రు, దొరలు—వీరిని శిష్యులనుగాఁ జేసికొని, మిగుల మదించి, వేదవిద్య యెఱుఁగకయున్నను, శ్రోత్రియులగు బ్రహ్మనిష్ఠులతోడ పంక్తిని భుజింపరు; వారియెదుర నీ మూరును ద్రొక్కరు. ఈ యజ్ఞానుల యాచార్యపురుషత్వము సంకేతముచే మాత్ర మేర్పడినదిగాని వేఱు కాదు—అని—తా.

† ఎవని కానందబాష్పములు, రోమాంచము, స్వాధీనముగా నుండునో యట్టివానికి తక్కిన సాధనము లేల? దొరలెల్ల సేవకులే. కౌపీనము, భస్మధారణము, చేతులలో దర్భ, రుద్రాక్షమాలికలు, మౌనము, ఒంటరిగా నుండుట ఈయాఱును మూర్ఖులకు బ్రదుకఁదెరువులు, తా.

ఇట్లు దంభమే జీవనముగా వర్తించినను అంత నష్టముండదు. మఱేమనఁగా సంతతాభ్యాసముచేత ఈదంభమే స్వభావముగా మాఱుట, ఇది యన్యాయమను జ్ఞానమే లేకపోవుట, యనుననర్థములు సంభవించినవి. బ్రాహ్మణులు నిజముగా మేము భూలోకదేవతలమనియే తలఁచిరి. జంగాలు తాము సాక్షాత్తు జంగమపరమశివులనియు నమ్మిరి. కావిబట్టలు గట్టినమాత్రమున అందఱును తన్ను పూజింపవలయుననియు, లేకున్నవారు పతితులగుదురనియు, ఇంచుమించు ప్రతిసన్న్యాసియు విశ్వసించెను. గొప్పవారియందలి గొప్పతనమును జూచియో, లేక కలదనుభ్రాంతిచేతనో, అల్పులు వారిని పూజించి గౌరవించుట తప్పుగాదనుటయే కాదు; ధర్మముగూడ. కాని, ఆగొప్పవారే ఆపూజకు తామర్హులనియు, అదిచేయనివారు నిజముగా చెడుదురనియు, నమ్ముటకు మొదలిడినప్పుడే ప్రపంచము పాడగుటకు ప్రారంభము.

ఈవిధముగా తత్త్వములు మతములుగా మాఱి యహంకారాభిమానములు ప్రబలించిన వెంటనే మునుపటికే యొకవిధముగానున్న జాతిభేదవ్యాసంగములు ప్రజ్వరిల్లి ఉపజాతుల, ఉపోపజాతులను అసంఖ్యముగా సృష్టిచేసెను. బ్రాహ్మణులు మొదలు చండాలురవఱకును అందఱును తమకన్న నొక తక్కువజాతి కలదనుకొని సంతోషించిరి. చండాలురను బ్రాహ్మణులెంతదూరమున నుంతురో యంతదూరమున చండాలురచే నుంచఁబడిన 'డొక్కలవారు' అను అడవిజాతివారిని నాచిన్నతనమందు చూచినాను! జన్మభేదములకు తోడు మతభేదములును జేరి, ఈజాతులలో నొకరితో నింకొకరు భోజనము, వియ్యము మొదలగు సాంఘికధర్మములట్లుండ, స్పర్శమునుగూడ సహింపనట్లు చేసెను. వీరందఱిపైనను అవకాశము దొరికినప్పుడెల్ల అధికారము చెలాయించి, బ్రాహ్మణులు మర్యాద, ధనము మొదలగువానిలో 'దేవాంశము'ను * సంపాదించుకొనఁ జొచ్చిరి. వీరిలో విద్య వివాదమునకుమాత్రము పనికివచ్చునది యాయెను. ఏశాస్త్రమును ఏకొలఁదిని నేర్చుకొన్నను దానికిఫలము పరముఖభంగమై తర్కశాస్త్రపాండిత్యమావశ్యకమాయెను. రాజసభలలో నిట్టికోవిదుల కొట్లాటలు నిత్యకార్యములై, అందు గెల్చినవారికి 'దుశ్శాలువలో' సుశాలువలో బహుమానము దొరకుచుండెను. ఇట్టి వాదములనుగూర్చి వేమన్న యేమన్నాఁడు?

" ఆ. సాటిచేయవచ్చుఁ జదివివాదములాడు
చదువరులను జెట్టి సముదయమును
పోరిపోరి గెల్చు నోరు నోవనివాఁడు..." (౩౯౩)

---

* దేవస్థానములందు నైవేద్యమును భక్తులకు, వినియోగము చేయుటకుముందు పూజారుల కిచ్చు ప్రత్యేకభాగమును 'దేవాంశ' మనిరి.

తుదకు పండితుఁడైనవాఁడు దేవళమునకుఁ బోయినప్పుడు తనకుఁతగిన మర్యాద జరుగకుండిన, పూజారులను విడిచి,

"ఐశ్వర్యమదమత్తోసి మాంనజానాసి దుర్మతే
పరైః పరిభవే ప్రాప్తే మదధీనా తవస్థితిః" *

(ఈపద్యము పలువురుపండితులు చెప్పినట్లు నాయెఱుక)

అని బ్రహ్మనే బెదరించుస్థితికి బ్రాహ్మణులు వచ్చిరి!

అనఁగా మనుష్యులందఱు నట్లేయుండిరని కాదు. అది యసంభవము. నిజమైన విరక్తులు, తత్త్వదృష్టిగలవారు, శమదమాది సంపన్నులును అందందుండిరి; కాని వారికి సంఘమందు వ్యాప్తి చాలకుండెను.

"ఆ. భూమిలోన పుణ్యపురుషులు లేకున్న
జగము లేలనిల్చు పొగులుఁగాక,
అంత తెలుచు దొరక రాడ వాడను గాని..." (౨౫౪౯)

అని వేమన్నయే యన్నాఁడు. ఇట్లు సంఘమందెల్ల నిందమించుగా నొక ప్రక్కన జ్ఞానమును వేఱొకప్రక్కన వ్యామోహమును పరస్పరసహాయముతో వృద్ధిఁ బొందుచుండె ననుటలో సందేహము లేదు.

వేమన కాలమందలి సంఘస్థితి యిది. ఇతఁడు శైవమతము నాశ్రయించిన కుటుంబములోని వాఁడని మొదలే చెప్పితిని. అందును బసవేశ్వరునిచే వ్యాప్తికి తేఁబడినదియు, బ్రాహ్మణులకన్న నితరజాతులలోనే చాల వ్యాప్తిఁ గాంచినదియు నగు లింగధారి వీరశైవమతమునకుఁ జేరియుండును. ఈమతము జాతిభేదతిరస్కారముతోనే మొదలైనను, దీని నాశ్రయించినవారే వేఱుజాతియై, అందులోను, అవాంతర భేదములు గలిగి యిప్పటికి నట్లేయున్నది. ఇఁక చుట్టుప్రక్కల ప్రబలియున్నది వైష్ణవమతము. సహజముగా నితరులు చెప్పిన మాటలు విచారింపక నమ్మని వేమన వంటి విమర్శకునకు, పైరెండు మతములలో నేదిగాని తత్త్వపిపాసనార్పఁగలిగి యుండలేదు.

"ఆ. పునుఁగు పిల్లికేల పుట్టించె వాసన?
కనకము తనకేమి కల్లఁజేసె?
బ్రహ్మచేఁతలెల్ల పాడైనచేఁతలు..." (౨౫౬౧)

---

* ఓ దుర్మతి! నీ వైశ్వర్యముచే పొగరెక్కి మదించినావు. నన్ను లక్ష్యము చేయవు. శత్రువులు నీ కవమానము కలిగించునప్పుడు నీకు సహాయము నాచేతిలో నున్నది అని తా.

సృష్టియందుఁగల సుఖదుఃఖములు, పుట్టుచావులు, పుణ్యపాపములు, మొదలగు వానినిగూర్చి కలుగునట్టి శాశ్వతప్రశ్నలకు సరియైన, తృప్తికరమైన ప్రత్యుత్తరము పైమతములతో దొరకుట కష్టము. పామరులు చెప్పలేరు; పండితులు చెప్పినను విచిత్రములగు పారిభాషికశబ్దములతో సంకేతసిద్ధమైన యర్థములతో నిండియుండును గావున నవి యర్థమే కావు. వినను అంగీకరించుట కష్టము. వేదములు ఎవ్వరును వ్రాయకయే తమంతట పుట్టిన ప్రమాణములని కాని, పరస్పరవిరుద్ధములగు పురాణములన్నియు భగవంతుని యపరావతారమగు వ్యాసుఁడే వ్రాసెనని కాని, సంకేతముతో పెరిగినవారికి తప్ప, తక్కినవారి మనసులకు పట్టుట కష్టము. తెలివిలేని చిన్నబిడ్డలవలెనో లేక తప్పఁ ద్రాగిన దొరలవలెనో, భగవంతుఁడు నిర్ద్వంద్వుఁడై వినోదమునకు ప్రపంచమును పుట్టించి రక్షించి చంపుచున్నాఁడను నిత్యాది సగుణబ్రహ్మవాదుల లీలావాదము గాని, కేవల చిద్రూపమగు బ్రహ్మకు ఆకస్మికముగా మంకు మూసికొనుటచే నది తన్ను తానే మఱచి, 'నేను మనుష్యుఁడను, రాయిని, చెట్టును, గుట్టను, అనుకొనుచున్నది' యను నిర్గుణ బ్రహ్మవాదుల మాయావాదము గాని, మనఃపూర్వకముగా నంగీకరించుట యెట్లు? ఎక్కువ చదువుకొన్నవాఁడు గాకపోవుటచే ఒకవేళ వాదమాడలేక యోడిపోవచ్చును గాని, హృదయమను పదార్థ మొకటున్నదే, దాని నేమి చేయవలయును? మఱియు వేమన్న మనసు చాల మృదువై, దయ, ప్రేమను మొదలగు భావములకు లోఁగెడిదైనను, తీవ్రమైన వివేచనాశక్తి దానిని స్వాధీనపఱచుకొని గట్టిచేయుచుండును గాన, అది కేవలము భక్తిచేతనే తృప్తిపొంది భజింపఁబడు వస్తువునందలి గుణదోషములను విమర్శింపలేనంత నమ్మకము గలిగి యుండఁజాలినదిగాదు. మూలతత్త్వము సగుణమైనను నిర్గుణమైనను అది యొక్కటేకదా! అట్టిచోట నీ శివకేశవాది భేదములేల? మఱియు వీనిని గూర్చిన పురాణములలో వీరు మనకంటె శక్తులని తెలియును గాని, మనవంటి పోరుబాట్లనే వీరును జేసినట్లున్నదే?

"ఆ. అగ్నిబాణముచేత నంబుధింకె నపుడె
రాముఁడవలికేఁగ లావుమాలెచె.
వనస కొండలుమోసి వారి ధేటికిఁగట్టె?" (వే. సై. ౧౩-౪-౧౦)

"ఆ. కనకమృగము భువిని కద్దు లేదనకుండ
తరుణిఁడవిఁ బోయె దాశరథియు
తెలివిలేనివాఁడు దేవుఁడెట్లాయెరా" (౨౯౨)

ఇట్లే 'ధ్యానములను శివునిధ్యానమే శ్రేష్ఠంబు' అని మొదలుగా సంప్రదాయసంస్కారమునుబట్టి యొకటి రెండుమాటలు చెప్పినను, శివుని యందుఁగూడ

సర్వశక్తుఁడను నమ్మిక సడలి యుండుటచే, నితఁ డాతని స్తోత్రముగూడ పఠింపక విడువలేదు. కాని స్వరములో భేద మున్నది.—

"ఆ. కంటిమంటచేత కాముని దహియించి
కామమునను కడకు గౌరిఁ గూడె
ఎట్టివారికైనఁ బట్టు పారతంత్ర్యము..."
(వేదాంత సిద్ధాంతము. ప. ౩౯౧)

విష్ణువుకన్న శివుఁడు గొప్పవాఁడని వాదించు శైవులతో నొకమాఱు విష్ణు పక్షము వహించి యితఁడిట్లు వాదించెను.—

"ఆ. కొడుకును బ్రదికించుకొనలేదు శంభుండు
కొడుకును బ్రదికించుకొనఁడె శౌరి!
దేవతాంతరములు దీననే కనిపించె" (వే-జ్ఞా-౭౯౪)

ఇట్లు తత్త్వజ్ఞాన పిపాస, వివేచనాశక్తియు మాత్రమే కాక, తీవ్రమైన న్యాయదృష్టియుఁ గలవాఁడగుటచే, శివభక్తులు, విష్ణుభక్తులు అనఁబడు వారి దాంభిక వృత్తి, స్వార్థపరత, పాపభీతిలేమి, అర్థములేని-కాని-కర్మలు మొదలగునవి యితనికి చాల నసహ్యమును కోపమును గలిగించినవి. శివభక్తుల,

"ఆ. రాతి బసవని గని రంగుగా మ్రొక్కుచు
గునుక బసవని గని గ్రుద్దుచుంద్రు
బసవభక్తులెల్ల పాపులు తెలపోయ..." (౩౩౦౭)

"లింగధారి కన్న దొంగలు లేరురా" (౭౫౭)

అని తిట్టెను. తన దైవమగు శివునిభక్తులకే యీ మర్యాదయైనప్పుడిఁక వైష్ణవుల గతి చెప్పవలయునా?

"ఆ. వైష్ణవులని మొదు వారమాత్రమె కాని
ప్రజలఁ జెఱుతురయ్య భ్రష్టులగను" (౩౮౭౪)

ఇట్టి దాంభికుల, అజ్ఞానుల యాజమాన్యమున నడుపఁబడుచున్న పూజలు, ఉత్సవములు, పూర్వోత్తరకర్మములు, యజ్ఞములు, యాత్రలు మొదలగునవియు, వానిశాస్త్రములును—ఏవిగాని వేమనకు సహ్యములు గాలేదన్న నాశ్చర్యమేమి? దీనిని గూర్చి వేమన వ్రాసిన పద్యములుదాహరింపఁబోయిన వేలకు మీఱును. మచ్చుకు ఒకటి రెండుదాహరింతును:

"ఆ. రాతిబొమ్మకేల రంగైనవలువలు
గుళ్ళుగోపురములు కుంభములును,
కూడుగుడ్డఁ దాను గోరునా దేవుఁడు?" (౩౩౦౩)

"ఆ. విప్రవర్యులు కడు సత్క్రియాదుల గూర్చి
మతిపతులను గూర్చి సమ్మతమున
మూఢమూర్ఖాత్మకులుంచ ముండ్రెట్లు జేసిరా!" (౨౫౩౭)

"ఆ. అంజనాలకు మేక నంబడు తినపాలి
యజ్ఞ పిల్లి గాము యజ్ఞమూరు!
మొదలుసోమయాజి తుద కామయాజిరా." (వే.సై. ౧౧-౫-౨౭)

ఇట్టివన్నియు నిరర్థకములని నిర్ణయించుకొన్న పిమ్మట, నిష్టవాని కాచార్యులై స్వధర్మచ్యుతులైన బ్రాహ్మణులను కోటీకపిరీలఁ బెట్టినాఁడు. వారి కులగోత్రముల గుట్టంతయు బైటఁబెట్టినాఁడు. వారు పేరుకు బ్రాహ్మణులే కాని పరబ్రహ్మము 'తెలుపా నలుపా యెఱుపా' తెలిసినవారు వారిలో లేరన్నాఁడు. తుదకు సంఘమందలి యిన్ని యవస్థలకును వీరే జవాబుదారులనుకొని,

"ఆ. బ్రహ్మవంశభవులు ప్రబలులై యుండఁగా
నితరజాతులకును గతులు గలవె..." (౨౭౯౯)

యనివాపోయినాఁడు! గతులనఁగా సర్కారుజీతములని కాదు. అది యిప్పటి యనేక బ్రాహ్మణద్వేషుల వెఱ్ఱి. విచ్చవిత్తియైనను విద్యనేర్పు సంప్రదాయము, కొంతవఱకు వంశపరంపరాసిద్ధమగు మేధాశక్తియుఁ గలవారు గావున, విద్యాశాలల లేఖము పాటలలో నెక్కుడ నవాలుచేయఁగలిగి, నియమించిన కార్యము న్యాయముగాఁ గాకున్నను తెలివితో నిర్వహింపఁగలవారుగనుక, సర్కారువారి చనవు సంపాదించిన బ్రాహ్మణులను జూచి కడుపుచిచ్చుగల నేఁటి బ్రాహ్మణేతరులలో చదువుకొన్నవారు కొందఱు 'బ్రాహ్మణులతో ప్రపంచము పాడైపోయినదో!' యని యఱచుచున్నారే కాని, ధర్మము న్యాయము మొదలగు నే విషయములందును వారికన్న వీరేమియు యోగ్యతగలవారు కాక పోవుటచే, వీరిద్వేషము, ఎవరునుకొనని పనికిరాని ప్రాఁతమనుస్మృతి కాపీలను కచ్చితో కాల్చుటకు తప్ప నింకెందుకును పనికిరాకపోయినది. తత్త్వదృష్టి, ధర్మబుద్ధి, న్యాయాభిమానముఁ గాక అన్యాయమూలమగుటచేత, ఈ బ్రాహ్మణద్వేషముచేత బ్రాహ్మణులు తమతప్పులను దిద్దుకొనుట యట్లుండగా, ఏగుణములచే వారిట్లు నైయాయిక ప్రపంచమున నధఃపాతముఁ జెందుచున్నారో, ఆగుణములనే యబ్రాహ్మణులును వృద్ధిచేసుకొని వారితోడ పాతాళలోక యాత్రలో పోటాపోటీ చేయుచున్నారు! కాని వేమన్నకు బ్రాహ్మణఖండన మందంతకన్న వెంతో యుదాత్తమైన యాశయము గలదు.—

"ఆ. బ్రాహ్మణులకు సకలభాగ్యంబు లీవచ్చు
గౌరవింపవచ్చుఁ గోరివారు
జ్ఞాన మొసఁగి జనులఁ గడతేర్పఁ గలిగిన..." (౨౭౧౦)

అట్లు లేకున్నప్పుడు,

"ఆ. బ్రాహ్మణులకుఁ బెట్ట ఫలము కద్దందురు
కుక్కలకును బెట్ట కొదవయేమి?" (౨౫౦౯)

ఇట్లు చెప్పఁబడిన మాటలకు మూలము అసూయగాక, వారిలోపములను దిద్దవలెనను నిష్కళంక శ్రద్ధయే యగుటచే, వేమన్నను అట్టి విప్రులు గూడ గౌరవించిరి.

"ఆ. ఇలను శూద్రుఁడౌట యెఱుఁగరా వేమని
ఘనుని యతని శోధ మగులు కొనియె
కొలిచిరి ద్విజులెల్ల కోటానఁగోటులై..." (వే. వై. ౧-౨-౯-30)

ఈపద్యము వేమన్న చెప్పినను చెప్పకున్నను, కోటానగోట్లు ద్విజులు ఇతనిని గొలచుట యసత్యమేయైనను, కొందరైనను అతనిని గౌరవించి యుండుట సత్యము. ఇట్లు తమదోషముల నెఱింగినవారు, న్యాయధర్మములను గౌరవించు శ్రద్ధావంతులు బ్రాహ్మణులలోఁ గొందరైనను సర్వకాల, సర్వావస్థలయందును ఉండుటచేతనే, ఎన్నిమతములు మారినను, ఎన్ని రాజ్యములు తలక్రిందైనను, ఎందఱు ఎన్నిరకాలని పోరినను, బ్రాహ్మణజాతి మూలముట్టుగ నశింపక యిదివఱకును నిలిచి గౌరవింపఁబడుచున్నది. నేఁటికిని అబ్రాహ్మణుఁడగు గాంధిని మహాత్ముఁడని నిష్కల్మషముగా నమ్మి యతని ఖండనఖడ్గములకు చెవియొడ్డి యతనియుపదేశములను త్రికరణశుద్ధిగా నాచరించువారిలో, బ్రాహ్మణులున్నంతమంది బ్రాహ్మణేతరు లున్నారనుట నాకు సందేహము. అది యట్లుండె.

ఇట్లు బ్రాహ్మణులు తత్త్వజ్ఞానమునకుఁ గాని ధర్మస్థాపనకుఁగాని పనికిరారైరి. కేవలము జాతిలో మే మధికులమని మర్యాదలు లాగుకొనుచుండిరి. వట్టి 'గుడ్డెద్దు చేన్న' వంటిదే కాని వారియాధిక్య మెందును గానరాదయ్యెను. అందఱివలెనే రోగములు చావును వారికిని వచ్చుచున్నవి. తాపత్రయములలో నేదిగాని వారిని మన్నించి వదలలేదు.

"ఆ. బాపఁడైనఁగ నేమి? భక్తుఁడైనఁగ నేమి?
జోఁగియైనఁగ నేమి? సొంపులేక
ఎన్నిపేరులైన నినజుఁడు పనిదీర్చు..." (౨౬౨౦)

మనుజులకు అన్నిచింతలకంటె ఈ 'ఇనజుని' చింతయే బలవంతమైనది. పేదతనము వచ్చిన బిచ్చమెత్తియో దొంగిలించియో బ్రతుకవచ్చును. రోగమువచ్చిన మందులు దినవచ్చును: ముదిమివచ్చిన మీసములకు నల్లనైన వేసుకొని సుఖముగా నుండవచ్చును; కాని చావువచ్చిన? తరువాత నేమి యను జ్ఞానమంతయైనను లేకయుండుటచే, ఆకస్మికముగా, అనిష్టముగా, ఇక్కడి సుఖదుఃఖములన్నియు పూర్తిగా విడిచి,

యొక్క పేమాటలు, అత్యంధకారకూపములోఁ దూలిరలేనన్న నెవరికి భయముండదు? జాతి దీనికిఁ దప్పలేదు. ఇఁక మతమో,

"ఆ. కన్నుగప్పలెల్ల వెలిబూదిపాలైరి,
వాదమేల మత విభేదమేల?
తెలియ లింగధరులు తిరుమణిపాలైరి..." (౩౫౩౫)

ఇరువురికిని చావు తప్పనిది. వారు చచ్చిఁ గాల్తురు. వీరుచచ్చినఁ బూడ్తురు. తే కావున నట్టి చావుస్వరూపము తెలియవలదా? 'చావు దెలియలేని చదువేటి చదువురా?' (౧౩౭౮) యని వేమన తలఁచెను.

ఈపలుచిక్కుల సంసారపుముడిని విడఁదీయుటకు మార్గమేమి యని వెదకుట విధిలేని పని యయ్యెను. భక్తి గలిగి కొలిచిన శివుఁడో కేశవుఁడో యొక భగవంతుఁడు తన్నుద్ధరించునేమో యాతమని 'భక్తి గలుగ ముక్తి బడయుట సులభము' భక్తికలుగు చోట పరమేశ్వరుండుండు' (౨౭౧౪, ౧౬) అని నమ్మి తనచిక్కులను దీర్ప భగవంతుని పలుమాటలు ప్రార్థించెను. కాని యితని యార్తిముం కాపరమేశ్వరుఁడు పలుకలేదు. ఇట్లు వాపడిచి యేడ్చెను.

"ఆ. పలుకుమన్న నేల పలుకకయున్నావు?
పలుకు నన్నుఁజూచి ప్రబలముగను;
పలుకవయ్య నీవుపలుకు నేనెఱిగెద" (౨౪౬౪)

ఈ కేసరిన సమయమునందే వేమన్నకు రసవాదవిద్యాభినివేశముచేత యోగుల సంబంధము కుదిరినదనవచ్చును.

వెనుక అద్వైతమతము నాశ్రయించిన వారిలో ననేకులు దాని యనుభవమును సాధింపలేక వ్యవహారమందు ద్వైతులుగనే మారిరని చెప్పితిని. కాని, దీనినిగూర్చి యూరక చర్చించి ఫలములేదని తమంతట తాము, ఏకాంతములలోనో అడవులలోనో యుండి అద్వైత తత్త్వమును సాధింపవలయునని పట్టుపట్టి ప చేయుచున్న కొందఱు మొదటినుండియుఁ గలరు. వారే యోగులు.

అద్వైతమందనేక భేదములు గలవు. కాని మనదేశమందు ముఖ్యమైనవి మూఁడు; శ్రీవైష్ణవము, వీరశైవము, శాంకరము.

మొదటిదగు రామానుజసిద్ధాంతము, చిదచిదాత్మకమైన యీప్రపంచమును భగవంతుఁడు తననుండియే సృజించెను గావున అది, మంటితోఁ జేయబడిన కడవ మంటికంటె వేఱు కానట్లు భగవంతునికంటె భిన్నముగాదని చెప్పుచు, సాకారమగు '(విశిష్ట) అద్వైతి' మనఁబడిరను, ముక్తియందును జీవుఁడును భగవంతుఁడును వేఱువేఱుగానే యుండురంచును దీనిని ద్వైతమనియు చెప్పవలసి

యున్నది. రెండవదియగు వీరశైవము, పై విశిష్టాద్వైతమునకంటె ముఖ్యతత్త్వములం దెక్కువ భేదము లేకున్నను, మోక్షావస్థయందు శివునితో సాయుజ్యమును జెప్పుచు జీవబ్రహ్మలకైక్యము దానికన్న నెక్కువగా నంగీకరించినది. * (మూడవదియగు శాంకరాద్వైతము మోక్షస్థితిలో మాయాజనితమైన భేదజ్ఞానము పూర్తిగా నశించి నిత్యశుద్ధబుద్ధమైన బ్రహ్మస్వరూపము మాత్రము నిలుచునని చెప్పుచు సర్వాద్వైతమనఁబడుచున్నది.

ఈమువ్గురిలో వైష్ణవులు, మోక్షమనఁగా, భగవల్లోకములో అతనివంటి దివ్యమంగళవిగ్రహము గలిగి ద్వంద్వాతీతులై యతనికైంకర్యసౌఖ్యము ననుభవించుటయే యని తలఁచిరి గావున, ఆయధికారమును భగవంతుఁ డనుగ్రహించుటకు దృఢమైన భక్తి వారికి చాలును. కాని యా యవిచ్ఛిన్న భక్తిని సంపాదించుటకును యమనియమాది సాధనలు కావలయును గాన వారు ప్రపత్తియను నెల్లోక సులభమార్గమును వెదకి కొనిరి. అనఁగా భగవంతుని యెడ తమ సమస్తభారమును అర్పించి నీవేదిక్కని నమ్మియుండుట. అదియును తామే చేయుటకు చేతఁగానివారు యోగ్యుఁడగు గురువునాశ్రయించి, యతఁడు భగవంతుని యెడఁదనకుఁగల చనవుచే సిఫారసు చేయుఁగా ఆభగవంతునికి దయగలిగి తప్పులను క్షమించి తమ్ముద్ధరించి ముక్తి నిచ్చునని నమ్మిరి. ఇదే ఆచార్యనిష్ఠ ప్రపత్తి యనఁబడును. ఎట్లును వారికిఁ గావలసినది, సామాన్యముగ అహంకార మమకారాదులను వర్జించి, భగవంతునియెడ దైన్యము స్థిరముగా నుండుటకు ఎంత దేహేంద్రియ మనోదండనలు ముఖ్యమో అంతే కాని, యంతకు మీఱి హఠయోగాదులు సాధింపవలసిన పనిలేదు గావునను యోగులు పరమఫలముగాఁ జెప్పునట్టి యద్వైతానుభవమునందు వారికి నమ్మకలేదు గావునను వారామార్గమును వదలిరి. కావుననే శ్రీవైష్ణవులు వ్రాసిన యోగశాస్త్ర గ్రంథమొకటియుఁ గానరాదు. సాధుమునులు 'యోగ రహస్య' మను గ్రంథమును వ్రాసిరఁట కాని యది యింకను వెలువడలేదు. ఎట్లును ఇప్పుడు పాతంజలయోగ సూత్రములు, యోగతత్త్వోపనిషత్తు, హఠప్రదీపిక మొదలగు గ్రంథములు చెప్పునట్టిదియు, ఇప్పుడును సామాన్యముగ యోగులనఁబడు వారాశ్రయించినదియును అగు యోగవిద్యకును శ్రీవైష్ణవాద్వైతులకును సంబంధము గానరాదు.

ఇఁక శంకరులయద్వైతము యోగసాహాయ్యము లేనిది బ్రతుకుటయే కష్టము. ఎందుకనఁగా వారి సిద్ధాంతము సమస్తమును మిథ్యయనియు, శుద్ధనిర్గుణ బ్రహ్మమే సత్యమనియు, ఈ మిథ్యాజ్ఞానము నశించి శుద్ధబ్రహ్మముగా నిల్చుటయే మోక్షమనియు చెప్పుచున్నది. అనఁగా ఆమోక్షావస్థయందు తెలిసికొనుకర్త, తెలియఁదగు

---

* (Vide Bhandarkar's Vaishnavism and Saivism. P 130)

కర్మము అను భేదమేలేక కేవలము తెలిదిగా మాత్రము నిలిచియుండుట. ఎన్ని ప్రమాణములు చెప్పినను ఎంతి వాదించినను, అనుభవ ప్రమాణము లేనిది యీ సిద్ధాంతిము నమ్మశక్యము. ఆట్టి జ్ఞాతృజ్ఞేయశూన్యమైన జ్ఞానావస్థ సాధ్యమనియు, అసంప్రజ్ఞాత సమాధిస్థితియదియే యనియుఁ జెప్పి యోగశాస్త్రము దానిని సాధించుమార్గములను తెలుపుచున్నది. కావున కాంకరాద్వైతులు యోగమును విడలేదు.

అద్వైతానుభవము విషయమున వీరిపుర్వులకి నదుమనున్న వారు వీరశైవులు. శివతత్త్వము పరాజపగు 'శక్తి' బలముచే 'లింగ' మనియు 'అంగ' మనియు రెండుగాఁ బరిణమించును. లింగమూ పూజ్యదేవత; రుద్రరూపము. అంగము జీవాత్మ. 'శక్తి' గూడ 'కళ'మని 'భక్తి' యని రెండు తెఱఁగులగును.! కళ శివునియందుండి సృష్టినిసంపాదయుటకును కారణమగును. భక్తి జీవునియందుండి ముక్తిహేతువగును ఇట్టియద్వైతము వశ్యసించువారు 'శివయోగులనఁబడిరి. తిక్కన యోగులు వట్టి యోగులు.

భక్తిచే జీవునికి శివునితోడి 'సామరస్యము' అనఁగా—ఆనందమయమైనఐక్యము—కలుగును. ఆదేముక్తి, కాని యీ ఐక్యము, శాంకరాద్వైతుల ఐక్యమువలె, జీవునికి సంపూర్ణముగా ఆత్మనాశమును కలిగించి పరబ్రహ్మలో కలిపివేయఁజేయదు. జీవునికి తా నానందమనుభవించుచున్నానను జ్ఞానముగలదు. * (క్రైస్తవాద్వైతులవలె వేఱుగా నుండుక పాలలో నీరుచేరినట్లు గాఁబోలు, శివునిలో సాయుజ్యము నందును దీని కఖండభక్తిసాధనము అవశ్యకము గావున, ఆందుకువాటికి యోగసాహాయ్యమువలసినది. ఇట్టియద్వైతము వశ్యసించువారు 'శివయోగులనఁబడిరి. తిక్కన యోగులు వట్టి యోగులు.

శంకరాద్వైతము బ్రాహ్మణజాతియుండే వ్యాప్తిగాంచినది. బ్రాహ్మణులలో ఏసేపులు ఇప్పటికిని కాంచియే. కాని వారియందు యోగవిద్య వ్యాప్తిగాంచలేదు. అద్వైతము సిద్ధాంతమందే కాని వారి వ్యవహారమందు లేదని చెప్పితిని. ఇదిగాక అనుభవముగా జాతిసిద్ధమైయిచ్చిన బ్రహ్మకర్మానుష్ఠానమును విడలుట వారికిసాధ్యముగాలేదు; బ్రహ్మజ్ఞానము సంపూర్ణముగఁ గలిగి విరక్తుఁడైన వానికితప్ప తక్కినవారిక కర్మత్యాగమును సంఘమనుమతింపలేదు. కర్మత్యాగము, సంసారవిరక్తియుఁగల వారిక తప్ప యోగాభ్యాసము సాధ్యముగాదు. సన్న్యాసాశ్రమమును స్వీకరించినవారికిని సంఘము పైనధికారము, మఠముల యధాజమాన్యము మొదలగునవేకాక, త్రికాలపూజ, అభిషేకములు, సమారాధనలు, పెండ్లిళ్లు మొదలగు సన్న్యాసధర్మములు ఇంటికర్మముల కన్న నధికములైనవి. కావున శివాద్వైత బ్రాహ్మణులలో యోగులధికులైనారు. ఎట్లనఁగ కర్మభూమియగు దక్షిణదేశములో వారును.

---

* (Vide Bhandarkar's Saivism P. 134 to 137)

ఇఁక వీరశైవము బ్రాహ్మణప్రాబల్యమును త్రెంచుటకై పుట్టిన మతము. ఈమతము నాశ్రయించుట కందరును అర్హులు. బ్రాహ్మణులలో నున్నన్ని నిత్యకర్మముల గలాటా వారిలో లేదు. మనలోవలె వారిలోన మతములలో నధికారము వహించిన కర్మిష్ఠ సన్న్యాసులున్నారుగాని, సామాన్యజాతుల నుండే వారిలో బలము కలుచేరెను, అద్వైతులలోవలె నిర్గుణోపాసనచేయువారును సగుణోపాసనచేతనే కాలక్రమమున బ్రహ్మానుభవము సిద్ధింపఁగలదను అనుకూలము లేదు. గనుక భక్తి యఖండముగా లేక మోక్షము సిద్ధింపదు గావునను వారిలో తప్పక యోగాభ్యాసనమే మూలాశ్రయము వలసి వచ్చినది. యోగమును పూర్తిగా సాధింపఁగల్గినవారనేకులు లేకపోవచ్చునుగాని, సాధింపఁ బ్రయత్నించినవారు తక్కినమతములకన్న నామతములో నెక్కువగలరని తలఁచుచున్నాను.

ఇట్టి శివయోగులలో కొందఱు యాశ్రమము వతములలోనో గృహస్థులుగానో వసించియుండినను, అనేకులు ఆలుబిడ్డలు లేని బ్రహ్మచారులై అడవులలోనో కొండల యందో వసింతురు. స్వర్ణవాదవిద్య వీరిలో చాలమంది యఱుఁగుదురను ప్రతీతి గలదు. విరక్తులై యోగాభ్యాసులైన వారికీ కృత్రిమస్వర్ణము దాసోహము కల్గినదని మన కాశ్చర్యము గలుగును. ప్రాణశక్తి హఠయోగసాధనకు దేహశక్తియు నారోగ్యమును ప్రధానములు గావున, దానికిఁ గావలసిన పుష్టాహారములు ఎక్కువ కష్టములేక సంపాదించుటకును, ఆయుర్వేదము ప్రకారము స్వర్ణము భస్మాదిరూపములచేత నిత్యమును సేవించుట చాలమంచిది గావున దానికిని, సహజమైన బంగారు దొరకుట కష్టమై కృత్రిమముగా తయారుచేసుకొనవలసిన యక్కఱ వారికేర్పడియుండును. కాని కృత్రిమమైన బంగారునకు సహజమైనదాని గుణములుండునా యను ప్రశ్న కలుగును. చూచినవారు ఉపయోగించినవారు ఎవ్వరైన దీనికుత్తర మీయవలయునే కాని నేనెఱుఁగను.

వేమన జీవితమును బోఁగొట్టుకొనుటకై, బంగారు తయారుచేయు విద్య నేర్వఁగోరి వీరినాశ్రయించియుండునని యూహించితిమి. వారావిద్యను సామాన్యముగ నెవరికిని జెప్పరు.

"దాతవ్యం గురుభక్తాయ నదద్యద్దుష్టమానసే"
"వనితాపుత్రమిత్రాదిగోప్యం సిద్ధిప్రదాయకమ్' *

అని వారు భావించిరి. అనేక సందర్భములలో నిట్లు విషయములను గుప్తములుగా నుంచుట, తమకొకవిధమైన విలువను గౌరవమును సంపాదించుకొనుటకే కాని

---

* గురుభక్తునకీవిద్య చెప్పఁదగును. దుష్టమనస్కుల వానికి చెప్పరాదు. భార్య, పుత్రులు, మిత్రులు మొదలగు వారికిని దెలియక గుప్తముగా నుంచిన సిద్ధినిచ్చును. (ఉత్తరయామళతంత్రము. శ్లో. ౧౧౮)

వీలు కాదు. ఈవిషయము ప్రాచీనులే యంగీకరించిరి. చూడుడు—హఠయోగులకు, దేహములోపలి భాగములను శోధించు ధౌతి, నౌలి మొదలగు కర్మము లాఱుగలవు.

“కర్మషట్కమిదం గోప్యం ఘటశోధనకారకమ్”

(హఠప్రదీపిక, ద్వితీయోపదేశము. ౨౩-వ)

అని షట్కర్మములుగూడ రహస్యముగా నుంచవలెనని శాసనముగలదు. పైశ్లోకమునకు వ్యాఖ్యచేయుచు బ్రహ్మానందయోగి,

“గోపనాభావే షట్కర్మకమన్యోఽపి విహితం స్యాదితి యోగినః పూజ్యత్వాభావః ప్రసజ్యేతేతి భావః” (గుప్తముగా నుంచనియెడల నీకర్మము లందఱును జేయఁగల్గుదురు గావున, యోగికి పూజ్యత లేకపోవునని భావము.)

అని వ్రాయుచున్నాఁడు. ఎట్లును స్వర్ణవాదమువంటి విలువగల విద్యలను రహస్యముగా నుంచుట మనుష్యస్వభావము. ఇట్టిదానిని సంపాదించుటకై వేమన్న చాల గురుసేవ చేసియుండును. వారును, ‘గోప్యం గోప్యం, మహాగోప్యం’ అని యెన్నో బాసలు చేయించుకొని యితనికేకో కొంత తెలిపియుందురు. ఇంత కష్టపడి తాను సాధించిన విద్యను స్పష్టముగా బహిరంగపఱుప నిష్టములేక కాఁబోలు, ఇతఁడును ఈవిద్యనుగూర్చిన పద్యములన్నియు ఇతర వాదగ్రంథములందలి పద్యముల వలెనే, స్పష్టముగాక చేసినాఁడు.

ఇట్లు బంగారమును సాధించు నాశకొఱకు తీవ్రమైన తత్త్వజిజ్ఞాసగలవాఁడగుటచే వేమన, పైవారిని సేవచేయువప్పుడు వారి నడతలను చక్కఁగా గమనించి యుండును. సంసారులకును, వారికిని గల భేదములు చూచి యాశ్చర్యపడి యుండును. వారికి అడవి, యూరు, పగలు, రాత్రి, యను భేదము లేదు; ఆహారమునకై యీవస్తువులు కావలెనని కాని యీ కాలమునఁ గావలెనని కాని నియమముగానరాదు; ఉపవాసములకు వెఱవరు; రోగాద్యుపద్రవములు వారిని జేరవు; దృఢకాయులుగా నుందురు; చలి, గాలి, యెండ, వాన, దేనికిఁగాని వెఱవరు; సమాధిలోఁగూర్చున్న గంటలకొలఁది బహిః ప్రపంచజ్ఞానమే లేకయుందురు; తామేదో మహానందము ననుభవించువారైనట్లు కానవచ్చి లౌకికములైన సుఖములనన్నింటిని అసహ్యముతోఁ జూతురు; నిత్యబ్రహ్మచారులుగా నుందురు; సర్వసందేహములను గలిగించు నిత్యకర్మములు, విగ్రహపూజలు మొదలగువానిలో పాల్గొనక, తాము బ్రహ్మస్వరూపమనెడుగనట్లు [illegible] డుదురు; శాస్త్రేతిహాసముల గమనింపరు; సృష్టిస్థితిలయములను గుఱించి మనకెల్లఁగలుగు సందేహములన్నియు తీర్చుకొన్నవారివలె నుందురు; ఏదైనను ప్రశ్నించిన మనకర్థముగాకున్నను తమకు సందేహము లేక ప్రత్యుత్తరమిత్తురు;

మహాత్ములకు లేని కొన్ని విచిత్రములగు శక్తులు సిద్ధులు గలవారని ప్రసిద్ధికెక్కియుందురు! ఇట్టివారిని జూచినప్పుడు తెనుగులత తత్త్వ సంవేదానులకు ఉద్యోగులు నీరిక తప్ప తక్కినవారికి సాధ్యము గాదని నమ్మి, వీనిని జూచి యెంతయో మనసుపడి, వారి వంటి బ్రహ్మజ్ఞానమును తాము సంపాదించి యోగిగా నుండవలయునని, ఇది జరిగితే యోగాలు విద్యలపై తొందరగలిగిన వేమన్న, నిర్ణయించెను.

"ఆ. ఇహమున సుఖియింప హేమతారక విద్య
పరమున సుఖియింప బ్రహ్మవిద్య;
కడమ విద్యలెల్ల కల్ల మూఢుల విద్య....." (౪౩౭)

అని నిర్ణయించుకొని యట్టియోగులలో ముఖ్యుడుగా నుండినవాడు గాంబోలును, లంబికాశివయోగి నాశ్రయించెను. ఇతని శ్రద్ధకు సంతసించి యతడును సరహస్యమగు యోగవిద్య నుపదేశించెను. దానిని గూర్చి ముందు మనవిచేయుదును.

శ్రీ

ఐదవ యుపన్యాసము

వేమన యోగసిద్ధి-మతప్రచారము

వేమనకు లంబికాశివయోగివలన యోగమార్గోపదేశము లభించెనని చెప్పితిని. ఆ యోగ సాహాయ్యముచే వేమన యేమి సాధించెనని యూహించుటకుముందు యోగసామాన్య స్వరూపమును గొంతవఱకు తెలుసుకొనవలసి యున్నది. సాధకునకుం దప్ప తక్కినవారికి దీనినిగురించి చర్చించు నధికారమే లేదు. గావున నీవిషయమును దడవుటకే భయపడుచున్నాను. కాని విధిలేదు. బహిరంగమైనబుద్ధితో నెంతవఱకు గ్రహించుటకు సాధ్యమో యంత మనవిచేయుచున్నాను.

సకల జగత్కారణమైన మూలవస్తువొకటి కలదని మన ప్రాచీనులు కొందఱు యోగప్రక్రియవలనే గ్రహించిరి. దానితత్త్వము తెలిసిన పక్షమున, హృదయగ్రంథియందలి సందేహములకెల్ల నందు ప్రత్యుత్తరములు లభించుననియు, బంధములన్నియు నుడుగుననియుం దలంచిరి.

"భిద్యతే హృదయగ్రన్థి శ్ఛిద్యన్తే సర్వసంశయాః।
క్షీయన్తే సర్వకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే" *

అది సగుణమయినను నిర్గుణమైనను శూన్యమైనను దాని స్వరూపము ననుభవపూర్వకముగ దెలుసుకొనక తీఱదని తేలినది. కాని దాని తెలుసుకొనుట యెట్లు! మిశ్రమైన శక్తిగల కన్నులు మొదలగు బహిరింద్రియములచే సాధ్యము గాదు. సాధ్యమైనచో అమితమైన ప్రయాసయుగల మనస్సను అంతరింద్రియముచేతనే కావలయును. కాని యీమనస్సు చంచలమైనది. నిమేషకాలమైనను ఒకవిషయమును ధ్యానించుదార్ఢ్యము లేనిది. దానికితోడు శరీరమందును సంసారమందును గలుగు వివిధవికారములు దానిని ఒకచోట నిలువనీయవు. కావున మనస్సు ఈదేహమునందును బహి

* (పరావరమూర్తిని జూచిన వెంటనె హృదయముపుముడి వదలును. అన్ని సందేహములును దీఱును. అన్ని కర్మములును క్షయించును.) ముండకోపనిషత్తు (౨-౨-౮)

స్సంసారమునకును లోపడక తనంతట అఖండముగా నిలిచి కార్యమును నిర్వహించు మార్గమొకటి కానవచ్చెను. అదే యోగము.

"యదా పంచావతిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ
బుద్ధిశ్చ న విచేష్టతి తామాహుః పరమాం గతిమ్,
తాం యోగమితి మన్యన్తే స్థిరామిన్ద్రియధారణామ్"

ఎప్పుడు పంచేంద్రియములు మనసుతోఁ జేరి నిలచునో, బుద్ధియల్లాడదో, అదియే పరమగతి; అట్టి యింద్రియధారణమే యోగమందురు.)

(కఠోపనిషత్తు ౨—౧౦.)

(బ్రహ్మధ్యానావశ్యకమనియు దానికి మనోనిగ్రహము దేహదండనమును [illegible] తీఱదనియు [illegible] నిర్ణయించిరి. కాని, ఆ దేహమనోనిగ్రహ [illegible] ఒక సక్రమమైన శాస్త్రముగా [illegible] చిన గౌరవము, నేటి [illegible] తరులకు, హిందువులకే చెల్లవలసియున్నది. దేహమును స్వాధీనపఱచుకొనుటకు [illegible] నానావిధముల గమనించి, మనసును [illegible] బహిరంగముల [illegible] విడదీసి [illegible] బ్రూమధ్యమున పైన [illegible] కలుగు [illegible] గమనించి, అందుఁగలుగు అనిష్టఫలము నివారించి [illegible] నోద్దేశ్యమగు పరబ్రహ్మసాధనమును సాధించుట కొన్ని పద్ధతులు [illegible] యోగశాస్త్రములు వ్రాసిరి.

యోగాభ్యాసుల మొదటి ధర్మము తనయందలి దుర్గుణములను వదలుట. యోగ్యత సంపాదించుటకు మొదల ఆరోగ్యతను పొందవలయును గదా: దేహబలమును సంపాదించుటకు మొదట రోగములకు మందు దివ్యౌషధము. ఒకరిని హింసింపక, అసత్యమాడక, ఒకరిసొమ్ము దొంగిలింపక, ఇంద్రియలోలుఁడుగాక, తనకు త [illegible] దానమిచ్చినను గ్రహింపక, [illegible] ఇవి యమమనబడును.

[illegible] శౌచము, సంతోషము, తపస్సు, వేదశాస్త్రముల [illegible] భక్తి — [illegible]. ఇవి నియమమనబడును.

[illegible] కొంతవఱకు సిద్ధములైన తరువాత దేహమును దృఢపఱచి, రోగములు నశించుటకును, క్రొవ్వు తగ్గుటకును శ్రమము సహించు శక్తి గలుగుటకును కొంత వ్యాయామమును చేయుదురు. వ్యాయామ మనఁగా 'గరిడీ' లలోఁగాని, ఇప్పటి స్కూళ్లలోఁగాని చేయునట్టిది కాదు. చేతులు, కాళ్ళు మొదలగు [illegible] ప్రత్యేకముగాఁ గాని, మొత్తముగా దేహమునుగాని, యేదైన నొకగతిలో పలుమాఱు ఆడించుట యిప్పటి పద్ధతి. ఇందువలన కండలు, మాంసము బలసి

దేహమున క్రొవ్వుపట్టును. ఒక విధమైన నిలకడలేని చురుకుదనము గలుగును. యోగులయుద్దేశమది కాదు. శ్రమమును సహించుట, దేహమందు జడ్డు పెరుగనీక లఘువుగా చేసికొని నెమ్మదిని సంపాదించుట — ఇవి వారు కోరునది. కావున ఏదో యొక కష్టమైన తీరులో చాల ప్రొద్దు నిలుచుకొని యుండుట, కూర్చుండుట, పరుండుట, వారు సాధింతురు. వీని ఆసనము లందురు.

ఇంతైనను దేహమున కెప్పుడును చలనమునిచ్చి తన్మూలమున మనస్సును చలింపజేయు వస్తువొకటి గలదు. అది వాయువు. దానిని స్థిరముగ నిలుపనిది మనస్సు నిశ్చలము గానేరదు.

“చలేవాతే చలంచిత్తం నిశ్చలే నిశ్చలం భవేత్”

(గాలిగదలిన మనసుకదలును, అది నిలిచిన నది నిలుచును)

(హఠయోగప్రదీపిక. ఉపదేశము ౨. ప. ౨.)

కావున లోని యూపిరి బైటికిఁ బోనీయక, బైటి యూపిరి లోనికి రానీక లోపలనే పట్టి నిలుపుట యావశ్యకము. దీననే ప్రాణాయామమందురు. దీనిచే మనస్సు నావరించియున్న మాలిన్యములన్నియు నశించుచుండును.

తరువాత కన్ను, ముక్కు, మొదలగు పంచేంద్రియములు తమతమ విషయములైన రూపము, వాసన, మొదలగు వానియందు జొరనీయక మనస్సే సక్కఁబోయిన నాసక్కఁ పరాధీనములై యుండునట్లు సాధింపవలయును. ఇదే ప్రత్యాహారము. ఇవి యైకను బైటి సాధనలు.

ఇట్లు శరీరము స్వాధీనమై మనస్సునకు చాంచల్యము తగ్గినపుడు తనకిష్టమైన యేవస్తువునందైన మనసు నిలుపవలయును. ఇది ధారణ. అది తప్ప తక్కిన వస్తువులందు మనసును పోనీయక నిలుపుట ధ్యానము. ఈరెంటియందును 'నేను ధ్యానించుచున్నాను' అను ధ్యాత, ధ్యేయము, ధ్యానము అను మూడు పదార్థములు గలవు. ఈ ధ్యానము ఇట్లే సాగనిచ్చియున్న మనసు ధ్యానముచేయు వస్తువు మాత్రము నిలిచి, నేనను కర్త, ధ్యానమను క్రియ ఈ రెండును అంతరించును. దీనినే సమాధి యందురు. ఇదే అష్టాంగ యోగము.

ఈ సమాధి రెండు విధములు: సంప్రజ్ఞాతము; అసంప్రజ్ఞాతమని. మొదటి దానిలోఁ గూర్చున్న యోగికి మొదలు ధ్యేయవస్తువుయొక్క స్థూలరూపము గోచరించి క్రమముగా దాని సూక్ష్మరూపముగూడ స్పష్టమగును. ఆ మూలప్రకృతి గోచరించినపుడు 'ఋతంభర' యను నొకవిధమైన ప్రజ్ఞ కలుగును. దానిచే యథార్థజ్ఞానము గలిగి సందేహములన్నియు నివర్తించును. శ్రుతిప్రమాణముచేతను అనుమాన ప్రమాణముచేతను గలుగు తెలివికన్న ఈ 'ఋతంభర' యను తెలివి గొప్పది.

ప్రత్యక్షము, పరోక్షము, భూతము, వర్తమానము, భవిష్యత్తు అను భేదము లేక యన్ని విషయములును సాక్షాత్తుగా నిందుగోచరించును. ఈసంప్రజ్ఞాతసమాధికూడ అభ్యాసబలముచే క్రమముగా నశించి అసంప్రజ్ఞాతసమాధిగా మారును. ఆయవస్థలో ఆ మిగిలిన ధ్యేయవస్తువు స్ఫూర్తియగుటకూడ నశించి కేవలనిర్మలజ్ఞానముగా మాత్రము శేషించియుండును. ఇదే కైవల్యావస్థ. ఇవి పాతంజలియోగశాస్త్రముచే గ్రహింపఁగల ముఖ్యవిషయములు.

కాని యీయభ్యాసప్రవాహములో ముఖ్యమైన యీశ్వరవ్యక్తి యెక్కడనో మునిఁగి పోయినాఁడు! ఈమతము ప్రకారము ఈశ్వరుఁ డక్కరయే లేదు. ఉన్న యోగసాధనమునకు మేలు. అంతే. నామరూప మయమైన యీ ప్రపంచమందలి పరిణామములు, తాపములు, సంస్కారములు, పరస్పరవిరుద్ధములగు సత్త్వరజస్తమో గుణములు—వీనిచేత పుణ్యమైనను పాపమైనను, సుఖమైనను దుఃఖమైనను అంతయును వివేకముగల వానికి దుఃఖముగానే తోఁచును గావున * ఇన్నిటిపరిహారమునకు హేతువైన చిత్తమును స్వాధీనము చేసికొనుట, దానికల్పనలు తన్ను ఆవరింపక యుండునట్లు అడ్డగించుట, ఇవే పరమార్థమని వీరిమతము. అదే మోక్షము. ఇట్లగుటచే మూలకారణమును వెదకఁ బ్రయత్నించి తుదకది దొరకక యీ కష్టములనుండి తప్పించుకొను మార్గమును వెదకుకొని వీరు కృతార్థులమనుకొనిరా యని సందేహము కలుగుచున్నది. కాని, సంప్రజ్ఞాత సమాధిలోనున్నపుడు అతీతానాగతజ్ఞానము, అపరోక్షజ్ఞానము, విచిత్రమగు ప్రతిభయుఁ గలుగునని చెప్పుదురుగాన, అదియే సత్యమగునేని మనకు సామాన్యముగఁ గలుగు ప్రశ్నలకన్నిటికిని అందు ప్రత్యుత్తరము దొరకవలసి యుండును. ఐనను యోగులెవరును అప్రత్యుత్తరములు నిస్సందేహముగాఁ జెప్పి మనల నుద్ధరించి యుండలేదు. కావున నీయోగశాస్త్ర కైవల్యము, అప్పులవారి బాధను పడలేక యింటిమూలలో దాఁగుకొని తలుపు వేసుకొనుటవంటిది తప్ప నిజమైన జ్ఞానమోక్షమగునా యని శంకింపవలసియున్నది. ఇట్లు సందేహించిన వారికిట్లు ప్రత్యుత్తరము గలదు.

"హేయమేవాస్తు మోక్షాఖ్యో మాస్తువాఽపి మతాన్తరే,
మనఃప్రాణలయః కశ్చిదానన్ద స్సంప్రవర్తతే"

(మతాంతరమునకిది మోక్షమననిండు. కాదననిండు. మనస్సు ప్రాణము లయించినపుడొక వర్ణింపరాని యానందము మాత్రమున్నది)

(హఠయో-దీపి- ౪. ప. ౨౦.)

---

* ప్రమా. పాతంజలయోగ. సూ- ౨ పా. సూ. ౧౫

కాని మనప్రశ్నకిది ప్రత్యుత్తరముగాదు. మతీయు యోగశాస్త్ర ప్రవర్తకుడగు పతంజలి యా 'ఆనంద' మనుపేరి యెత్తలేదు. 'దుఃఖమేన సర్వం వివేకినః' అని చెప్పిన యతడిదు సుఖదుఃఖరూపమగు చిత్తధర్మ నాశమే మోక్షమనియెను. ఆ ముక్తావస్థలో ఆనందమును గీనందమును ఒకటియు లేదని భోజరాజు స్పష్టముగా వ్రాసెను. * అద్వైతులు ముక్తావస్థయందు సచ్చిదానందమయమగు బ్రహ్మసాక్షాత్కారము-అనగా శూన్యమే బ్రహ్మగానుండుట—కలుగునని. శైవులగు నద్వైతులును ఇట్లే తలంచిరి.—

"క. ఆమనస్కసౌఖ్యమద్భుత
మమలంబసదృశ మఖండమత్యయ మవిత
ర్క్య మచంచల మమృతమయం
బమికం బదియెఱుఁగుదురు మహాసిద్ధవరుల్"

(శివయోగసారము. ర ఆశ్వాసము.)

ఇట్లు కేవల యోగులకును అద్వైత యోగులకును ఆసంప్రజ్ఞాతసమాధి ఆనంద రూపమో శూన్యరూపమో యను విషయమున భేదములేదు గాని యద్వైతవిషయమున-అనగా రెండుగాక యొకటిగా మిగులుటలో భేదములేదు. ఈశ్వరుని కేవల మొక సాధనముగా మాత్రము గొని ముక్తిమార్గములు రెండిండియు కడపటి పొందగ గోరిన కేవలయోగులను వదలితిమేని, ఈశ్వరసాక్షాత్కారమే ప్రధాన ఫలముగాగొని సాధించు నిశ్వర యోగులందఱును ఈ కడపటి సాధనావస్థలో ఆనందమున్నదనియే చెప్పెదరు. అది యట్లుండ.

అట్టి కైవల్యమును శాంతమార్గమున సాధించుటకు చాల దివసములు పట్టును. ఆ వేసులకాయువు చాలదేమో యనుభయము గలుగును. కావున ప్రాధ్యమైనంత త్వరలో దానిని సాధించి ముక్తిపొందగ గోరువారు దేహమనస్సులకు బలవంతపెట్టి లొంగదీయుదురు. ఈమార్గమునకే హఠయోగమనిపేరు. హకారమునకు ఊర్ధ్వగతియు ప్రాణవాయువును తకారమునకు అధోగతిగల అపానవాయువును ఐక్యమట. ఈరెంటికిని ఐక్యము సంపాదించి సాధించుట హఠయోగము. కావున వీనికి దేహమనస్సులను దండించు ఆసనప్రాణాయామములు ముఖ్యములు. ఇదిగాక దేహమందలి రోగములను నశింపజేయుటకును, శ్వాసకోశములు, కడుపు, నాసారంధ్రములు మొదలగు వానియందలి కఫాదిదోషములనుబోగొట్టుకొనుటకును, ధౌతి, నౌళి మొదలగు కర్మశుద్ధులును, బ్రహ్మచర్యమును సాధించుటకు వజ్రోలి మొదలగు యోగములును వీను

* (మా. వా. యో. సూ. భోజరాజవార్త్తి. కడపటి సూత్రమునకు)

సాధింతురు. ఈ మార్గములచే సాధింపఁగా కడుపుక్రింది మూలాధారమందుండెడు కుండలిని యనుశక్తి, నిద్రించుచుండెడిది, పైకిలేచును. అప్పుడు కుడియెడమ ముక్కులందలి ఇడ, పింగళి అను నాడులలో సహజముగా సంచరించు వాయువు, ఈ రెంటి నడుమనున్న సుషుమ్న యను నాడీమూలముగా ప్రవహింపఁగల్గును. దేహమందు మూలాధారము మొదలు బ్రహ్మరంధ్రము వఱకును ఆఱు చక్రములు గలవు. కుండలినీ శక్తి చలించి సాధనబలముచే పైచక్రముల నన్నిటిని క్రమక్రమముగా భేదించి కట్టకడపటిదగు సహస్రారచక్రమును జేరఁగా, అందు బ్రహ్మసాక్షాత్కారమై యసంప్రజ్ఞాతసమాధి కలుగును. అదే జీవన్ముక్తి. ఈశక్తిని యుద్బోధము గానిది బ్రహ్మస్థానమును బొందవీలు లేదు.

"యేన మార్గేణ గన్తవ్యం బ్రహ్మస్థానం నిరామయమ్
ముఖేనాచ్ఛాద్య తద్ద్వారం ప్రసుప్తా పరమేశ్వరీ"

(బ్రహ్మస్థానము చేరు మార్గము లో జేరవలయునో యా మార్గపుద్వారమును ముఖముతో నడ్డగించి, ఆ పరమేశ్వరీశక్తి కుండలి) పరుండి యుండును.) (హఠయోగ ఉప. 3. ప. [illegible])

కావున దానిని లేపుట ముఖ్యము. ఇట్లు హఠయోగముచే సాధింపఁబడిన యసంప్రజ్ఞాతసమాధి సాధ్యము. దానినే రాజయోగ మందురు.

కాని హఠయోగపద్ధతియందు రాజయోగ సిద్ధికి విఘ్నములగు [illegible] ములనేకములు గలవఁట. హఠయోగమునకు [illegible] సిద్ధులనవచ్చును. దాని సాధన సిద్ధికి [illegible] చావుండునఁట. అభ్యాసక శరీరశాస్త్రజ్ఞానము చాలనిగాని [illegible] గనుగాని యోగుల వాదము సులభమైనది. [illegible] కావున దానిని బోనీక [illegible] ?

యావద్బద్ధో మరుద్దేహే యావచ్చిత్తం నిరాకులమ్.
యావద్దృష్టిర్భ్రువోర్మధ్యే తావత్కాలభయం కుతః"

(హఠ. ప్ర. [illegible] ౧౦)

"తే. కట్టుపడియుండు నందాఁక గాలి దేహ,
చిత్తమెందాఁక నెమ్మది జెందియుండు
కదలకెందాఁక భ్రూమధ్య కలితదృష్టి,
యాయెడందాఁక ప్రాణభయంబు లేదు"

(శివయో. 3 ఆశ్వా.)

ఇదిగాక ఆకాశసంచారము, కామరూపము, పరకాయప్రవేశము మొదలగు సిద్ధులెన్నియో హఠయోగ సాధనచే లభించునఁట, కాని సాధకుఁడు ముక్తిఫలము

సహజాద్వైత విధీయ మింతో సే తృప్తిపడి యుండునట్లు స్వాభావికము. అట్టిగుఱుతే హఠయోగమును బోధించినారంతటను దీనికి ఫలము రాజయోగమే యనితలంచి సాధింప వలయునని హెచ్చరిక చేయుచున్నారు. ఆంధ్రయోగినులలో అగ్రగణ్యురాలగు తరిగొండ వెంకమ్మ గారు చెప్పినది....

"మతికొండతో వరాహమహిమ గాంక్షను
గురువెఱుగక కర్తగురు చెంత జేరి,
సాధకుంజిక్కు దుష్కర్మమార్గమున
సాధనంబుగ యోగ సరణులం దెలిసి,
యమనుట సాధనాభ్యాసముల్ సేసి,
[illegible]
మూలకాండము బోధ గురి గానలేక
...తంబుగ మంత్రము యహా యోగ
ఫలములను గోరుచుం బామరులగుచు,
జలములు ప్రవహించు జగ్గములను
నిడు గోరి ప్రసిద్ధమౌ యోగ
స్థానములంచు ననిశంబు తిరిగేరు,
... విషయ సుఖాసక్తిపరులు.
...యించు సిద్ధులను చేయ,
మాయి సామాన్యుల కిల్ల మహిమలు జూపు,
...గను నారలీ దేహవాసనలు,
వీడంగ నేరరు తీరాంత మందుం,
గూడ నేరరు కట్టెనుపాధిన గాని..."
(రాజయోగసారము. ద్వితీ (...))

హఠయోగ సాధనవలన రాజయోగము ఫలింపదట!

"మ. హఠశూన్యంబయిన ఫలింపదు ... రాజయోగంబాగిన్;
హఠయోగంబును రాజయోగ హితమై ... సిద్ధింపదీ
హఠరాజంబుల రెండు గూడ సతతాభ్యాసంబు గావించు ని
శ్చితనిష్ఠంతయభ్యసమాను సుజనుల్ సాధ్యంబగున్ సర్వమున్."
(రాజయోగసారము. ౨. అశ్వా)

ఈ హఠవిద్యకే సంబంధించిన 'తప' యోగములు రెండుగలవు. మంత్ర యోగము; లయయోగము. మంత్రములు జపించుచు తన్మయుండగుట మొదటిది.

ప్రాణాయామధ్యానములచే దేహము శుద్ధమైనప్పుడు లోపల నొకవిధమైన నాదము అఖండముగా వినఁబడునఁట. బైట మనము వినుశబ్దము ఆహతము: అనఁగా దెబ్బ గొట్టుటచేఁ గలిగినది. ఇది యనాహతము. అనఁగా మన మెఱిఁగినట్లు ఏరెండు పదార్థముల ఒరయిక యును లేకయే కలుగునది:—

"మత్త. అంత నాహతనాద మొంతయు నుచ్ఛ్రితంబయి యాత్మలో
మ్రోయుచుండు నిరంతరంబు సముద్రఘోషము భంగి, భృం
గాయుతధ్వని రీతి, వేణుసమంచిత స్వరలీల, వి
జ్ఞాయతంబగు మ్రోఁత చందమునన్ మనోలయహేతువై"

(శివయోగ-3 ఆ.)

ఆ నాదమునే వినుచు అందు మనఃప్రాణములను లయింపఁజేయుటయే లయ యోగమందురు. హఠయోగప్రవర్తకుఁడగు 'శ్రీఆదినాథుఁడు' సపాదకోటి లయ ప్రకారములను జెప్పినాఁడఁట! అందులో నాదలయమే ముఖ్యమనితలఁచి హఠ. యోగులు సర్వ మనలను బ్రదికించిరి!

(హఠ-౪ ఉపదే. ప. ౭౭)

వేమనకు గురువైన 'లంబికాశివయోగి' యీహఠయోగుల గుంపునకుఁ జేరిన వాఁడు. లంబిక యనునది లంబికాశబ్దభవము. దవడలని యర్థము. వానిపైఁగల శిరో రంధ్రములో నాలుకను జొనుపవలెను. భ్రూమధ్యమందలి యెనముప్రక్క చంద్ర స్థానముగలదు. నాలుకను ఆచంద్రస్థానము నంటునట్లుచేయవలెను. అప్పుడొక యగ్ని జనించును. దానిచే ఆ చంద్రస్థానమునుండి కరఁగి అమృతము స్రవించును. దానిని త్రాగిన యోగికి రోగము, చావు, ఆకలి, దప్పి, అలస్యము, నిద్ర, మొద లగునవేవియు నుండవు. కాని నాలుక యంతపొడవుగా సాఁగుట యెట్లు? మూఁడు సాధనములు: నాలుకక్రింది నరమును క్రమముగా కోసివేయుట; వ్రేళ్ళతోఁబట్టి ప్రక్కలకల్లాడించుట; ఆవుచన్ను పిండినట్లుగా లాఁగుట! ఇట్లు కృత్రిమముగా నాలుకను పొడిగించుకొని, పైఁజెప్పిన లంబికావివరములోఁ జొనిపి క్షుధార్త మొందినను యోగి విషవ్యాధిమృత్యువులను దప్పించుకొనునఁట! * దీనినే లంబికా యోగమనియు ఖేచరిముద్రయనియుఁ జెప్పుదురు. కాని యిది బాహ్యఖేచరి. అంతః ఖేచరివేఱఁట. కన్నులు సగము మూసి దృష్టిని నాసాగ్రమందు నిలిపి చూచిన మండలాకారమైన తేజోదర్శనమగును. ఇందు మనఃప్రాణములు లీనముచేసి అప్ప ళ్లార్పక 'చూచునతండు జగద్గురుండగు' ననియు నదియే నిజమైన ఖేచరియనియుఁ జెప్పుదురు; మఱియు,

* (చూ. హఠయో-3 ఉప. ప. 3౨ నుండి ౫౦ వఱకు)

"ఉ॥ ధరణిం గొంతకాల మట్టు యోగగతి నలయోఖేచరిమౌద్రిగా
వరయోగీంద్ర వేమనాఖ్యు డా భ్రాంతి మానుగ వ్యాప్తి
చిరయోగాత్మ బట్టి నిరూఢ సాహసమున వోసంగెడి కొంద్రని
ష్ఠురుతై శిష్యుడు గోపి కొండదని సంయుక్తుల్ మంత్రమే యుక్తితో!"

(శివయోగ–౪–ఆశ్వా.)

అంతేగా శివయోగి యొక్క పేరే వీ యాంతర ఖేచరిని తరువాత చెప్పెగి యాచ రించి యుండిన నుంచితమ్మును గాని, మొదలితేడు నాల్గును గోపికొన్నవాడే యని యతని పేరే తెల్పుచున్నది. అనగా నితనికదే పేరని కాని, అసలా పేరుగల వ్యక్తియొకడుండి వేమన్నకు గురుడైనాడని కాని కచ్చితముగా జెప్పరాదు. మతి యిటువంటి యోగి యొకనితో యతడు శిష్యుడై యుండకతప్పదు కావున వారుకలో మన్న యతనికే గురువుగా నంగీకరింతము.

ఆ గురువువద్ద శిష్యునికి ప్రప్రథమమందు పైతారయోగవిద్యతో నుపదేశము జరిగినది. ఇతడును వారికను గోపికొన్నాడు. ఎవడో వారలచేత డింభతము పట్టి భ్రాంతియని తిరస్కరించెను గాదోలు, వాని కొప్పింపలేక, గురువుగారియందలి నమ్మకము చేతనో, తన యనుభవముచేతనో వానియందు సందేహములేక యిట్లు ఆక్రో శించినాడు:—

"ఖేచరీముద్రకు తెలియంగ లేక
కారులాడుకట్టి వారిస్నిల్లు
శ్రోత్రికన్నాల్కబట్టి కుడ గోయుకల చురా!"

(ఓ. శై. ౧౨–౪–౧౩. మరియు వేమన ప్రాతప్రతులు.)

ఇట్లే పంచాక్షరీమంత్రము, ద్వాదశాక్షరీమంత్రము మొదలగు వానిని కూడ వితడు కొన్నాళ్లు జపించినట్లున్నది. "మ్యుక్తికిదాది తల్లి సుమీ పంచాక్షరి" యని (వే. ని–౧–౫౧–) యితడన్నాడు. తరువాత ప్రాణాయామసాధనకు మొగలిడి నాడు. 'ఊపిరి లాగిలాగి యొనరగ బిగబట్టి పూని గాలి విడిచి' (౫౫౨౦ రాజని సాధించినాడు. ఆ సందర్భమున నితనికి,

"క. భువి పాదుటాడిగి దూర
శ్రవణంబును దూరగమన జవము ను, నమ్యక్
ప్రసనము, సుదూరదృష్టియు,
నవిరళ పాదశ్రవణము నగు మోదము వల్లా"

(శివయో–3–ఆశ్వా.)

అని చెప్పిన నిష్ఠలలో తిక్కన తెల్పుండినను, నాదశ్రవణము మాత్రము కలిగి నది, అలతా యోగమును దానుభవించినాడు;

“ఆ. నాదమలరఁ జేసి నాదంబుఁ బొంగించి
భేదమింతలేక పెనఁగినప్పుడు
పాలు కాల్వలైన పాలురా యీనాదు...” (౨౧౭౬)

ఇట్లే పట్చక్రభేదనమగు కుండలీయోగమును కూడ సాధించినాడు. (౩౧౫౨-౨-౫౬) అందులో కడపటి సహస్రారచక్రమును జేరు సాధనలో,

“ఆ. నటులమగ్గ మెక్కి నిక్కి చూడంగను
కుటిలగూప కళలఁ గూరుఁ దెలుక” (౨౨౨౨)

అట్లగుటచేత, ఇంకను పూర్తిగా అద్వైతానుభవములేక మనసు చలాచలముగా నున్నది గావున, ఆత్మపరమాత్మల స్వరూపము వేఱువేఱుగాఁ దెలియఁగోరియు నది, యింకను సాధ్యము గాక,

“ఆ. నినుఁజూచెనేని తన్ను తామఱచును
తన్నుఁజూచెనేని నిన్ను మఱచు;
ఏవిధమున మానుఁడెఱుఁగునిన్నును దన్ను?...” (౨౨౪౦)

అని కష్టపడినాఁడు. ఈ సంప్రజ్ఞాత సమాధియందే స్వగుణ స్వరూపము క్రమముగా నిట్లు అనుభవమునకు వచ్చునఁట:

“క. శ్రీవిలసుఁగ సాకారము,
వావల దీపాకృతియును, నాశిఖలాగుణ
సివార శూకమగము,
భావన నణుపథము, సగుణభావము లైమన్

(శివయో-౧-౭.)

ఇట్టి తేజోదర్శనము వేమన్నకును గలిగినది:

“ఆ. కనులరెంటి నడుమ కాంతి నిలిపిన
బొమలు మీఱి చూడ్కిఁ బొందఁజేయు,
క్రమము మెఱిఁగి లోన కాంతిని బట్టరా...” (౯౧౩)

కాని యింతటితో మందక,

“ఆ. కనుల చూపు నిలిపి కాంతిని గమనించి
కాంచనమైన చిత్రకళల దాఁటి” (౯౧౦)

అనుకొని పాధింపఁగా, భావరూపమైన నైఁజెప్పిన యుపాస్యవస్తువు అభావస్వరూపముగా మాటీ యుదకు సోఁభావసాధనచే 'భావాభావాతీతం' బైన నిర్గుణము అనుభవమునకు వచ్చినది. అది 'వియన్నృశ్యంబై'—అనఁగా ఆకాశము వలె బయలై—యుండునఁట. * ఆబయలందే బ్రహ్మమున్నదఁట.

"ఆ. వెలిఁ నిలిపిచూడు దీపించు నాకళల్,
కళలుడుపకచూడు కలుగు బయలు;
బయలు నంటిచూడు బ్రహ్మంబు గాంచెను..." (౧౯౬౩)

కాని యాబయలే బ్రహ్మ యని వేఱొకచోఁ వేమన చెప్పెను.

"క. ఒయలున సర్వము బుట్టును,
బయలందే లీనమగును, బ్రహ్మంబనఁగా
బయలని మదిలోఁ దెలిసిన
బయలందే ముక్తి ఒట్టిబయలగు వేమా" (౧౯౬౬)

మఱియు నాబ్రహ్మము తానేకప్ప వేఱుగాదని తేల్చుకొనెను. "తన్నుఁదా నెటిఁగినఁ తానెపో బ్రహ్మంబు" (౧౯౬౯) కావున 'ఏవిధమున మనఁజూఁడఁబడుఁగు నిన్నున దన్ను?' అని తెలుసుకోఁ దనప్రశ్నకిట్లాతఁ డుత్తరము లభించినది.—

"ఆ. నిన్నుఁ జూచుచుండ నిందును-తత్త్వంబు.
తన్నుఁ జూచుచుండఁ దగులు మాయు;
నిన్ను నెటిఁగినపుడె తిన్నుతా నెఱుఁగును..." (౧౯౭౯)

తాను బ్రహ్మమైనపుడు తెలుసుకొనవలసినయు నేమి తప్పుచేసినవి? కావున సత్యస్వరూపమును బ్రహ్మమే. "బ్రహ్మమన్నిటఁ దగుఁ బరిపూర్ణమైయెడ్డ" (౧౯౯౬) ఇట్లు రాజయోగపరమావధియైన యద్వైతానుభవమును సాధించిన కొంటనే, ఆసనములు, ప్రాణాయామము మొదలగు వాహవిద్యల నితఁడు తిరస్కరించెను. ఇది,

"ఆ. ఏఱుదాటి పొట్టకేఁగిన పురుషుండు
పుట్టి సరకుఁ గొనక పోయినట్లు" (౩౬౦)

అని యితఁడే వేఱొక విషయమై చెప్పిన న్యాయమువంటిదే కదా! చూడుఁడు.—

"ఆ. ఆసనములు పన్ని అంగంబు లొగియించి
యొడలు విఱుచుకొనెడు యోగ మెల్ల
బట్టిసాముకన్న చింతాకు తక్కువ..." (౩౩౪)

---

* (శివయోగ ఆ.)

"ఆ. కల్లగురుఁడు గట్టు నెల్లకర్మంబులు
మధ్యగురుఁడు గట్టు మంత్రచయము
ఉత్తముండు గట్టు యోగసామ్రాజ్యంబు......" (౯౬౩)

కాని వానిలోకటి తోఁచుచున్నది. పాతమార్గము చాలకష్టమైనది. దానిని సాధింపఁగల యోర్పును సామర్థ్యమును గలవారరుదు. అనేకులింకను సిద్ధుల కాసపడి యంటటితో చాలించుకొనుట సత్యము. అట్లుగాక రాజయోగమును సాధించి ఆత్మజ్ఞానమును సంపాదించుటకే దృఢచిత్తముతో పాతమును సాధించుచు కష్టపడువానిని జూచి కరుణించి సమర్థుఁడగు గురువు, స్వశక్తితో నొకనిమిషమందు శిష్యునికి అసంప్రజ్ఞాతసమాధి కలిగించి బ్రహ్మసాక్షాత్కారముఁ జేయింపఁగలఁడఁట! "సద్గురు కటాక్షప్రసాదంబున క్షణమున రాజయోగమున మనసు నాశమౌ తోడనె నాశమౌ గాదె" (శి. ర. అ.) దీనినే తాంత్రికులు "వేధదీక్ష" యందురు. శిష్యునిఁ దేహమునందలి షట్చక్రస్థానములఁ దెలిసి, మంత్రబీజాక్షరన్యాసముఁ జేసి, మూలాధారము మొదలు నాభి, హృదయము, కంఠము, నవవరములను గురువు 'వేధింప' వలయునఁట. తోడనే శిష్యుఁడు పాపములన్నియు దహించి, బహిరంగ వ్యాపారము లన్నియు నశించి క్రిందఁబడునఁట. అతనికప్పుడు దివ్యత్వమునకలిగి సర్వజ్ఞత్వము గలుగునఁట. కాని యట్టి సామర్థ్యముగల గురుశిష్యులిప్పుడు దొరకుట దుర్లభమఁట! * తెనుఁగునకుఁ గూడ పాతయోగమువలన నేసరియుండిన వేళలో గురువు ఈ వేధదీక్ష నిచ్చును గాఁబోలు. వివేకానందునకు మొదలగు శిష్యులకు రామకృష్ణపరమహంసుఁ డిట్టి దీక్షనే యిచ్చినట్లున్నది. †

"ఆ. గతిఁజేసినట్టి కర్మబంధము లెల్ల
పరిసి పోవు సత్యగురుని వలన
తుమ్మురి పోదోలు గాలియట్ల పోకాదు..." (౧౭౪౯)

('గుదియుఁగోరయొట్లు' అని ప్రాఁత ప్రతులు)

ఇదియేమి విజ్ఞానముకాని అపవాదులు నిరర్థకములని యతఁడు తిరస్కరించుట సహజము. కాని యతఁడు నిశ్చయబుద్ధము నితరులకు బోధించినప్పుడు. అట్టిగురువు తారసిల్లఁడని చెప్పలేదు; మేరే సాధింపుఁడన్నాఁడు.

"ఆ. ధాత్రి జనుల కెల్లఁ దగనెఱింగించెద
గోవర మాగాని మా సుమతము ఒకటి;
మనసు నిలుపలేక మహిమతోఁ జూడుఁడీ......" (౨౧౨౪)

* చూ. కులార్ణవతంత్రము . ౧౪-వ ఉల్లాసము.

† See 'The Life of Sree Rama Krishna.'

"ఆ. తారకంబుఁ జూచు దారివెంటే కద్దు,
పథముగాను జూడఁ బట్టుబడును;
వెఱ్ఱిగాను జూడ వెలుఁగెల్లఁ బోవురా..." (౧౯-౨-౨)

అనఁగా నిది స్వప్రయత్నముచేతనే సాధింపవచ్చునన్నమాట. ఏమో! ఎవ రెఱుఁగుదురు?

"ఆ. రాజయోగి మహిమ రాజయోగికిఁ గాక
యితరజనుల కెల్ల నేమి తెలియు..."? (౩౨౯౩)

ఇట్లు అసంప్రజ్ఞాతసమాధిమహిమచే తానే దైవమని యెఱిఁగిన వెంటనే యాశివుఁడే యుండునా పోవునాయని యూఁగులాడుచుండిన హరిహరులు ఇతని ప్రపంచమునుండి యంతర్ధానమైపోయిరి. "తాను దేవుఁడైన దైవమేల కొలుచురా" (౩౨౯౩) యను వానిగద్దె నెవరెవరెక్కఁ బుట్టుదురు? ఇతఁడు,

"ఆ. బ్రహ్మఁజంపి విష్ణులోకంబులోఁ గల్సి
విష్ణుఁజంపి శివుని వెంటఁగలిసి
శివుఁ జంపి తాను శివయోగి గావలె....." (౨౮౫౩)

అని బ్రహ్మాదులను గెలిచినవాఁడు! కావుననే వెనుకఁ జెప్పినట్లు,

"ఆ. బ్రహ్మవ్రాఁత దీనుడు పట్టువాఁడును
ఆది విష్ణుమూర్తి నడఁచువాఁడు
మూఁడుకన్నులవాని మొనసి నిల్చినవాఁడు
కానఁబడును నీవు కాన వేమ" (వే. శై. ౧-౨-౧-౫౦)

అని చెప్పుకొని త్రిమూర్తులపై కవిదిర్చుకొనెను. కాని శైవుఁడై పుట్టినందుకు అందఱికిని అగుచున్న శివునకు శిక్ష నీయలేదు; అంతే గౌరవముగా పరమేశ్వరుఁడు సంతోషింపవలసియున్నది.

ఈ రాజయోగసాధనవలన వేమన నిజముగా తత్త్వజ్ఞానమును సంపాదించెనా? అతఁడు బోధించిన యద్వైతమే పరమతత్త్వమా? అను ప్రశ్నలకు బదులుచెప్పుట నాశక్తికి మీఱినపని. బ్రౌనుదొర ఇతని సిద్ధాంతము అర్థము కాదనియు నిష్ఫలమైనదనియుఁ జెప్పెను.* నాకాధైర్యము లేదు. నాకింతమాత్రము నమ్మకగలదు: వేమన్న తాను తత్త్వజ్ఞుఁడైతినని దృఢముగా నమ్మెననుటలో సందేహములేదు.

ఇట్లు ఇతఁడు ఈ సంసారుల ప్రపంచమునందలి బంధములను తెంచి, అందేమోక్షసిద్ధిపము గలదనుకొని, వైరాగుల ప్రపంచమునఁ బ్రవేశించెను. కాని, పాపము, మనుష్యులయోగ్యత యెంతున్నను ఒకటే యనుతత్త్వమును అతఁడుచ్చట

---

* See Brown's Vemana, Preface. P. II.

నేర్చుకొనవలసి వచ్చెను. ఎందరో యోగిపుంగవులు తాము సిద్ధులమని, మాంత్రికులమని, వేదాంతులమని, తత్త్వజ్ఞులమని, వేషములు వేసి ప్రపంచమును ప్రతారణచేయుచుండిరి. 'వ్యవసాయ పరిభ్రష్టా వేశ్యాభవతి తాపసీ' * యనునట్లు ఇంకెందరు జీవనము జరుగనివారికి యోగివేషము కల్పవృక్షమువంటి దాయెను. తక్కిన విద్యల లోపమున్నను ఇవియు చాలకాలము వెలుంగగలవు. కాని ఈ 'యోగుల' కసరత్తులు, బహిరంగోపాసనములు, సమాధులు మొదలగు వానికి మోసపోనివారరుదు. ఇట్టి పరిస్థితి కలిగిన మన సంఘమునందు సంచరించి, చనువుకొన్నవారినే లోబరచుకొని, సంసారములు ధ్వంసము చేయుచున్నవారలు వీరే యగుదురు.

"ఆ. క్రొవ్వుదేహపు లేని బసవులందరు పెద్ద
యోగివరులమనుచు సాగిరెగ
బండరాండ్రు ముందు దండంబు లిడుదురు..." (౨౨౨౩)

కపటయోగినాక్య భోగమునందును యోగమునందును కష్టపడి మతము చెడగొన్న ముఖ్యవిషయ మిదియే.—

సంసారము సారములేనిది. దుఃఖమయము; మాయామయము; (ఈ 'మాయ' శబ్దమున కింతకు నిజమైన యర్థమేమో తెలిసికొనుమార్గములేదు. ఈమాయ సంసారము మనసులోనే పుట్టినది. దీనిని దప్పించుకొనుట ప్రధానపురుషార్థము. దానికి కర్మములు పనికిరావు. ఉపవాసములు, విగ్రహారాధనలు మొదలగువానిచే ఆమాయ తెగదు. కాబట్టి 'కర్మఫలములెల్ల కడకు బెట్టి' నవలెను. 'తత్త్వమెట్లు తెలియదగులుకొనును!' (౯౪౮) అను యితని ప్రశ్న. ఆతత్త్వము నెఱుంగుటకు ఇంద్రియములు విడిచి మనస్సు నిల్పి ధ్యానించుటచాలును. తక్కిన సాధనములక్కరలేదు. దీనికై యడవులకు పోవలసినలేదు. పల్లెలలో ఇండ్లలోనుండియే చేయవచ్చును. కాని పట్టణములందుండక పోవుట మేలు; ఎందుకనగా:—

"ఆ. పట్టణంబులందు పడుతుల సతులను
మోహమెచ్చు దాని యూహ లెచ్చు
ముక్తిమార్గమునకు యుక్తియే తెలియదు..." (౨౩౯౯)

కనుక ఆమోహమును విడిచి బ్రహ్మచర్యము ముఖ్యముగా సాధింపవలయును. కామాతురత్వము నిలుపుట అందరికిరాకున్న, దానివలని దుష్ఫలములను ఎఱింగి క్రమముగా స్వాధీనపఱుచుకొనవలసినదే కాని, కృత్రిమములగు హఠవిద్యల చేతగాదు. 'వేలి కట్టెల్లు నేర్చుగు నిలుచునా?' (౯౪౩) అని యితడడుగుచున్నాడు. ఇది స్వానుభవమైనదో లేక సామాన్యసాంఘిక హేతువైన క్రోధ

---

* వ్యవసాయము పోయినందున కడకు పోయిన వేశ్య తాపసురాలగును. అని తా

లో భావములు వెంటనే నశించును. పంచేంద్రియములు పంచభూతములందు సంచరించు చున్నన్ని నాళ్ళును ఈజగత్తు స్వప్నమట్లు కానవచ్చును. (౨౩౩౫) కావున నాయింద్రియ ముల నంతర్ముఖముగాఁజేసి మనస్సులోఁ గలిపి చూచిన, ఇన్నిటికిని కారణమయిన జీవుఁడొక్కఁడే నిత్యుఁడనియు తక్కిన వన్నియు అనిత్యములనియుఁ దెలియును. ఆ జ్ఞానముగలిగిన తరువాత కన్నులు విచ్చి చూచినను ఆజీవుఁడొక్కఁడే ఈప్రపంచ మందలి చరాచర వస్తువులందెల్ల నంతర్యామిగా నున్నాఁడని తెలియును. అతఁడు లేనిదేదియు నిలువదు. కావున నదియే బ్రహ్మము..అనఁగా తానే బ్రహ్మము. కావున నీ బహిఃప్రపంచమందొకరిమొక్కువయు నింకొక్కరితక్కువయు లేదు. జాత్యాది భేదమున కర్థములేదు. వ్యావహారికమైన గౌరవమునకు కారణ మజ్ఞానము. ఇది లేని వారందఱు నొక్కటే. కావుననే మైల, యెంగిలి మొదలగునవి యెల్ల వట్టిభ్రాంతులు.

ఎప్పుడీ విషయములు ఇతని మనస్సున తట్టెనో, వాని నప్పుడే తానాచరించి, మీరును అట్లు చేయుఁడని యితరులకు బోధింప మొదలు పెట్టెను. ఇదివఱకును నే నుదాహరించిన పద్యములవలన వేమన యందలి స్పష్టసిద్ధమైన స్వభావమొకటి మీకు స్పష్టమై యుండును. అదేమనఁగా నుద్రేకము. ఇతఁడు చెడినచేట్లకును, పడినపాట్ల కును, సాధించిన సాధనలకును, అదేమూలము. మనసులోఁ దోఁచినది నోటఁజెప్పుట కును చేతఁ జేయుటకును భేదమట్లుండఁగా, అసలంతరమే యుండదు. యమనియమాది యోగసాధనలచే ఇతని కన్నియు సిద్ధించి యుండును గాని, శాంతి మాత్ర మొక్కటి సిద్ధింప లేదని చెప్పవలసి యున్నది. తన కిష్టము కాని పనులు చేయు వారిని, తన మాటలను వినివారిని జూచి, వారియజ్ఞానమున 'కయ్యో పాప' మనుటకు బదులు ఇతని కసహ్యము జనించును. ఆ యసహ్యము మనసులో నుండక నోటినుండియు నసహ్యముగానే పలుమాఱు వెడలును! అట్టిసందర్భములలో తానాడు మాటలలో యుక్తియున్నదా లేదా యని కూడ విచారింపఁడు. చూడుఁడు.—

ఎప్పుడును యోగానందమునందుండు నిట్టివానికి బహిరంగములగు వేషము మొదలగువానిపై నంత యక్కఱయుండదు. వస్త్రములు శుభ్రముగా నుంచుకొనుట, అందుకై చాకలివానితో కలహించుట మొదలగు పనులకు కాలమును ఉండదు. కావున నట్టివారు చినిఁగిన మురికిబట్టలతోనే కాలముఁ గడపవచ్చును. కొందఱిదియు వలదని 'కౌపీనవంతః ఖలు భాగ్యవంతః' అని యనుకొని యుండుదురు. వేమన కూడ తొలుత కొన్నాళ్ళు 'గోచిపాతకంటె కొంచెము మతిలేదు', (౪౫౦) అని యనుకొన్నను, తరువాత ఇంకను దూరము పోయి సాక్షాత్పరమశివసారూప్యమును బొందినాఁడు. అట్టి సందర్భమున ఇతని నెవరో 'కోత్యాటలాడించి వెల్లియనుచు

మాయ వేసంగోష్ఠి (౧౯౩౯) అప్పుడు రానికశ్రద్ధచిన్న అపవిత్రతనిశ్చక్తికి వెల్లుంద విందు. ఈ తర్కయుక్తి వినుడు.—

"ఆ. తల్లిగర్భమందు తా బుట్టినప్పుడు
మొదలు బట్టలేదు రుదములేదు,
నడుమ బట్టగట్ట నగుబాటుగాదొకో..." (౧౭౪౪)

కాని, యీయోగవిద్య, ఈకవిత్వము—తల్లిగర్భమున బుట్టినపుడే వేమన్నకు వచ్చినవా? ఏమియుక్తి! కాని యీవైరాగ్యము ముదురుటకు ముందు వేమన ఈ బహిరంగ శుద్ధిగూడ మంచిదనియే తలంచెను.

"ఆ. మాసిన తలతోడ మలినవస్త్రముతోడ
ఒడలి జిడ్డుతోడ నుండెనేని
అగ్రజన్ముడైన నట్టె పొమ్మందురు..." (౩౦౭౧)

ఇట్లే యెంగిలిని గూర్చిన యితని వాదము విచిత్రమైనది. సామాన్యముగ నోటిలోని జొల్లు ఆహారాదులదోషముచేతను, రోగక్రిములచేతను దుష్టముగానుండును గావున, మనుష్యదేహమందు కలుగు మలములలోనదియు నొకటిగా భావించి, దాని సంపర్కముచే ఇతరులకు రోగముల సంక్రమణములును, అసహ్యమును కలుగకుండ వలెనని, యెంగిలి చేయరాదని, యెంగిలి యన్నము తినరాదని, మనుష్యులు నియమము లేర్పరచుకొన్నారు, ఎంగిలియన్నము పితరులకు పెట్టరాదని వేమనయు నొకమాట తలంచినవాడే. (౬౩౯) కాని దానినతిచేసి వీధులలో నడుచునప్పుడును ఎంగిలిమంగలములు త్రొక్కుదుమేమోయని పేడనీళ్ళు చల్లుకొని యడుగులు పెట్టువారును, ఎంగిలి పాత్రములు దర్భకేసి కాల్చుటయును పనికిరావనువారును మనలో నున్నారు. ఇది యసహ్యమని యందఱంగీకరింపదగినదే; కాని విరక్తుడైన తరువాత వేమన్న దేమన్నాడో వినుడు.

"ఆ. ఎంగిలెంగిలనుచు నీనోటితోడనే
వేదములను జదువ వెట్టులార!
ఎంచిచూడ నదియు నెంగిలి గాదొకో..." (౫౯౬)

వారి దొకమూలయైన నితని దింకొకమూల! వేదము శబ్దమే! అదియు ఎంగిలి యన్నమాట కర్థమేమి? శబ్దమునకుగూడ సాంక్రామికరోగములు వ్యాపించునా? అను నీమాత్రపు ప్రశ్నలు వేమన్నకు తోపలేదని కాదు. తోచినను ఆ యుద్రేకపు టుడుకులో గమనింపలేదంతే.

ఇట్లే ఏకాదశి మొదలగు దినములలో నుపవాసముండిన పాపములు నశించి పుణ్యముగలుగును: తపస్సుచేసిన నష్టైశ్వర్యములు లభించును; తిరుపతిలో శ్రీశైలమునలో

పోయి యందలి దేవునకు సేవచేసిన మోక్షమిచ్చును. అని సామాన్యముగ నందఱును నమ్ముదురు. కొలఁదికొలందిది యుపవాసము లుండి లేనిరోగములు తెచ్చుకొన్నవారున్నారు. తపస్సు చేయఁబోయి నష్టైశ్వర్యులైనవారు గలరు. దేవళములలో మూలవిగ్రహములకే కాక యందలి కంబాలకు దూలాలకును మ్రొక్కువారును లేక పోలేదు. కావున ఈ యుపవాసము, తపస్సు, విగ్రహపూజ మొదలగువాని యందలి దోషములను గమనించి ఖండించువారున్నారే కాని యివి శుద్ధముగా నిష్ఫలములని యే తెలివిగలవాఁడును జెప్పలేదు. కాని ఈ పాపకార్యములకు వేమన్న ధర్మమాత్రములలో శిక్ష లేమనుకొన్నారు!

“ఆ ఒక్క బ్రాహ్మలున్న నూరిపండ్రెట్టు
పృథివిఁ దపము సేయఁ బేదయగును;
నిగిడి శిలకు మ్రొక్క నిర్జీవులౌదురు...” (౬౫౪)

ఇవన్నిటికన్న హైన్యోద్రేకము ఒక్క విషయమందు వేమన్నను బాగ కలఁచినది; అదేదనఁగా సృష్టియందలి స్త్రీవ్యక్తి. మొదటినుండియు మనుష్యజాతిలో మగవాఁడు తన సులోచనములతోనే చూచి ప్రపంచస్వరూపమును నిశ్చయించెను. సహజముగా గర్భధారణము, ప్రసవము మొదలగు ప్రకృతి సిద్ధములైన భారములు మోయవలసి యుండుటచే తనకన్న దుర్బలురాలైన యాఁడుది తనకు తప్పక కావలసిన వస్తువగుటచే, తన చేతిక్రింద నుండవలయుననియు, తను చెప్పినట్లు వినవలెననియు పురుషుఁడు నిర్ణయించెను. అది తనకెంత యావశ్యకమో తాను దానికంతే గదా యని యాలోచింపవలసిన యక్కర యతనికి తోఁపలేదు. స్వార్థము ప్రకృతిస్వభావధర్మము. దానికితరులు విఘ్నము గల్గించునంతవఱకును ఇతరుల కష్టసుఖముల నెవ్వరును సామాన్యముగ గమనింపరు. కావున స్త్రీ, పురుషుని యిల్లు, వాకిలి మొదలగువానివలె ఆస్తిలో చేరిపోయెను. దానిని సంరక్షించుట, కాచుకొనుట, తనకు వసకి రాకున్న పడఁగొట్టుట మొదలగు నధికారములు మగవానికి వచ్చి యతఁడు ‘భర్త’ యాయెను, తక్కినవానివలె నాఁడుదియు ‘భార్య’ యాయెను. కాని యిల్లు వాకిండ్లకు లేని తెలివి, స్త్రీలకు, పురుషులకువలెనే కలదు గావున, స్వాతంత్ర్యకాంక్ష వారివలె వీరికిని గలిగెను. దేహబలమే యుండియుండిన, వీరేశలింగముపంతులుగారి ‘అఁడుమళయాళము’ ఎన్నఁడో నిజమైయుండును. అది లేకపోవుటచే ఇతరవిధముల మగవారిని వశపఱుచుకొని వారిపై దౌర్జన్యము చేసి కసి దీర్చుకొనవలెనను ప్రయత్నము జరిగినది. స్త్రీపురుషు లొకరిని జూచి యొకరు మోహించి లోఁబడుట సమానమైనను, స్వాతంత్ర్యము గలవాఁడగుటచేత మగవానికి తన మనసును నిల్పుకొను శక్తియున్నది; స్త్రీకి పారతంత్ర్యముచేత నది హెచ్చినది. కావుననే యేయే

మార్గముల చేత పురుషుని ముగ్ధునిగాఁ జేయవచ్చునో యన్నియు స్త్రీ నేర్చుకొనవలసి వచ్చెను. తుది మొదలు లేని యలంకారములు, వేషములు, భంగులు, హావభావాలు స్త్రీధర్మములైనవి. కేవలము స్త్రీ మనసు నిచ్చుటకు పురుషుఁడెన్ని విద్యలు నేర్చినాఁడో యన్నిటికన్న నెక్కువ పురుషుని మనసు నిచ్చుటకు స్త్రీలు నేర్చినారనుట సహ్యము గాకపోయినను సత్యమైన విషయము. మగనిపైని స్వాతంత్ర్యమును సంపాదించిన యావిద్యలు క్రమముగా మగవారిపై ప్రయోగింపఁబడినవి. కావుననే పురుషుని చెఱుచుటకే స్త్రీ పుట్టినదను దుర్భావమొకటి మగవారిలో ప్రబలించెను. మనువు ఇట్లు చెప్పినాఁడు.—

"స్వభావ ఏష నారీణాం నరాణామిహ దూషణమ్.
అవిద్వాంసమలం లోకే విద్వాంసమపి వా పునః
ప్రమదా హ్యుత్పథం నేతుం కామక్రోధవశానుగమ్" (మను. ౨ అధ్యా.)

(మగవారిని చెఱుచుట స్త్రీల స్వభావము. చదివినవానినిగాని చదువనివానిని గాని కామక్రోధవశుఁడైనవానిని తప్పుదారి త్రొక్కింప శక్తి స్త్రీకి కలదు.)

కావున మగవాఁడెట్లూరకుండఁగలఁడు? వాఁడు చేసిన తప్పెఱుఁగక, నారి నణఁచుట తన స్వభావముగాఁ జేసికొని, అందుకు గావలసిన యందుకట్లు, సంకెళ్లు, తలుపులు, తాళములు, ఎన్నియో కనిపెట్టినాఁడు. ఇట్లే చెఱసాలగా మార్చుకొన్నాఁడు. ఎప్పుడును వారిపై 'నిగా' యుంచుటయే యతని ధర్మమైనది.

కాని హిందూసంఘమందలి స్త్రీలెల్ల నిట్లే యుండిరనియు, మగవారెల్ల వారిని గూర్చి యిట్టి భావముతో కలిగియుండిరనియు చెప్పలేము. పరస్పరవిరుద్ధములైన విషయములకు హిందూసంఘమందున్నంత నిలాలావకాశము మఱెక్కడను లేదు గాఁబోలు. అదే మనుస్మృతిలో నొకచోట,

"యత్ర నార్యస్తు పూజ్యన్తే రమన్తే తత్ర దేవతాః
యత్రైతాస్తు న పూజ్యన్తే సర్వాస్తత్రాఫలాః క్రియాః"

(మను. ౩-౫౬)

(స్త్రీల నెచ్చోట పూజింతురో యచ్చోట దేవతలు సంతోషింతురు. వారు పూజింపఁబడని స్థలములో నెన్ని సత్కర్మములు చేసినను విఫలములగును.)

అని చెప్పఁబడినది! ఇదిగాక స్త్రీశక్తి సృష్టిచేయు బ్రహ్మయొక్క శక్తి యని నిర్ణయించిన తాంత్రికులు, జగన్మాతృరూపిణియగు శక్తి నుపాస్య దేవతగాఁ జేసికొన్న తరువాత, స్త్రీవిషయమందిట్టి యుపచారములు తప్పని గమనించినారు.—

"శతాపరాధ్యేనితాం పుష్పేణాపి నతాడయేత్
దోషాన్న గణయేత్ స్త్రీణాం గుణానేవ ప్రకాశయేత్"

(కులార్ణవతంత్రము. ౧౧ ఉల్లాసము.)

(నూరుతప్పులు చేసినను స్త్రీని పూవుతోనైనను గొట్టరాదు. వారి దోషములు లెక్క పెట్టరాదు. గుణములనే వెల్లడిచేయవలెను.)

వైష్ణవులింతవు దూరముపోయిరి. స్త్రీయందు పాపమను పదార్థమే యుండదనిరి!

"వనితాయాం తథాశక్త్యా దురితం నైవవిద్యతే" (లక్ష్మీతంత్రము, ౪౩ అధ్యా)

ఇది మరొక ధ్రువముగదా. వినను సామాన్యముగ స్త్రీ భోగ్యవస్తువనియు, మగవానిని చెఱచుటకే సృజింపబడినదనియు రూఢమూలమైయున్న భావము మనలో నింకను నశింపలేదు.

వేమన యిట్టిసంభ్రమమును చెరిగినవాఁడు. స్త్రీలచే కాలకష్టము అనుభవించినవాఁడు. తాను సాధించు యోగనిగ్రహమునకు వారు పలుమారు విఘ్నములుగా దాపురించి యుండవచ్చును. కావున సహితేయోగసాధనలో తనదౌర్బల్యమును నిందించికొనక, స్త్రీజాతినే బూతులు దిట్టినాఁడు.

"గడుల సతులవలన గాసంగ లేరయా" (౩౭౩౨)

"అందు దసగ నోత—..." (౨౩౧)

ఇత్యాదుల నెరుంగులు. మఱియు, ప్రభువు, ప్రజలు వీరినిగూర్చిన,

"ఆ. ప్రజలయొనర్పు చెడుగు ప్రభునకు వచ్చును,
ప్రభువు మంచియందు ప్రజకు సగము,
ప్రభువొనర్పుచెడుగు ప్రజలకు రాదురా..." (౨౪౨౨)

ఈన్యాయమే భార్యాకర్తృల విషయమందునను వర్తించునని ధర్మశాస్త్రములు చెప్పుచున్నవి. కాని వేమన్నకిది న్యాయమని తోఁపలేదు.

"ఆ. పతియొనర్పు చెడుగు పతివ్రతకు వచ్చు;
పతియొనర్పు మంచి సతికి సగము;
పతియొనర్పు చెడుగు పతికేల రాదొకో!" (౩౭౨౨)

ఒకటే విధమైన రెండుసందర్భములలో నొకటి నిస్సందేహముగా నంగీకరించి, రెండవదానిని మాత్రము న్యాయమని తలఁచుటకు అసహ్యమా అజ్ఞానమా కారణము! మతద్వేషములన్నియు నాతఁడు బ్రహ్మజ్ఞానము సంపాదింపక మున్ను వ్రాసినవని కాని తృప్తిపడుటకు వీలు లేదు. దానిని సంపాదించిన తరువాత కూడనైన లిప యుష్ఠ ప్రాయమందు వాప్పుకొని అనుభూతిని నూర్చి 'ఆరోగ్య పొగ' మానెరా! కాక

నడతను దిద్ది తత్త్వజ్ఞానము నుపదేశించెనా! దేశదేశములఁ దిరిగి యింటయింటి కిన్ని బోధనలు చేసినవాఁడు, ప్రపంచమంతయు మగవారిమయమనియే తలఁచినట్లు కానవచ్చుచున్నదే కాని, ‘ఆఁడువారున్నారే, వారు చదువుసంధ్యలు లేక మగవారికన్న నన్యాయముపై పోవుచున్నారే’ యని యొకరికైన దగ్గఱకుఁ బిలిచి శిష్యురాండ్రనుఁగాఁ జేసుకొనెనా! ఇతని పద్యములన్ని వెదకినను అట్టి మనఃపరిణామమున్నట్లే కానరాదు. ఒకవేళ వారిసహవాసముచే మరల తాను పతితుఁడైపోవునేమో యని భయపడెనను కొందమా! త్రిమూర్తుల యెదుట నిల్పితినని చెప్పుకొన్నవానికి స్త్రీవ్యక్తియంత కన్న బలవంతమయ్యెనా? అట్లైన యతని రాజయోగసిద్ధి విలువయేమి? ఆ ‘ఋతంభర’ యను ప్రజ్ఞ మహాత్త్వమంతయు వట్టిమాటలేనా? తరిగొండ వెంకమ్మవంటి యోగినిని మనకు ప్రసాదించిన ‘సుబ్రహ్మణ్యయోగి’ యీవిషయమున నితనికంటె ప్రపంచమున కెక్కువ యుపకరించినాఁడని తలఁచినఁ దప్పేమి? అది యట్లుండనిండు.

వేమన్న యిట్లు వీరశైవమతమందుఁ బుట్టి, సంసార సుఖదుఃఖములన్నియు ననుభవించి, రసవాద సంబంధమున శివయోగుల సహవాసమునఁబడి విరక్తుఁడై హఠయోగమును సాధించి, యాపిమ్మట రాజయోగియై, సాకారాది సగుణోపాసనమీఁటి, బ్రహ్మసాయుజ్యరూపమగు అద్వైతానంద మనుభవించి జీవన్ముక్తుఁడైనాఁడని మన మూహించితిమి.

ఈసందర్భమున వేమన మతమును గూర్చిన వేఱొక్క సిద్ధాంతమును కొంత చర్చింపవలసి యున్నది. వేమన్న తాంత్రికుఁడని కొందఱందురు * అగుననియు చెప్పవచ్చును; కాదనియుఁ జెప్పవచ్చును. తాంత్రికశబ్దమునకు చాలవిశాలమైన యర్థము గలదు. తంత్రమనఁగా పరబ్రహ్మసాక్షాత్కారమును సంపాదించుటకు పనికివచ్చు సాధన. మంత్రములు, బీజాక్షరములు, యంత్రములు, ముద్రలు, పూజలు మొదలగు బహిరంగములు. షట్చక్రభేదము, కుండలియోగము మొదలగు నంతరంగములును, తంత్రమనఁగ చేర్పఁబడుచున్నవి. దీని నాశ్రయించినవారు తాంత్రికులు. అట్లుగా హిందూదేశమందన్ని మతముల వారును తాంత్రికులే. వారివారి మతసిద్ధాంతములను సత్యాపనముచేసి యనుభవింపగోరు వారందరును తంత్రమార్గముకే యవలంబించిరి. కాని కొందఱు ఆమార్గమందు మద్యమాంసాదిపంచమకారములకు ప్రాముఖ్యము నిచ్చి యందుచే తమ పూజాదిసాధనలు బహిరంగముగా జరుపుకొనలేక రహస్యముగా నుంచుకొనుటవలన, తక్కిన వారికన్న భిన్నులై. ‘తాంత్రికు’ లనఁబడుచున్నారు. స్మృతి ప్రమాణమును నంగీకరించినవారందఱును స్మార్తులైనను శాంకరాద్వైత

* ఈ మతము శ్రీ వెమూరు విశ్వనాథశర్మ గారిది. దీని విషయమై వివరించుచు వారు దయయుంచి నాకొక దీర్ఘలేఖ వ్రాసిరి.

బ్రాహ్మణులు మాత్రమాచేయన పిలువబడిన ట్లు, వీరికిని వ్యవహారముచే నాచేరువచ్చినది. ఈ తాంత్రికులను అద్వైతులే. కాని వీరు శివతత్త్వమును పూజించుటకుముందు శక్తిని పూజింతురు కావున 'శాక్తేయు' లనబడిరి. ఉత్తరదేశమందు వీరిగుంపు బలము. మద్యమాంసాది సేవనచేతను, శ్మశానపూజాదుల చేతను వీరిని వామాచారులనియు నందురు. వానిని వర్జించిన దక్షిణదేశమువారు దక్షిణాచారులనబడిరి. వీపున వామాచారుల గుంపుతో సంబంధమే లేనివాడు. వారి యాచారము లొకటియు గిట్టవు. వామాచారము అల్లుండనిండ. జాతిభేదము వాటికిలేదు. చక్రపూజాసమయములందు మాత్రము జాతిభేదమున గమనింపరాదు కాని దానికిబైట మనకు నాలుగుజాతులైన వారికైను జాతులు (మహానిర్వాణతంత్రము. ఉల్లా. ౮ ప. ౫) వేఱువేఱు జాతులకు వేఱువేఱు సంస్కారములు. (ఆదే. ౧౩) బ్రాహ్మణాదులు ముగ్గురికిని ఉపవీతములు కలవు. (ఆదే. ౯-౫) తమకన్న తక్కువజాతివారి యన్నము తిన్నవారికి ప్రాయశ్చిత్తములగలదు. (ఆదే. ౧౧-౧-౪౯) కాశీ మొదలగు తీర్థక్షేత్రములు పావనములని వారినమ్మిక. (మోగినీ తంత్రము. ౧౬ పటలము) బ్రాహ్మణులను మర్యాద చేయవలయును (ఆదే. ౧౩) విగ్రహపూజ యున్నది. ప్రతిమలశిలలను కొన్నవారికి నరకము వచ్చునని వారంతము. (కులార్ణవ తంత్రము. ౧౭ ఉల్లా) ముఖ్యమైన యుపాస్యమూర్తి స్త్రీరూపముగావున స్త్రీలయెడ వారికి మర్యాద యెక్కువ. ఇవన్నియు వేమన్నకు గిట్టవని వేఱుగా చెప్పబనిలేదు.

ఇక దాక్షిణాత్యులగు తాంత్రికులగుంపులో చేరినవాడన్నను ఇదే కష్టము వచ్చును. దాక్షిణాత్యులలో మాత్రము తాంత్రికులు కానివారెవరు? వైష్ణవులు, శైవులు, శాక్తేయులు—అందఱును తాంత్రికులే. వారితంత్రములలో మంత్రములు, బీజములు, మొదలగువాని స్వరూపములందు భేదమున్నదిగాని, సామాన్యతంత్ర స్వభావమునందు భేదములేదు, కుండలినీయోగము మొదలగు వశసాధనలన్నియు వారును అంగీకరించినవారే. వైవామాచారులందుగల భేదజాతులన్నిటిని మనలోను గలవు. ఇవిలేక, శక్తిపూజచేయుక, వామాచారమును వదలిన తాంత్రికులు మనదేశమందున్నారా? నే నిఱుగను.

ఇక వామాచారతాంత్రికులకు ప్రమాణగ్రంథములగు 'కులార్ణవ తంత్రము' 'మహానిర్వాణ తంత్రము' మొదలగు గ్రంథములందలితత్త్వములకును వేమనతత్త్వములకును సామ్యమున్నది. కారణము స్పష్టమే. ఇవియును మతమును అద్వైతమే. కొన్ని సమానమైన సిద్ధాంతము లసేకళిన్నమతగ్రంథము లంచుగానవచ్చును. ఒకటి యుపాహరింతును. 'కులాచారమును' రహస్యముగా నుంచవలయునను సందర్భమున కులార్ణవతంత్రమున ఉక్తిందిపద్యమాగలదు.

"వేదశాస్త్రపురాణాని సామాన్యగణికా ఇవ
ఇయంతు శాంభవీ విద్యా గుప్తా కులవధూరివ" (౧౧ ఉల్లాస)

ఇదే పద్యము 'హఠయోగ ప్రదీపిక' యందు 'విద్యా' యనుటకు బదులుగా 'ముద్రా' యనుమార్పుతో, 'శాంభవీముద్ర' ను గూర్చి కలదు. (హఠ. ఉప ౧. ప. ౨౫.) మరియు శివయోగసారమునందు ఇదే శ్లోక మీ యట్లాంధ్రీకరింపఁబడినది.

"తే. వేదశాస్త్రములును బహువిధపురాణ
ములును సామాన్యగణికల పోలెనుండు;
శాంకరీ విద్యయొకటి యీజగతిలోన
గుప్తయై కులస్త్రీవోలెఁ గొమరుమిగులు" (శివ. ౪. ౭)

ఈ కారణముచేత పైరెండు గ్రంథములు వ్రాసినవారు కౌలతాంత్రికులన వీలు లేదుగదా. ఇదే పద్యమును వేమన్నయును తెనిఁగించెను. కాని భావమును మార్చెను.

"ఆ. వేదవిద్యలెల్ల వేశ్యలవంటివి
భ్రమలఁ బెట్టి తేటపడఁగ నీవు
గుప్తవిద్య యొకటె కులకాంతవంటిది......" (౩౮౩౧)

అందఱికిని దొరకును కావున వేశ్యలవంటివని వారు చెప్పఁగా ఇతఁడు 'భ్రమలఁబెట్టి తేటపడఁగనీవు' కాబట్టి వేశ్యలవంటివి యన్నాఁడు. కులకాంతవలె గోపనీయమని వారు చెప్పఁగా నితఁడు గుప్తవిద్య కులకాంతవలె మనకు సులభముగా ననుభవించుచున్నాఁడు! ఇట్లే,

"పుట్టమీఁదఁగొట్ట, భుజగంబు చచ్చునా!"
"ఓటికుండ నీరు మోపుగ నిలుచునా!"
"ఏటికెదురీఁద నెవ్వరి తరము రా!"

ఇత్యాద్యుపమానములు కులార్ణవము మొదలగు తంత్రములందుఁ గలవు. వేమన వినిని వానినుండియే గ్రహించియుండవచ్చును. హఠయోగమును వామాచారతాంత్రికులు తీవ్రముగ వారికంటె మెరుగుగ యుపయోగించుకొన్నవారు కావున వారిగ్రంథములు కొన్ని యితఁడు చూచియుండిన నుండవచ్చును. అంతేకాని యితఁడు కౌలతంత్రమార్గమును గాని తీవ్రముగా నవలంబించియుండెనని నేను నమ్మఁజాలకున్నాను. ఇతని సిద్ధాంత మద్వైతము; సాధనకు హఠయోగమూలమగు రాజయోగము, వానిసాధనలో కొన్ని తాంత్రికమార్గముల నాశ్రయించిన నుండవచ్చును. అందును 'వజ్రోలి' మొదలగు అసహ్యసాధనలేతఁడు చేసినాఁడని నేనమ్మను.

[illegible]

చెప్పలేను. కొండవీటి రాజుల కాలములో వేమన్నను తమవద్ద నుంచుకొని బంగారు చేయువిద్య నేర్చుకొనుటకు నవాబులతో పూజించుచున్నట్లు చాటుగ కలదని శ్రీ వంగూరి సుబ్బరావుగారు వ్రాసిరి. (వం. సు. వేమన. పు. ౧౫౮) ఇప్పటికిని అక్కడ వేమన్న పటము కలదను విషయము నందరే విస్మయించితిరి గదా. ఇట్లు పోయినచోటనెల్ల నీతి విషయములు, సాంఘిక దురాచారములు, సామాన్యనీతులు ఇత్యాదివిషయములను గూర్చి పద్యములు చెప్పి బోధించుచు, ఎక్కడ ఏది దొరకిన నది భుజించి యవకాశము దొరకినప్పుడెల్ల పరమాత్మ చింతచేయుచు, ఇల్లు, వాకిలి, సంసారము అన్నియు వదలి, తిరుగుచు కాలక్షేపముఁ జేసినవాఁడు.

"క. పరమాత్ముని చింతనలోఁ
దిరముగ నుండుటయె తగును ధీరాత్ములకున్
తిరిపెము నెత్తి భుజించుచు
దొరవలె గృహాదికంబుఁ దొలఁగుము వేమా! (౨౭౭౫)

ఇతని బోధనల నందరికి నచ్చక తిరస్కరించిరనుటలో నాశ్చర్యములేదు. అసలతని మతసిద్ధాంతములు పరిపక్వమైనవారికే యర్థమగునవి. దానియందే మోక్ష సత్యముగలదని యది యితనివలెనే కష్టపడి దేహమును మనస్సును దండించిన వానికి తప్ప ఇతరులకనుభవమునకు రాదు. కంటికి గానవచ్చునదంతయు మాయ యనియు సత్యము వేరే కలదనియుఁ జెప్పిన నెందఱికి నమ్మిక కలుగును? దేవుఁడనఁగా అందఱి కంటె గొప్పవాఁడని, సర్వశక్తిగలవాఁడని, కోరినదిచ్చువాఁడని, నమ్మినవారికి— తమకు సర్వవిషయములందును గలయట్టి ... తెలిసినవారికి—నేనే దేవుఁడను భావము ఎట్లుగలుగును? మఱియు నితనియందలి గొప్పకష్టము మతసంబంధములగు బాహ్యాంగములైన రూపములను ... ములను పూర్తిగా ఖండించుట. వానిని వదలుట మనుష్య స్వభావమునకే విరుద్ధము. వస్తువెంత మంచిదైనను, గొప్పదైనను, దానికి తగిన బహిరంగ స్వరూపము లేనిది మనుష్యులలో మర్యాద గలుగదు. దేవుఁడు లేఁడని యాకారమైన నుండఁగలఁడని కాని యున్నాఁడని నమ్మినప్పుడు తమబహిరింద్రియములకు తృప్తిగా పూజోత్సవాదులు నడుపకుండుట యెవరికిని సాధ్యముగాదు. ఆధ్యాత్మిక ప్రపంచమున వీనికి విలువయున్నను లేకున్నను ఆధిభౌతిక ప్రపంచమున ఇవిలేనిది బ్రదుకుట కష్టము ఇదిగాక. యీబహిరంగములందే మనుష్యునికి సహజమైన కళాప్రియత్వమునకు తృప్తికలుగును. కావుననే వేషములను కర్మములను 'నిందించినవారెవ్వరుగాని సఫలమనోరథులు గాలేదు. అట్లుండ, అవన్నియువదలి ముక్కుమీఁద దృష్టినిలిపి కూర్చుండుఁడని వేమన యెంత బిట్టు చెప్పినను అతనినోరు నొచ్చుటతప్ప వేఱుఫలమెట్లు కలుగును? ఇఁక నితని బంధుసంస్కారపునీతులంటిమా, అవి నిండిన చెఱువుకట్ట కోసి

మాఱు త్రెంపఁజాలినట్లు, ఇతరులకున్న సాంఘికవర్తనములకన్నిటికిని మాఱుచ్ఛేదము చేయఁ బ్రయత్నించుచున్నవి. ఉన్నదున్నట్టుగా ఒకయుదాహరణఁ జూడుఁడు.

"ఆ. ఉర్వివారికెల్ల నొక్కకంచముఁ బెట్టి
పొత్తు గుడిపి కులము పొలియఁజేసి
తలను జేయి పెట్టి తగనమ్మఁ జెప్పరా......" (౫౮౫)

యని యెంతపెద్దగొంతుకతో నఱచినను, జనసామాన్యమునకట్లు చేయుట సాధ్యమా? సంఘసంస్కారికుండవలసినప్రధానగుణము ఏసంఘమును తాను సంస్కరింపఁదలఁచునో, దానిలోనే తానును జేరి, వారి సుఖదుఃఖములను తాను ననుభవించి, వారిజ్ఞానాజ్ఞానములతో సహానుభూతి గలిగియుండుట. అప్పుడు జనులు క్రమముగా అతని నర్థము చేసికొందురు. అతని మనసుతో నేకీభవింతురు. అతని శ్రద్ధకు లోనగుదురు. అట్లుగాక పైటనుండి యెన్ని యుపన్యాసములిచ్చినను లాభము లేదు. వేమన్న తా నన్నివిధముల ప్రపంచవ్యవహారమునకు విరోధముగానే నడుచుచున్నాఁడు కావునే నితనిసిద్ధాంతము లనేకులకంటలేదు. సహజముగా నుద్రిక్తస్వభావము కలవాఁడు గావున, ఇతరులతప్పులను గని యసహ్యపడఁగలఁడే కాని, వారియందలి గుణములను గమనింపలేఁడు. గుణమే లేని పదార్థమేదియు భూలోకమందు లేదు. మఱియు నిదానముగా జనులను దగ్గఱకు పిలిచి పదిమాటలు వారికిఁ జెప్పి బోధించు నోర్పుగాని పాండిత్యముగాని కలవాఁడు కాఁడు. తనమాటలను తిరస్కరించినవారినిగూర్చి యితఁ డేమనుచున్నాఁడు వినుఁడు.—

"ఆ. ఎద్దుకైనఁగాని యేఁడాది తెల్పిన
మాట దెలిసి నడచు మహిమెఱఁగి
మొప్పె తెలియలేఁడు ముప్పదేండ్లకునైన..." (వే-జ్ఞా ౩౫౬)

ఇట్లైనను వేమనయందు బలవత్తరమైన గొప్పగుణమున్నది. అదేననఁగా శ్రద్ధ. తాను గొప్పతత్త్వము నెఱిఁగితినను దృఢమైన నమ్మకము తోడు. బ్రదికియుండుట లోపల దానినంద ఱెఱుఁగునట్లు చేయవలయునను పట్టుదలయుఁ గలవాఁడు కావున, ఎవరు వినినీ, వినకపోనీ, తనపని తాను వదలలేదు. ఆశ్రద్ధాగుణము చేత, ఇతనివలెనే యప్పటి సాంఘిక మతస్థితులతో తృప్తిలేనివారు, అనేకులు ఇతని నుండి ఉపాయమున్న దని నమ్మి యాశ్రయించి యుండురు. అట్టివారి కితఁడు తాను నిరర్థకములని తేల్చుకొన్న హఠయోగము మొదలగు మార్గములలో దింపక, కేవల చిత్తశుద్ధి గలిగి శాంతిని సంపాదించు మార్గమును మాత్రము వారికి బోధించెను. శ్రీ కొమఱ్ఱాజు లక్ష్మణరావు పంతులుగారు ఇట్లు వ్రాసిరి.—

“ఇట్లు శివలింగశాస్త్రిగారు, జాతమలాభిమానమునకు చిక్కినవాడును, పరిపక్వ కాంక్షయే పరమధర్మముగాగల యోగిని ఎరుకాకస్థయుండగా మతమును స్థాపించెను. ఆ మతమును అంగీకరించువారు ఈ క్రింది యేడు సిద్ధాంతములను అంగీకరింపవలయును. (౧) దొంగతనము చేయరాదు. (౨) ఎల్లప్పుడును భూతదయ కలిగి యుండవలెను. (౩) ఇతరుల మనసు నొప్పింపరాదు. (౪) ఉన్నదానితో తృప్తిచెంది యుండవలయును. (౫) ఇతరులను మత్సరింపరాదు. (౬) కోపము విడువవలెను. (౭) ఈశ్వరారాధన మెల్లప్పుడును జేయుచుండవలెను. క్రైస్తవులకు ౧౦ ఆజ్ఞలెట్టివో యీ సంప్రదాయమువారికి సప్తాజ్ఞలట్టివి.” *

వేమనయొక్క పైమతము నాశ్రయించిన వారినెవరినిగాని నేనుజూడ కలుగలేదు. ఇదే సత్యమైన యెడల, వేమన, సామాన్యజనులకు తత్త్వవిచారణ యుండరాదని పలికిన గుర్తించి, ఈశ్వరుడొక్కడు కలడనిమాత్రము తెలిపి, ఆతని చేయుంగుట్టుకును, పరోపకారమునకును, తమమనసు నెమ్మదికిని పనికివచ్చు పై విషయములను మాత్రము నిత్యముగా నాచరింపుడని స్వమత సారమును శిష్యుల కుపదేశించినట్లు కానవచ్చుచున్నది. ఇతని శిష్యపరంపరవారు, ఈమతము నెంతవరకు ఆచరణలో నిలుపుకొన్నారో యెరుగను. కటార్లపల్లె గ్రామంగ వేమన్న మతస్థులు ఇదివరకే యైనను, ఆతని పరంపరవారతనికి ఉత్సవములు పూజలు చేయువేళ గొఱ్ఱెల దున్నపోతుల రక్తప్రవాహములతో అర్ఘ్యపాద్యము లిచ్చుచున్నారు! శిష్యులు గురువునకు విరోధముగానే వర్తించుట సృష్టియందలి రహస్యములలో నొకటి. అట్లుగాకుండుట సంభవించునేని, ప్రపంచమునకెల్ల, ఎల్లకాలమునకు, ఒక్కగురువు చాలును గదా. కావున ఇతరమహాపురుషుల మతములన్నియును శిష్యులలో చేరవలసి వచ్చినవో యంతకన్న మంచిస్థితిలో వేమన్నమతమువారు లేకుండిరని యనుట పరమాశ్చర్యము విషయమే యగును..

వేమన్న తనయవసాన కాలము నెట్లు గడపెనను విషయము యథార్థప్రకారము సందిగ్ధమే. పాముూరివద్ద కొండగుహలో ప్రవేశించి మరల బైటికి రాలేదను వాడుక ను ముందరే చెప్పితిని గదా. అంతకంటె బలవంతమైన సాక్ష్యము లభించువరకు నదియే నమ్మదగును. శ్రీశంకరాచార్యులు ఇట్లే కడపట గుహాప్రవేశము చేసిరని వాడుక. ప్రపంచ వ్యవహారమును చేతనైనంతనడిపి యఖండబ్రహ్మానుభవానందమును జెందుటకై

---

* పైలతిమ్మణరావుగారి వ్యాసము ముద్రితము. దానిని నేను పూర్తిగా చూడగల్గియుండిన నెంతో లాభపడియుందును. కాని సాధ్యముగాలేదు. పైవ్యాసభాగము వం-సు-గారి పీఠికలో నుదాహృతము. (మా. పు. ౧౨౧)

యోగులెల్ల చేయుదురు. కొందరు శిష్యానుగ్రహార్థము ఏదోయొకచోట సజీవ సమాధిలో 'గోరీ' చేసికొందురు. తుంగవేమన్నది యిట్టి సమాధియే యని వెనుక చెప్పితిని. ఇప్పటికిని వారు సజీవులై ముక్తిసుఖము ననుభవించుచున్నారనియే జనులు నమ్ముదురు.

వేమన్నయు నట్లే సుఖముగా నెందైన శాశ్వతముగానుండవలెను! ప్రపంచము వలన ప్రపంచమునకై, యతఁడు పడిన కష్టములకు అంతమాత్రము పెన్నిధియైనను అతనికి గోరుట మనధర్మము!

శ్రీ

ఆఱవ యుపన్యాసము

వేమనవంటివారు

మతము, రాజ్యము మొదలగు నేవిషయములందు సంఘమునకాఘాతము కల్గినను దానినుద్ధరించి సంస్కరించుటకు ఒక్కఁడు జనించినఁజాలును. ఆతఁ డెంతటి మహాపురుషుఁడైనను మనుష్యుఁడే. కావున మానవసామాన్యములగు నిర్బంధములకును మేరలకును లోఁగక తీరదు. అయినను జాతులు భాషలు వేఱువేఱుగాఁగల హిందూ సంఘమువంటి దాని నొక్కఁడు నిర్వహింపఁగల్గుట యసంభవమైనది ; దానికిఁ బ్రయత్నించుటయే యసాధ్యము. కావున నిట్టిసమయములలో సంస్కరణోద్రేకముతో నిండిన యనేకులు బయలుదేఱుదురు. మనకుఁ గల్గిన యిప్పటి రాజకీయాఘాతమును సంస్కరించుట కెందఱు మహానుభావులవతరించుచున్నారు. చూడుఁడు. ఇస్లాం వైదికమతమును ఇతరమతములను వేఱువేఱుగా స్థాపించిన యాచార్యుల తరువాత, మనుష్యులకు సహజమైన సుఖకాంక్ష, స్వార్థపరత మొదలగు గుణములచే, ఆయామతములవారు పారమార్థికస్పృహ చాలవఱకు నశించి, బహిరాడంబరములలో మాత్రము జాగ్రత్తగలిగి వర్తించుచు, అజ్ఞానమునకు అకార్యమునకును మత మొక సాధనముగాఁ జేసికొనఁగా, సామాన్యప్రజల నాయవస్థనుండి తప్పించి సన్మార్గమున ద్రిప్పవలెనని ప్రయత్నించిన వేమనవంటివారు హిందూసంఘమందు వేవురుదయించిరి. వారు తలంచినదే సన్మార్గము కాకపోవచ్చును. కాని యప్పటి సామాన్యసంఘమున్నదిమాత్రము సన్మార్గము కాదనుటలో సందేహములేదు. తత్త్వము, నీతి, ధర్మము మున్నగు విషయములను తమ మనస్సాక్షిచేతను అనుభవముచేతను నిర్ణయించుటకుఁ బదులు, తమ పెద్దలు మాటలను వినియో, లేక వారిపెద్దలు వ్రాసిన గ్రంథములను చదివియో నిర్ణయించుస్థితికి వచ్చిన సంఘము బ్రదుకు బొమ్మలాటవంటిదే కాని వస్తుకగలపదార్థము గాదేమో. అనఁగా అందఱును తమంతట వైవిషయములను నిర్ణయించుకొనుట సాధ్యమా న్యాయమా ? యని యడుగవచ్చును. అన్నిటికిని ఇతరులనే నమ్ముకొనుట యెంత న్యాయమో యిదియు నంతే ; రెండును అనుచితములే. మన యనుభవములనే నమ్ముకొన్నప్పుడు మనయజ్ఞానము మనల నెంత చెఱచునో, యితరులను నమ్ముకొన్నప్పుడు వారి

యజ్ఞానము మనవారంతే చెలించుచు. మనుష్యుఁడు ఏవిషయమందును కేవల స్వతంత్రుఁడు గాఁడు; అట్టి పరతంత్రుఁడును గాఁడు; మధ్యవర్తి; లేకున్న బ్రదుకఁజాలఁడు. కావున,

"క. వినఁదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపఁదగున్
గని కల్ల నిజముఁ దెలిసిన
మనుజుఁడె పో నీతిపరుఁడు మహిలో సుమతీ."

పూర్వుల్లో* ఇతరులకంటెను, వారెట్టివారైనను, తన విమర్శపు సానలోఁ బట్టి చూచెను. అట్లుగాక వేదములు ఒకరు వ్రాయక తమంతటఁ బుట్టినవని. వానిలో నెల్ల నొక జేసిన దసు బ్రహ్మసూత్రమని. దానికి ప్రతిబింబము పంచమ వేదము మహాభారతమని. దాని సారము భగవద్గీతయని, దానిని 'పిసికి పిండిలి చేసిన పిదుచ' తమమతాచార్యుల భాష్యమే యని దానికి తమ తాతగారు వ్రాసిన వ్యాఖ్యానమే పరిశుద్ధమైనదని— కన్నులు మూసికొని, చెవులు మూసికొని, తమ్ము వివేచనాశక్తికంతటికిని కాలునీళ్లు వదలి యున్నారు. ఆశక్తినిచ్చిన భగవంతునియెడఁ జేయు మహాపచారము. ఇట్లు మహాపురుషులు పుట్టి అవతరించి చాలా సూక్ష్మదృష్టిచే తత్త్వములను చర్చించి గమకుఁదోచిన సిద్ధాంతములు స్థాపింపఁగా, వారి మహత్త్వమును జూచి విస్మితులైన తరువాతివారు, దానికిమించి తామేమియు తెలిసికొనఁ జాలమని, దీనులై, తమ సర్వస్వమును వారికి ధారపోయుచును, తమకున్న సజ్జ్ఞానముల నన్నిటిని తమ విషయమందెల్ల విధేయతతో వర్తింపుమని బోధించి, స్వాతంత్ర్యమను పదార్థమే నశింపఁజేయుచుండఁగా, వారి వానివన్ని వాఁడి మేలొప్పు పటువు స్వతంత్రవిమర్శమును వారిమీఁద నంకురింపఁ జేయుటకు, కొందఱు బయలు వెడలినను ముక్తి లేదు. ఇట్టివారిలో వేమన యాంధ్రులలో ముఖ్యుఁడని గుర్తెఱిఁగితిమి గదా! ఆయన వంటివారిని మఱికొందఱిని గూర్చి వేఱు సంగ్రహముగా విన్నవించుచున్నాను.

ఇట్టివారిలో లేకున్న తగవాని వందఱికంటె ముందలు మన మెచ్చుటకుఁ దగినవాఁడు,

వెంగళ మూర్తి

ఇందుకు కొంత కారణములు గలవు. వేమన్న కేవలము అచ్చపు ప్రతిబింబము వలె మాటలాడు సామర్థ్యము. అందువలన తన్ను ఉపమానముగాఁడగుట. మొదటినుండి తెలుఁగువారికి

* (ఈపద్యము వేమన పద్యములలోను గలదు. తెలుఁగు)

కన్నడము వారియంత సమీపబంధువులు ఇతరులు గారు. దేశములు రెండును చాలవఱకు గంటుకొనియుండుటయే కాక, ఇరుతెగలవారును పలుమాఱొకరినొకరు ఏలుచును, ఒక్క రాజునకే లోబడుచునుండి, మతప్రచారము, వాఙ్మయరచనము మొదలగు విషయములందొకరికొకరు సేవచేసినవారు. కావుననే యిరువురి మార్గములును చాల వఱకొకటే తీరుగా నుండును. అట్లగుటచేత వారు మనలఁగూర్చియు, మనము వారిని గూర్చియు తెలిసికొనవలయుననుట ముఖ్యధర్మమని వేఱుగ చెప్పఁబనిలేదు.

వేమన్న చరిత్రమునుగూర్చి యెన్ని చిక్కులు గలవో యితనినిగూర్చియు నన్ని గలవు. 'బసవరసు' అను ఆరాధ్యబ్రాహ్మణునికిని, అంబలూరు అను గ్రామములోని ముమ్మడిధవళుని 'మాలి' అను దాసికిని ఇతఁడు జనించినట్లు కథ: కథయే కాదు, అతని దేరిటి పద్యములును గలవు.* కాని యితఁడు చిన్ననాటినుండి తల్లిదండ్రులను లక్ష్యపెట్టక, తాను పరమేశ్వరునివరమున జనించినవాఁడనియు, మున్ను కైలాసమున ఈశ్వరుని సేవకుఁడైన పుష్పదంతుఁడను వాఁడనియుఁ జెప్పుకొనెను.† వేమన్న కీర్తి సంకరజన్మకథ వేమన్నకు నితనికిని క్రమముగా తల్లిదండ్రులపై నభిమానము నశించినది.

"ఆ. తల్లిదండ్రిమీఁద దయలేని పుత్రుండు
పుట్టనేమి వాఁడు గిట్టనేమి!" (౧-౫౩)

అని వ్రాసెను, ఇతఁడు

"ఆ. తల్లి గౌరియగును తండ్రియా శంభుండు
ప్రమథగణము లఖిలబంధువితతి
తనకుఁబుట్టినిల్లు తనరు కైలాసంబు." (౧-౮౭)

వేమన్న కాలమునకు మేలు; సర్వజ్ఞుని దానికను చిక్కు. ఒక పద్యములో బసవేశ్వరుని శిష్యుఁడుగ యున్నది. (౯౮౫) వేఱొకపద్యములో ఇంగ్లీషువారు శ్రీరంగపట్టణమును వశపఱచుకొన్న విషయమున్నది! (౧౦౦౧) అనఁగా పండ్రెండవ శతాబ్దము మొదలు పదునెనిమిదవ శతకమువఱకును ఇతనిజీవిత మన్నమాట! ఇతనిని గూర్చి యెక్కువ పరిశోధనచేసి పద్యములను ప్రకటించిన ఉత్తంగి చెన్నప్పగారు పదునాఱవ శతాబ్దము వాఁడై యుండునని యూహచేసిరి.§ కాని యదియు సాధనములు లేని చరిత్రకారుల యూహలవంటిదే కాని, యెక్కువ నమ్మఁదగినది గాదు.

---

* (చూ—భూమిక ఉత్తంగి చెన్నప్పగారు ప్రకటించిన 'సర్వజ్ఞ పదగళు' పీఠికా ప్రకరణము.)

† (చూ—ప. ౨-౧౮)

§ చూ—సర్వజ్ఞ—పీఠిక—పు. ౩౯)

ఇతఁడు తలిదండ్రులను తిరస్కరించె నంటిని. దానికి కారణము వట్టిధార్ష్ట్యమై యుండదు. ఇతని జన్మ విచారమును. పేర్కొని జనులుపహసింపఁగా తాను సామాన్య మనుష్య మాత్రుఁడను గానని వారి కితఁడు ప్రతిఘటించి నిలిచియుండును. ‘శూద్ర ప్రజ్ఞలు’ ‘కాపు కవిత్వములు’ మనలో ప్రాఁతమాట లేకదా. ఇట్లు జాతినిబట్టి వ్యక్తిని తిరస్కరించువారిపై నితఁడు కత్తిగట్టెను గావుననే యిట్లనుచున్నాఁడు.—

“ముత్తు నీరలి హుట్టి ముత్తు సావిర హడగు;
ముత్తు చిప్పెందు హణమిల్ల; తాయ్యాదె
ఎత్తణవరెంద సర్వజ్ఞ.” (౧౧౧-౨)

(నీటఁబుట్టిన ముత్యము పదివేలు చేయును. అట్టి కన్నచిప్పలు పణ మీసినను ఒకరూక చేయవు. తలిదండ్రు లెక్కడివారెక్కడ! అన్నాఁడు సర్వజ్ఞుఁడు.)

వేమనవలెనే యితనికిని తనశక్తియం దెక్కుడు నమ్మకముగలదు. ఇతని సర్వజ్ఞుఁడను పేరుకూడ తలిదండ్రులు పెట్టినపేరుగాఁ దోఁపదు. సర్వజ్ఞుఁడను బిరుదు గలవారలుండినారు గాని, అట్టి పేరుగలవారి నింతవఱకు నే నెఱుఁగను. ఇంక ఇతఁడేమి పండితుఁడు గాఁడు గావున, ఇతని శక్తికి మెచ్చి యొసఁగబడినది గాని యాకాలమున నీబిరుదు నిచ్చియుండరు. కావున నెవరితో యితని ధూర్తపుమాటలు విని ‘వీఁడేమి సర్వజ్ఞుఁడా?’ యని యాక్షేపించిరి గాఁబోలు. ‘ఏల కాఁగూడదు!’ అని ఆపేరే యుంచుకొని పద్యములు రచించి వారి మొగమునఁ బాఱవేయఁజొచ్చెను! ఇతఁడు నిజమేని తన పుట్టినపేరు కూడ మార్చుకోఁగలవని వేమన్నకన్న సంఘ తిరస్కారమున నితఁడొక మెట్టు ముందు పడినాఁడని చెప్పవచ్చును.

వేమనవలె నితఁడును చాలవఱకు స్వాతంత్ర్యభావము కలవాఁడు. ఛందస్సంధ్యల నిర్బంధముల కెక్కువ లోఁగినవాఁడు కాఁడు. సహజముగా సరసమైన కవితాశక్తి కలవాఁడు. హాస్యప్రియుఁడు. ‘నక్కఁగిసు బాయుడిలేసు’—నవ్వు నవ్వించుమాట లెన్న—యని నిర్ణయించినవాఁడు (౧-౨౩౨) అట్లే నవ్వ నవ్వింపఁగలవాఁడు. కావుననే ఇహలోకసౌఖ్యమును వేమన్న కన్న నెక్కువ ప్రీతితో తృప్తితో ననుభవించినవాఁడు. వేమన్నయందు చిన్నవాఁటినుండి అతృప్తికరమను ధర్మము మితిమీరి యున్నది. ఇతనియందును గలదుగాని యంతలేదు. అనఁగా నితఁడు గొప్ప ధనవంతుఁడుగా నుండెనని కాదు. తృప్తి మనోధర్మము గాని వస్తుధర్మము గాదు. వేమనవలె నితనికిని కేవలము పాలు, పెరుఁగు, నెయ్యి మొదలగు సామాన్యవస్తువులమీఁదనే కాక, మామిడిపండ్లు, ఓలిగలు, కజ్జాయములు మొదలగు విశేషపు తిను బండారములపైఁ గూడ నాదరము మెండైనను, జొన్నలు, గోధుమలు, రాగులు మొదలగు ధాన్యముల

యైనను అభిమానముగలడు. * ఇతని సంసారలక్షణమేమనఁగా: వెచ్చని యిల్లు, వెచ్చమునకు డబ్బు, రెండెడ్లు, ఐదుగురు కొడుకులు (?) కట్టిపోని అప్పు, వెనుదీయక పనిచేయుకోడలు; ఒక ముసలియావు, తన యిచ్చనెఱుఁగఁగల గుణవతియగు భార్య; ఇవి యున్నచో 'స్వర్గక్కిమ్ము వచ్చెంద సర్వజ్ఞ'— (పే ౨౬౭) స్వర్గమునకు నిప్పంటించు మన్నాఁడు సర్వజ్ఞుఁడు. అనఁగా నితడు వేమనకంటె బుద్ధిమంతుఁడై యేక పత్నీవ్రతమును మర్యాదగా పాలించి బ్రతికినవాఁడని యూహింపవచ్చును. అతనివలె నితఁడును జారస్త్రీలు, వేశ్యలు మొదలగు వారికి లోపడుటయే కాక, ఆ ప్రపంచమున నతనికన్న నొకచేయి యెక్కువగానే పోరాడిన వాఁడని చెప్పవలసి యున్నది. ఎట్టివారు జారస్త్రీలను విషయమును తెలుపుటకితఁడనేకపద్యములు వ్రాసినాఁడు. (౧౬౬౪-౧౭౭౧) స్త్రీవశీకరణమునకు తక్కువ కేలువెల్లఁకు లేమియుఁ బనిలేదఁట. బంగారు వేలుచేవారు తప్పక స్వాధీనమగుదురఁట! (౧౬౨౭) ఇట్లే వేశ్యలను గూర్చియు పలుపద్యములితఁడు వ్రాసెను. (పే. ౨౭౯) వారి విషయముగా నొక్కమంచిమాటయైనను వ్రాయలేదు సరిగదా; మీఁదుమిక్కిలి కట్టిమాటలచే వారి ముఖలు కొలిపి దబ్బియుక దగాచేసిన వాఁడే జాణయనియు నొకచోటఁ జెప్పినాఁడు! (౧౭౬౬) కాని యీవర్తనము అనుచితమని యితఁడెఱుఁగును. ఇతరులకట్లే బోధించెను. నిజమైన సుఖమేమనఁగా;

"కోళదా బోనాగి మేలె కెనె మొసరాగి
కేలెగె బరువ సతియాగె, మూలెయను
కోళ దిక్కంద సర్వజ్ఞ" (౧౫౫౯)

కొన్నన్నము, మీఁగడపెరుగు, కోరకవచ్చుసతి-ఇవియున్నచో వేశ్యను కొలుతిచేయుము—( ) యర్థము; అవి లేనప్పుడు వేశ్య పనికివచ్చునని తాత్పర్యము!

ఇట్టి తృప్తిగల స్వభావము గలవాఁడు గావుననే, వేమనవలె అనుగమునకును బ్రహ్మము దిట్టక, మనకు తెలియని విషయములను గూర్చి చింతించి, మనకు సాధ్యము గాని కార్యము ను సాధింపఁ బ్రయత్నించి, అవస్థపడుటకన్న 'శివతోఁదద శివాలిదె లేదు సర్వజ్ఞ'—శివుఁడు చూపినట్లుండుట లెస్స—యనుకొన్నాఁడు. (౭౧౫)

"ఒందిలు రోగ నినగెందు అంజిక బేడ,
బందుదను ఉండు సుఖాసుత్త, రోగబం
దందిగె ఢేలు సర్వజ్ఞ."— (383)

(రోగము వచ్చునేమోయని భయపడవలదు. వచ్చినది తినిసుఖింపుము. రోగము వచ్చినపుడు లేచి పొమ్ము.)

---

* (చూడలేసుపద్ధతి. అన్నపద్ధతి.)

అనఁగా, ఇతఁడు శాంతమూర్తియై, దప్పడులేక, ... తెలి నిష్ఠతో బ్రతుకు బ్రతికినవాఁడని కాదు. వేమనవలెనే యితనికిని రెండవైపులును భోగి, యోగి నట్లే, మాటలపదనులో ఇద్దరును ఒకరికొకరు ఎవ్వరును దీసిపోరు. తీవ్రముగా తెలిని చేయుగలవే. కాని వేమన్నకన్న నితనిలో నెమ్మది, ఉదాసీనత కొంచెము హెచ్చుగాఁ గానవచ్చును. కావుననే వేమనకున్నంత అసహ్యము ప్రపంచముపై నితనికుండలేదు.

వేమనవలె నితనికిని సంగీతమందభిరుచి కలదు. అతనికన్న కొంచెము హెచ్చుగ ప్రశంసను కలదేమో. తంత్రీవాద్యము మేలని అందును వీణ లెస్స యని యితఁడు తలఁచెను. (౧౦–౨౯) వేమనకు ప్రియమైన ఆటవెలఁదికన్న ఇతని త్రిపది సంగీతమునకు హెచ్చుగ పనికివచ్చు స్థిరమైన లయగతిగలది. ఇది పద్యమనుటకన్న పాటయనుటయే మేలు. ఏకతాదము కొన్నింటికన్న నితని హెచ్చుగ పనికివచ్చును. త్రిపదులలో పద్యములవలె, గురువు గురువుగాను లఘువు లఘువుగాను ఉచ్చరించినఁ జాలదు. తాళపు నడకకు తగినట్లుగా రెండును కొంతమార్చి సరిచేసి కొనవలసియుండును. సంగీతశాస్త్ర కితని యుపదేశ మొకటి చాల విలువయైనది కలదు.

"అర్థవిల్లదహాడు వ్యర్థసావిర విద్య,
అర్థియిం కత్తె యరచి, దడదల్లి
అర్థవుంటెంద సర్వజ్ఞ" (౧–౨౦౫)

(అర్థములేని పాటలు వేయినైనను వ్యర్థము. మనసిచ్చి గాడిదయఱచినను అందును అర్థముగలదు.) అర్థములేని పాట యంతకంటె చెడుగని భావము. వేమన్నకు తోడిరాగముపైఁ బ్రీతియుండెను. ఇతఁడు నాటిరాగము లెస్స యని యన్నాఁడు. (౨౮–౯) తోడివలె దీనియందును అసహ్యము, పట్టుదల, అతృప్తి, స్వతంత్రము మొదలగు భావములను జూపవచ్చునైనను, దైన్యము దానియందుగలంత దీనియందంత స్పష్టముగాఁ జూపసాధ్యముగాదు. మనుష్యుఁడనై, రొంటుగను లేతగాని వాఁడనై, ఏమియుఁ దెలియనివాఁడనై, పుట్టితినే యను దుఃఖము వేమనకున్నది: నిజమే కాని జానినిగూర్చి దుఃఖించిన 'దేహము కృశించునే' కాని (౫౧౪) ఫలములేదు గావున ఉన్నవాళ్లు వాళ్లు చేతనైనంత పనిచేసి తనకును ఇతరులకును సుఖముగా బ్రతికె చర్త మను భావము సర్వజ్ఞునిది. నాటి రాగమందీ ధీరగుణము హెచ్చుగాఁ జూపవచ్చును.

కావున యుద్ధసమయములందు శౌర్యము, ప్రాణమునకు వెఱవకుండుట ఇత్యాది గుణముల నితఁడు చాల ప్రశంసించియున్నాఁడు. "అమ్మనాడిరి యోధుడు బొమ్మనాదడెయేను?" (౬–౨౯)—బ్రహ్మయెదుర పడిననేమి? తన బిరుదున్న

జెప్పఁబాడి కవలయును—అని యెంచె మంత్రి. 'బాల్య బిరుదు వాలఁగంబాలింపరే?' (౮౫౮)—బాలికలకు చప్పుడుకు కొలిచి వెనుదీయుదురా?'— యనియు 'మాటికి బలిగా తలయూఁచి కొలుపుకొని పోవుదురా!' (౧౭౫)— తోఁబుట్టువుల పరువు ఎరుక లేని యాకొలఁది రాజుల మాటలకొని క్రౌర్యము?—యని తోఁచిన విధమున విశదపఱచిన క్రమముగాఁ జూడుము.

"ఆ. పరబలంబుఁ జూచి ప్రాణరక్షణమున
కుఱికి పాఱిపోవు పిఱికిపంద
యమునిచేతఁ జిక్కి యపకీర్తిఁబడయు!..." (౨౮౩-౨)

అని చెప్పిన్నగూడఁ జెప్పెను. కాని యీవిధమైన కార్యంబునందు అతని కంటె యాధిపత్యము కానరాదు.

ఇట్లు కార్యమునందును సంహారసుభమునందును అతిగలవాఁడు కావునని యతఁడు దానిని దిద్దుకొనుటకు కొన్నాళ్లు రాజసేవ చేసినట్లున్నది. చేమనయు చేసి యుండునని యూహింపదగినమిగాని యతనికి దాని వివరములు తెలియుటకు వీలులేదు. ఈ విన్నపమందిరవికున్నంత యనుభవమతనికి లేదు. ఆ విప్లవము చాలన్నాళ్లు అణఁచిపెట్టు కొనఁగల రాజు ఆ కాలమందే కాదు, ఏ కాలమందును గలుగఁడు. ప్రభువ్యాపారమందు కొన్ని దినములాపని చేసి చూచి త్వరలోనే యతఁడు విసిగి,

"ఆ. ఎంతసేఁవజేసి యేమాటుపడినను
రాచమూక నమ్మరాదురన్న!
పాముతోడి పొందు పదికాలమైనను..." (౯౩౮)

అని తెలిసికొని యాపీడవదలించుకొనెను. సర్వజ్ఞుఁడట్లుగాక, రాజులచిత్తవృత్తి నాశ్రయించి నడచి, వారి మంత్రుల యడుగులకుమడుఁగులొత్తి. కొలువులోని తక్కువ పెద్దవారియెడ వినయవిధేయతలు చూపి, సేవించినాఁడు. (౯౫౫-౯౬౦) 'స్వామికార్యమ్ము మడియులేక' (౪౦౯)—స్వామి కార్యమునకై చచ్చినను కీర్తివలయును—అని సంకల్పించి ఒడలు దాఁచక వారికై పోరినాఁడు. కాని, జాగత్వము, చోరత్వము, అసత్యము మొదలగు దుర్గుణములు వారియందు చూచి, వాని ఫలమనుభవించి విసిగి కెసరినాఁడు. * తుదకు 'భిన్నపట కేనరదరసినోలగదండ సన్యాసరేసు'—మనవిని వినని దొరకొలువుకన్న సన్యాసము మేలు (౯౯౦) అని నిర్ణయించుకొన్నాఁడు.

మొదటినుండి యతఁడు బసవేశ్వర ప్రతిపాదితమైన లింగధారివీరశైవమతము నవలంబించినవాఁడు. కావున నితనికి తలఁచుకొన్నప్పుడు సన్యాసమిచ్చు శివయోగు

* (చూ. రాజనీతిపద్ధతి)

లకు అనుకూలమునకుఁ జేరినవారిలో కరవ్రతేయు. [illegible] జంగముగాఁ జేసి యోగమార్గ ముపదేశించినవాఁడని తోఁచుచున్నది. కాని యీయోగసాధనకు పొందలు ఇతనికి సామాన్యముగ నంగీకారమే, ఐహికంగ [illegible] కలదు. విభూతియు రుద్రాక్షలు ధరించిన [illegible] శివుఁడు [illegible] యితఁడు తలఁచెను. (౯౯) లింగముకంటె [illegible] (౧౦౯) తానభుజించు వస్తువులనెల్ల [illegible] భుజింపవలెను. (౧౦౭) జంగములు సాక్షాచ్ఛివస్వరూపులు. [illegible] (౧౪౭) సాధన 'తిరుగు తందాననూ కరవు జంగముకన్న'— [illegible] తెచ్చినయెనను కొలిచి జంగానికి పెట్టు [illegible] (౫౪౯) అని యితనిబోధ. జ్ఞానస్వరూప [illegible] నేమనవలెనే యితఁడును అతి [illegible] కొలిచి దానమివ్వు' (౫౫౧) అని చెప్పెను. [illegible] అతనికున్నంత వినయ దృష్టి యితని కున్నట్లు తోఁచదు. [illegible] దానమే శ్రేష్ఠము. (౫౫౧—౫౫౩) కాని గతిలేని [illegible] దానము చేయఁ గలరు? ఇతని యుక్తికము, 'జంగాలు తెచ్చిన [illegible] పెట్టుట, ఉండుటకు తావిచ్చుట, త్రాగుటకు నీరిచ్చుట! (౫౪౭) ఇవి గూడ చేయలేని పేదవాండ్రుండరు గదా!'

ఇట్టి శివునికి వేమన్నకన్న శివపక్షపాతమును, ఇతరదేవతలయం దనాదరమును హెచ్చుగా నుండెను. 'నరసింహుని యవతారము పెద్ద విచిత్రమే కాని శరభుఁడు గోటితోఁ జంపునపుడు [illegible] వాయెను' (౧౭౫) కావున 'పదజన్మములెత్తి, ఎద్దుగేదెలను గాచి, పాండవుల సేవకుఁడైన హరి నేఁటికేవుఁడు?' అని యితఁడు ప్రశ్నించుచున్నాఁడు. (౧౩౪) కాని యోగసాధనఁబూని చేయఁగా అందుఁగలుగు చిత్రవిచిత్ర [illegible] అనుభవము [illegible] బ్రహ్మసాక్షాత్కార [illegible] మనుభవించుటకు [illegible] వెంటనే యితనికి ఐహికములగు భావములన్నియు వేమనకువలెనే నశించినవి. [illegible] ఈజాతి [illegible] మొదలగునవన్నియు తత్త్వ [illegible] తలఁచెను. "[illegible] రాళ్ళను [illegible]" (౨౨౭౭) అని చెప్పిన యతనిదెనే యితనికని, శైవమందలి [illegible] సంసారము [illegible] తోఁచినది. "సంసారమే [illegible]" (౧౬౫) ఎన్ని వేదములున్న [illegible] '[illegible]' (౧౧౬)—అనుభవించిన వాని వేదమే వేదము. మరియు "నాల్గువేదములును [illegible] నాదమే [illegible] పాలు, దీనిని సాధించిన [illegible] యోగికి [illegible]" (౨౨౪) వేమనయు

"వేదసారమెల్ల వేమన యోగుండును" (౩౬౦౭) అని చెప్పెను. యోగులెల్ల నిట్లే చెప్పుకొందురు.

"నధిత్వా చతురో వేదాన్ సర్వశాస్త్రాణి చైవహి
సారస్తు యోగినః పీతస్తక్రం పిబతి పండితః"

(జ్ఞానసంకలిని తంత్రము. ౫౦)

(అన్ని వేదములను శాస్త్రములను మథించి యోగులు సారము త్రాగుదురు; పండితులు పలుచని మజ్జిగ త్రాగుదురు.)

కాబట్టి జ్ఞానికి వాదములతో పనిలేదు. మరియు (బ్రహ్మ)జ్ఞానము గలవాడు దూరమునుండి వచ్చిన దానిగూర్చి చర్చించును, దొంగిలించబోయినవాడు నిమ్మకుండును (౩౬౩౪) వేమనయు "లోమాంసమూని నొల్లక వాచా బ్రహ్మము పలుకు నలుగురికేమా" యని చెప్పెను. (౩౬౪౦) యజ్ఞయాగాదులందు తిని కొంత శ్వేతమా మిత్రునికి గాదే. ఒక మేకను జంపి తిన్నవాడు స్వర్గమును జేరగల్గు నేని యెప్పుడును మేకలను జెక్కుచు తిను కటికవాడు స్వర్గము జేరడా! యని యనెను (౧౬౯౨) ఇక వేమన కులజాతిభేదములనుగూర్చి దండితీర బ్రహ్మణ్యమునంతటిని బహు రీతుల నిరసించెను. తెలిసి నీతిని పాటించుట కులధర్మము కాదని యతడు చెప్పెను. బ్రాహ్మణుల యొక్క పెక్కుమంది వంచకులని కనికరము కలిగినది. బ్రాహ్మణులు ధర్మమును నెరుగరు, అంతటిని వేమన్నవలె నీతిపై కోపము మెండుగ ధ్యానముల నెరుగక బ్రాహ్మణులు భోగులైపోయిరని బలికెను. (౨౩౫) "తల్లి కూతురాలు తానెన్ను, బాపనా?" (౧౪౨౬) అని యడిగిన వేమన్నవలెనే, కనుగుజురెమ్మటి యొగలేని తల్లి భార్య మొదలువారితో కలిసి వర్తించినను, అట్టి కూతురులను దాటక వారెక్కడ తానెన్నుడను బ్రాహ్మణుడెట్టి బ్రాహ్మణత్వమని యడిగెను. (౨౩౬) వారు నరత్వ మెరుగు బ్రతుకవారని యనునవలె నతడును ఆక్రోశించెను! (౧౬౪) కాని నీవు నిజముగ బ్రాహ్మణుడవు లోకమునకు జ్యోతివంటివాడవని సర్వోత్తముగా జెప్పెను. (౨౨౨) కావున జన్మత్యాగములేని యెరుకను, దబ్బర; "ఒక భూమిపై నడచి, ఒక నీటినే త్రాగి ఒక యగ్నిలోనం గాలి పోవుచుండగా, నడుమ కులగోత్రము లెక్కడివి!" (౧౭౨) కావున "స్వర్గము కోలెగేటి యిల్లు" (౨౬౩) "దేవునికి కులభేదము" (౨౩౪) —స్వర్గమున మాలవాడని లేదనియును, దేవునికి కులభేదము లేదనియును, ఖండితముగా నతడు చెప్పెను.

ఇక నాదేవు. దేవుడెవడు! అందరు జగములకెల్ల నొకడే ప్రభువు. (౧౫౧) అతడు తిరుగడు. నాకారుడు (౧౫) సర్వవ్యాపి; పాలలో నెయ్యివలె, నీటిలో

సర్వకాల అన్నిటియందును గలఁడు. (౨౪౫) నీవున్న చోటనే నీలోనే కలఁడు (౨౪౭) అన్నియుసాధ్యమనియొకరైన ప్రశ్నించిరేని,

"సన్నానియు మరలోళగె సణ్ణానియు తిరెయొళగె
బణ్ణిసి బరెవ పటదొళగె, ఇరుహరి
తన్నల్లి యిరవె సర్వజ్ఞ ?" (౨౫౦)

'సన్నని యిసుకలో, సున్నని రాతిలో, కన్నుల పటములలో ఉండఁగలవాఁడు. నీలో నాలో నుండలేఁడా?' యని యితఁడు ప్రతిప్రశ్న వేయుచున్నాఁడు. యోగ సమాధిలో నిలిచి అన్న భేదములను మఱచి తానే తానై యున్న సందే బ్రహ్మ సాక్షాత్కరించును. (౨౫౨) జీవులకే అజ్ఞానరూపమగు మాయ కలదు గాని యతికి లేదు. (౨౫౪) తన్ను తానెఱిఁగిన నామాయ నశించును (౩౦౭).

ఇట్లు తత్త్వబ్రహ్మలకు భేదమే యికని యనుభవమునకు వచ్చినదిగాని, వేమనకు వలె పరిపూర్ణాద్వైతానుభవము కలిగినట్లు తోఁపదు. శివపక్షపాతియు మొదలు [illegible] "ముగ్గురికరపని బాలమూర్తియొకండు" (౩౧౦౩) యని చెప్పి "తన్ను తానెఱిఁగి తానెపో బ్రహ్మంబు" (౧౨౫౭) అన్న వేమనవలె నిశ్చయముగా నితఁడు చెప్పలేకపోయెను. అతనివలె అష్టసిద్ధిలో మునుముంచికను జూచువలెనను [illegible] లేక, తనకెదురుగ దొరకినదానికి సంతోషించు స్వభావము గలవాఁడగుటయే యిందుకు కారణమని తలఁచుచున్నాను. పరమఫలమైన యద్వైతావస్థ లక్షింపకున్నను రాజయోగము యభ్యాసముచే నితనికి వేమన్నకుఁ గలిగినటువంటి ఫలము లన్నియు — సర్వసమత్వ, బహిరంగద్వేషము మొదలగునవి — లభించినవి. మఱియు బ్రహ్మాద్వైతమును సాధింపవలయునని యితఁడు ప్రయత్నింపనే లేదని చెప్పవచ్చును.

"అద్వైతకోడాడి యుద్ధమన హోగాడి
తిద్దల బరద కుడిగెరె, హైహరి
సిద్ధ సత్తంతె సర్వజ్ఞ" (౨౫౫)

'అద్వైతమునకై పెనఁగి యున్నది పోట్లాడుటకు, పాడైన ప్రమాదకుద తక్కు చేయుగారి పడినచ్చినట్లు' అని యనుకొన్న వాఁడితఁడు. కాని యితనికి జీవాద్వైతము — [illegible] యందఱు లోకమే యనుట — సిద్ధించినది. "శివాద్వైతమైన [illegible] బుద్ధిలో తక్కుతీఁగిన వానికి లోకపు జగడ [illegible]" ; [illegible] సజ్జమైనయోగి వేషము, తిండి మొదలగు వాఁగిఁగూర్చి తలఁపలు [illegible]. దొరకినది తిని దొరకకున్న నూరకుండి, నోయింటిపంచనో [illegible] [illegible] తత్త్వ [illegible] [illegible]

వపువు సంతోషముగా లేచిపోవ సిద్ధముగానుండవలసినదే కాని, సంసారమునఁబడి అలుఁబిడ్డల పంచనుండిన కైలాసము లభింపదనియే సర్వజ్ఞుఁడు తలఁచెను. వేమన వలెనే యితనికిని అడవుల కొండలఁ బడి యుండుట యసహ్యము. మనసులో ధ్యానించువానికి ఇల్లు, మఠము, అడవి, కొండ అన్నియు నొకటే యనియు, అదిలేని వాఁడు దేవళము 'గర్భగుడి' లో నున్నను, కొండ కోననున్నను ఒకటియే యనియు నిశ్చయించినాఁడు. (౨౧౪) ఇతఁడు తన జీవితము నిట్లే కడపె ననుటలో సందేహము లేదు. కాని యంతకన్న నెక్కువ తెలియదు.

వేమన వలెనే యితఁడును [illegible] లక్షలసంఖ్యగా పద్యములు చెప్పిన వాఁడు. సమయము దొరికినప్పుడెల్ల మాటలకు బదులుగా పాటలే యుపయోగించిన వాఁడు. [illegible] మనసుకుండ దొరికిన దానిపై నెల్ల పదములల్లి పాడివేసిన వాఁడు. ఇట్లు అట్లు అనక వచ్చినట్లెల్ల వాగినవో రతనిదిగూడ. కొన్నియెడల పద్యములు కాకపోవచ్చును; అర్థము న్యాయ్యము గాకపోవచ్చును; కాని అతని మాటలు, అంటని భావములు ఇతనినోటనుండి వెడలవు. వేమన వలెనే యితఁడును దేశసంచారము చేసి తనకుఁ దెలిసిన తత్త్వనీతి ధర్మములను ప్రాసంగికముగా ప్రజలకు బోధించిన వాఁడే. కాని యాతనికన్న నితనికి లోకదృష్టి యెక్కువ. తన మాటలు వినని మూర్ఖులనితఁడు ఎద్దులని, గులాములని, గాడ్దెలని చెడఁదిట్టినవాఁడు. ఇతఁడును అట్టి [illegible] వాదములవారి నెక్కువగా [illegible] పోలేదు. కాని వారితో కలహించుటకిష్టపడలేదు; ఫలము లేదు గావున. వారిని గూర్చి యితఁడేమన్నాఁడో వినుఁడు.—

"నెలవన్న ముగిలన్న పోలవయుండెడదరే
పోలవరు పోలవరిన లేదు; మూర్ఖసలి
కలహమేల సర్వజ్ఞ :— (౯౪౦)

(భూమిని ఆకాశమును చేర్చి కట్టఁగలవారున్నారనిన, కట్టఁగలరు కట్టఁగల రవగలేము, మూర్ఖులతో కలహమేల మనకు) కావున 'మూర్ఖుని అందంతె అన్ని')— మూర్ఖుఁడు చెప్పినట్లు చెప్పవలెను—అని యితఁడు బోధించెను. (౯౪౩)

లోపములేని ధారాళమైన శైలి, అంతుతెలియని అర్థముగల భాష, ఎల్లరు అనుభవించి యెఱింగిన యుపమానములు, మఱుఁగులేని మాటలు, నవ్వించి నవ్వించు హాస్యము —ఇవి యితని పద్యములందు ముఖ్యతత్త్వములు. జ్యోతిషము, వైద్యము, శకున శాస్త్రము, కామశాస్త్రము—మొదలగువాని యందితనికి వేమనకంటె నెక్కువ ప్రవేశము గలదు. రసజ్ఞానమునందు నాతనికున్నంత నిపుణ్యము ననుభవమును గలదు. అసభ్యవిషయము లితఁడు నిరూపించుట ఎక్కువలేదు. ఇంచుమించు అర్థముగాని 'కూట' పద్యములను అంతయు వ్రాసినాఁడే. ఇట్లు, స్వభావమునందలి యల్పభేదముచేత దృష్టిలోను

కాలమును స్పష్టముగా నిర్ణయింప రాదు. ఆతని వచనములలో దేవర [illegible] చెప్పలేము. ఉత్తరకన్నడ ప్రాంతమున భౌగోళికముగ సర్వజ్ఞుడు [illegible] శతాబ్దము వాడై, కేవల మానవుల బిడ్డలు [illegible] కాలమున ఈతడు [illegible] ప్రజలలో వ్యాపించు [illegible] ననుసరించి నడచిన్నారు. [illegible] కన్నడ [illegible] ముగమున్నవాడైనను. తెలుగుదేశ మాగము [illegible] సంబంధము [illegible] యున్నట్లు కాని, కన్నడముల సహవాసములో [illegible] చెప్ప వీలులేదు. తెలుగు దేశమున సర్వజ్ఞునికి సంబంధించిన వ్యాప్తి కానరాదు. కాని, యాతనికి ఇంత కొంత సంచరించినట్లు [illegible] తెలుగునాట తిరిగి వ్రాసిన పద్యములు గలవు. (౧౨౫౬-౫౭; [illegible] అని జరిగిన తరువాత లంకలోని [illegible] [illegible] పుణ్యము [illegible] జగిన [illegible] ఫలము తెలుగు [illegible] యున్న [illegible] సిద్ధాంతము! (౧౨౫౭ [illegible] కన్నడదేశమున తెలుసుకొన్న [illegible] దాదాపు [illegible] గలవు. [illegible] నాటి బ్రాహ్మణులు, [illegible], మంగలివారు, [illegible] మొదలగు తెలుగువారినేమి. [illegible] నిర్వ డుము గలదు. కాని కన్నడములో ప్రదేశమునందు చాలకాలమువరకు [illegible] వేమన పద్య ములను కన్నడదేశములో కొంత ప్రచారము గలదు. కనుక [illegible] వాసనయే సర్వజ్ఞ నకు దగిలియున్నను యీను సందేహముకూడ గలుగవచ్చును. కాని యితనికన్న నెన్నూరు మారకు [illegible] ననుసరించుట సాహసము. మరియును నిర్ణయము ఎవరికైనను గురువు కాగల సామర్థ్యముగల వచనములో సందేహములేదు.

కన్నడ వచనకారులు

ఇతరులకే రావలసిన [illegible] [illegible] (ప్రముఖ్యం చి [illegible] కన్నడ [illegible] లో [illegible] గలరు. వారిలో పెద్దరు [illegible] యాచన వములను [illegible] కొంత వచనము [illegible] ‘వచనముల’ లో వ్రాసినారు. ఒక [illegible] యాపత్తిని [illegible] [illegible] తో నచున్నది. [illegible] వేమునకు వలె [illegible] [illegible]. [illegible] సర్వహించు కొనగల కవిత్వ [illegible] యు వారికి లేదు ఇతరుల [illegible], స్వతంత్రమునందలి భక్తి, [illegible] సత్యము నందలి నమ్మిక, [illegible] సాధన [illegible] —ఇవి [illegible] [illegible] గావచ్చును. వీరిలో కొందరు స్త్రీలు గలరు. [illegible] ముఖ్యముగా [illegible] మాపురుషు.

(౧) "లోకపు వంకరను మీరేల దిద్దెదరు? మీమీ శరీరముల నూరడించుడు; మీమీ మనసుల నూరడించుడు. పొరుగింటివారి దుఃఖమునకు ఏడ్చువారిని మెచ్చడు కూడలసంగమదేవుడు."

(బసవేశ్వరన వచనగళు. శివానుభవ గ్రంథమాలా. బిజాపురం. పు. ౧౧౯)

(౨) "నా దేహమును దండముగా జేయవయ్యా; నా తలను సోరబుర్రగా జేయవయ్యా; నా నరములను తంత్రులను జేయవయ్యా; నా వ్రేళ్ళను కడ్డీలుగా జేయవయ్యా; ముప్పదిరెండు రాగములు పాడవయ్యా; ఎదకొంగుకొని వాయించవయ్యా; కూడలి సంగమదేవా!" (శ్రీ ప. 20)

(౩) "కొలను త్రవ్వించి నీళ్ళు కట్టుకొని మ్రాగను లకు తెలిచిన పెద్దాయా? మట్టి త్రవ్వి కట్టిన ఇల్లు కట్టుకొని మరుగుతోగులకు భయపడిన పెద్దాయా? సంతలో ఇల్లు కట్టి శబ్దమునకు పరితోషించిన పెద్దయ్యా! చెన్నమల్లికార్జునదేవా! వినవయ్యా! లోకమున పుట్టిన పిదప స్తుతినిందలు వచ్చిన మనసున కోపింపక నెమ్మదిగా నుండవలెను."

(మహాదేవియక్క. కర్ణాటకకవిచరితె. ౨ భా. పు. ౧౧౯)

(౪) "ఏనుగును గాదని యెనుబోతునెక్కిన నెవరేమి చేయుదురు? కస్తూరి విడిచి బురదను బూసుకొన్న నెవరేమిచేయుదురు? పాయసము విడిచి విషము త్రాగిన నెవరేమి చేయుదురు? తెలిసి తెలిసి గుహేశ్వరుని చరణములతో వాదించిన నెవరేమి చేయుదురు చెప్పుమా మడివాళయ్యా!"

(వచనశాస్త్రసార, ౧ భాగము. పు. ౧౦౫.)

వీరందరు మొగ్గరు మీద శివాద్వైతవాదులు. ఇట్టి వచనములు కన్నడ భాషలో లెక్కలేనన్ని కలవు.

ఇదిగాక విష్ణుభక్తిగల కన్నడమాధ్వులలో పండితులట్లుండగా, పామరులలో సామాన్యమైన యీ దేశభాషలు, వాదములు, జాతిభేదములు మొదలగువాని ప్రాబల్యమును జూచి యసహ్యపడి యాభావములను తమభక్తిని పాటలరూపమున వెల్లడి పఱిచిన పురందరదాసు, కనకదాసు మొదలగువారలు గలరు. వీరివే 'దేవర నామము' లందురు. మనలో రామదాసు, త్యాగరాజు మొదలగువారి కీర్తనలట్టివే. తత్త్వసిద్ధాంతములందెంతి భేదమున్నను మతాంతరులయెడ ద్వేషమూ రాయులున్నను నిరర్థకకర్మములు, దంభాచారములు మొదలగు పతివాదుల దుర్గుణములు కన్నడకట్టులో వీరందరును చాల పనిచేసినవారు. పామరజనులలో నేటికిని నిష్కల్మష భక్తి, నమ్మకము, సౌశీల్యము మొదలగు గుణములు నిలిచి యుండుటకు వీరే కారణభూతులుగాని, సూత్రములు, భాష్యములు, వ్యాఖ్యలు వ్రాసిన పండితులుగారు.

తిరువళ్ళువరు.

మన యింగ్లీషు పాయగించువారను అనేకవారిలో డాక్టరు పోపు గారును తిరువళ్ళువ నాయనారి 'తిరుక్కురళ్' అను గ్రంథముతో వేమన పద్యములను పోల్చి చూపినతె యున్నట్టు ప్రకృతోపన్యాసనిబంధనలలో వ్రాసితి. కాని యిరువురికిని పోలికలు చాల తక్కువ. నాకు ద్రవిడభాషాజ్ఞాన మంతకంటె తక్కువ. కాని తెలిసినంతలో అతనినిగూర్చి కొంత సంగ్రహముగా విన్నవించెదను.

తిరువళ్ళువరు చాల ప్రాచీనుఁడు. ఇతని కాలము క్రీస్తుశకపు మొదటి శతక మని యూరోపియనులు తలఁచినారు. మద్రాసులోని మైలాపూరిలోనున్న వాఁడు. 'భగవంతుఁ' డను బ్రాహ్మణునికి 'ఆది' యను చండాల స్త్రీకిని జనించిన వాఁడని కథ. * వళ్ళువరను వారు ఒక తెగమాదిగలే కావున ఇతనిపేరు పైకథలోఁ గొంత సత్యమున్నదని ఊహింపఁబడినది. ఇతని నిజమైన పేరేదో తెలియదు. నేఁతపని వృత్తిగా బ్రతికినవాఁడు. ఇతని భార్య వాసుకి. వీరియుభయుల దాంపత్యము అపూర్వమైనదై సౌభాగ్యవంతమై యుండెనఁట.

ఇతఁడు వ్రాసిన గ్రంథము 'కురళ్'. 'కురళ్' అనఁగా ఒకవిధమగు చిన్న ఛందస్సు. అట్టి రెండింటిలో ఇంచుమించు సగముండును. ఇతని పద్యములన్నియు ఆ ఛందస్సులో నున్నవి. ఇది ధర్మము, అర్థము, కామము, అను మూఁడు పురుషార్థములనుగూర్చి మూఁడు భాగములుగా వ్రాయఁబడిన యుపదేశశాస్త్రము. తాను బ్రాహ్మణుఁడు గాకపోవుటచే నధికారము లేదని యితఁడు మోక్షమునుగూర్చి వ్రాయక వదలెననికథ. కాని యుపోద్ఘాతమందలి పద్యములలోను, సన్న్యాసధర్మప్రకరణమునందును భగవంతునిగూర్చియు మోక్షోపాయములను గూర్చియు సంగ్రహముగానైనను వ్రాసియే యున్నాఁడు. కావున ఆకథ మనము నమ్మఁబనిలేదు. మఱియు ఇతఁడు సుఖియైన సంసారిగానుండి, గృహస్థధర్మములగు అతిథిపూజ మొదలగునవి జరుపు కర్మనిష్ఠుఁడై. సత్యము, నీతి మొదలగు సామాన్యలౌకిక ధర్మముల నెక్కువశ్రద్ధతో నెఱపుచు, దృఢమైన నైతికశక్తి గలవాఁడై యున్నవాఁడంతే కాని వేదాంతవిషయముల నెక్కువగా పరిశీలించినవాఁడు కాకపోవచ్చును. ఇతఁడు పైధర్మార్థకామములలో నొక్కొకదాని యంగములను ప్రత్యేకముగా విభాగించి ప్రతివిషయమునకు పదిపద్యముల ప్రకారము మొత్తము ౧౩౩౦ పద్యములు వ్రాసెను. గ్రంథకర్తయొక్క విషయ విభాగ శక్తిని సూక్ష్మ దృష్టిని ఇందుఁ జూడవచ్చును.

---

* 'కురళ్' తెనుఁగు 'త్రివర్గదీపిక' పీఠికలలో, అత్యద్భుతములైన గాథలు ఇతనినిగూర్చి కల్పించి కాని యవి శుద్ధ పురాణములు.

దీనికి తోడు చక్కని కవితాశక్తియుఁ గలదు. అనఁగా వేమన్నకంటె యాశుధారగాదు. తిక్కనవలె నెమ్మదిగ చెక్కి చిక్కఁగఁ దీర్చిన రచన యితనిది. భావనలందును అతనియగ్గదేక మితనికి లేదు. మార్దవము, ఓర్పు, నెమ్మది యిందుఁ గానవచ్చును. కావుననే వేమనపద్యములవలె నొకమాఱు విన్నంతనే యిది బాణము వలె నెదలోఁ దూఱదు. సూత్రములవలె పలుమాఱు మననము చేయవలయును హిందూ దేశమందలి యన్ని ధర్మశాస్త్ర గ్రంథములందును గానవచ్చు అహింస, సత్యము, వైరాగ్యము, శాంతి, దాంతి, ఆతిథ్యము రాజధర్మములు మొదలగువానినిగూర్చి యందఱును ఆదరింపఁదగిన సామాన్యనీతుల నితఁడు వ్రాసెనే కాని యిందు క్రొత్తదేమియు లేదు కాని వాని నితఁడు సంగ్రహించి, సారించి, ఏర్పఱిచి. చిత్రకారుఁడు బొమ్మను జేసినట్లు, నలుప్రక్కలు నిదానముగాఁ బరీక్షించి, ఎక్కువతక్కువలు దిద్ది, తీర్చి, నెమ్మదిగా కవిత్వపు మెఱుఁగులిచ్చి, పరిపూర్ణముగా వెలుఁబెట్టినవాఁడు. కాని, ప్రాచీను లందఱివలె నీ విషయములను మితిమీఱి చిలికలుగా విభజింపఁ బూనుటచేతను, ప్రతివిషయము మీఁదను పదిపద్యములు తప్పక వ్రాయవలయునను నియమముచేతను, అంతంత కవితాశిల్పము పలుచనై చప్పిడియైనట్లు కానవచ్చును.

వేమన్న విరక్తకవి. ఇతఁడు సంసారికవి. కావుననే యతఁడు చిన్న బిడ్డలు 'మురికిముద్ద'లని 'ముద్దఁ జంకబెట్టి ముద్దాడనేలరా!' (వే. ప. ౧౧౧౨) యని యసహ్యపడి మొగమాటలఁ ద్రిప్పుకొనఁగా, ఇతఁడు,

"చిన్న బిడ్డలు చిఱుఁగేలఁ గెలిచినట్టి
కోన మమృతముకంటె కింపౌనుగాదె?" (పాంౘ్రీకృతము
(కురళ్-అరత్తుప్పాల్-పుదల్వరైప్పెఱుదల్. ౪)

అనెను. వేమన స్త్రీవ్యక్తిని తిరస్కరించి విడిచెను దానిని లోఁగినట్లు తోఁచును; తిరువళ్ళువరు స్త్రీమీఁద చాలగౌరవముతో అభిమానముతోఁ గూడినవాఁడు. "తమకు ప్రియులైనవారి కౌఁగిలికంటె తామర కంటిదేవుని లోకమందును ఏమి సుఖము గలదు?" అని యితని ప్రశ్న (కురళ్ - కామత్తుప్పాల్ - పుణర్చి మహిళ్దల్. 3) ఈ కారణముచేతనే యితనిని తిరస్కరించిన వారెవరును లేకపోవుట యట్లుండఁగా వరకులు పండితులు దీనిని పొగడి వ్యాఖ్యానములు వ్రాసిరి. ఇది ప్రమాణగ్రంథ మయ్యెను. ఉత్తరవేదమని, దైవనూలని దీనికి పేర్లుగలిగెను. సుమతిశతకపు కర్తయైనను 'శ్రీరాముని దయచేతను' అని యుపక్రమించుటచేత, శ్రీరామ ద్వేషులైనవారైన దానిని దిరస్కరింపవచ్చును గాని, యితఁడు, నామలింగానుశాసనము వ్రాసిన యమరునివలె, ఏదేవతను పేరుతోఁ బిలువక, 'ఆది భగవంతునికి' నమస్క-

రించి గ్రంథమునుపక్రమించి, అందు ఏమత పక్షపాతమును జూపక, సర్వమత సాధారణ ములగు శాశ్వతనీతులనుగూర్చి మాత్రము వ్రాయుటచేత, అందఱికిని కావలసిన వాఁడయ్యెను. కావుననే యీ గ్రంథము ౧౫౦ ఏండ్లకు ముందే 'లాటిను' భాషలోని కిని, తరువాత, జర్మను, ఫ్రెంచి ఇంగ్లీషు భాషలలోనికిని పాశ్చాత్త్యులు పరివర్తించు కొనిరఁట. * నేఁటికి నలువదేండ్లకు ముందనే 'త్రివర్గ దీపిక' యను పేరుతో కనుపర్తి వెంకటరామ శ్రీవిద్యానందుఁడనువారు దీనిని తెలుఁగులో మొదటి రెండు ధర్మార్థ కాండములు పరివర్తించి ప్రకటించిరి. ఆంధ్రులు దాని నెక్కువ గమనించినట్లు కాన రాలేదు. సహజమే. ఎందుకనఁగా, ఆంధ్రీకరించిన వారికేయది యితరులకర్థము కాదని గట్టినమ్మకము కలుగుటచే వారే దానికి వ్యాఖ్య, దానికి తాత్పర్యమును వ్రాయవలసివచ్చెను; ఇట్లు వ్యాఖ్యతో నాంధ్రీకరణమును దానితో మూలమును అర్థముచేసికొనుటకును వీలుగనుండఁగల కవిత్వమును రచింపఁగల్గినవాఁడు ఈ ప్రపంచమున నింకను బుట్టలేదు. ఇదిగాక శ్రీగరిమెళ్ళ సత్యనారాయణగారు తెనిఁగిం చిరఁట కాని యింకను నది వ్రాఁతలోనే యున్నట్లున్నది. † దీని చక్కని యాంధ్రీ కరణ మొకటి తెలుఁగు భాషకు త్వరలో తెచ్చుకొనుభారము మనపై నున్నది. అది యట్లుండె.

సామాన్యములగు నీతులవిషయమునఁ దప్ప వేమన్నకు నితనికిని పోలికలు చాలలేవు. అతఁడు దుర్నీతి నెక్కువగా ఖండించినవాఁడు; ఇతఁడు నీతియిట్టిదని చెప్పినవాఁడు; అతనిది విరక్తి; ఇతనిది రక్తి. అట్లుగాక వేమన్న అన్యాయమార్గమునఁ దెప్పిన నితనివలెనే చెప్పును. కాని యీ పోలిక యిరువురకు మనుష్యులకు మనుష్యత్వ మును బట్టి పోలిక యున్నట్లు. అపకారము చేసిన వానికిని ఉపకారము చేయుటయే మంచిది; ఇంటికివచ్చిన యతిథి నాదరింపవలయును; అసత్యములాడరాదు; ఇత్యాది విషయములలో ఏనీతి శాస్త్రకారుఁడును వేఱువిధముగాఁ జెప్పఁడు. కావున ఇట్టి వానిలో నీయిరువురను పోల్చి చూచుటకంటె తిరువళ్ళువరునుండి రెండు పద్యములు యథాశక్తి తెనిఁగించి చెప్పి యీతని విషయము చాలింతును.

నిష్కల్మషత్వము

"మనసునిల్పుకొనుండు మసిలేక, ధర్మ
మననిది యొండెల్ల నాడంబరంబు"

(అఱత్తుప్పాల్ — అఱన్ వలియురుత్తల్ — ప. 3)

---

* See V. V. S. Iyer's preface. LXIII.

† Vide, 'Maxims of Thiruvolluvar' by V.V.S. Iyer. Preface xx. తిరువళ్ళువరుని గూర్చిన యీ విషయములిందుండియే గ్రహింపఁబడెను.

ఆతిథ్యము

"అతిథులను కోపగించక [illegible]
[illegible] [illegible] [illegible]!"

(అం[illegible]ప్యార్. [illegible], ప. [illegible])

శాంతి

"ఓర్పుకలయు చెప్పడోరులకొప్పులు ; దాని
మించుకొంతకంటె మంచిగుణము"

(ఆల-పొ[illegible], ప. [illegible])

స్త్రీవర్ణనము

"కనియును వినియును మారుకొనియును కో[illegible]
కనియును [illegible] తీర్పు[illegible]
[illegible] నిలిచినది! [illegible]
[illegible] దీని తనువునందు"

(కామత్తుపాపర్-ఫ్రెంక్లి మహాల్లల్-పు. ౧)

ఇతరులమాట యిట్లుండఁగా తెనుఁగువారిలో వేమనవంటివారు పలువు రున్నారు. వేమనవంటివారనఁగా తగినమతముకంటె మతము నాశ్రయించిన వారు; బాహ్యాడంబరములను వదలి, జాతిభేదములను తిరస్కరించి, యోగసాధనముచే అద్వైత మును సాధించినవారు; లేక సాధింపదలఁచినవారు, అట్టివారిలో కొందఱు,

పోతులూరి వీరబ్రహ్మము

వీరిచే నితఁడు కంసాలి. ఇతని కాలము సుమారు పదునేడవశతాబ్ద మధ్యము. వేమన్నను గూర్చి మనము నిర్ణయించిన కాలము సరియైనచో నితఁడతనికి సమకాలికుఁ డగును. స్థలము పోతులూరు. కర్నూలు మండల మందలి బనగానపల్లెలోనుండిన గరిమరెడ్డి వెంకటరెడ్డి యను వానియింట ఇతఁడు చిన్నప్పుడు పసులఁగాచుచుండెను. అవసరమునందే యితఁడనేకాద్భుత కార్యములు చేసెను. వచ్చినవారిని [illegible]. [illegible] [illegible] [illegible] కాళికావిగ్రహము [illegible]
[illegible]

మారాధనలు, జాతిభేదములు, జాతకలు మొదలగువానిని ఖండించి ప్రజలకు హితోపదేశము చేసెను. ఇతఁడు సన్న్యాసిగాఁడు. గొప్ప సంసారి. భార్య గోవిందమ్మ. ఏమగురు కొడుకులు ఒక్క కూఁతురును ఉండిరి. ఇతని శిష్యులందరిలో దూదేకుల సిద్దయ్య ప్రసిద్ధుఁడు. పన్రెండేండ్ల చిన్నతనమునందే తనమహమ్మదీయమతమును గర్విసంప్రదాయములను వదలి వీరబ్రహ్మము వాత్సల్యముంపఁగా, అతఁడును నిరాక్షేపముగా వితనిని శిష్యునిగా నంగీకరించి బోధించెను. ఈగురుశిష్యుల భక్తివాత్సల్యములు చాల మనసును కరఁగించునట్టివి. శిష్యుని కోటికెతఁడు 'సిద్ధబోధము' అనుగ్రంథమును వ్రాసెనఁట. అందులోని వీక్రింది రెండు పద్యములు.—

> "క. నీవును నేనును తానును
> భావింపఁగ నొక్కఁడనుచుఁ బరఁగెఁడు గాదే
> నీవును నిన్నెఱిఁగినచో
> నీవేయగు దాను నేను నిజముగ సిద్దా!"
>
> "క. నీలోన వెలుఁగు వెయ్యది
> నాలోనను వెలుఁగునదియె నఖిలంబున దా
> నాలోకనంబు గలిగిన
> నీలోనవె గాంచుమయ్య నిజముగ సిద్దా!" *

ఇతఁడును వేమనవలె సర్వసమత్వముగల యద్వైతవిద్యను బోధించు పెక్కు పద్యములను పాటలును వ్రాసినట్లున్నది. కాని వానివియెక్కువగా లభింపలేదు. 'పోతులూరి వీరబ్రహ్మముగారి నాటకము' అను గ్రంథమున కొన్ని కలవుగాని యవినాటకకర్త వ్రాసినవో వీరబ్రహ్మము వ్రాసినవో చెప్పలేము. ఒకటి మచ్చునకు.—

రాగం - మధ్యమావతి - ఆదితాళం.

"సంసారి నాకటి—సంసారము విడిచినదొకటి. (పల్లవి)
వాంఛసనటించే విధమెఱుఁగుంటే సంశయములు తనమదివిడిచుంటే. సం॥
"ఇలవార్తలు వినకుంటే – తన–యింద్రియములు వశముంటే
కలలోమరపోయుంటే మరి కల్లలన్ని తొలగుంటే ॥సం॥
"నిలుకడ శాంతిఁబుంటే—తన—నిజసమాధిగలిగుంటే
పలుమరుయోగుల భాషలు వినుచును, చలమువిడిచి తానిలుకడయుంటే

(వీరబ్రహ్మముగారి నాటకము. పే. ౬౧)

---

* బెజవాడ టి. వి. రాఘవాచార్యులు గారు ప్రకటించిన 'వీరాచార్య చరిత్రము', పు. ౧౩. ఇందలివిమర్శము శ్రీగ్రంథమునుండియే గ్రహింపఁబడినది. ఇది [illegible]

ఇదిగాక 'వీరాచార్యచరిత్ర' మందు ఈక్రిందిపద పుత్తునకయొకటి యుదాహరింపఁ బడినది.

" చిల్లరరాళ్ళకు క్రొమ్మిఱ్ఱు-చునుంటే చిత్తము చెడునుర వొళివోర!
చిత్తమునందలి చిన్మయజోతిని చూచుచునుండుట సరేసరే
కొక్కి-ప్రొద్దులని యిందుకనుంటే వొనరగ చెడుదువు వొరేవొర "

(వీరాచార్యచరిత్రము. పే. 8)

పైపద్యములు చూడఁగా, కేమనకవిత్వము నందున్నంత వేఁగుగాని అయుచ్చు కట్టుగాని యిందులో లేదని తెల్లమగును. కాని సామాన్యజనుల కింతమాత్రము చాలును. దీనికితోడు వ్రాసినవాఁడు విరక్తుఁడై హఠయోగసిద్ధులవి-తిలఁ జూపిన దువోసీయుండగుట, అతనిపదములనేకులు పాడుచుండుటకును, అతని నామకులఁ బూజించుచు ఉత్సవాదుల నిష్పటికిని జరుపుచుండుటకును కారణమయినది. కర్లప్పల్లెయుంగవేముల్ల యిట్టివాఁడేఁబో. వీరబ్రహ్మముసమాధియును స్థాపించిన మఠమును 'కంది మల్లయపాళెము' లోఁగలదట. ఇతఁడును సజీవముగా 'సమాధి'లోఁ బ్రవేశించిన వాఁడే. ఈతనిపౌత్రియగు నీశ్వరమ్మ యనునామెయు బ్రహ్మచారిణి యగుయోగినిగా నుండి ప్రసిద్ధిగాంచెనఁట. ఈశ్వరమ్మగారి మఠము వాయూరనే కలదఁట. ఇతని శిష్యుఁడు దూదేకుల సిద్ధయ్యయు ఇట్టివే కొన్ని పాటలు వ్రాసెను. ఈతనివిషయము స్తోత్రములు సంస్కృతభాషలోఁ గలవు. *

ఏగంటివారు.

ఇట్టే అజ్ఞాతమను కోధించుపాటలు 'ఏగంటివారి కచడాలు' అను పేర కలవి మద్రాసు గ్రాంథికలిఖిత గ్రంథమందిరమునఁ గలవు. †

ఏగంటివారెవరో ఒకఁడో అనేకులో యేయూరివారో యెప్పటివారో తెలియుటకాధారము వాకు లభింపకేదు. కొన్ని గుజిలీ ప్రతులలో నీపాటలు కొన్ని 'యేగంటి అచ్చమ్మయ్యగారి కచడాలు' అని ముద్రింపఁబడినవి. ఆంధ్రదేశమునందు వీని కొక్కఁడ వ్యాప్తికలదని వినుచున్నాను. జనులలో నెక్కువవ్యాప్తిని గాంచుటకును మనసుము చేయుటకును పద్యములకన్న పాటలెక్కువ పనికి వచ్చునను తత్త్వమును పండితులకేమిలు గమనింపకేదుగాని, పామరులు మాత్రమెంతేగి యాచరణముఁ దెచ్చిరి. ఇట్టి పాటలలో సామాన్యముగాఁ గానరాని భాషాసొష్ఠవము, విషయమును సంగ్రహించి

---

* చూ. వీరబ్రహ్మచాటకము. పే. 58.

† శ్రీ కె. ప్రభాకరశాస్త్రిగారు వ్రాయించి చూపిరి.

చెప్పుకొన్న, ధారాళమైనశయ్య—ఇవి యీయోగంటివారి పదములలో ఎక్కువగాఁ గానవచ్చును. ఒకటి యుదాహరింతును.

ప॥ ఆనందమయుఁడు గావలెను.
మనసు పదిలము సేయవలెను; ఈ
తనువులోపలి తెలివి తాను కనవలెను.
కనుచూపు లోపటి కావలెను, అందు
ఘన చిదానందలింగము గానవలెను. ॥౧॥
"వాయువుల కుంభించవలెను, మిక్కిలి యు
పాయమున కుండలిని పైకెత్తవలెను.
తోయజంబులు దాఁట వలెను; అందు
పాయకుండెడు నాదు పలుకు వినవలెను. ॥౨॥
" మూఁడు రేకులు దాఁట వలెను, అందు
తోడు బాయని గురుని జాడ గనవలెను;
కూడ మీఁదికి చేర వలెను; అందు
తోడు గాయని వాంఛ జాడ గనవలెను. ॥౩॥
" రేయి పగలొకటి గావలెను; అందు
వేయి రేకుల మీఁది వెలుఁగు గనవలెను;
ఆయెడను వాంఛ గావలెను; అక్క
యోగంటి గురు పదవి గనవలెను, ఆనంద." ॥౪॥

(ఓ. తై. ౧౩-౪-౩౦)

కన్నడమందలి 'దేవరనామముల' వలె తెలుఁగులో ఇట్టి అద్వైతబోధకము లగు పదములు లెక్కకు మీఁటి కలవు. ఇవి గాక ఇట్టి వేదాంతమునే పద్యరూపముగ వ్రాసిన శతకకర్తలు అసంఖ్యాకులు. శ్రీ॥ వ॥ సుబ్బరావుగారు ఇట్టివారిని సుమారేఁబది మందిని పేర్కొనిరి. (వం-సు-వేమన. పు. ౧౨౩) ఇట్టివారిలో నొకఁడగు

ఆనంద వరదరాజయోగి

రచించిన 'సదానంద యోగిశతకము' నుండి రెండుపద్యములు:—

" తే॥ స్నానమొల్లఁడు దేవతార్చనము సేయఁ
డమల విజ్ఞాన సంపన్నుఁడైనయోగి
లోకులకు తెలియునె వానిలోని గుట్టు!
వశ్య తరభోగి శ్రీసదానందయోగి!" (౨౪)

"బ్రాహ్మల మటంచు కొందఱు పలుకుదుఱ్ఱు
బ్రహ్మనెఱుఁగంగ నేరక బ్రాహ్మణులగుదురె!
బ్రహ్మ నెఱిఁగిన వాఁడెపో బ్రాహ్మణుండు, వివ్వరేద. (౮౭)

అధునికులలో వేమన్న యంతటివాఁడు భక్తికలిగి యతని పద్యములనేకము తెచ్చి కూర్చి 'వేమనజ్ఞానమార్గపద్యము' అను పేరఁ బ్రకటించినవాఁడును, నెల్లూరిజిల్లా నారాయణరెడ్డిపేట రామస్వామియోగికుమారుఁడు. దిగంబరయోగి శిష్యుఁడును అగు

ముక్కోల నారసింహయోగి

'జీవతత్త్వ ప్రబోధ మణిమాలిక' యను పేర నీ వేమన మతమునే ప్రకటించుచు చక్కని కందపద్యములతో గ్రంథమొకటి వ్రాసెను.

వీరందఱికిని యోగశాస్త్ర పరాయణమగు అమనస్క సమాధియు పరతత్త్వ సాక్షాత్కారమును ఎంతవఱకు లభించినదో లభింపనేలేదో చెప్పలేము. ప్రథమావస్థ ననుభవించిన సాధకులును, గట్టినమ్మికచే వ్రాసిన భక్తులును వీరిలో నెందఱో యుండవచ్చును. రామకృష్ణపరమహంసుఁడు, వివేకానందుఁడు మొదలగు వారి యనుభవములపై, మాటలపై నమ్మిక గలిగి, తమకట్టి యనుభవమేమియు లేకున్నను ఆవిషయముపై నుపన్యాసములిచ్చి బోధించువారు మనలో నెందఱులేరు?

ఇంతటితో నేఁటి యుపన్యాసము ముగింపవలసినదే కాని రామకృష్ణపరమహంసుని పేరెత్తిన తరువాత నూరక దాఁటిపోవ సాధ్యములేదు. ఇదివఱకుఁ జెప్పిన యోగులెల్లరును తమతమ దేశముల యెల్లలు మీఱినవారు కారు. కొందఱు తామున్న యూరే దాఁటి బైట వచ్చినట్లు తోఁపదు. కాని శ్రీరామకృష్ణుఁడు భరతఖండమంతే కాక ఖండాంతరములందును కీర్తిగన్నవాఁడు. కడచిన శతాబ్దమున (౧౮౩౬) వంగదేశమున సామాన్య బ్రాహ్మణ కులమున జనించి, ఎక్కువ చదువుసంధ్యలు లేక, ఒకానొక కాళికాదేవి గుడిపూజారిగా నున్నవాఁడితఁడు. కాని సహజమైన యోగ్యహృదయము, ఆధ్యాత్మిక తత్త్వములందభిమానము, దైవభక్తియుఁ గలవాఁడగుటచే, ప్రయత్నములేకయే యితనికి దేవతాసాక్షాత్కారము మొదలగు ఆధ్యాత్మికానుభవములు తమంతట కలుగుచుండెడివఁట. ఉన్న దున్నట్టు చిన్నవాఁటినుండి యితనికి సమాధియనుభవము గలుగుచుండెనఁట. ఇతఁడు తాంత్రికపూజలు, హఠయోగాదిసాధనలు సక్రమముగానే యాచరించి తుదకు రాజయోగిగా పరిణమించెను. ఇతని జీవితమున జరిగినవని చెప్పఁబడు విచిత్రములకు లెక్కలేదు. హిందూదేశమందలి యన్నిమతములప్రకారమును ఇతఁడాచరించి తత్త్వానుభవమును పొందెనఁట. ఇతనిని వట్టి పిచ్చివాఁడని యెప్పుడును కొందఱు తలఁచిరి. ఇప్పుడును అట్లనుకొనువారు లేకపోలేదు,

అది యెట్లున్నను, విజ్ఞానప్రధానమైన ఆంగ్లేయవిద్యను అభ్యసించిన వారనేకులు ఆధ్యాత్మిక ప్రపంచమునందే నమ్మికలేక కేవల నాస్తికులై యున్న సమయమున—ఆస్తికత గలవారు హిందూధర్మము మోక్షసాధకము గాదని తిరస్కరించి క్రైస్తవమతమునో లేక దాని రూపాంతరములగు బ్రహ్మసమాజమునో ఆర్యసమాజమునో ఆశ్రయించు చుండిన కాలమున—హిందువులలో ఆస్తికులనఁబడువారు పరస్పర జాతిమతద్వేషము లతో వారికి మోక్షము లేదని వీరును వీరికి లేదని వారును తన్నులాడుకొనుచున్న సందర్భమున—ఈ మహాపురుషుఁడు జన్మించి, సగుణనిర్గుణోపాసనల విభేదము లను తాను ప్రత్యక్షానుభవముగా సాధించి, సర్వమతములకు సారమొకటియే యనియు, దానిని యొకటిగా నంగీకరించు ఏమతమునందు శ్రద్ధతో నుపాసనచేసినను పరమఫలమైన యద్వైతము లభించుననియు, ఇట్లు తానాచరించి చూపి, విజ్ఞాన ధనులైన వివేకానందునివంటి వారి ననేకులను లౌకిక హేతుకులను శిష్యులనుగాఁ జేసికొని, వారిమూలమున హిందూమత శాస్త్రముల మహత్తును యూరోపు, అమెరికాముల్ను ఖండాంతరముల యందును చాటింపఁ జేయఁగలిగెను! ఇతని మతప్రకారము అద్వైతమే ప్రధానతత్త్వమని చెప్పుటకుఁ గాని ఖండించుటకుఁ గాని నాకుశక్తి లేదని మొదటనే విన్నవించితిని గదా. అదియెట్లున్నను కేశవచంద్రుఁడనుగ్రహించిన గొప్పయుపదేశము, భిన్నమతములవారు ఒకరొకరితో కలహింప నక్కరలేదనుట. ఏమతము నాశ్రయించి నను ఫలమొకటియే కావున వారివారి సంప్రదాయముల కిష్టమును తగినమతము ననుసరింపవచ్చును. మహాప్రపంచమున శాంతిదాంతులుగలిగి పరోపకారము అనాథసేవ చేయుటయే పరమధర్మమని యితఁడు బోధించెను. సంఘసంస్కారము మతసంస్కారము అను పేరుతో జాతిభేదములు, విగ్రహారాధన మొదలగు వానినెల్ల నొకటేసారి మూలముట్టుగ నాశనపఱచఁ బ్రయత్నించుట పిచ్చిపని; అవియొకచోట నడఁచిన వేఱొకచోట, ఒకరూపమును పాడుచేసిన వేఱొకరూపమున బైలుదేఱును; దయ, దాక్షిణ్యము, భక్తి, నమ్మిక మొదలగు నుదారగుణములు ప్రజలలో పెంపొందించినచో జాతిభేదాదులు తమంతటవే తమబలమును గోలుపోవును. కావున వానినడఁచుటయందుఁ గాని స్థాపించుటయందుఁగాని శ్రద్ధవహింపక యుదాసీనముగా నుండుట యావశ్య కము; చండాలస్పర్శ గలిగిన 'నాజన్మమే చెడిపోయెను, నేను ముక్తికి దూరుఁడనైతిని', అని నిష్కల్మషముగా నమ్మినవానిని బలవంతముగాఁ బట్టితెచ్చి మాలపల్లి మధ్యలో నిలిపినను; తిరుపతికిఁబోయి దేవునికి 'పొంగలి సేవార్థము' చేయించిన నాకు ముక్తి లభించునని దృఢముగా నమ్మి తిరిపెమెత్తి కర్చుకు సంపాదించుకొని కాళ్ళబొబ్బలు గమనింపక కొండయెక్కి పరమానందముతో దేవుని దర్శించి 'ధన్యుఁడనైతిని గదా', యని కన్నీరు గార్చువానికి 'ఇది బట్టి రాతిబొమ్మరా, దేవుఁడును గాదు. దయ్యమును

గాదు. దీనికింత ప్రయాసెందుకు?' అని యెంత చెప్పినను, ఏటి కెదురీదినట్లుగను గాని ఫలములేదు: వారిమనస్సు చెప్పుదాని కెదిరించినట్లుగనుండేది; ఒకయభిప్రాయము మనసులో స్థిరముగానిలుచుట కెన్నాళ్ళు పట్టునో, దానిని పోఁగొట్టుటకంతకన్న నెక్కువపట్టును.— ఈతత్త్వము లెఱుఁగు రామకృష్ణపరమహంసునివలె, వీరేశలింగముగారు దలఁతురు. ఇతరలోకులతోను గమనింపలేదు. ఆచారభేదము మొదలగునవన్నియు తానును తుంగలోకలిపినవాఁడే. కాని యితరులనట్లుచేయుమని నిర్బంధించి తిట్టలేదు. నిర్బంధముతోను మాటలతోను ప్రచారింపఁ జేయుట అసాధ్యమనియు, అనావశ్యకమనియు ఖండించి యుపదేశించువానికన్న దృష్టాంతముతో నాచరించువాఁడు మంచి సంస్కర్తయనియు నీతఁడెఱిఁగెను. బలవంతపు మాఘస్నానముతో పుణ్యము దప్పునేమో కాని చలి విడువదుగదా! *

---

* శ్రీ రామకృష్ణపరమహంసుని జీవితచరిత్రవిషయములు 'The Life of Sree Ramakrishna' అను గ్రంథమునుండి సంగ్రహింపఁబడినవి.

శ్రీ

ఏడవ యుపన్యాసము

వేమన కవిత్వము, హాస్యము, నీతులు

వేమన కవులని పేరు సంపాదింపని కవులలోఁ జేరిన వాఁడంటిని. పేరు వచ్చుటకు రెండు హేతువులు: ప్రజయొక్క యభిరుచి నెఱిఁగి వారికి తృప్తిగా వ్రాసిన వానికి వచ్చును; కవియొక్క గొప్పతనము తెలియఁగల ప్రజ యున్నను వచ్చును. వేమన విషయమునందీ రెండును లేక పోయినవి.

ఇతఁడు ఇతరులకు హితము గావలయునను సుద్దేశముతో వ్రాసెనే కాని, వారు తృప్తిపడవలయునని వ్రాసినవాఁడు కాఁడు. వారు తన్ను పొగడవలయునని, యాశపడి కాని, తిరస్కరింతురని తలఁచి కాని, తన త్రోవను వదలినవాఁడు కాఁడు. మనలో చాలనాళ్ళనుండి 'కావ్యం యశసేఽర్థకృతే' యను సిద్ధాంతము ముఖ్యముగా నెలకొన్నది. కావ్యములు వ్రాయుటకు మొదటి ఫలములు కీర్తి; ద్రవ్యము. కావున కీర్తినిచ్చు పండితులకును ద్రవ్యమునిచ్చు రాజులకును ప్రీతి గలిగించుచో కృతార్థుల మైతిమని యనేక కవులు తలఁచిరి. దానికిఁ దగినట్లు 'కవిసార్వభౌముఁడు' మొదలగు బిరుదులును, ఎకరాలకొలఁది యీనాములును అగ్రహారములును వారికి లభించుచుండెను. తమ మనసుకు తృప్తి గల్గించినవారి విషయములో ప్రాచీనులు చూపిన మర్యాద, ఔదార్యము అత్యద్భుతములు. కాని కవికి స్వాతంత్ర్యము పోయినది. ఇతఁడితరుల చేతి బొమ్మ యైపోయినాఁడు. కృష్ణదేవరాయలవంటి వారి యాజ్ఞను తిరస్కరించి 'మానవకృతుల్ రచియింపుమటన్న శక్యమే?' యని, పెద్దనవలె, ధైర్యముగాఁ జెప్పఁగల మనసు లేక పోయినాఁడు. ఉన్న యభిరుచికి ఉదాహరణము లిచ్చువారే కాని, దానిని సరియైన త్రోవలో మార్చి దిద్దఁగలిగిన ధీరులు లేరైరి. క్రమముగా కవిత్వమునకు జీవనము సంపాదించుకొనుట యొక యానుషంగిక ఫలముగాఁ గాక, ప్రధాన ఫలముగా పరిణమించెను. ద్రవ్యముగలవా రేదోవిషయమునందు పద్యములు వ్రాయుమని చెప్పినను 'సరే' యని కవి నడుముగట్టుకొని సిద్ధముగా నుండవలసి వచ్చెను. ఏ పెద్దమనుష్యుఁ డూరికి వచ్చినను, ఏ గుమాస్తాను వేఱొక యూరికి మార్చినను, ఏ యొల్లన్నకు దొరతనము వారి బిరుదు లభించినను, ఆ సందర్భములందెల్ల తప్పక,

యేమూలలోనో యున్న కవిని జుట్టుపట్టుకొని యీడ్చుకొనివచ్చి, యందఱిముందుకు త్రోయుట విధిలేని పనియైనది. కవియను పేరుగలవాఁడు ఎవ్వరిని జూచుటకు పోయినను వాని యూరుపేరులు తెలిసికొని కలిపికొట్టి పద్యములు వ్రాసి పొగడుట ప్రథమ కార్యమైనది. కవికి స్నేహము, ద్వేషము, భక్తి, అభిమానము, అసహ్యము మొదలగు తన భావము లేవియున్నను లెక్కలే. తిట్టుట కధికారము లేదు, పొగడ్తలకు విలువలేదు; ఏమనఁగా, తాను తిట్టవలసి యున్నను ఒకరు పొగడుమన్న వానిని పొగడవలసినదే కాని, తన యిచ్ఛానుసారము కాదు గావున.

ఇట్టి కవిత్వమును వ్రాసి ప్రఖ్యాతిని సంపాదించుట వేమనవంటివానికి రుచించునా? చూచిన వస్తువులనెల్ల తప్పులుపట్టు స్వభావము గలవాఁడు, ఎట్టివ తప్పులను స్పష్టముగా మొగము ముందఱ చెప్పక యుండలేనివాఁడు, ఇతరులను కీర్తికొఱకో ద్రవ్యముకొఱకో ఊరక యెట్లు పొగడఁగలఁడు? ఒకని యందలి గుణములు తనమనసునకు వచ్చిన పక్షమున సంతోషించి పద్యములు వ్రాయుస్వభావము వేమన్నకు కలదని కొండుపల్లి మల్లన్నగారి మీఁది పద్యము తెలుపుచున్నది. కాని అది, 'మా వాఁడు బుద్ధిమంతుఁడు' అని వాత్సల్యముతోఁ జెప్పు అభిమానపు మాట వలెనే యున్నదే కాని, లోకములో ప్రపంచమందలి యందఱి తలవెంట్రుకలను తెలుపు చేయుటకు నాగేటి కీర్తి కల్పింపఁబడినదా! లోకుల కెఱిగింప వ్రాయుటకు సీసము లేనట్లు తెచ్చి పోసిన యట్లు దాన ధార వర్ణింపఁబడినదా! కావునట్టి యీ పద్యమును పలువురు గుంటూరుజిల్లా తెనాలిలో విని యున్నను. వేమన్న కొక గోటుబుక్కయు నిచ్చి యుండఁడు. తన దరిద్రావస్థలో ద్రవ్యార్జనకొఱకు వెలుదేఱినప్పుడు ఇట్లు ధనికులను పొగడి వేమన్నయు పద్యములు వ్రాసినాఁడేమో యనుసంశయమును కలిగించు పద్యమొకటి గలదు.—

'ఆ. పడుచు నిమ్ము నాగ బత్తెమిచ్చినవాని
కనుపు చల్లఁజేసి కొఱకపులను
వదలలేనివాఁడు............ ...' (౧౩౨౫)

ఇక్కడనది మీఁదు పుస్తకమందే చదువుకొనుఁడు. కాని, యీపద్యము కూడ, ఇట్లు ద్రవ్యము కొఱకు తన యాత్మను జంపుకొనియున్న ముఖస్తుతిచేసి పద్యములు వ్రాసిన వానిపైఁ గూడ 'అయోగ్య పాపము' లేక, కట్టె చేతులతో పంపించు 'బండగొడ్డు' అను తిట్టి వేసిన వ్రాసినదే యనిపించుఁ జెప్పవచ్చును. ఇట్టివాఁడే యితరుల కేవి గుణించునని నమ్మించి యీప్రకారము వ్రాయఁగలుట అసంభవము.

ఇది గాక యితఁడు సహజముగా బహిరంగద్వేషి. అనఁగా, దేని యందైనను ముఖ్యముగ గమనింపఁ దగినది సారభూతమైన లోపలితత్త్వమే గాని, బైటి యాకారము, వేషము, పని మొదలగునవి కావనుట యితని సామాన్యదృష్టి. మనస్సు శుద్ధముగా నున్నఁ జాలును: బైటి స్నానపానాదు లక్కఱలేదనువాఁడు తాను గట్టిన 'చిఱుగుబట్ట' యే 'చీనాంబర' మని, తన 'ముక్తికి మొదలే' 'ముక్తి' యని చెప్పుచు, ఆక్షేపించినవారి నదరఁ గొట్టినవాఁడు. "భక్తిలేని పూజ ఫలము లేదు" గావున, అడుకలవాఁడు దేవాలయమునకుఁ బోయి, పత్రి, తులసి కన్నుపెట్టవలసిన పనిలేక 'మంచానివే మ్రొక్కు' (౨౩౨౮) నని చెప్పినవాఁడు కాని మంచము నందైనను 'మ్రొక్కుట' తప్పనిది గదా! అది బహిరంగమేకదా. బహిరంగము అంతరంగము రెండును ఒకదానికొకటి యనుకూలములే కాని ప్రతికూలములు కావు. బలవంతముగా దానిని వేఱుపఱుప వచ్చునే కాని సహజముగా ఆరెండును అన్యోన్యాశ్రయములు: ఒకటినొకటి విడలేనివి. భక్తిలేక పూజ చేయవచ్చును; పూజలేక భక్తియు సాధ్యమే; కాని సహజముగాదు. అంతరంగము తనకు సంబంధించినది. బహిరంగము పరులకే యెక్కువగాఁ జేరినది; అయినఁగా నితరులకు అందు సంబంధము లేకపోలేదు. దానము చేయవలయునని యంతరంగమందు బుద్ధియున్నఁ జాలునా! బహిరంగముగా చేయకున్న నితరులకు ఫలము లేదనుమాట యట్లుండనిండు. అసలు తనకు తృప్తి కలుగునా! హృదయము నిర్మలముగా నుండవలసినదే; కడుపులో అజీర్ణాదిమలములు లేకుండఁ జేసికొనవలసినదే; కాని అంతమాత్రమున దేహము పైభాగము మురికి ముద్దయి చీరపేలుపడి కుష్ఠమున్నను తొందఱలేదన వచ్చునా? ఇతరుల కసహ్యమును పుట్టించి పోదము గాక; మన మనస్సుకే యది యోర్వవచ్చునా! ఒకవేళ అట్లోర్చుకొనుట బలవంతముగా వాడుక చేసికొని బహిరింద్రియములను చంపుకొన వచ్చును గాని సహజముగా నది యిముడ్చుకొనవచ్చునా? కావున ఈరెంటిని పరస్పరసహాయములుగాఁ జేసికొనుట బుద్ధిమంతుని లక్షణము మాత్రమే కాదు; సమర్థుని లక్షణము గూడ.

వేమన యిట్టి తన సిద్ధాంతమును కొంతవఱకును కవిత్వమునందును ప్రయోగించెను. కవిత్వమునకు భాష, ఛందస్సు మొదలగునవి బహిరంగములు. అర్థభావములంతరంగములు, అవి ఒక విశిష్టవిధముగా తీక్ష్ణముగా నున్ననే కాని కవిత్వమను పేరురాదు. చూడుఁడు.

"ఆ. పైరు విడిచిన వాని ఫలమే సఫలమగు,
పైరు విడవనివాఁడు ఫలము గనునె!
పైరు విడఁడు వాఁడు బహుభాగ్యవంతుఁడౌ..." (౨౬౧౩)

ఈ పద్యమందు కవిత్వములేదు. వేమన్న యిది వ్రాయకుండినను నష్టము లేదు. అట్లే బహిరంగములైన భాషాఛందస్సులును ఒకవిశిష్ట విధముగా నుండనిది కవిత్వమనుపేరు రాదు. చక్కనిభాష, కుంటులేని ఛందస్సు గలిగియున్నను 'ఆంధ్రనామసంగ్రహము నందు కవిత్వమిట్లులేదో యట్లే, అర్థభావములు మంచివైనను భాషాఛందస్సులు నాగరకతనువప్ప యుండుటచేత నీక్రింది పద్యమునందును అదిలేదు.

"వృక్షకాండములైన పూడించి నలగొట్టి
నికటిగా జేయుచ్చు వసుధలోన
అస్త్రవేత్తైన వెనుక అంటించుటదురా...విశ్వ"

(శ్రీ. లక్ష్మణ మొదల్యారు గారి వేమనపద్యములు; (౨౭౬౧)

వేమన యీపద్యము నట్లే వ్రాసెనో వ్రాయలేదో చెప్పనుమాటకేల. అతని పద్యముల కేతములు వ్రాతప్రతులలోను అచ్చుప్రతులలోను నట్లేయున్నవి. అనేక పద్యములయందు అటువంటి నవికకును, సీసపువంకకును భేదమే యుండదు. గమనించి యిట్లు తోచును. భాషావిషయమునందును శుద్ధము శబ్దప్రయోగములకుగాని, సంధులకు చక్కగాకలుపుటకుగాని, యితడు ప్రత్యేకముగ పరిశ్రమించినట్లే తోచదు. అచ్చులకును ఉ ఇ ఈ యు కారములకును గలభేదమును పలుమాఱులందు గమనింపలేదు. 'ఒకమతమునకు చెప్పు నారాయణుని చెప్పు' (౭౧౪౯) ఇత్యాది సంధిశిరోప్రయోగములు పెక్కులు గలవు. ఇంక అసాధ్యములగు పదములు, అర్థములు, లెక్కలేనివి.

ఇక సామాన్యప్రజకు బహిరంగము ముఖ్యము. దేవళ్ళగోపురముల యెత్తు, దేవతకుగలనవరత్నాల సొమ్ములు, పూజారిమెడలోని తాళిముల సంఖ్య మొదలగు వానినిజూచి వానిమాహాత్మ్యమును వీనిభక్తిని నిర్ణయించువారువారు. ఇట్లు కవి వ్రాసిన పద్యములు గూడ ఉబ్బుమైనభాష, పందెపుగుఱ్ఱము నడకవంటి ఛందస్సుగలిగి, అనుప్రాసయమకాదులతో సభామందిరమును గడగడలాడించునట్లున్న బలుపుగాని మెచ్చుకొందురు. వేమనకవిత్వమందది యెక్కడిది!

మఱియు సామాన్యముగ కవిత్వమును విని సంతోషించు ప్రజలు రెండు తెగలుగా నుందురు; పరులకు దాసులు; స్వయందాసులు. మొదటి తెగవారు పామరులు. వీరెక్కువ చదువుసంధ్యలు లేనివారు గావున, సామాన్యముగ మనసునకు తటాలున పట్టు యీడ్పు వేమనవంటివారికవిత్వమునకు లొంగి లోలోపల సంతోషించినను, రాజసభలలోని పద్యాల పందెములో ఎదుటివారిని పరాభవించి, గండపెండేరములను బహుమానముగాగొనిన విద్యుత్కవులను జూచి బెదరి, వారినే సరస్వతీయవతారములని పొగడి తృప్తిజెందుకొందురుగాని, వారితో వేమనను పోల్చిచూచుటకు ధైర్యమే చాలకుండును. సభలోనందఱు మహావిద్వాంసులు అంగీకరించినవానిని కాదనుటకు

ఈ నిరక్షరకుక్షుల, కధికారమేమున్నది? ఆ విద్వాంసులే కొందఱెఱుఁగవారగు స్వాయంభువులు. ఏకాలమందో యేకారణముచేతనో మనసులో నిలిచిన సిద్ధాంతము లను యుక్తమా కాదా యని చర్చింపక అవియే సత్యములనియును తక్కినవి అసమం జసములనియు నిర్ణయించువారు వారు. కవిత్వమునకు దోషములు, గుణములు, అలంకార ములు, రసములు, కథలు, పాత్రములు, వర్ణనములు మొదలగునవన్నియు ఇట్టివనియు ఇన్నియనియు నిస్సంశయముగా ఏర్పాటుచేసికొనినవారు కావున, ఆ నియమములను స్వల్పముగా మీఱినను గ్రంథకర్త తలవంచుకొని దిద్దుకొనవలయును; లేదా సభ విడిచి నిరాశుఁడై పోవలయును. ఇంతే కాని వీరొకమెట్టు క్రిందికి దిగరు; దిగుట శాస్త్రసంస్కారము తప్పినమాత్రమే కాదు, దిగవలయునను అక్కఱయే వారికి తోఁపదు. ఇంక వైవిధ్యములలో తేలిన గాలిపటమువంటి వేమన్నను వీరు కవియని యెట్లు పిలిచి సంభావింతురు!

ఇట్లు "శృంగేరీ బహిరస్మాకం వయం శృంగేరిణో బహిః" అన్నట్లు విద్వాం సులు వేమన్నను గమనింపలేదు. వేమన్న విద్వాంసులను గమనింపలేదు. వేమన ప్రాచీనపురాణకవుల రచనలను చదువుకొన్నవాఁడే కాని తరువాతి ప్రబంధకవుల దారి యెఱుఁగఁడని మొదలే విన్నవించితిని. విద్వాంసులట్లు కాక, అక్షరాభ్యాస మునకు తరువాత కొన్నాళ్లు రఘువంశము, భారతము మొదలగు వ్యాసకావ్యములను చదివిన శాస్త్రముచేసి, తరువాత నైషధము, వసుచరిత్ర మొదలగు ప్రౌఢగ్రంథము లలో బడి మెదిలినవారు. ఇట్లు నిన్నమొన్నటి వారి కవిత్వములే చదువుకొని ప్రాచీనకవుల మార్గము తెలియక, తనకవిత్వమునందు తప్పులు పట్టు విద్వాంసులను లక్ష్యముచేయవలసిన యక్కఱ వేమన్నకు తోఁపలేదు. అతఁడు సుఖముగా ఇంటి లోనో లేక యేచెట్టు క్రిందనో కాలుమీఁద కాలువేసుకొని కూర్చుండి, యిట్లన్నాఁడు.—

"ఆ. ఆదికవులకైన నల్పుండు తానైనఁ
చెప్పలేఁడుగాని తప్పు బట్టు;
క్రోఁతి మునెప్పుడక్కఱ దొంతులు బెట్టునా?..."

(వే. సై. ౧౩. ౩. ౧౯.)

కాని, యెన్నటికైన తనమాటలవిలువ నగ్రము చేసికొని యంగీకరింప వలసిన వారు పండితులే యగుదురుగాని, పామరులకంత సాధ్యముగాదని వేమన్న యెఱుఁ గక పోలేదు. చూడుఁడు.

"ఆ. వేమఁడిట్లు చెప్పె వివరపువాక్యముల్
వేమఁడిట్లు పోవు వెఱ్ఱిపోక,
పామరులకు నెల్ల ప్రతిపక్షమై యుండు
పండితులకు నెల్ల పరము వేమ" (వే. సై. ౧౨-౧-౩౦)

చదువుకొన్నవారెల్ల వేమన పద్యముల ననుభవించు, చదువఁగలిగినవారలందఱు వేమన్న తెలుఁగేనని యూహింపఁ సాధ్యము గాదుగదా. అట్లే అప్పటికిని ఇప్పటికిని చదువు కొన్నవారికిని కవిత్వప్రియులకును లోఁగినది యున్నారు. జీవితానుభవ జీవితానుభవము ననుభవించిన పండితు లాంధ్రదేశమున నున్నారుగదా! వేమన్న కవిత్వము వారికి మాఁగాఁ జెప్పక పోవచ్చును; ఎఱుఁగకయు పోవచ్చును. అందుచే నతనికి వారు బహుమానము నీయక పోవచ్చును. దానికి కారణము లేదు. కష్టపడినవారు కష్టమునకు ఫలయిత్తురు. నైషధమువంటి 'యామషధ' కవిత్వమును అరఁగఁ జేసికొనుటకై తలపగులఁ గొట్టుకొను నోర్పును సంపాదించుకొన్నవారు, మొదటను కేవలము శ్రమనియ్యని మెత్తని వేమనపద్యములవంటి వానిపై నెక్కువ శ్రద్ధ పుచ్చుకొనుట సహజము గాదు. మిరియపు కారములకు మరగినవారు 'గోంగూరపచ్చడి' యని భక్షించుకొనఁగల గుంటూరి వారికి నది పెడ్డించినప్పుడే నోటికి రుచించును; కాని యితరులకు పాలు పెరుగు రుచింపవా? వానిని వారు వదలిరా! మఱియు పదార్థమెంత విలువయైనదో యది యంత దుర్లభముగా దొరకవలయును నను సృష్టి ధర్మము. సామాన్యముగా నంతే దానికి వెలతక్కువ యను నట యర్థశాస్త్రసిద్ధాంతము. గాలివంటి యమూల్యపదార్థము మనకు సులభముగా లభింపకున్న మనగతియేమి! సులభము గావుననే దానికి వెలయిచ్చువారెవరు! వేమనకవిత్వము గాలి వంటిది. అది దూఱని చోటులేదు; దొరకని తావులేదు. కావుననే యందఱును దాని నుపయోగింపక తీఱదు. అందఱు పిలిచి మహాకవిని మర్యాదచేయుట కవికిని కాంబట్టకపోయినది.

ఇట్టి సర్వవ్యాపిత్వమును వేమన పద్యములకు సంపాదించి యిచ్చిన కవితా గుణము లేవి? ఈ ప్రశ్నను తడవుటకు ముందు 'కవిత్వమనఁగా నేమి?' యని కొంత విచారింపవలసియున్నది. కాని కవిత్వము పరబ్రహ్మమువలె మాయతో నిండినదొక వస్తువు ఉన్నదని భావింపవచ్చునుగాని చేతికి స్పష్టముగా దొరకునది కాదు. ఎందఱో మహా మహులు లెక్కలేని విధముల దీనికి లక్షణము వ్రాయఁ బ్రయత్నించిరి గాని, యా కవితాదేవత యందఱిమాఁటను చేతికందక నిలిచి మనప్రశ్నకు మాఱుకు నిరసించి యుండను సమ్మతమునేయున్నది. మఱియు లక్షణమెప్పుడును బహిరంగములను తెలుపఁ గలదుగాని యంతరంగమును దెలుపుశక్తి దానికి లేదు. మల్లెపూవును ఎన్నఁడును చూచి యెఱుఁగని వానికి దాని స్వరూపమును దెలుపుటకు ప్రయత్నించిన వారేమి చేయఁగలరు? రేకులు, కాఁడ మొదలగు వాని సంఖ్య, తెల్లదనము, వన్నె, మొదలగునవి యట్టివని చెప్పవచ్చును; కాని యితరపుష్పములందెందును లేని దాని పరిమళము ఇట్టిదని వర్ణించిచెప్పి యొప్పించుటయెట్లు? ముక్కుగలవాఁడు దానిని సాక్షాత్తుగా మూర్కొన్నప్పుడు తప్ప తక్కినయే మార్గముచే నేవిధముగాఁ జెప్పినను, వాని

కది యర్థముగాదు; ప్రతిపదార్థము యొక్క తత్త్వమును ఇట్లే. సాక్షాత్తుగా అనుభవించినవారికి అనుభవింపఁగల వారికిఁ దప్ప తక్కినవారి పాలికి లేదు. కవిత్వము గూడనట్టిదే. కాని తా ననుభవించిన వస్తువును అంగాంగములు పరీక్షించి యిదియిట్టిదని లక్షణము నేర్పఱుపఁ బ్రయత్నించుట మానవ స్వభావము. కాని యెంత ప్రయత్నించినను బహిరంగములు దాఁటి లోఁతుగా దిగినవారు లేరు. ప్రకృతము మనముగూడ నంతే చేయఁగలము.

సామాన్యముగ ఒకవస్తువును గూర్చి తనకుఁ గలుగు భావములను భాషమూలమున ఇతరుల మనసు కెక్కునట్లు తెలుపఱచుట కవిత్వ మనవచ్చును. అనఁగా, భావించువాఁడు, అతని భావము, దానికి విషయమైన వస్తువు, దానిని వెల్లడించుభాష, దానిని విని గ్రహించు సభ్యులు—ఈయైదును కవిత్వసృష్టియందలి పంచమహాభూతములు. ఈయైదింటిలో ఏది లేకున్నను కవిత్వము కొఱగాదు. కవిలేనిది కవిత్వ మూండదని చెప్పఁబనిలేదుగదా అతనికి భావము లుండవలయును. భావమనఁగా పదార్థములయొక్క స్వరూపజ్ఞానము గాని, యిది మంచిది చెడ్డది యను నభిప్రాయము గాని కాదు. మఱి విషయమును గూర్చి మనకుఁగలుగు ద్వేషము, కోపము, అసూయ, అసహ్యము, ప్రేమ, భక్తి మొదలగునవి భావములనఁబడును. దొంగను ఉదాహరణముగాఁ దీసుకొందము. ఈ యనంతపురము జిల్లాలో ప్రసిద్ధుఁడై యుండిన గజదొంగ 'నాగూలసింగఁడు.' వానినిగూర్చి చెప్పఁదలచినప్పుడు వాని ఒడ్డు, పొడుగు, వన్నె, కులము, భాష, ఆయుధములు మొదలగు వానిని కన్నులు మూసికొని చెప్పుట, వానిని గూర్చిన మనజ్ఞానమును తెలుపును. అతని వలన దేశమున కెంత నష్టకష్టములైనవో గమనించి యతఁడు చెడ్డవాఁడని తీర్మానించి చెప్పుట యభిప్రాయము. ఈరెండు సంబంధములందును కవిత్వమునకు చోటులేదు. ఇదిగాక, అతనితో దెబ్బలు దోపులు దిన్నవారికతనిపై కోపముజనించును: అతని సాహస కార్యములు చూచిన కొందఱి కాశ్చర్యము మెప్పును గలుగును. ఇత్యాదులే భావములు. ఇవిలేనిచోట్ల తత్త్వశాస్త్రము, నీతిశాస్త్రము నుండఁగలవే కాని కవిత్వముండదు. కావున కవిత్వమునకు భావములు ప్రాణముల వంటివి. ఇఁక భావములకు ఆధారమగు విషయము, దానిని వెలువఱుచుభాష కవిత్వమున కావశ్యకములని చెప్పనక్కఱ లేదు. ఐదవ మహాభూతము విని సంతసించువాఁడు. హృదయమున జనించిన భావములను ఎవరు విన్నను వినకున్నను వెలిపెట్టుట మనుష్య సామాన్య ధర్మము గావున, కవిగూడ నట్లే తన కొఱకే వ్రాసికొని మూసిపెట్టుకొనవచ్చును గాని యిది కవిత్వమగునా కాదాయని చర్చింపవలసిన, విని సంతోషింపవలసిన, మనము లేకున్న, దానిపాలికి మనమెట్లు

లేమో యన్నీ మన పాలికడియులేదు కావున, కవితా సృష్టియందు నభ్యుదయోక్త యావశ్యకమైన వస్తువేయని చెప్పవలయును.

పైని రెండు వస్తువులలో భావము, విషయము, అను రెంటిని గూర్చి మనకు చింతపనిలేదు. ఏభావమైనను, ఏవిషయమును గూర్చియైనను కవియుండవచ్చును. కవికి, తానే సాక్షాత్తుగా చెప్పునప్పుడు, మృదువులగు ప్రేమ, భక్తి, మెప్పు, మొదలగు భావములే యుండవలయును కాని, తీవ్రములగు అసూయ, ద్వేషము, అసహ్యము, క్రూరత మొదలగునవి యుండరాదని కొందఱు తలంతురు. నేనును ఇట్లు తలంచియుండిన వాఁడనే. కాని యది పొరపాటు. కావ్యమునందు అన్ని భావములును హృద్యములుగానే యుండును. మనకు దేనిపై కోపమో ప్రీతియో కలదో దానిపై కవికిని అట్లేయుండవలయునని తలంచుట యన్యాయము. అసాధ్యము. మనకుం గావలసినది ఆ భావమును కవియెంత నిజముగా తీవ్రముగా తాననుభవించి, మనల ననుభవింపఁజేసినాఁడనుటయే కాని వేఱు కాదు. ఇట్లే కొందఱు కవిత్వమునకు విషయములైన వస్తువులను నియమింపఁ బ్రయత్నింతురు. ఇటీవల మోటారుబండ్లు, సిగరెట్లు మొదలగు వానిని గూర్చి కూడ దేశాంతరములలో కవిత్వము బయలుదేఱుచున్నదనియు, మనదేశమున కట్టి కవిత్వము రానీయరాదనియు వారు హెచ్చరింతురు. నాకు మోటారు బండి శబ్దమన్న అసహ్యము. దాని వేగముపై ప్రీతి. కావున ఈ భావములను దెలుపుచు పద్యము నేనేల వ్రాయరాదు? మద్యపానమును గూర్చి కాళిదాసు మొదలగువారందఱును కమ్మని పద్యములు వ్రాసియుండఁగా సిగరెట్టు చేసిన తప్పేమి? భావములిట్టివే యుండవలయునను నిర్బంధము లేనప్పుడు విషయములకుమాత్రమేల నిర్బంధము? ఎట్లు నిర్బంధింపఁగలము?

తక్కిన కవి, భాష, వినువాఁడు అను మూఁడు పదార్థములలో ప్రతియొక్కటియు కొంత విశేషత్వము గలిగియుండవలెను. ఎవఁడైనను ఏట్టి భాషలలో వ్రాసినను అది యొకరిమనసున కైనను ఎక్కును అని చెప్పలేము. కవిత్వమందలి ముఖ్యజీవధర్మము ఇతరుల మనసు కెక్కుట. అదే మన కర్థముగాని రహస్యము. 'ఇట్లు వ్రాసినచో దీనిని విని మేమానందింతుము' అని శాస్త్రము వ్రాయుట యెవ్వరికిని సాధ్యముగాలేదు. అట్టి ఆకర్షణశక్తి యెవఁడో యొకనికి దేవుఁడు ప్రసాదించి యుండును. అట్టివాఁడు తప్ప తక్కినవారు కవులు కాఁజాలరు. అతఁడే తనకుఁ గావలసిన విషయములకొఱకై తన భావములను దెలుపుటకు భాషనుగూడ ఏలుకొనును, శబ్దాలముగాఁ జూచిన, సంగ్రహము, స్పష్టత, సరళత మొదలగునవి కవిత్వభాష కుండవలసిన ప్రధానగుణములు. వినువారు సహృదయులుగా నుండవలయును. అనఁగా కవి కెట్టిహృదయముగలదో యట్టి కలవారనుట హృదయమందు జనించు భావములను ఏకాగ్రముగా చేకొనినను ఆస్వాదించి

పెట్టుకొని, క్రమముగా భావించుశక్తినే యనేకులు చంపుకొనియుందురు. అట్లుగాక యేభావమైనను సంపూర్ణముగా ననుభవించు సహజమైన హృదయసత్త్వము గలవారు సహృదయులు. ఇట్టివారు కవిత్వమును విన్నప్పుడు తమ హృదయమును మఱచి కవిహృదయముతో చూడఁగల్గుదురు. అనఁగా కవిత్వమును విని యానందించుటకు అహంకారము పనికిరాదన్నమాట. అహంకారమనఁగా గర్వము కాదు. నేను, నాది, నాభావము, నాసిద్ధాంతము, అనునట్టి జ్ఞానము. అది యుండుటవలనను కవి యేమిచెప్పినను 'అది నాకేవిధముగా నన్వయించును, నా యభిప్రాయముల కనుకూలముగ చెప్పినాఁడా లేదా' యను దృష్టికలిగి, దానికి తగినట్లు మనకు సుఖమో దుఃఖమో కోపమో అసహ్యమో కలుగును. వేమన్న సమాధినుండి లేచివచ్చి, నా యీ యుపన్యాసములను విని వెక్కిరించి ఛీఛీకారముచేయుచు చక్కనిపద్యములు రచించి నా మొగము ముందఱనే చదివినాఁడను కొందము. అప్పుడు నాయందు సహృదయత్వము గలదేని, అది యెంతకైన తరమగునేని, వేమన వెక్కిరింపులచే నాకుఁ గలుగు అవమానము, నిరాశ మొదలగు అహంకారగుణములను మఱపించి, ఆతనిపద్యములందలి కవిత్వపు చక్కఁదనమును మాత్రము నేను గ్రహించి సంతోషించునట్లు చేయువలయును. అనఁగా కవిత్వమునకు విషయమైన వస్తువు వాలిక కవిత్వములేదు. చంద్రుఁడు, మల్లెపూవు మొదలగు జడవస్తువులపై నెంతమంచికవిత్వమును వ్రాసినను అవి యెట్లు దాని సౌఖ్యము ననుభవింపలేవో యట్లే మనపై వ్రాసినను, మనము మనమైయుండు వఱకును, దాని మాధుర్యము నెఱుఁగలేము. అట్లుగాక మన యభిప్రాయములు భావములు మఱచి కవితో నేకీభవింపఁగలమేని, అప్పుడు, ఇట్టిదని నిర్వచింపరాని యొక యానందము కలుగును. ఈ యానందము ప్రత్యక్ష సిద్ధమే కాని, ప్రమాణముతో స్థాపించి చూపుట సాధ్యము గాదు. ఇట్లు కవితాప్రపంచమునందు మమతాపరిత్యాగపూర్వకమైన సాయుజ్యమే మోక్షానందమునకు కారణము.

ఈ సాయుజ్యమును గలిగించుటకు ఛందస్సొక గొప్పసహకారి వస్తువు. ఛందస్సునందు ముఖ్యముగా నుండు, ఊఁపవలసిన గుణము లయము. లయమనఁగా, ఇక్కడ, క్లుప్తమైన కొలఁతగల యొకవిధమగు శబ్దముల నడక. దీనికి తక్కిన యే పదార్థముల సాహాయ్యమును లేకయే మనలను మఱపించుశక్తి కలదు. మనము ఏపని చేయుచున్నను, ఎక్కడనో యొక యాలలో వినవచ్చు మృదంగము తప్పట మొదలగు వాద్యముల లయప్రకారము వ్రేళ్ళైనను ఆడించక యుండలేము. మనకన్న నాగరకత తక్కువగలవారు దానివెంట నిస్సంకోచముగా నాట్యమే చేయుదురు. తీవ్రమైన భావమునకు, దానిని వ్యంజించు భాషకు తోడుగానిదియు చేరెనేని 'చిచ్చునకుఁ దోడు కరువలి వచ్చి'నట్లేకదా. కావుననే కవిత్వముయొక్క పరిపూర్ణఫలము పాటలందు

పద్యములందు లభించునంత వట్టిగద్యమందు లభింపదు. గద్యమందు కవిభావములు కవిభావయు నుండవచ్చునే కాని, వానిని స్పష్టముగా పట్టిచూపు పంజరముండదు. అది యుండదనిందు.

కవిత్వస్వరూపమునుగూర్చి నేఁజెప్పిన పైవిషయములలో క్రొత్తది యేమియు లేదు. కాని యందులో నొకవిషయమును మాత్రము ముఖ్యముగా నొత్తి చెప్పుట కింత వ్రాయవలసెను; అది వినువారియహంకారత్యాగము. వేమనవంటి స్వతంత్రుని కవిత్వమందలి మాధుర్య మనుభవించుట కదిలేనిది సాధ్యము గాదు. వేమన పెక్కు బండబూతుపద్యములు వ్రాసెను. అట్టి పదములు మనకోట నుచ్చరింపరానివను భావము మనము మఱచిపోవువఱకును వానియందలి కవితాధర్మము మనకు గోచరింపదు. వేదముల కాలమునుండి మనలో బూతులున్నవి. మనలోనే యేల? అందఱి యందును గలవు. కామాతురులను వారిని ఖండించువారును అన్నిభాషలందును బూతుకవిత్వమును వ్రాసినవారే. నేఁటికిని అట్టివి వ్రాయువారు, విని సంతసించు వారును విద్యావంతులలోనే కలరు. కాని వానిని బైలుపఱుపరాదను భావము యిప్పుడు బలమగుచున్నది. అంతమాత్రముచేత అది కవిత్వము కాదనలేము.

కాని, యెవ్వరికిఁగాని 'తాను' అను పదార్థ మొకటి యుండువఱకును అది పూర్తిగా లేదనుకొని మఱచిపోవుట యసాధ్యము. ఇతరులను మఱపించి వశము చేసికొనుటయే ప్రధానధర్మముగాఁ గలిగిన కవిగూడ నీతత్త్వమును మఱవరాదు. 'నేను' అను నీయహంకారముండువఱకును, ధర్మము, నీతి మొదలగువానినిగూర్చి బుద్ధిచే నేర్పడిన సిద్ధాంతము లెప్పుడును మనవెంటనే యుండును. కవికిని మనకును హృదయసత్వ మొకటిగానుండి యాకారణముచేత అతనియందు జనించిన ప్రేమ శోకాదిభావములు మనహృదయమునందును ప్రతిబింబింపవచ్చును గాని, యిరువురిబుద్ధులు, అనుభవములు వేఱువేఱగుటచే అతని సిద్ధాంతములన్నియు మన మంగీకరింపలేము. చూడుఁడు. వేమన్న యిట్లు వ్రాసెను.

"ఆ. సతులఁ గవయనేల? సుతులఁ బడయనేల?
వెతలు పడఁగనేల? వెఱ్ఱితనము
నేలమీఁదిరాయి నెత్తికెత్తినయట్లు..." (౩౮-౨౪)

ఈసిద్ధాంతమును మనలో నంగీకరించువారెందఱు? నూటికొక్కరు గలరా? కాని యీపద్యముఁ జదువునపుడు అతనిహృదయమందుఁగల సంసారముమీఁది యసహ్యమను భావము క్షణమాత్రము మనహృదయములందును సంక్రమించును, అంతమాత్రమున వెంటనే మనము కావిబట్టలు కట్టుకొనఁబోము. కవి కవిత్వమింతటితో చరితార్థమైనది. కవి సిద్ధాంతములు మన యభిప్రాయములను ఒకటిగానుండెనా

యట్లుండుటయుసు అతనిభావము మనహృదయమున నిలిచియుండి ఆపద్యము పలు మాఱు జ్ఞప్తికి వచ్చును.

ఇట్లు కవి యభిప్రాయములన్నియు మనమంగీకరించుటకవకాశ మియ్యని, బుద్ధి, అనుభవము మొదలగువానిభేదమట్లుండఁగా, వీనికన్నను బలవంతముగానుండి మనుష్యులనహంకార త్యాగముచేయనీయనివస్తువు వేఱొకటి కలదు. అది నాగరకత. మనవేషము, భాష, నడత మొదలగు వాని స్వరూపము నిది నిర్ణయించును. అనేక కారణములచేత అప్పుడప్పుడు నాగరకతకు సంబంధించిన యభిప్రాయములు మాఱును మన పూర్వీకులు మగవారికిఁగూడ 'ఏలతేటి దాటులన్ బమ్మెరపోవఁదోలు తెగఁ బారెఁడు వెండ్రుక' లన్న నలంకారమునుకొనిరి, ఇప్పుడాఁడవారికిఁగూడ వెండ్రుక లెంత కుఱుచగా కత్తరించుకొన్న నంత నాగరకత యనుభావము వ్యాపించుచున్నది. ఇట్లేసను మనము నీతిని ధర్మమునైనను వదలుదుముగాని యనాగరకులముగా బైట వర్తింప సిష్టపడము. ఇతరులు మనలను నాగరకులనవలెనను నాశతో మన మెంతో కష్టపడుదుము. అసహ్యమునకైనను అంగీకరించి తిట్టవలసినవానిని సభలో పొగడుదుము. కాబట్టి, కవియొక్క పద్యములందనాగరకపుమాటలు—అనఁగా మన కాలమున నట్లు తలఁపఁబడినవి—ఏమాత్రమున్నను, అవి తటాలున అతని కవిత్వముచే మనకుఁ గలుగు మఱపును మఱపింపవు. అభిప్రాయము వేఱైననంతకష్టములేదు. వేమన పద్యములు ప్రజలయందీ నాగరకదృష్టిని పలుమాఱు గమనింపక వ్రాయఁబడినవగుటచే వాని వ్యాప్తికిఁ గొంత విఘ్నము కల్గినదని వెనుకనే చెప్పితిని. కావున కవిసహృదయులీయు పరస్పరము పట్టుకొనవలసినవాఁగు తీరిసామాన్యస్వభావము గమనించి మన్నించుచు అతఁడు తన స్వాతంత్ర్యమును కొంత వదలుకొనవలయును; అతనియందలి విశేష గుణములని యానందఫలమనుభవించుటకై వీరు తమ స్వాభ్యమును చాలవఱకు త్యాగము చేయవలయును. వేమన్న తనధర్మము నిర్వహించుటలో కొంత యుదాసీనము చూపెను; ఇప్పుడతనినిందిట్టి ఫలములేదు. మనమును అతఁడు మాజాతిని దిట్టినాఁడని, మా పద్ధతులు తిరస్కరించినాఁడని, మాకసహ్యమైన యనాగరకపు మాటలుచెప్పి నాడఁని, పులుచిపోలేక మననము చేయుచుంటిమేని, యతని యసాధారణ కవిత్వమునుండి కలుగఁగల యానందమను లాభమును పోఁగొట్టుకొనవారమగుదుము.

వేమన కవిత్వమందలి యసాధారణగుణములలో ముఖ్యమైనది భావముల తీవ్రత. అవియంత తీవ్రముగానుండుటకు కారణము ఆభావము లతనివే కాని యితరులవి కాకపోవుట. మనుష్యులలో ననేకులు ఎప్పుడును ఇతరుల భావములను తమపై నారోపించుకొనునారే. పదార్థములు మంచివి చెడ్డవి యను నభిప్రాయములను అందఱును తమంతట పరిశీలించి నిర్ణయించుకోలేరు. కావున నసేకవిషయములలో మన

మితరుల యభిప్రాయములే యను వాదము చేయవలసియున్నది. వంకాయ ఆరోగ్యకరమగునా కాదా యను విషయమున సామాన్యజనులందఱును వైద్యులయభిప్రాయమునే నమ్మవలయునుగదా. కాని యది నానాలుకకు రుచించునా రుచింపదా యను విషయమునఁగూడ ఇతరుల మొగముఁజూచి చెప్పవలసివచ్చెనేని, తక్కినవెట్లున్నను కవిత్వమునకది ప్రళయకాలము. ఈవిషయమున ప్రాచీనకవుల పారతంత్ర్యమును మొదలే విన్నవించితిని. ఇతరులకై వారు వ్రాసిన గ్రంథములలోనెల్ల సగానికి సగము కవిత్వము సున్న. ప్రాచీనులలో రసికులు కవులనుట, వారిగ్రంథములకంటె, చాటుపద్యములలో నెక్కువగాఁదోఁచును. అల్లసాని పెద్దిరాజు, తనప్రభువగు కృష్ణదేవరాయలను మనుచరిత్రము పీఠికయందెన్నియో తెఱఁగుల వర్ణించి, తనకతనియెడఁగల మెప్పు, గౌరవము, ప్రేమ మొదలగు భావములు ప్రకటింపఁ బ్రయత్నించెను. కాని రాయలమరణానంతరమింటిలో మూలఁగూర్చుండి యేడ్చుచు చెప్పిన "ఎదురైనచో తన మదకరీంద్రము డిగ్గి" అనుపద్యము మనమనస్సులను కరఁగించినట్లు పైపీఠిక పద్యములలో నొక్కటియును జేయఁజాలదనుట సహృదయ వేద్యము. కారణమిది శోకము పొంగిపొరలివచ్చినపుడు తనకొఱకే వ్రాసినది.అవి రామరాజభూషణుఁడు, రామభద్రుఁడు మొదలగువారి మొగములు చూచుచు వ్రాసినవి. ఈదోషము ఆధునిక కవులలోను అనేకులకుకలదు. విచిత్రములయిన కల్పనలు చేయఁగలవాఁడు కవియని యాకాలపువారు తలఁపఁగా, విచిత్రములైన భావములను జూపువాఁడు కవియని యీ కాలపువారు తలఁచుచున్నారు. భరతమాత రాటము, రాధాకృష్ణులు మొదలగు విషయములఁగూర్చి యీకాలమున బయలువెడలుచున్న యసంఖ్యపద్యములలో ముక్కాలుమ్మువ్వీసము కవిత్వము సున్న. వీరుచూపు భక్తి, ప్రేమ, శోకము మొదలగు భావములన్నియు సొంతముగా హృదయమందుద్భవించినవిగాక, రవీంద్రనాథుని నుండియో, యేసరోజినీదేవినుండియో యెరవుతెచ్చుకొన్న వగుటచేత, ఈ పద్యములు, చిన్నబిడ్డలాడు నాటకములవలె కొంతవఱకు వినోదముగాను చాలవఱకు అసహ్యముగాను ఉండును. వేమన యందిట్టి భావదాస్యములేదని వేఱుగ చెప్పఁబనిలేదు.

ఎప్పుడు భావమిట్లు సహజమయ్యెనో యప్పుడే భాషకొకవిధమైన బిగువును బలమును గలుగును. అది కృత్రిమమైన నదియు సడలి తేపలుగా నుండును. భావము నిండు కడవవంటిది. భాష దానిని పైకీడ్చుత్రాడు. అసలు కడవయేలేని వట్టిత్రాటిని ఎంత నెమ్మదిగా నీడ్చినను అది చక్కగా దృఢముగా మీఁదికి రాదు. ఊగులాడును; పురులుపడును; చేదువానికి చేయుట్లే తోఁచును. అట్లే భావదార్ఢ్యములేని భాషలో ధారయుండదు, పదములచేరిక యెగుడుదిగుడుగా నుండును; కంఠపాఠ

మనిపించును గాని కవిత్వమనిపించదు: అధికపదములు దొర్లును. వాడుకజాడగా కవిత్వమున అపశబ్దములకంటె అధికపదములు గలుగుట పెద్దదోషము. అపశబ్దములచే వైయాకరణుని ముఖము చెడును గాని కవి భావము చెడదు. అధికపదములచే తప్పక చెడును. తీవ్రమైన భావములు గలవానికే యట్టి తొడుకులేని భాష తెలియగలదు. అనగా తీవ్రమైన భావములుగలవారికెల్ల అట్టిభాష వచ్చునని కాదు. అసలు కవిగా సృజింపబడినవానికే యీ వ్యాఖ్య యన్వయించును. తీవ్రమైన భావములు మనుష్యుల కందఱికిని కలవు, కాని యాభావములను పైకి బెట్టవలెనని సప్పుడు మనకందఱికిని వచ్చునది కవిత్వముగాదు; వట్టి, కొందఱి కది నాలుకకే యంటియుండును. మఱికొందఱికది వ్రాతలోను గలదు. కవులనబడువారిలో ననేకులిట్టి వట్టివ్రాత వారే. బుద్ధిమంతులైన వారి కీరెంటికిని మందొకటే; చేతనైనంతవఱకును మౌనము వహించుట.

వేమన యిట్లు తీవ్రములైనభావములు, అడ్డులేనినాలుక కలవాఁడు కావుననే యితనిరచనలో భావము భాష యీరెండును ఒకటితోనొకటి పందెము వేసికొని కుప్పించి యెగిరినట్లు, హృదయమునుండి పైకివచ్చుచున్నవి. ఈవేగమును నిరోధించుటకు ఛందస్సు యతిప్రాసలు మొదలగు ఏనిర్బంధములకును చేతగాదు. ఇవి వానికి లొంగి పడుకొనవలసినవే గాని యవి వీనికి లొంగి కుంటుచు నడవనేరవు. కావుననే యందఱికివలె నీనిర్బంధములు సంకెళ్ళవలెనుండక, ఇతని కవితకు కడియములుంగరాల వలె అలంకారములైనవి. మఱియు కొన్నిచోట్ల పైనిర్బంధములను విడిచి తెగించి వ్రాసినను, మఱికొన్నిచోట్ల లేనినిర్బంధములను కల్పించుకొని, యంతే ధారాళముగా వ్రాసి, వేమన విచిత్రమైన దొమ్మరి లఘువులను చూపుచున్నాఁడు. మనలో వృత్తిజాతులందలి యక్షరసంఖ్యానియమమును ప్రాసనిర్బంధమునువదలి యతిమాత్ర ముంచుకొన్న చిన్నసులభమైన పద్యము ఆటవెలఁదిగదా. దానిలోను ప్రాసమును చేర్చుకొని యితఁడుచేసిన కఠినమైన సాము చూఁడుఁడు.

“ఆ. చదువులందు పాడి మొదవులందును స్త్రీల
పెదవులందు రాజ్యపదవులందు
ఆశలుడిగినట్టి యయ్యలు ముక్తులు......” (౧౪౭౯)

“ఆ. ఆకులన్నితిన్న మేక పోతులకేల
కాక పోయెనయ్య కాయసిద్ధి?
లోకులెల్ల వెఱ్ఱి పోకళ్ళఁ బోదురు......” (౨౨౩)

ఇతనియందలి యర్థముగాని కవితారహస్యములలో ఈ ఆటవెలఁది యొక్కటి. ‘ఇంత చిన్నస్థానములో, అంతగొప్ప భావములను, యతిస్థానములు వదలక, వెనుక

మంగు అతుకు, తిరుగుడాలు లేక, కత్తరించినట్లున్న శబ్దారములతో, ఎట్లితడు అచ్చుచేసినాడురా? యను ప్రశ్న పద్యములు వ్రాయుటకు చేయిసేసిన వారికల్ల లేగనిది. ఇతని పద్యములు చదివినతరువాత గూడ, అటవెలదిలో వ్రాసెదనని చేయి చేయువాడు నాకుఁ జూడఁగా జెల్లివాడు. శ్రీనాథుడపురూపముగా నిడేపద్యతిలో ఒక యాటవెలది చాటుపద్యము వ్రాసెను.

"ఆ. చిన్నచిన్నరాళ్ళు చిల్లరదేవుళ్ళు
నాగుసేటి నీళ్ళు వాఁపరాళ్ళు
పజ్జకొన్నకూళ్ళు సర్పంబులను దేళ్ళు
పల్లెనాటిసీమ పల్లెటూళ్ళు"

కాని యిట్టివి నాలుగైనను వ్రాయకమును పే, యతనికి రెడ్డిరాజుల మందు సభామందిరములలో చేయెత్తిపాడుటకు తగిన సీసపద్యపు గాంభీర్య ధైర్యములపై మనసుపోయినది. ఒకొక్కరి కొకొక్కజాతిపద్యమపై సమాజమగు సభీమాన ముండును. కాళిదాసు మందాక్రాంత, భవభూతి శిఖరిణి, తిక్కనకందము మున్నగు సిద్ధములే. తెలుఁగువానిలో తిరుపతి కవిచౌడప్ప, సుమతిశతకర్త, మొదలగు శతక కవుల నేకులు కందమందభీమాన మెక్కువగాచూపి, చక్కని పద్యములను వ్రాసిరి. ఆశ్వాసాంతమున్నసీసము అటు పైలదిపై నభీమానము సహజభాగములలో నొక్కటి. కాని కారణమును గనము. తమ యభిప్రాయమును స్పష్టముగా చిక్కులేక చెప్పఁగోరు వారెవరుగాని పెద్దపెద్ద వృత్తములను వాడరు. వానికి చేయిచేయుట యేనుఁగును గట్టినట్లు. కడుఘనుండ దానికి తిండి మొదగించుటయే పెద్ద కష్టము. కాఁబట్టి యేఅకలములనో తెచ్చి దాని పొట్టనింపవలసి యుండును. అగ్రభావములకు మిత్రయున్నదిగాని భావనతేను. కావున ఏవో శబ్దముల చెత్తనుజేర్చి పద్యములు నింపవచ్చును గాని యిసలువస్తువు చెప్పిక తప్పదు. కేమన యిట్లు మొదలు చేసుచు బేహారి కాఁడు. కావునదే తెలుఁగు ఛందస్సులలో నెల్ల చిన్నదియగు అటవెలది నితఁడు పరిగ్రహించె ననవచ్చును. కందములు, తేటగీతి మొదలగు పద్యములు గూడ నితఁడు వాడినాఁడు గాని వానిలో చాలకటికు ఈమగ్గు. ఈ చెక్కిన చక్కఁదనము, ఈ బిగువు, ఈసలుపు లేదు.

దీనిలో నితఁడు యతికిచ్చిన మర్యాద, అంచము, అగ్రస్థమైనది. అంధ్ర వాఙ్మయములో యతిని పరస్పర విరుద్ధముగా విచిత్రముగా వాడిన వారిద్దఱు; పెందటినాఁడు తిక్కన సోమయాజి, యతికావలసిన వారు ప్రయత్నముగా నితని కవిత్వమందు వెదకి చూడవలసినదే కాని, యది తప్పక యుండుమండినను సామాన్యముగ చేతికిఁ దక్కదు. అయినను సారముగా పాదమధ్య మందొకచోట పదము

నిలుచుట యతియని ప్రాచీన నియమము. దానిని వదలుకొని తెలుగువారు, అట్టిచోట మొదటి యక్షరము వరకు సాన్నిత్తి కాకుండగు నని యొక ముండికట్టు పట్టుకొన్నారు. వారి ప్రీతిని వదలించుకొలేక తిక్కన, యతి వచ్చినదనుకొని ముందుకు వెడలినాడు.

"గురుభీష్మాదులు సూచుచుండ సభమీకున్
నీకు నాడట్లు మున్కురులై చేసిరి యంతచేసియును
పశ్చాత్తాపముంబొంద నోపర........"

(భారతము, ఉద్యోగపర్వము.)

అన్నప్పుడు అప్పకవీయము చేతలేనివారికిందలి యతి కాన్పింపదు. ఈతప్పించుకొని తిరుగు కౌశల్యము తిక్కన కబ్బినట్లు మాకెవరికిని అబ్బలేదు. కాని యామార్గమే కొంతసులభమని తిక్కన వారందఱు నాత్రోవనే త్రొక్కిరి. నేనెఱిగినంతవఱకు వేమన్న యొక్కడే ఈవిషయమున తిక్కన కెదురు తిరిగిన వాడు. ఎక్కడికి యతియుండవలయునో యక్కడికి పదమే కాదు, అభిప్రాయమును తెగినిలుచును. వెంటనే అన్యాక్షరావృత్తియు తడవుకొనక్కఱలేక సిద్ధముగా దాపురించును. లేదా ప్రాసము సిద్ధము. చూడుడు!

"ఆ. కడుపు బొరగించి కన్నులు మూసించి
ఒట్టిబిగుసుకొన్న బీదయోగి
యమునిబారిగొట్ల యశ్రమేమి సేయును..." (౭౩౩)

"ఆ. కోరికట్టి తెచ్చి క్రొత్తపుట్టము గట్టి
కొండమెచ్చు కల్ల కొంచివన్ని
నీతిహీను నొద్ద నిర్భాగ్యులుందురు..." (౧౭౦౧)

ఇతని భావము లెల్లను కృత్రిమములు కానివో, యితని భాషయునట్లే. ఇదే నిజమైన యచ్చతెనుగు. ప్రాచీనులకు సంస్కృతమువలె, ఆధునికులకు ఇంగ్లీషువలె, స్వభాషా స్వరూపమును చెఱుచునట్టి అన్యభాష యేదియు వేమన్న యెఱుగడు. కావుననే, యోగరహస్యములను తెలుపును పారిభాషిక పదములతో నిండిన పద్యములు తప్ప, తక్కిన యేమాట చెప్పినను, తెలుగు మాటలాడనేర్చినవాని కెవ్వనికిని ఇతని పద్యము లర్థము కానివి యుండవు. గొప్ప తత్త్వవిషయములు చెప్పునప్పుడును ఇతని ధారయిట్లే యుండును. 'ఈ సౌలభ్యమందే అనన్యసాధారణమయిన యతని కవితా శక్తి యడగి యున్నది.' తాను చెప్పు ప్రతిన్యాయమునకును ఒక యుపమానము తప్పక యుండును. ఆ యుపమానములు గూడ ఊహాకల్పితములుగాక, చుట్టుచుట్టు ముట్టుగల వస్తువులగుటచే, వాని సొగసును బిగువును అందఱు ననుభవించి యానందింతురు. ఇదివఱకే యెక్కువ యుదాహరించితిని, కాని మఱి రెండైనను ఉదాహరింపక యుండలేను.

"ఆ. పసుల వన్నె వేఱు పాలేక వర్ణమౌ;
పుష్పజాతి వేఱు పూజ యొకటి;
దర్శనములు వేఱు దైవ మదొక్కటి..." (౨౪౭౦)

"ఆ. తల్లి దండ్రి చావఁ దా వారితోఁ గూడి
యిల్లు పట్టి యున్న యింపు లెల్ల,
కొండమీఁది దొంగ కూడడిగిన యట్లు..." (౧౭౫౧)

ఇట్టి యాయుఁ గలవాని యుక్తిప్రాసములతో మన మేకీభవించిన నేమి? ఏకీభవింపకున్న నేమి! ఒక మాఱు విన్న తరువాత పండితుఁడు గాని పామరుఁడు గాని దీనిని మఱవఁగలఁడా! సంపఁగిపూవుల వాసన తలనొప్పి దేవచ్చును. కాని యేమి చేయఁగలము? ముక్కు మూసికొనవచ్చును? కోపము వచ్చిన పెరటిలోని చెట్టును గొట్టివేయవచ్చును కాని మానవుని మనస్సులో నెక్కడికిఁ బోయినను పూచిన సంపఁగి! వాసనలే! వేమన వైఖానసుల నంగీకరింపని నాస్తికత్వముతోడి బ్రతుకును అంతే.

ఇతని కవిత్వమును కొంత మెఱుఁగు పెట్టి దానిని దుర్వారగుణములుగల దానినిగాఁ జేసినది హాస్యము. మనలో నయముతోడి హాస్యము లేదని మొదలే విన్నవించితిని. నవరసములలో హాస్యమును గూడఁ జేర్చియున్నను, ప్రాచీనుల హాస్యము అసహ్యములను అసభ్యములను వర్ణించుటయందు మాత్రము చరితార్థమైనది. కావుననే హాస్యరసప్రధానములగు ప్రాచీన ప్రహసనములను చదువుట కిప్పటి నాగరికత గలవారు రోయుచుందురు. ప్రాచీన నాటకములలో కొంచెము నాగరికతగల హాస్యమును జూపుటకై యేర్పడిన పాత్రము విదూషకుడు కాని వాని హాస్యముగూడ, ఎద్దు మొద్దు తనము, తిండిపోతుతనము—వీనిచే చెప్పబడునట్టి అసహ్యపు నవ్వే. కాళిదాసు మొదలు ఇట్టి పద్ధతిని కొంతవఱకు తప్పించి మాళవికాగ్నిమిత్ర నాటకమున కొంత జాణతనము, ముగ్ధతనముగల విదూషక పాత్రమును తయారు చేసినట్లుగాని, సంప్రదాయజ్ఞులు దానిని ఖండించుటచేతఁ గాఁబోలు, తరువాతి నాటకములలో యథాప్రకారముగా తిండిపోతు విదూషకునినే యచ్చుగ్రుద్దిరి. తరువాతి వారును సరి. తెలుఁగువారమగు మనము అన్నివిధముల సంస్కృతము వారినే యనుసరించిన వారము. అవిమారక పాత్రమే యట్టి చెక్కుచెదరక కీర్తిశేషులగు శ్రీకోలాచల శ్రీనివాసరావుగారు మొదలగు ఇప్పటివారి నాటకములలోఁ గూడ అవతరించి వచ్చినది. చక్కని హాస్యమును సృజించుట సామర్థ్యము గాని, దానిని విని కడుపునిండ నవ్వుటకు శక్తిగాని మనలో లేకపోలేదు. ప్రాచీన సంస్కృతాంధ్ర పండితులలో సభ్యముగా, చాతుర్యముతో, వినువారి కడుపులు చెక్కలగునట్లు నవ్వింపఁగల

వారిని నేనెఱుఁగుదును. కాని సాహిత్యమునను, జీవితమునను వేఱు చేసికొన్న వారలకు చేత, వేషము పట్టుకొని వ్రాయనుపక్రమించిన వెంటనే యొక్కఁడగేరి బోనుమడులను అప్పుడు మనవారికి దాఁపురించెను. మఱియు సంప్రదాయమునకు దాసులై యభిప్రాయములందును భావములందును స్వాతంత్ర్యము లేనివారివద్ద హాస్యమునకు అవకాశమును చాల తక్కువ. హాస్యమునకు మూలప్రవృత్తి యితరులయందలి తప్పులను వెలికి తెట్టుట. అందును తప్పుకలదను నభిప్రాయమే సామాన్యజనులకు లేనట్టి చోటులందలి తప్పును ఆకస్మికముగా వెలికి దీసినప్పుడు హాస్యమునకు ఎలమెక్కువ. ఎట్టి సూక్ష్మదృష్టి గలవాఁడు తన యందలి తప్పులను తాను గమనించి, చెప్పుకొనక, తనలోనే నవ్వుకొనును. అట్టిచోట తన దేశము, భాష, ఆచారము, విద్య ఇత్యాదులన్నియు నిష్కల్మషములని దృఢముగా నమ్మినవారికి, ఇతరులందలి తప్పులను గమనించు సామర్థ్యమో సంప్రదాయమో యున్నను అందులో నారియు అసహ్యము జనించి తిట్టఁగలరు కాని నవ్వింపలేరు. కావుననే మొన్న మొన్న వీరేశలింగము పంతులుగారి వ్రాఁతలు వెలువడువఱకును తెలుఁగు భాషలో సరియైన హాస్యము పుట్టకపోయెను. వారిహాస్యమునందును సంఘసంస్కరణస్పృహ ప్రబలముగా నావేశించి, స్వదోషదృష్టిని చాలవఱకు తప్పించుటచేత, తిట్లు ఎత్తిపొడుపులును ఎక్కువై రసము చెడినది. ఒకరితప్పులను వెలికిబెట్టి వల్ల హాస్యము గానే . వెలఁ బెట్టుటలోఁ గూడ మార్గమున్నది హాస్యమును గల్పించుటయు నొక శిల్పము. ఇంకొక గారలతో మాత్ర మిత్రులుగానో యట్లే తప్పులు పట్టిన మాత్రమున నితరులు నవ్వరు. అది హాస్యము శిల్పమాత్రమే యగుచుండును. హాస్యమువలన గలుగు సానుభూతి సంస్కారమైనను ఆది ముఖ్యోద్దేశముగాఁ గలవాని వ్రాఁతలో హాస్యముండదు; నీతిని బోధింపవలయు ననియే పద్యములు వ్రాయువారి వ్రాఁతలో కవిత్వము లేదు. వారిదృష్టియంతయు ఫలముమీఁద నుండును గాని శిల్పముమీఁద నుండదు. వీరేశలింగము పంతులుగారి హాస్యరస మిందువలననే చెడినది. వారి ప్రహసనము లనుచదివి నవ్వుటకు సామాన్యముగా సాధ్యముగాదు. నిజముగా తెనుఁగుభాషకు మొట్టమొదట హాస్యరసము చవిచూపిన ధీరుఁడు గురుజాడ అప్పారావుగారే. వారి 'కన్యాశుల్క'మందున్నంత హాస్యరసనైర్మల్యము తక్కువ యొవరి గ్రంథములందును లేదనుట యతిశయోక్తి కాదు.

వేమన్నయును గొప్ప బోధకుఁడును సంస్కర్తయుఁ గావున అతని యందును హాస్యరసము కలుషితమై యున్నను, అందందు సహజముగా హాస్యరచనలు చేసినను, తెగిన గాలిపటమువంటి స్వతంత్రబుద్ధి కలవాఁడు కావున, ఒక్కొక్కమాఱు తన పని తాను మఱచి స్వచ్ఛమైన హాస్యముతో తృప్తి కలిగించుకొనును.—

"ఆ. పాలసాగరమున పవ్వళించినవాఁడు
గొల్లయిండ్ల పాలు కోరనేల ?"

యను ప్రశ్న వచ్చినది. తక్కిన సమయములందు ఇవన్నియు "బూటకపురాణ కథలు" (౨౭౧౨) అని చెప్పియుండును. కాని యిప్పుడా యుద్రేకము లేదు. ఇప్పటి జవాబు వేఱు :—

"ఎదుటివారి సొమ్ము లెల్లవారికి తీపు..." (౨౫౦౯)

ఇది విన్నవాఁడెంత కృష్ణభక్తుఁడైనను నవ్వక యుండలేఁడు. 'గొప్పగురువులు ఊళ్ళలోనుండరు గాని కొండ గుహలలోనుందురు. వారియాశ్రయములేనిది ముక్తి మార్గము దుర్లభము' అని యెవఁడో యన్నాఁడు. ఔను నిజమని వేమన్నయు నన్నాఁడు;—

"ఆ. గుహలలోనఁ జొచ్చి గురువుల వెదకంగ
క్రూరమృగ మొకండు తారసిలిన
ముక్తిమార్గ మదియె ముందుగాఁ జూపురా..." (౩౩౨౭)

సామాన్యముగా ఇతరులలోపములనెత్తి ఖండింపఁబూనుకొన్నప్పుడు గూడ, దాని కెంత గావలయునో యంతటితో తృప్తిఁబొందక, యితరులకు నవ్వు గలిగింప వలయునను నుద్దేశముచేతనే కొన్ని కొసరుమాటలు చేర్చి వ్రాయుట యితనిపద్ధతు లలో నొక్కటి. లోభివానినడుగుట నిష్ఫలము; గొడ్డుటావును బితికినట్లు; మేక మెడ చన్ను గుడిచినట్లు — అని చెప్పినఁజాలును గదా. ఇతని కంతటితో తృప్తిలేదు.

"ఆ. గొడ్డుటావుఁ బితుకఁ గుండ గొంపోయిన
పండ్లు రాలఁ దన్ను ; పాలనీదు.
లోభివానినడుగ లాభంబు లేదయా..." (౧౦౩౩)

"ఆ. మేక కుతుకఁబట్టి మెడచన్ను గుడువఁగా
ఆఁకలేలమాను నాశ గాక,
లోభివాని నడుగ లాభంబు గలుగునా?..." (౨౩౨౨)

ఇందు కుండఁగొంపోవుట, కుతికఁబట్టుట మొదలగునవి పాలు త్రాఁగఁబోవు వాని యాత్రమును స్పష్టముగాఁ జూపి, వాని యజ్ఞానమునకు మనల నవ్వించును.

ఈ హాస్యప్రియత్వమునకుఁ జేరినదే వేఱొకశక్తి యితనియందుఁ గలదు. అందఱికిని దెలిసిన సామాన్యన్యాయమునే గంభీరముఖముతో రెండు పాదములతోఁ జెప్పి, మూఁడవపాదములో దానిని దలఁపని తలంపుగా శ్రోతల్రోవకు తటాలున త్రిప్పి చెప్పుట. ఉపవాసమున్న యెడల దేహమందు జీర్ణముగాని మలములన్నియు జీర్ణమగు నని వైద్యశాస్త్రము. వేమన్నయు నిట్లే తన పద్యము మొదలుపెట్టెను.

"ఆ. కూడు బెట్టుకున్న కుక్షిలో బొరాగ్ని
భక్షణంబు చేయు గుక్షిమలము"

ఈమాట విన్నవారు 'ఏమిరా! వేమన్న ఉపవాసద్వేషియే. ఇంతలో తన యభిప్రాయమును మార్చుకొన్నాడా? అట్లైన మనశాస్త్రములు బ్రతికినవే!' యని సంతోషించుసంతలోనే పిడుగువలె మూడవపాదము కొంప పడి నిరాశ చేసినది.

"కూడు విడిచి మలము గుడుమురా యుపవాసి..." (౧౧౫౫)

దీనిని విని పుణ్యము నొచ్చుకొనువారే యక్కువయైనను నవ్యాంగల రసికులును కొంచబుండుదురు. కాని యీక్రిందిపద్యమునువిని నవ్వనివాడుండడు.

✓ "ఆ. సకలతీర్థములను సకల యజ్ఞంబుల
తలలు గొరుగకున్న ఫలము లేదు.
మంత్రజలముకన్న మంగలిజలమే మెచ్చు!..." (౩౭౭-ఆ)

వేకవితాధారి, హాస్యము—వీనికి తోడు ఇతని నాలుగు నాంధ్రదేశమున నాచంద్రార్కముగా జేసినవి ఇతనినీతులు. ఇహలోకమున ఇతరులకును, తనకును సౌఖ్యమును గలిగించునవి నీతులని మొదలే విన్నవించితిని. కాన ఇతని నీతులును స్వార్థములని పరార్థములని రెండు తెగలగును, తత్త్వవాదములకువలె ఇతని నీతులకును అనుభవమే మూలముగాని పుస్తకములు కావు. కావునవే యవి యస్వామును ఇప్పుడును అనేకులకున్నట్లు, ఇతనికి, పుస్తకములు వ్రాయుటకును ఇతరులకుపన్యసించుటకును మాత్రము కాదు. మంచిచెడ్డలను రెంటిని తాను జేసి యంచలితత్త్వమును చక్కగా నెఱిగి, యితరులకు బోధించినవాడగుటచే సామాన్యనీతిగ్రంథములలో లేని తీవ్రత యితనిపద్యములలోఁ గలదు.

"ఆ. విన్నవానికన్న కన్నవాడధికుండు
కన్నవానికన్న కల్గువాడు"? (౩౧౮-ఆ)

అనునూట యితనినీతులంచును అన్వయించును.

నీతులు పరార్థములని స్వార్థములని రెండు తెఱంగులంటిని. కాని మనకీ ధర్మశాస్త్రకారులమతము పరీక్షించిన నన్నియు స్వార్థములే యగును. పరోపకారమెందుకు చేయవలయును? అని యడిగిన నీకు పుణ్యము వచ్చునని వారందురు. పుణ్యమునకు ఫలము ఇహపరలోకసుఖములందు సుఖము. ఇట్లే పరుల కపకారముచేసిన పాపము వచ్చును. ఫలము నరకాదులు. కావున ఇతరులకు సుఖము గలుగఁజేయుటచే తనకు దానివలన సుఖముగల్గునను నాశయు, దుఃఖము కలుగఁజేయకుండుటచే తనకు దాని వలన దుఃఖముగల్గుననుభవమును నీతిసామాన్యమునకు మూలముగా మనలో నేర్పడినవి. కావున పరార్థనీతులును స్వార్థమే. తనవలన ఇతరులు సంతోషించిన తనకు

సంతోషము కలుగవలయును, ముఖ్యముగ కలిగిన తాను సుఖింపవలయును' అను నుదారభావమున్న ప్రజలలో వ్యాపింపజేసిన నీతిగ్రంథములు ప్రాచీనులలో నవును. ఇట్టి స్వార్థబుద్ధితోనె వారు ఘనమైన నీతికార్యము లన్నో చేసినారనుట సత్యమే. దానిచే సామాన్యముగా జనులలో నిస్వార్థకంటె నెప్పుడు పరోపకారబుద్ధి యెక్కువగా నుండెననుటయు నేను నులచి పోలేను, కాని తనపనిచే ఇతరులకుం గల్గు సుఖమునకంటె తనకుకలుగంబోవు సుఖమునందే దృష్టియెక్కువగానుండుటచే, ఇట్టిపనులు నిష్కల్మషముగా తృప్తికరముగా నుండవు. ఇప్పుడు సర్కారివారి బిరుదుల నాశించి సత్రములు గట్టించు వానికి ఆబిరుదు లభించిన తరువాత ఆసత్రము గోడలెప్పుడు పడిపోయినను చింత యక్కరలేదు గదా. ఇట్లే స్వర్గాది సుఖముల నాశించువారికి, ధర్మశాస్త్రములం దేపరోపకారము చేయవలెనని చెప్పబడినదో యదిమాత్రము చేసినం జాలును. తక్కువ యక్కరలేదు. అదిగూడ ఎంతసులభము చేసికొనుటకు సాధ్యమో యంతయుచేయుదురు. గోదానముచేసిన పక్షమున, అది పాలుపిండినను, ఎండినను, మనస్వర్గలోకప్రయాణముగానుండు వైతరిణీనదిని దాటించుటకై తనకు అక్కడి దివ్యగోవు సిద్ధముగా నిలచియుండును. కాని గోవులేనప్పుడు దానికి బదులు సువర్ణదానముచేయవచ్చునని ధర్మశాస్త్రములే కలవు. సువర్ణములేనప్పుడు వెండి కావచ్చును. ఇంతేవెండి యింతయుండవలయునని నిర్ణయములేదు. ఇప్పటికైనను రెండణాలనాణెము వెండిదే. అదిలేనప్పుడు రెండణాలరాగినాణెములు. వానిలో ఒకటి రెండు తగ్గినను బాధలేదు. కట్టకడపటనది యొకబొట్టుబిళ్ల క్రిందికిదిగును. కాబట్టి ఈపద్ధతి ప్రకారము ఒకగోవునెల ఒకబొట్టు! దానిని దానమిచ్చినను గోదానము చేసినట్లే. కాని యాబొట్టునుగూడ మూడు దమ్మిడీలుగా పగులగొట్టవచ్చును గదా. మితవ్యయము కులధర్మముగాంగల వైశ్యశిఖామణి యొకడు దీని మఱచిపోలేదు. గనుక అతడు తాను గట్టించిన సత్రములో భోజనమైన తరువాత బ్రాహ్మణులకు తప్పక నిత్యమును తాంబూలములో ఒకదమ్మిడి పెట్టి 'సువర్ణపుష్పదక్షిణ' సమర్పించుచున్నాడనుట యెఱుగుదుము! కాబట్టి యిట్టి స్వార్థమైన పరోపకారములలో ఫలమెక్కువ యుండదని చెప్పంబనిలేదు.

వేమన పరార్థ నీతులందు ఈస్వార్థదృష్టి చాల తక్కువ. 'ఇంతుకంతబోవ మీశ్వరార్పణమున్న పుణ్యలోకమునకుం బోవు నతడు',(౩౮౫) ఇత్యాదిగా నొకటి రెండుమాటలు చెప్పినను మొత్తముమీఁద లంచమాసపెట్టియో, భయపెట్టియో, పరోపకారము చేయించుట కతనికిష్టములేదు. పుణ్యము, పాపము అను భావములు మనుష్యులు కల్పించుకొన్నవే కాని దేవుడు చేసినవి కాదని యతనిమతము.

ఆ.వె. మేనమామబిడ్డ మేనిపెండ్లామాయె
అఖిలమందు తల్లియాయెనదియు,
కలసిన పుణ్యంబు కలదన్న దోషంబు... " (వే.శ.౧౬౩-౪౦౧౦)

మనుష్యులకు సహజముగా ఇతరుల దుఃఖమునకు దుఃఖించుట, సుఖమునకు సంతోషించుట, యను సుదారగుణములును గలవు కావున అట్టి దుఃఖమును బోగొట్టి సంతోషమును గలిగించుటచే తనకుఁగలుగు సంతోషమే పరోపకారమందలి పరమార్థము. ఇదికూడ స్వార్థమే కదా యను సూక్ష్మతార్కికుల వాదముతో మనకు పనిలేదు.

ఇట్టి పరార్థకార్యములలో వేమన్న కెక్కువ యభిమతమైనది ఔదార్యము. ఇతరులు తన్ను యాచించుటకు ముందే దానము చేసినవాఁడే దాత యని యితని యభిప్రాయము. ఈవిషయమునఁ దితఁడు అగ్రగామియని యిదివరకనే విన్నవించితిని గదా. కావుననే యితనికి లోభివారిమీఁద చాల అసహ్యము పుట్టినది. సాధ్యమైనచో ప్రపంచమందలి లోభుల నెల్ల పట్టిచంపినను పాపము లేదని యితఁడు తలఁచినట్టున్నది. వారిని చంపుట కితనిమందు —

"ఆ. లోభివానిఁ జంప లోకంబులోపల
మందు గలదు, వేఱుమంత్రము గలదు,
పైకమడిగినంత భగ్గునఁబడి చచ్చు..." (౩౮౦౦)

ఇంక యసహ్యమునందును హాస్యము లేకపోలేదు. ఇంకను వినుఁడు.

"ఆ. పిసినివాని యింటఁ బీనుఁగు వెడలిన
కట్టె కోలలకును కాసులిచ్చి
వెచ్చమాయెననుచు వెక్కివెక్కి యేడ్చురా......" (౨౫౨౬)

ఇంత యుదారబుద్ధియున్నను వేమన్నకు పాత్రాపాత్రవివేకము లేకపోలేదు. దానమున కెవఁడు పాత్రము అని నిర్ణయించునప్పుడు ఇతనికి కులము, జాతి, మొదలగు వానిమాట యుల్లేఖించఁడు; గుణము గూడ నక్కఱలేదు. ముఖ్యమైనది పేదతనము. అదియున్న తక్కిన దేమున్నను లేకున్నను ఆతఁడు పాత్రమే.

"ఆ. దోసకారియైన దూషకుఁడైనను
పగతుఁడైన బీదబాపఁడైన
అట్టి లేనివాని కీఁదగు నొప్ప
ధనికునకు నొసంగఁదగదు వేమ" (౨౦౯౫)

అన్నదానమును గూర్చి యితని మతము ముందలే యుదహరించితిమి. దీనికి తరువాత కన్యాదానముపై నితని కభిమాన మెక్కువ. స్త్రీప్రజ యుత్పత్తికిఁ పెట్టు పూర్వకాలమందు తక్కువ యని కానవచ్చుచున్నది. మఱియు బలవంతులగు మనవారు పలువురు బహుపత్నీవ్రతము నవలంబించి యుండిరి. కావుననే యా కాలమందు మగవారు పెండ్లికొఱకు కష్టముల కడలు పూర్వకాలపు వారిప్పుడును వింతగా చెప్పుదురు. అప్పటి పెండ్లి కన్యాదానము. ఇప్పుడది వరదానముగా పరిణమించినది—అనఁగా వరదక్షిణలు మొదలగునవి యాపేక్షింపక ధర్మబుద్ధితో పెండ్లిచేసికొన్న వారికే; కాని

వారికి వరకన్యాక్రయమే. ధర్మశాస్త్రములు వ్రాయుకాలము పోయినది గాని లేకున్న, ఏనియు వరదక్షిణలాశింపక పేదల యింటిపిల్లను పెండ్లి చేసికొన్నవారికి జన్మాంతరమందు స్త్రీలోకాధిపత్యము వచ్చుననియు, వరదక్షిణ లీయలేదని తిరస్కరించు వారికి ఆచంద్రార్కము అన్ని నరక బాధలును ఏకకాలమునఁ గలుగుచుండు ననియును నేనిప్పుడు శాస్త్రములు వ్రాసి పరాశరుల పేర్లు పెట్టియుందును. ఇప్పటి యాఁడుబిడ్డల తండ్రులకష్టమును, కొడుకులుగన్న తండ్రుల క్రొవ్వును, దేవుఁడు చూచుచున్నవాఁడేని నేను ధర్మశాస్త్రము వ్రాసినను వ్రాయకున్నను వైఫలములతేఁడు తప్పక యియ్యవలసియున్నది. వేమన కాలమందీస్థితి విపరీతముగానుండెను. ఐశ్వర్యవంతులెల్లో తమయింట్లకు భార్యలను కొండ్రదను తెచ్చుకొనుచుండిరి. కాని పేదలకు పెండ్లియగుట కష్టముగా నుండెను. కావుననే యీ దానముగూడ ధనవంతులకు చేయరాదనియు పేదలకే చేయవలయుననియు వేమన శాసించెను. ఇట్లుచేయుట ధర్మమే కాదు, ఇందుచే సుఖమును గలదు.—

"ఆ. కలిమిఁజూచి యియ్యఁగాయమిచ్చినయట్లు
సమునకియ్యనదియు పరసతనము
పేదకిచ్చువన్నువు పెనవేసినట్లుండు..." (౯౭౦)

నిజముగా పరులకుపకరింపవలె నను జ్ఞానమున్నవానికి, పరులను పీడింపరాదను భావము వెంటనే యుండును. ఈ యహింసా వ్రతముపై వేమన్నకు చాల ప్రేమ.

"ఆ. జీవి జీవిఁ జంప శివుని జంపుటె యగు
జీవుఁడరసి తెలియ శివుఁడె కాఁడె..." (౧౬౨౮)

కావుననే యితఁడు యజ్ఞకర్మములను చాల నిందించెను. స్పష్టముగా హింస కానవచ్చుచున్న ఈ యజ్ఞములను జైనులు, బౌద్ధులు మొదలుగా నందఱును మొదటి నుండియు ఖండించిరి.

"యూపం కృత్వా పశూన్ హత్వా కృత్వా రుధిర కర్దమమ్
యద్యేవం గమ్యతే స్వర్గే నరకే కేన గమ్యతే!" *

(తిలకమంజరి పీఠిక. పు. ౮.)

యని ధనపాలకవి యనెను. వైదికకర్మములందు శ్రద్ధాభక్తులుగల బ్రాహ్మణులలోనే మాధ్వులు ప్రత్యక్షముగా పశువును జంపుట వదలి, పిండితో పశువును జేసి కార్యము నెఱవేర్చుచు, అహింసాధర్మమున తక్కినవారికంటె నొకమెట్టు ముందుపడిరి. శ్రీవైష్ణవులలో తెంగలవారు యజ్ఞము లనావశ్యకములని వ్రాసి వైచిరి. తక్కినవారిలో యజ్ఞములు చేయువారు యపురూపమైనారు. కాని

* యూపస్తంభము నాటి, పశువులను జంపి, నెత్తుటబురదను గలిగించి ఇందుచే స్వర్గమునకుఁ బోగలమేని నరకమునకేల పోవువాఁ డొకఁడు! అని తా||

శాస్త్రములకేమో యజ్ఞములలోని హింస హింస కాదని చెప్పుకొనుచున్నారు. వేమన్న కీహింసమాత్రమే కంటు. తనశత్రువునుగూడ హింసించుటకు కష్టములేదు.

"ఆ. చంపఁదగినయట్టి శత్రువు తనచేత
చిక్కెనేని కీడు చేయరాదు.
పొసఁగ మేలుచేసి పొమ్మనుటే చాలు...!" (౧౪౯౪)

నిజమే. శత్రుత్వము చావవలయునే కాని శత్రువు చావవలయునని కోరుట యన్యాయముగదా. ప్రకృతము మనుష్యులింతమారను అహింసావ్రతమును పాలింపఁ జాలరు కాని, యెవఁడిట్లు చెప్పెనో యతనినేఁగనే గొఱ్ఱెలు, బఱ్ఱెలు బలియిచ్చుట నైనను నిలుపఁ బ్రయత్నించుట వేమనయందభి యభిమానముగలవారికెల్ల ముఖ్య ధర్మమనుటలో సందేహము లేదుగదా.

ఇతని వ్యావహారిక నీతులలో స్వానుభవము, వివేకము, ఇంకను ఎక్కువగాఁ గాన వచ్చును. మనుష్యులకీలోకమందు నెమ్మదిగా బ్రదుకుట కావశ్యకములగు ఓర్పు, వివేకము మొదలగు గుణములనివి బోధించుచు నందఱికిని ప్రియములుగా నుండును. చూడుఁడు; శౌర్యము మంచిదే, కాని యిది సమానులవిషయమందు మాత్రము పనికి వచ్చును. తనకంటె దుర్బలులైన వారియెడల శౌర్యమును జూపుట పేఁడితనమే యని యందఱంగీకరింతురు. తనకన్న బలవంతులయెడ ప్రయోగించి చెడినవానిని జూచి 'బలే' యని మెచ్చుకొనువారు కొందఱున్నను అది యవివేకమనువారే యెక్కువ. వేమనయు నీ వివేకుల గుంపులో చేరినవాఁడే.

"ఆ. ఎనుటి తన్నుబలంబు లెంచుకోలేక
దీకొని బలమున నెదిర్చెనేని
ఎలుగు దివిటీసేన చేర్పడు చందంబు..." (౬౪౬)

కావున,

"ఆ. అనువుగానిచోట నధికులమనరాదు,
కొంచెముండు టెల్ల కొదువగాదు,
కొండ యద్దమందు కొంచమైయుండదా?..." (౧౨౫)

ఇట్లే యితరుఁడెవఁడైనను తన్ను దండించినయెడల సహింపక తిరుగఁబడు టయు శౌర్యముగానే తోఁపవచ్చునుగాని, అట్లు దండించుటవలన తనకు మేలేయగు పక్షమున సహించుకొనియుండుటయే వివేకమని వేమన్న మతము;

"ఆ. చాకి కోకలుదికి చీకాకుపడఁ జేసి
మైలఁ దీసి తెల్ల మడిచినట్లు
బుద్ధిఁ జెప్పువాఁడు గ్రుద్దితే నేమయా?..." (౧౫౦౨)

పై రెండువిధముల నీతులను సాక్షాత్తుగాఁ జెప్పుట యొకత్తిఱు. వాని నాచరించుటచేతను విడుచుటచేతను గలుగు ప్రాపంచికస్థితులను ఉన్నదున్నట్లుగాఁ

జెప్పి, అమూలముగా ప్రీతులను వ్యంజింపఁజేయుట యంతకన్న బలవంతమైన కవితా మార్గము. వేమనకీమార్గమందాశ యెక్కువ. శక్తియు నెక్కువ. చూడుఁడు.—

"ఆ. అలిమాటలు విని అన్నదమ్ముల రోసి
వేఱె పోవువాఁడు వెఱ్ఱివాఁడు
కుక్కతోఁక బట్టి గోదావరీఁదునా?......" (౨౯౮)

అని స్పష్టముగాఁ జెప్పుట యొక విధము. ఈక్రింది దంతకన్న బలవంతమైన ధ్వనిమార్గము.—

"ఆ. ఆలివంకవారు ఆప్తబంధువులైరి
తల్లివంకవారు తగినపాటి,
తండ్రివంకవారు దాయాది పగవారు..." (౩౦౦)

ఇట్లే ప్రపంచమందు పలుకుబడి, మర్యాద సంపాదించుటకు తక్కిన యన్నిటికన్న ద్రవ్యము ముఖ్యము గావున దానిని సంపాదింపుఁడని స్పష్టముగాఁ జెప్పుటకన్న ఈక్రిందిపద్యమునందలి వస్తుస్థితికథనము ఎక్కువ ఫలకారి.

"ఆ. కులము గలుగువారు గోత్రంబుగలవారు
విద్యచేత విఱ్ఱవీఁగువారు.
పసిఁడి గల్గువాని బానిసకొడుకులు..." (౧౧౩౮)

ఇట్టి మఱీ రెండు పద్యములు.—

"ఆ. పనస తొనలకన్న పంచదారలకన్న
జుంటితేనె కన్న జున్నుకన్న
చెఱకురసముకన్న చెలిమాట తీపురా..." (౨౪౦౪)

"ఆ. జారపురుషునకును జాజిపూవులతోఁడ
పాన్పు వేయునయ్య ప్రాఁతలంజ,
సొంతమగనిమీఁద చింతనిప్పులు చల్లు..." (౧౫౯౬)

మఱియు వట్టి యుపమానములనే చెప్పి, విషయము చెప్పక, వ్యంజింపఁజేయుట యితని యింకొక విచిత్రమార్గము.

"ఆ. తిరుమలకును బోవఁ దురక దాసరి గాఁడు;
కాశికేఁగఁ బంది గజము గాదు,
కుక్కసింగమగునె గోదావరికిఁబోవ..." (౧౯౪౪)

"ఆ. పొట్లకాయ రాయి పొడుగు త్రాటనుగట్ట
లీలతోడ వంకలేక పెరుగు,
కుక్కతోఁకఁగట్టఁ గుదురునా చక్కగా..." (౨౬౧౫)

ఇట్లు ధర్మము, తత్త్వము, నీతి, పరమత ఖండనము మొదలగు నేవిషయములు చెప్పినను ఇతని పద్యములందు అనన్యసాధారణమైన సారళ్యము, ధారాళత, చెక్కడపు పని, నిర్లక్ష్యము మొదలగు కవితాగుణములు నిండియుండును. ఇతని యేపద్యమును

విన్నను నిలిచి తటాలున అగ్రపంక్తి కెగిరి యొకవాక్యమైన చూపెసంగుటను తెలుఁగుమాటలాడువానికెవ్వనికిని సాధ్యముగాదు. ఈయాకర్షణశక్తి యితనియందున్నంత తక్కినవారెవరియందును గానరాదు. తాను జెప్పుమాట యితరులహృదయములయందు పడి జారిపోక యందే యంటుకొనునట్లు చేయుటయే కవికితరులయందు లేని భగవద్దత్తమైనశక్తి. దానికి పరవశులై తక్కిన సహృదయులందఱును ఇట్టిదని చెప్పరాని యొకయానందమనుభవింప వలయుననుట సృష్టిసిద్ధమగు ననిర్వచనీయ రహస్యములలో నొకటి. కాని యీసహృదయత్వముకూడ కొందఱకు సహజమైన శక్తి. స్వాభావికముగా కవిత్వము, సంగీతము మొదలగు కళలయందభిరుచి లేనివారందఱితో కలసి. ఆసహజమగు సహృదయత్వమును చదువు, వివేకము, అభ్యాసము వినిచే తగినత్రోవలో వృద్ధిబొందించుకొని వాసనాపరిపక్వబుద్ధుల మైతిమేని యెక్కువ యానందమనుభవింపఁ గల్గుదుము. అట్లుగాక, నీతి, మతము, నాగరకత, ప్రాచీన సిద్ధాంతములు, మనకన్న బలవంతులగువారి రాద్ధాంతములు మొదలగు వానికి లోబడి తీవ్రత్రోవలో దానిని బోనిచ్చితిమేని యనేకమహాకవులకవిత్వము మనపాలి కున్నను లేనట్లే యగును.

ఇదివఱకును కవిత్వమేది యనుచర్చ వచ్చినప్పుడు మనము సంస్కృతపండితుల సులోచనములు వేసకొనియే చూచినిర్ణయించుచుంటిమి. ఇప్పుడింగ్లీషువార దుర్భినులతో చూచుచున్నాము. వారేది కవిత్వమనిరో మనము నదియే కవిత్వమనుచున్నాము. కాదన్నది కాదనుచున్నాము. ఇంతేకాని మనయనుభవములు మనమునమ్మి సిద్ధాంతము చేయుచుండలేదు. చదువుకొన్నవారిలో మొట్టమొదట వేమన్న పద్యముల గొప్పతనమును గుర్తించినవాఁడు బ్రౌను దొర. కాని యతఁడును. ఇవి క్రొత్తగా తెలుఁగు నేర్చుకొను దేశాంతరము వారికి పనికి వచ్చునే కాని, వీనిలో పురాణముల ప్రామాణ్యముగాని, ప్రబంధకవుల ప్రౌఢిమ గాని లేదనియే చెప్పెను. * తరువాతివాఁడు క్యాంబెలుదొర. క్రైస్తవమత ప్రచారమే పరమార్థముగాఁగల యితఁడు హిందువుల దంభాచారములను దిట్టుటకే వేమనపద్యముల నుపయోగించుకొన్నట్లున్నదికాని యితనికవిత్వమందంత యభిమానముఁ జూపలేదు. ఇఁక వేమన్న కవియని మనవారనుకొనలేదు. పాశ్చాత్యులు సిఫారసు చేయనులేదు. కావున తెలుఁగువారిలో చదువుకొన్న పండితుల నేఁడిఁకను వేమనపద్యముల కవిత్వపువిలువను గమనింపకయే యున్నారు.

ఎట్లు గమనింపఁ గలరు? వేమనపద్యము లెక్కిన పెద్దసింహాసనము 'మార్స మిల్లన్' గారి మూఁడవ 'రీడరు' కాలేజీలలోఁగాని, హైస్కూళ్ళలోఁగాని తెలుఁగు విద్యార్థులు వాని మొగముఁ జూచుట కవకాశమిచ్చిన పాపమున నెవ్వరైనఁ బోయినారా? పాఠ్యపుస్తకములను నిర్ణయించువారందఱును ఇంకను తెలుఁగు పండితుని నిఘంటుజ్ఞానమును పరీక్షింపఁజూచుచున్నారే గాని, శిష్యుల మనోవికాసముపై దృష్టి గలవారప్పుడూపను. కావ్యములను పాఠము చెప్పుట యనఁగా శిష్యునకు తెలియుని

* (Br. Vemana, Preface III)

పదముల కర్థము చెప్పుటయే యని యిప్పటికిని అనేకుల తలంపు. కాని కవియొక్క భావములు, అభిప్రాయములు, శైలి, మొదలగు వానినిగూర్చి చర్చించి తెలుప నక్కరలేదా?

ఇదిగాక యిప్పటి పాఠశాలలలో శుద్ధసంస్కృత పద్ధతిని ఇంగ్లీషుపద్ధతిని అవలంబించి వ్రాసిన పురాణములు, ప్రబంధములు, నాటకములు, నవలలు, మొదలగు వానిని నియమించుచున్నారుగదా! వానిలో ననేకములు కోతలే కాని వ్రాతలు కావు. ఈ రెండును ఎఱుఁగని శుద్ధమగు తెలుఁగుకవిత్వ మొకటి యున్నది గదా. దానిని తెలుఁగువిద్యార్థు లెఱుఁగవలదా? నేనన్నది ఇట్టి యచ్చ తెనుఁగుకవిత్వమనుట తెలుఁగువారంద ఱెఱుఁగుదురు. దీనికి పైపురాణప్రబంధముల కిచ్చు గౌరవమీయ లేకున్న మానెను గాని, తలతోఁక లేని నవలలు, నాటకములు మొదలగు వానితో సమానముగానైనను సహింపలేకపోయిరేమని మన తెలుఁగు గాలి వెలిపిగాని యెందుకు తరమైనది? ఇందులో అపశబ్దములు గలవు గావున పాఠశాలలకు తగవు గాదని యందురేని, పూర్వకాలమువారి వ్రాతలన్నియు సుశబ్దములే యనుకొందమే? పోనిండు, కాని అనుభవులచే వ్రాయఁబడి పాఠ్యపుస్తకములుగా నియమింపఁబడిన గ్రంథములలో అపశబ్దములు లేనివి పదికొక్కటి చూపఁగలరా! మఱియు తెలుఁగు వంటి బ్రతికియుండు భాషలలో 'ఇవే యపశబ్దములు ఇవే సుశబ్దములు' అని నికరముగా శాశ్వతముగా నిర్ణయించుటకుఁ బూనుకొనుట వట్టి వెఱ్ఱియని యిప్పటికైనను తెలిసికొనలేక పోవుట మన తప్పుగదా!

నిజము చెప్పఁబోయిన కారణమిది కాదు. రహస్యము వేఱు. మనము సంప్రదాయమునకు దాసులము. దానిని మార్చుకొనుశక్తి మనలో ననేకులకు లేదు. వేమన పద్యములు పెద్దతరగతుల విద్యార్థులకు చదువ నియమించు సంప్రదాయము ఇదివఱకు లేదు. 'అది లేకపోయె ప్రపంచము జరుగుచున్నదే; పరీక్షలలో విద్యార్థులు 'పాసు' అగుచున్నారే; క్రొత్త సంప్రదాయము లేల! ఉన్నట్లుండనిమ్ము', అనుటయే మన యిప్పటిపని. ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు ఈవిషయమున ముందంజవేసి యీక్రొత్త సంప్రదాయమును కల్పించినచో శిష్యులకు వ్యాసోల్లాసము కల్గించినవారగుదురు. తాము స్వధర్మము నిర్వర్తించి ధన్యులగుదురు.

Printed at the Saraswathi Power Press, Rajahmundry—1945.

(C) GRAMMAR

No. 15. VAIYAKARANA PARIJATAMU by V. Ch. Sitaramaswami Sastri, Pandit, University College of Arts. (Rs. 3—0—0)

(D) LITERATURE

No. 2. THE UNIVERSITY LECTURES ON VEMANA— by R. Anantakrishna Sarma Lecturer, Maharajah's College, Mysore. (Re. 0—12—0)

No. 10. HISTORY OF SANSKRIT LITERATURE-PART I, VEDIC PERIOD (IN TELUGU)—by M. Suryanarayana Sastri, formerly Pandit, University College of Arts. (Rs. 2—4—0)

No. 13. HISTORY OF SANSKRIT LITERATURE-PART II, LAUKIC PERIOD (IN TELUGU)— by the same author. (Rs. 2—4—0)

No 18. HISTORY OF TELUGU LANGUAGE— by Dr. C. Narayana Rao, M.A., Ph.D., L.T. Lecturer, C. D. College, Anantapur (in two volumes) Each volume. (Rs. 6—0—0)

No. 21. VYASAMANJARI OR COLLECTED ESSAYS IN TELUGU—by Sir C. R. Reddy, M.A., (Cantab), M. L. C., Hon. D. Litt. (Andhra), Vice-Chancellor, Andhra University, Guntur. (Rs. 1—8—0)

No 29. Gona Buddhareddy's Ranganatharamayanam— Edited by Veturi Prabhakara Sastri. (Rs. 7—8—0)

No. 30. DWIPADA BHARATAM— Vol. I— Edited by P. Lakshmikantam, M A. (Rs. 10—0—0)

(E) PHILOSOPHY

No. 9. ANDHRA MIMAMSA NYAYA MUKTAVALI— (IN TELUGU)— A TREATISE ON PURVA MIMAMSA DARSANA-by K. Gopalakrishnamma, M.A., L.T., formerly Lecturer in Oriental Languages, Government Arts College, Rajahmundry. (Rs. 1—8—0)

(F) SCIENCE

No. 14. VISWARUPAM— (dealing with the Physical Universe) written in popular Telugu— by K. Kondayya, M.Sc., Chemistry Department, Benares Hindu University Benares. (Rs. 2/-

No. 20. TELUGU EQUIVALENTS OF TECHNICAL TERMS IN PHYSICS— by A. Balankeswara Rao, B.Sc. (Hons.), formerly Lecturer Department of Physics, J. V. D. College o Science and Technology. (Re. 0-12 (Inclusive of Postage).

Text-Book on Zoology and Physiology (i Telugu)—by R. V. Seshaiya, M.A., Anna malai University, Annamalainagar—(*in th Press.*)

Text-Book on Trigonometry (in Telugu)—b K. Rangachari, M.A., B.L., M. R. College Vizianagaram— (*in the Press.*)

III SANSKRIT

(A) VYAKARANA (Grammar)

No. 6. CHITRAPRABHA—A COMMENTARY O HARIDIKSHITA'S LAGHUSABDARATNA- by B. Hari Sastri- Edited with notes b Mahamahopadhyaya Kala Prapurna Ta Subbaraya Sastri, Maharajah's Sanskr College, Vizianagaram. (Rs. 3/-

No. 26. Guruprasadam and Guruprasad sesham — Edited by Mahamahopadhyay Kalaprapurna Tata Subbaraya Sastri an Peri Venkateswara Sastri Part I. (Rs. 7-8- Do do. Part II. (Rs. 10 0-

(B) NYAYA

No. 7. SANGAMESWARAKRODUM—ON JAGADISA'S SIDDHANTALAKSHANAM— by Sangameswara Sastri. (Re. 0 -12—0)

(C) VEDANTA

No. 25 Vivarnnaprameya Sangraha (Sanskr Text) Edited by S. S. Suryanaravana Sastri M.A., B.Sc., Bar-at-Law and Prof. Saileswa Sen, M.A., D. Litt., et., D. Phil. (Rs. 7-8-

Note—Copies of the above English and Sanskrit publications can be had from Kitabistan Allahabad, U. P., and Telugu publications from Venkatarama & Co., Guntur

RMRA1111B152

Andhra University Publications

I ENGLISH

(A) HUMANITIES AND SCIENCES

RAMALINGA REDDY SASHTYABDAPURTI COMMEMORATION VOL. Part I—Sciences (Rs. 10/-)

Do. Part II—Humanities. (Rs. 15/-)

(B) ECONOMICS AND POLITICS

NO. 1. THE BEGINNINGS OF LOCAL TAXATION IN THE MADRAS PRESIDENCY—A STUDY IN INDIAN FINANCIAL POLICY—1863-71 —by Prof. M. Venkatarangaiya, M. A., formerly Head of the Department of History, Economics and Politics, Andhra University, Guntur. (Rs. 2—4—0).

No. 4. The WORLD ECONOMIC DEPRESSION-A PLEA FOR CO-OPERATION— by Sir J. C. Coyajee, B.A., LL.B., formerly Professor, Department of History, Economics and Politics, Andhra University. (Rs. 0—12—0)

No. 5. INDIA AND THE LEAGUE OF NATIONS by Sir J. C. Coyajee (Rs. 2—4—0)

No. 12. FEDERALISM IN GOVERNMENT— by Prof. M. Venkatarangaiya, M.A. (Rs. 2/-)

No. 17 INDIAN POLITICS SINCE THE MUTINY— by Sir C. Y. Chintamani, Editor, 'Leader,' Allahabad. (Rs. 2/-)

N. B.— Copies of English edition can be had from Messrs George Allen & Unwin Ltd., 40 Museum Street, London, W. C. I. (Price 7 s. 6 d. net)

(C) HISTORY

No. 3. BUDDHIST REMAINS IN ANDHRA AND THE HISTORY OF ANDHRA BETWEEN 225 AND 610 A. D.-by Dr. K. R. Subrahmanyam M. A., Ph.D., Principal, Maharajah's College, Vizianagaram. (Rs. 2/—)

No. 19. MODERN CHINESE HISTORY (POLITICAL, ECONOMIC AND SOCIAL)— by Prof. Tan Yun Shan (Chief Organizer, Sino-Indian Cultural Society, Nanking) (Re 0—8—0)

No. 27. Advanced History of India by Prof. P. T. Srinivasa Ayyangar G. V. Rao, M.A., LL. B., Reader in Andhra University. (T

(D) PHILOSOPHY

No. 16. MAN— by Dr. Rabindranath T (Re. 1

No. 24. Vivaranaprameya Sangraha (Translation) Edited by S. S. Suryanarayana Sastri, M.A., B.Sc., Bar-at-Law and Saileswar Sen, M.A., D. Litt., et., D. Phil. (Rs. 6—8—0)

(E) SCIENCE

No. 22. An OUTLINE OF THE MINERAL RESOURCES OF ANDHRA DESA— by Dr. C. Mahadevan. M.A., D.Sc. (Madras), F.A.Sc. (Re. 0-8-0)

No. 23. SCATTERING OF LIGHT AND THE RAMAN EFFECT— by Prof. S. Bhagavantam, M.Sc., Hon. D.Sc. (Andhra), Principal, University Colleges, Guntur. (Rs. 15—0—0)

No. 28. Intermediate Practical Physics by Prof. V. Appa Rao, M.A., L.T. (Rs. 3—0—0)

No. 31. Natural Resources of Andhra Area & Allied Topics— A symposium. (Rs. 2—8—0).

II TELUGU

(A) CATALOGUES

No. 11. A DESCRIPTIVE CATALOGUE OF THE TELUGU MANUSCRIPTS IN THE TANJORE PALACE LIBRARY— Edited by P. P. S. Sastri, M.A., Govt. Oriental Manuscripts Library, Madras. (Rs. 1—8—0)

(B) CRITICISM

No. 8. KAVITHWATHATHWAVICHARAMU— by Sir C. Ramalinga Reddy, M.A. (Cantab), Hon. D. Litt. (Andhra), M. L. C., Vice-Chancellor, Andhra University, Guntur. (Rs. 1—8—0)

(*For other publications see inner page of this Cover.*)

మువమ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	RMRA111B152
పుస్తకం పేరు	వేమన
తారీఖు	22 January 2025
ముందు అట్ట	
వెనక అట్ట	
మొత్తం పేజీలు	173
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
ప్యాస్ చేసినది	
పరీక్ష చేసినది	
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	